Vol. IV
No. 3

7th March, 1979.
(Wednesday)
16 Phalgun, 1900 S.E.

THE ANDHRA PRADESH
Legislative Assembly Debates
OFFICIAL REPORT

CONTENTS

PAGES

Oral Answers to Questions ... 205

Short Notice Questions and Answers ... 247

Matters under Rule 329 :

re : Loss due to Damage of Virginia Tobacco Crop in Prakasam District ... 254

re : Ill-treatment of Hostel Students by the Matron of College Harijan Girls' Hostel in Cuddapah ... 267

re : Lobbing Tear Gas Shells on the processionists of Joint Council of Action, marching towards Assembly ... 269

re : The incident following Bomb on Sri M. Omkar, M.L.A. Old M.L.As. Quarters ... 287

Business of the House :

re : Allowing the Privilege Motion ...

No Confidence Motion against the Council of Ministers ...

Adjournment ...

Calling Attention to Matters of Urgent Public Importance

re : (1) Death of three persons due to ...

re : (2) Demolition of ...

Papers Laid on the Table ...

Annual Financial Statement ...

Demands for Grants ...

Select Committee ...

Motion re ...

THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

PRINCIPAL OFFICERS

Speaker:	..	Sri D. Kondiah Chowdary
Deputy Speaker:	..	Sri K. Prabhakar Reddy
Panel of Chairmen:	..	1. Sri A. Eswara Reddy
		2. Smt. M. N. Vijayalakshmi Devi
		3. Sri S. Alwar Dass
		4. Sri K. B. Siddayya
		5. Sri S. Sambiah
		6. Sri K. Govinda Rao
Secretary:	..	Sri E. Sadasiva Reddy
Joint Secretary:	..	Sri D. L. Narasimham
Assistant Secretaries	..	1. Sri M. Ramanadha Sastry
		2. Sri S. Purnananda Sastry
		3. Sri R. N. Sharma
		4. Sri Md. Ghouse Khan
		5. Sri T. L. Rahman
		6. Sri M. V. Krishnam
		7. Sri [illegible]
		8. Sri A. V. G. [illegible]
		9. Sri [illegible]
		10. Sri [illegible]

THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

OFFICIAL REPORT

Twentieth Day of the Third Session of the
Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Wednesday the 7th March, 1979

The House met at Half Past Eight of the Clock.

(Mr. Speaker in the Chair)

ORAL ANSWERS TO QUESTIONS

Mr Speaker:—Now, Questions.

Sri S Jaipal Reddy (Kalwakurthy):—Sir, one submission .

Mr. Speaker:—In question hour, there should be no interruption

Sri S. Jaipal Reddy.—Sir . . .

(Interruptions)

Mr Speaker:—Unless you want to postpone the Question Hour, I do not want to allow any thing

Sri S. Jaipal Reddy:—We are not interested in disturbing the business..

Sri Ch Rajeswara Rao (Circilla):—We will certainly have the Question Hour When once we take up the Question hour, there cannot be any interruption.

(Interruptions)

Sri S. Jaipal Reddy:—Please hear us, Mr. Speaker, Sir. We have tabled the no confidence motion and privilege motion against the Chief Minister

(Interruptions)

Mr Speaker:—It will come up

Sri S Jaipal Reddy.-We are not interested in stalling the question hour We are more interested than the Treasury benches in the question hour Kindly hear our submission, Sir Later, you can give your ruling We have tabled and confidence motion and that should take precedence over the question hour

An asterisk before the name indicates confirmation by the Member.

Mr. Speaker.—I know when I should take it up

Sri S Jaipal Reddy -We have also tabled a privilege motion against the Chief Minister

Mr Speaker I want to see the proceedings of the day and then I will decide about it You please resume your seat

Sri S. Jaipal Reddy —We want to know that we can raise the matter after the question hour

Mr. Speaker - I am not going into that now. I have to go through the motion.

Sri Ch Rajeswara Rao —After the Question Hour, we are at liberty to raise the matter

Mr Speaker —So far as the privilege motion is concerned, I would like to look into the records and then I will take it up

(శ్రీ ఛాట్లం (శ్రీరామమూర్తి - Question hour తరువాత తీసుకోవాలి మాట్లాడండి

Mr Speaker —I want to look into it I am not going to refer it now

Sri S Jaipal Reddy :—We reserve our right to speak on the privilege motion.

Mr. Speaker - I am not going to allow

Sri S Jaipal Reddy .—Then, we shall see.

Mr Speaker :—Now, Questions. Mr K Satyan rayana to put the question about the Bridge on Gowtami river.

EXPENDITURE INCURRED FOR CONSTRUCTION OF BRIDGE ON GOUTAMI RIVER

229—

*2279 Q.—Sarvasri K Satyanarayana and N Raghava Reddi (Nakrekal). —Will the Minister for Roads & Buildings be pleased to state .

(a) when the bridge on Goutami river was constructed ; and

(b) the total expenditure incurred ?

The Minister for Roads and Buildings (Sri M. Manik Rao) :—

(a) The Bridge work was commenced on 1 3-1956 and completed by 30 6-70

(b) Rs 1,67,76,280

Railway Over-Bridge At Adoni

230—

*2950 Q.—Sri H. Satyanarayana (Adoni) :—Will the Minister for Roads and Buildings be pleased to state:

(a) when the foundation stone was laid for the Railway over-bridge at Adoni,

(b) whether it is nearing completion,

(c) if not, the reasons therefore, and

(d) the steps being taken by the Government to remove the impediments, if any, and complete the same at an early date?

Sri M Manik Rao —(a) Sir, foundation stone for the approaches to the Road Over Bridge at Adoni was laid on 31-12-1974.

(b) Yes Sir. Nearly 80% of the work of main approaches has been completed

(c) The work of approaches was suspended for a long time mainly due to court injunctions Even after vacation of the injunctions, the contractors, Messrs Concrete Construction Company Madras, have not taken up the balance 20% of the work and hence their contract was terminated. Subsequently the contractors have filed a suit in the Munsiff's court, Adoni for restraining the Department from termination of contract

(d) Steps are being taken to decide the agency for the balance work and to defend the suit filed by the contractors. The work will be completed as soon as possible.

Sri H Satyanarayana —Due to the delay, what is the escavated cost of the works?

Sri M Manik Rao —The exact figure, I cannot give now. The total cost was Rs,16 38 lakhs, 80% of the work was already completed and due to so many local problems of contractors, etc. the rest of the work could not be completed. The Contractors have gone to the Court also. I have discussed the problem with the Officers concerned, and the Collector. I think, we will be able to complate the balance 20% work soon In regard to additional expenditure, I am not having the figures

(శ్రీ పి. సుబ్బయ్య (మార్కాపూర్) :— ఆ ప్రాజెక్టు మొట్టమొదటి ఎస్టిమేటు ఎంత? ఇప్పుడు అది ఎంతకు పెరిగింది? ఏ ఇబ్బంది వచ్చి ఆలస్యమైంది?

(శ్రీ యం మాణిక్‌రావు :—నేను మువి చేశాను. టోటల్ ఎస్టిమేషన్ 16 38 లక్షలు. This is a unique type of thing Somebody wanted to constrct the bridge and someboby opposed. కొంతమంది కావాలన్నారు కొంతమంది వద్దన్నారు. ల్యాండ్ ఎక్విజిషన్ ఖరిగి కొంతపని అయిన తరువాత కొంతమంది కోర్టుకు వెళ్ళటం వల్ల ఆలస్యమైంది.

(శ్రీ పి. సుబ్బయ్య :—రివైజ్డ్ ఎస్టిమేటు ఎంత? పెరగటానికి కారణమేమిటి?

(శ్రీ యం. మాణిక్ రావు :—కి వైజ్డు ఎస్టిమేటు ఫిగర్ నా వద్ద లేదు. Total estimated cost is Rs 16 38 lakhs. 80% of the wor was completed and 20% of the work is remaini g.

(శ్రీ పి. సుబ్బయ్య —ఇప్పటికి ఎంత ఖర్చు పెట్టారు? What is present stage?

Sri M. Manik Rao —The problem is with the Contractors and we wanted to takeup the remaining work with the Department. We will see that the work is complated soon.

Pollution of Well Water of Koyidala Ramamurthy Colony Due to Discharged Waste Water of Indian Oxygen Company, Vizag

231–

*2293-Z (Q) -Sarvasri N S·N Reddy (Visakhapatnam) and Ch Parasurama Naid u (Parvathipuram) -Will the Minister for Municipal Administration be pleased to state·

(a) whether discharged waste water of 'ndian Oxygen Company, Visakhapatnam is flowing towards the eastern side of the company into a residential colony,

(b) whether the said discharged water is flowing and sinking into the nearby wells and the well water is getting polluted,

(c) whether two hundred families of Koyidala Ramamurthy Colony near Maddilapalem are inconvenienced on account of this discharged water,

(d) the action taken by the Municipal Commissioner to whom a representation was given by the residents of that locality in this regard, and

(e) whether the Government would advise the said company to avoid the inconvenience ?

మునిసిపల్ పరిపాలన శాఖ మంత్రి (శ్రీ వడ్డె నాగేశ్వరరావు) :—

(ఎ) ఆ కంపెనీ తూర్పు వైపుకు బయటికి విడుదల చేస్తున్న మురికి నీరు ఇప్పుడు ఆపివేసి, కంపెనీ ఆవరణలోనే నిలువ చేస్తున్నారు.

(బి) ఆ కంపెనీ పరిసర ప్రాంతాలలోని బావుల నీరు కలుషితం కావడం లేదని విశ్లేషణ ఫలితాల వల్ల తెలిసింది.

(సి) లేదండి. అయితే ఆప్రాంతంలో సరైన రోడ్లు డ్రైనేజీ వ్యవస్థలు లేనందువల్ల, వారు అసౌకర్యం పొందుతున్నారు.

(డి) మునిసిపాలిటికి ఈ విషయమై ఎట్టి విజ్ఞాపన అందలేదని తెలుస్తున్నది.

(ఇ) ప్రస్తుతం కంపెనీ ఆ మురికి నీటిని తమ ఆవరణలోనే పరిష్కరించే ఏర్పాట్లు చేసుకుంది. మురికి నీరు శుద్ధిచేయడానికి, సక్రమ పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవలసిందిగా ఆ కంపెనీని ఆదేశించడం కూడా జరిగింది.

శ్రీ ఎన్ ఎన్ ఎన్ రెడ్డి —అధ్యక్షా, మంత్రిగారు సమాధానములో ఇండియన్ ఆక్సిజన్ కంపెనీ నీరు వెనుకాల వున్న కోయిడాల రామూర్తి కాలనీకి పోవడం లేదని తెలియజేస్తున్నారు నేటికి నీరు అటే వెడుతున్నది. రెండవది, మున్సిపల్ కమీషనరుకు విజ్ఞాపన పత్రం అందలేదని తెలియజేశారు అది కూడా నిజం కాదు నేను స్వయంగా కమీషనరును తీసుకువెళ్ళి చూపించాను. దానివల్ల ప్రమాదం ఏమంటే, నీరు అవతల కాలనీలో వున్న నూతుల్లోకి వెళ్ళిపోతున్నది. దానిని అరికట్టడానికి కంపెనీ చర్యలు తీసుకోలేదు. మంత్రిగారు మరొకసారి దర్యాప్తు చేయించడానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ వి. నాగేశ్వరరావు —నావద్ద వున్న సమాచారం ప్రకారం చేస్తున్నారని వుంది. గౌరవసభ్యులు చేయడం లేదు అంటున్నారు. విచారణ జరిపి ఆ విధంగా జరగకుండా వుంటే తప్పకుండా ఆ విధంగా జరగేట్లు చర్యలు తీసుకుంటామని మీ ద్వారా మనవి చేస్తున్నాను

శ్రీ ఎన్. ఎస్. ఎస్. రెడ్డి —మరొక విషయం ఆ పరిసర ప్రాంతాలలో వున్న వారికి సదుపాయాలు లేవని వారే తెలియజేశారు. సదుపాయాలు కలుగ జేస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ వి. నాగేశ్వరరావు —ఎన్విరాన్‌మెంటు స్కీములో ఆ ప్రదేశము కూడా వుంది. తప్పకుండా సదుపాయాలు యీ సంవత్సరములోనే కలుగ జేస్తాం

***

శ్రీ పి వెంకట్రావు (నూజివీడు) :—అధ్యక్షా, ఎక్కడైనా భూములలో సిమెంటుతో కట్టి తొట్లలో నింపకపోతే సీవేజ్ వుంటుంది. భూమి పరిస్థితులనుబట్టి ఎంత దూరము అయినా వెళ్లి నూతులు నింపే పరిస్థితి వుంటుంది. జనరల్‌గా యీ పొల్యూషన్‌కు సంబంధించి కమీషనరు చేయగలిగేది కాదు ఫ్యాక్టరీస్ విషయములో పొల్యూషనకు సంబంధించి అది లేకుండా చేయడానికి వున్న టువంటి యాక్టులను గట్టిగా అమలుపరచడానికి చర్యలు తీసుకుంటారా ? ఇక్కడ కూడ అలాంటి ఫ్యాక్టరీస్ వున్నవి. యూనివర్సిటీ వద్ద కెమికల్ ఫ్యాక్టరీస్ వున్నవి. ఇలాంటి వాసన వస్తుంది. ఇవి అన్ని సమగ్రంగా ఆలోచించి చర్య తీసుకుంటారా?

శ్రీ వి. నాగేశ్వరరావు :—గౌరవ సభ్యులు చెప్పిన విషయాలు ఆలోచించి అన్ని ఫ్యాక్టరీలలో సీటి కాలుష్యం, గాలి కాలుష్యం గాని లేకుండా అన్నివిధాల సరైన పద్ధతులలో వుండేట్లు చర్య తీసుకుంటాము.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :—ఈ శాంతను అయిన స్కీమ్సులో కోయిడాల రామమూర్తి స్కీము అనేది లేదని డాక్యుమెంటు ఎవిడెన్సు ఉందని శ్రీ ఎన్. ఎఫ్. ఎన్. రెడ్డిగారు చెబుతున్నారు. మంత్రిగారు సమాధానం చెబుతూ అది 8.50 A.M.

*** Expunged as ordered by the Chair.

కరెక్టుగా లేదని కోయిడాల రామమూర్తి స్కీము అనేది ఉందని చెబుతున్నారు. ఇది తప్పుడు సమాచారం. He has been misled.

మిస్టరు స్పీకరు :—అది కరక్టు అన్నరు కాదని

Sri S. Jaipal Reddy:—Calling a Minister a liar. What the Minister says is wrong అని చెప్పడం తప్ప ఏమీ కాదు It is absolutely parliamentary,

శ్రీ పి నాగేశ్వరరావు :—ఎన్విరాన్ మెంటు స్కీమ్సులో దానిని బాగు చేయిస్తామని చెప్పాను కాని ఈ స్కీములోనే క్లాండను అయిఉందని నేను చెప్పలేదు.

శ్రీ బి. మశ్చీందరరావు (సికింద్రాబాద్ కంటోన్మెంటు) —మినిస్టరు గారి ఆన్సరులో ఉందని చెప్పారు.

శ్రీ ఎస్. అళ్వార్ దాస్ (విశాఖపట్టణం) —పొల్యూజన్ అనేది సీరియస్ ప్రాబ్లం, ఈ ఒక్క ఫ్యాక్టరీయే కాదు హిందూస్థాన్ జింకు ఫ్యాక్టరీ, ఇంకా ఎన్నో ఫ్యాక్టరీలు ఉన్నాయి. వీటన్నింటితోను ఈ బాధ ఉంది. ఒక ఫ్యాక్టరీ పెట్టినప్పుడే అందులో ఈ పొల్యూజన్ను ఎవాయిడ్ చేయడానికి తగిన మెషినరి ఇన్స్టాల్ చేయాలి. ఇప్పుడు ఉన్నవాటికి కూడా ఆ ఎక్విప్ మెంటు ఇన్స్టాల్ చేయించడానికి ప్రభుత్వం ఎమర్జన్సీ బేసిస్మీద ఎమైనా ప్రయత్నం చేస్తుందా ? Because it is poisoning the health of the people.

శ్రీ వి. నాగేశ్వరరావు :—వారు అడిగిన ప్రశ్న ఇందులో లేదు కాని అయినా జనరల్గా చెబుతున్నాను. ఇంతకుముందు పెట్టినటువంటి ఈ ఫ్యాక్టరీలు పాతవి. అప్పుడు వాటిలో ఈ స్కీము లేదు. అందువల్ల వాటికి ఆ మెషినను ఉపయోగించారు ఇప్పుడు కొత్తగా పెట్టబోయే వాటికి తప్పకుండా ఈ నిబంధనలన్ని అమలుపరుస్తూ ఆ ఫ్యాక్టరీలు నెలకొల్పాలని పొల్యూజన్ బోర్డు వారు వారికి నోటీసు ఇస్తున్నారు.

శ్రీ ఎస్. అళ్వార్ దాస్ :—ఇప్పుడు వారికి డిటరెంటు పనిష్మెంటు ఏమైనా ఇస్తారా ?

శ్రీ వి. నాగేశ్వరరావు —అట్లాగ చేసేటటువంటి 15 ఫ్యాక్టరీలకు మేము పనిష్మెంటు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాము.

శ్రీ ఎమ్. జైపాల్ రెడ్డి :—మంత్రిగారు రైటింగులో సమాధానం ఇచ్చారు. అది చూడండి. ఎన్విరాన్మెంటు స్కీములో ఇన్క్లూడెడ్ అయి ఉందని చెప్పి మంత్రి గారు సమాధానం చెప్పారు. అది ఇన్క్లూడ్ కాలేదని మా దగ్గర డాక్యుమెంటు ఎవిడెన్సు ఉంది. అది మీకు ఎన్. ఎన్. ఎస్. రెడ్డి గారు చూపించారు కూడా. ఇప్పుడు మొత్తం 8 స్కీములు మంజూరు అయి ఉన్నాయి. దానిలో ఇది లేదు ఇప్పుడు మంత్రిగారు ఓరల్గా మార్చుకుంటున్నారు. కాబట్టి Let the House know. We are not saying the Minister is trying to say deliberately, They may have vested interested in other matters but the House should be enabled to know the real truth behind it.

(శ్రీ) వి నాగేశ్వరరావు :—ఇందులో మిస్‌లీడ్ చేయవలసిన విషయం ఏమి ఉంది. ఎన్‌విరాన్‌మెంటు స్కీమ్సులో దానిని భాగు చేయిస్తామని చెప్పాను కాని దీనిలో ఇన్‌క్లూడ్ అయింది, ఇన్‌క్లూడ్ కాలేదని చెప్పి నేను మిస్‌లీడ్ చేయవలసిన పాయింటు ఇందులో ఏమీ ఉంది.

(శ్రీ) ఎస్ జైపాల్ రెడ్డి :—మీ ఆన్సరులో ఏమి ఉందో చూడండి.

(శ్రీ) సిహెచ్. రాజేశ్వరరావు :—డిటరెంటు పనిష్‌మెంటు ఇస్తున్నామని మంత్రిగారు చెప్పారు. కొన్ని పరిశ్రమలకు ఇచ్చామని అన్నారు. ఈ పరిశ్రమలు వాతావరణాన్ని కాలుష్యం చేస్తున్న సందర్భంలో కొన్ని వందలు, కొన్ని వేల రూపాయలు జుల్మానా వేస్తే పనిష్‌మెంటు అవుతుందా? డిటరంటు పనిష్‌మెంటు అంటే ఏ విధమైన పనిష్‌మెంటు? దానిలో ఉన్న కంటెంటు ఏమిటి?

(శ్రీ) వి నాగేశ్వరరావు :—మీరు జనరల్‌గా అడిగారు కనుక చెప్పాను కాని నాకున్నటువంటి సమాచారంలో అది లేదు. వేరే ప్రశ్న వేస్తే అన్ని విషయాలు తెప్పించి చెబుతాను.

(శ్రీ) సిహెచ్. రాజేశ్వరరావు —డిటరెంటు పనిష్‌మెంటు తీసుకుంటామని చెప్పారు. వారు మళ్లీ ఇటువంటి కాలుష్యం చేయకుండా భయం కలిగేట్లు చర్యలు తీసుకుంటామని అన్నారు. వారికి 4 వేలు జుల్మానా వేస్తే అవుతుందా?

(శ్రీ) వి నాగేశ్వరరావు —కఠినమైన చర్యలు తీసుకుంటాము. మీరు వేరే ప్రశ్న వేస్తే నేను సమాధానం తెప్పిస్తాను. చట్టరీత్యా చర్య తీసుకొనవానికి బోర్డు నిర్ణయం చేసింది

(శ్రీ) సిహెచ్. రాజేశ్వరరావు —ఏలాంటి డిటరెంటు పనిష్‌మెంటో మంత్రివారికి తెలిసి ఉండాలి కదా? వేరే ప్రశ్న అంటే ఎట్లాగ. ఇది వేరే సబ్జక్టు కానే కాదు.

(శ్రీ) వి నాగేశ్వరరావు :—చట్టరీత్యా మేము చర్య తీసుకుంటున్నాము. వేరే ప్రశ్న వేయండి.

(శ్రీ) సిహెచ్. రాజేశ్వరరావు :—ఈ సమాధానం ఇప్పుడు ఇచ్చే పరిస్థితిలో లేను తరువాత చెబుతాను. అంటే నాకు అభ్యంతరంలేదు. మళ్ళీ వేరే ప్రశ్న వేయండి అంటే ఎన్ని ప్రశ్నలు వేయమంటారు?

(శ్రీ) పి. నాగేశ్వరరావు :— చట్టరీత్యా ఏవి ఉంటే అవి తీసుకుంటాము.

(శ్రీ) కె. గోవిందరావు (అనకాపల్లి) :—ఈ పరిశ్రమలు వస్తున్నచోట ఇది చాలా ప్రాధాన్యత వహిస్తున్నది. మీరు చర్యలు తీసుకోనడానికి అనేక సంవత్సరాలు పడుతున్నది. అందుచేత 144వ సెక్షను ఇచ్చి మీరు యాంటి పొల్యూషను మెజర్సు తీసుకోకపోతే, మేను సీరియస్ చర్యలు తీసుకుంటామని చెప్పకపోతే అది ఎన్ని సంవత్సరాలు అయినా సాగుతూనే ఉంటుంది. ఇది దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం తగిన చర్యలు తీసుకొంటుందా?

(శ్రీ) వి నాగేశ్వరరావు :—తప్పకుండా తీసుకొంటుంది.

శ్రీ ఎం. ఓంకార్ (నరసంపేట) :—డిటెన్షన్ యాక్షను అంటే ఏమిటో మంత్రిగారికి తెలియకపోతే చట్టరిత్యా గర్హిష్ట చర్య ఏమిటి ?

శ్రీ పి. నాగేశ్వరరావు :—వేరే ప్రశ్న వేయమని చెప్పాను.

Sri S Jaipal Reddy (Kalvakurthy) .—Ignorance is the previlege of a Minister.

Mr Speaker —Ignorance of all members also, it is the privilage of all members also

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి (పార్వాడ) :— ఇతకాలంలో ఈ వాటర్ పొల్యూషన్ అనేది విశాఖపట్టణం లో ఉండదు అని ఒక స్పెసిఫిక్ లిమిట్ పెట్టి అప్పటికి ఈ బాధ పోతుందనే పద్ధతిలో చేస్తారా ? ఆ విధంగా ఒక నిర్ణయం తీసుకొని చర్య తీసుకుంటారా ?

9-00 a m.

శ్రీ పి నాగేశ్వరరావు :—చట్టరీత్యా ఏమి చర్య తీసుకున్నారనేదానికి వేరే పాయింట్సు ఉన్నాయి. మీరు వేరే ప్రశ్న వేస్తే ఇవన్నీ చెప్పించి సమాధానం చెబుతాను.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి —నేను చర్యల గురించి అడగలేదు. ఈ కష్టం, ఈ బాధ పోవాలి. ఎప్పటిలోగా ఇది పోగొడతారు ? మీ ఇష్టం వచ్చిన చర్యలు మీరు తీసుకోండి.

శ్రీ పి. నాగేశ్వరరావు :—ప్రభుత్వం కూడా తప్పకుండా గట్టి చర్యలు తీసుకోవాలని ఆలోచన చేస్తుంది. ఏ విధంగా చేసే ఈ వాటర్ పొల్యూషను, ఎయిర్ పొల్యూషను పోతుందనేది ఉంది. గట్టి చర్యలు తీసుకొని చేయాలని ఉంది.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—ఈ బాధలు, ఈ పొల్యూషను తరువాత వారు తీసుకున్న చర్యలు సైమల్టేనియస్‌గా అభివృద్ధి చెందుతూ ఉంటాయా ? దీనికి అరికట్టడానికి ఏదైనా ఒక స్పెసిఫిక్ లిమిటు పెట్టండి. పంచవత్సరం లోపల దీనిని అరికడతాము, ఒక రెండు పేజీలో దీనిని తీసి వేస్తాము. కొంత కాలంలో ఇది రాదు. ఇటువైపున ఉండదు. తల ఎత్తదు అని, మీ యిష్టము వచ్చిన చర్యలు తీసుకోండి. ఏమి చర్యలు అని నేను అడగడం లేదు. తరువాత చెప్పండి కావలసి వస్తే; కనీసం దీనికి పూచి తీసుకొని, దీనికి భాధ్యత తీసుకొని ఇందుకోసము మేము కంకణము కట్టుకున్నాము అని ఒక స్పెసిఫిక్ లిమిటు పెట్టి మీరు ముందుకు వెడుతారా ?

శ్రీ పి నాగేశ్వరరావు :—తప్పకుండా గట్టిగా చర్య తీసుకుంటాము. ప్రభుత్వము దృఢ నిశ్చయముతో ఉంది. తప్పకుండా చర్యలు తీసుకొని ఆ పొల్యూషను అనేది రాకుండా చేయాలని ప్రభుత్వము యొక్క దృఢమైన సంకల్పము.

శ్రీ పి హెచ్. రాజేశ్వరరావు (నిర్మల్) :—మంత్రిగారి సమాధానం సంతృప్తి కరం అని మళీ మళీ అడగడంలో ఉద్దేశము ఏమిటంటే దశాబ్దాల నుంచి

ఇదే శాసన సభ వేదిక నుంచి మంత్రులు చెబుతూ ఉన్నారు కొన్ని కఠినమైన చర్యలు తీసుకుంటాము అని. ఇంకా ఏమి చర్య తీసుకున్నట్టు కనబడ లేదు. అందుచేత ఇదమిద్దంగా కాల పరిమితిలో ఇలాంటి చర్యలు తీసుకుంటాము అని సమాధానం ఎపుడు ఇప్పిస్తారు ?

(శ్రీ వి. నాగేశ్వరరావు :— అతి తొందరలో తప్పకుండా చర్యలు తీసుకుంటాము.

(శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—ఇది ముఖ్యమంత్రిగారు కలుగజేసుకొని చూడవలసిన అవసరం ఉంది. ఎందుకంటే వారు విశాఖపట్టణం వచ్చినప్పుడు ఈ పొల్యూషను గురించి మళ్లీ నేను వచ్చేటప్పటికి దీనిని అరికట్టాలి అనే పద్ధతిలో అక్కడ జనానికి హామీ ఇచ్చారు అధికార్లకు ఆదేశాలు ఇచ్చారు. విశాఖ పట్టణం అనేది చాల ముఖ్యమైన కేంద్రము ఈ పొల్యూషను బాధ పొగొట్ట డానికి ఒక ఖచ్చితమైన కాలము పెండు పెట్టి అమలు చేస్తామని ముఖ్య మంత్రిగారు కలుగజేసుకొని ఏమైనా ఇవ్వడానికి తయారు అవుతారా ?

డాక్టరు ఎం. చెన్నారెడ్డి :— నేను మళ్లీ వచ్చేపటికి అని కాదు. తగిన చర్య తీసుకోమన్నాను బోర్డు వారు వెళ్లి తగిన చర్య తీసుకుంటారు.

(శ్రీ భాట్టం శ్రీరామ మూర్తి — ఏదైనా పద్ధతిలో ఇంత కాలము లోపల బోగొడతాము అని చెప్పి చేయాలి. ప్రతి దానికి కాలము పెండు పెట్టి ఖచ్చిత మైన నిర్ణయం తీసుకుంటున్నాము అని చెబుతూ ఉంటారు వెళ్లిన చోటల్లా అంటూ ఉంటారు దీని విషయంలో ఏమి ఆలోచించారు, తగు నిర్ణయానికి ఇంకా ఎందుకు రాలేదు ? దీనిని ముఖ్యమంత్రిగారు తొందరగా చేయిస్తారా ?

డాక్టరు ఎం. చెన్నారెడ్డి —స్థూలంగా కాలము లిమిట్ పెట్టడం సాధ్యం కాదు పాతవి ఎన్నెన్ని ఉన్నాయో పొల్యూషను బోర్డులో గౌరవనీయ మంత్రి గారు చూసి దానిని ఎంక్వయిర్ చేసి చూస్తారు ఇక కొత్త వాటికి పర్మిషను ఇచ్చేప్పుడు ఇవి అన్ని చూసి పూర్తి చేయాలనే ఒక పరతు కూడా ఉంది పొల్యూ షను బోర్డు మొదటి నుంచి పని చేయని మాట నిజమేగాని ఇప్పుడు లైసెన్సు ఇచ్చే ప్పుడే దానిపైన తప్పని సరిగా పాటించవలసిన బాధ్యత ఉంది. తరువాత మళ్లీ ఆదేశాలు కూడా డిపార్టుమెంటు వారు ఇస్తారు.

Air Pollution at Visakhapatnam

232 —

*3532 Q. Sri P. Sreeramamurthy (Amadalavalsa) : —Will the Minister for Municipal Administration be pleased to state :

(a) whether it is a fact that there was air pollution at Visakhapatnam during November, 1978.

(b) the number of persons affected due to the said pollution, and

(c) the steps taken for prevention of the same ?

శ్రీ వడ్డె నాగేశ్వరరావు :—(ఎ) 1978, నవంబరులో వాతావరణం కలుషిత మైనట్లు ఎట్టి నిర్దిష్టమైన నివేదికలు అందలేదు.

(బి), (సి) —ఈ ప్రశ్నలు ఉత్పన్నంకాదు.

శ్రీ పి సుబ్బయ్య :—విశాఖపట్టణము పారిశ్రామికంగా చాల అభివృద్ధి చెందుతున్న పట్టణం ఒక్కడ నీటి కాలుష్యమే కాకుండా వాయు కాలుష్యము కూడా అక్కడ ప్రజలను బాధిస్తున్నది అన్నది స్పష్టమైన విషయము. ఇందులో మంత్రిగారు తమ దృష్టికి రాలేదు అంటున్నారు కాబట్టి మంత్రిగారు పునరాలోచన చేసి అటువంటి వాటిపైన నిర్దుష్టమైన చర్యలు తీసుకుంటారా ?

శ్రీ వడ్డె నాగేశ్వరరావు :—నిర్దుష్టమైన నివేదిక అందలేదు అన్నారు అక్కడ ఆ రోజు పేపరులో వచ్చిన మాట నిజమే మేము శివాజీ గారిని అడిగాము. కలుషితం అయిన మాట వాస్తవమా అని వారిని అడిగితే, వారు ఒపినియన్ ఇచ్చారుగాని నిర్దుష్టముగా ఏమీ లేదు.

శ్రీ పి శ్రీరామమూర్తి :—పేపరులో వచ్చినటువంటి విషయం మినిష్టరుగారు కూడా చూశాము అని అని చెప్పారు. ఈ పొల్యూషను బోర్డులో మెంబరు పొల్యూషను శివాజీరావుగారు కూడా స్టేటుమెంటు ఇచ్చారు అందుచేత మనం డాక్టిక్ ఏక్షన్ మీరు తీసుకోవాలి. వారు ఇచ్చిన ఇన్ఫర్మేషను తీసుకవచ్చి మెంబర్సుకి సరఫరా చేస్తారా ?

శ్రీ వడ్డె నాగేశ్వరరావు —ఆ రోజున శివాజీగారిని తర్వాత అర్జన్ డెవలప్ మెంటు వారిని సలహా అడగడం జరిగింది. అయితే వారి దగ్గర పొల్యూషను అయిందా అని తెలుసుకోడానికి పనిచేయ్చే యంత్రాలు ఏమీ లేవు, అందుచేత ఖచ్చితముగా నిర్దుష్టముగా ఈ ఫెక్టరీనుంచి పొల్యూషను వచ్చింది, ఏ రకంగా పొల్యూషను వచ్చింది అవి లేనందువల్ల ఇప్పుడు వాటి కోసము మేము ప్రయత్నం చేస్తున్నాము. దాంట్లో మొట్టమొదట పెట్రోలిమినరీ సర్వే చేశారు కొన్ని సూచనలు ఇచ్చారు డిటేల్డు సర్వే కావాలి అన్నారు. డిటేల్డు సర్వే చేస్తే ఏ పొల్యూషను ఏ ఫ్యాక్టరీ నుంచి వస్తున్నది అని తెలుసుకోవాలి. నేషనల్ ఎన్విరానిమెంట్ ఇంజనీరింగు ఇన్స్టిట్యూట్ ఆఫ్ నాగపూరు వారిచేత చేయించాము.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—ఇప్పుడు కలుషితమైన వాతావరణం ఏర్పడిందా లేదా అనేది ఒకటి, దాని మీద రిపోర్టు వచ్చిందా లేదా అనేది ఒకటి వాతావరణం ఏర్పడింది అనే మాట వారు అంగీకరించారు. పోతే రిపోర్టు మాత్రము రాలేదు అన్నారు కలుషితమైన వాతావరణం మొత్తం అంతా వ్యాపించి ఈ రకంగా ఉంది కాబట్టి వేరే రిపోర్టు అవసరం అనే ఉద్దేశంతో వారు మానివేశారా ? లేకపోతే ఈ వాతావరణం తోటి ప్రజలు ఎడ్జస్టు కావాలి అనే ఉద్దేశంతో రిపోర్టు ఇవ్వక్కరలేదు అని మానేశారా ? ఇటువంటి వాటిమీద రిపోర్టు తెప్పించుకొని చర్య తీసుకోడానికి ప్రభుత్వము ఏమైనా ప్రయత్నం చేస్తుందా ?

శ్రీ వడ్డె నాగేశ్వరరావు — మేము మానేరు లేదు. వాతావరణం కలుషితం అవుతుందని అనేది తెలుసుకోవాలని వారు ఇన్‌స్టిట్యూట్ వారిని అడగడం జరిగింది. వారు ప్రిమినరీ రిపోర్టు ఇచ్చారు. ఈ ఫాక్ట్ నుంచి ఈ పొల్యూషను ఉంది అని ఖచ్చితమైన రిపోర్టు వస్తుంది. డిటేల్డు రిపోర్టు ఇంకా రావలసి ఉంది. అది వచ్చిన తరువాత చానిని బాగుచేసే అవకాశం ఉంది.

శ్రీ భాట్టం శ్రీరాము మూర్తి :—ముందు ఏమీ రిపోర్టు రాలేదు అన్నారు ఇప్పుడేమో పెర్‌లిమనరీ రిపోర్టు వచ్చింది అన్నారు. ఎట్లా చెప్పండి. మీరు తయారు చేసిన ఆన్సరు మళ్లీ ఒక సారి మీరు రిక్టిస్టు చేసుకోండి. మొదట లేదని తరువాత ఉంది అని ఈ రకంగా చెప్పడం బాగాలేదు. ఇది నా విజ్ఞప్తి. మీరు దయతో నోటు చేయండి.

Installation of Hydro-Electric Project at Kuntala Waterfalls in Boath Taluq

233—

*299 Q -Sri T Amar Singh (Boath) —Will the Minister for Finance and Power be pleased to state

(a) whether there are any proposals to install a Hydro-Electric Project at Kuntala water falls in Boath Taluq, Adilabad District, and

(b) if so, the stage at which the matter stands?

ఆర్థిక, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి (శ్రీ జి. రాజారాం) —

(ఎ) అవునండీ.

(బి) ఆ పథకం ప్రతిఫలదాయకం కాదని కనుగొనబడినందున, ఆపి ఉంచ బడింది.

శ్రీ టి. అమరసింగు —అది చాల మంచి జలాశయము. దానిపైన ఈ ప్రాజెక్టు నిర్మాణం చేస్తే కర్షకులకు, ఇండస్ట్రీస్ ఎలక్ట్రిసిటీ ప్రొడ్యూస్ చేయడానికి వీలుంటుంది. మరి దీనిని ఎందుకు నిలిపివేయడం జరుగుతున్నది?

శ్రీ జి. రాజారామ్ —సర్వే చేసి ఎస్టిమేటు చేసిన తరువాత ఆ పథకం ప్రతిఫలదాయకం కాదని అనుకున్నాము. దానిపైన రిటర్న్ అనేది చాల తక్కువ రావడమే కాకుండా ప్రతి సంవత్సరము 34 లక్షల రూపాయలు రికరింగు లాసు అవుతాయి. అందుకొరకు దానిని ఆపినాము.

శ్రీ ఎం ఓంకార్ .—అది రిమ్యునరేటివ్ స్కీముగా ఉండాలి అంటే కనీస ప్రమాణాలు ఏమిటి?

Mr. G. Rajaram :—Final return on any project must be 15% Here the question of only 6.5 The cost involved is according to estimates in 1976—77, 974.5 lakhs. This generation cost per unit comes to 22 5 paise.

Collection of Current Consumption Charges for Agricultural Connections

234-

*2024 Q -Sri K Govinda Rao (Anakapally) —Will the Minister for Finance and Power be pleased to state:

(a) whether the Government propose to collect the electricity bills in respect of agricultural connections once in every half-year instead of every month, and

(b) if so, when the said proposal would be implemented?

(శ్రీ జి. రాజారాం):—(ఎ) అవునండీ. ఆ ప్రతిపాదన సూత్రప్రాయంగా అంగీకరించబడింది. ఈ పథకం ఎంపిక చేయబడిన ప్రాంతాలలో మొదట పరీయోగాత్మక ప్రాతిపదికపై అమలు జరుపబడుతుంది.

(బి) 1978 డిశంబరు నుండి 1979 మే వరకు గల 6 నెలల కాలానికి ఇది అమలు జరుపబడుతుంది. అప్పుడు ఆ కాలానికి బిల్లులను 1979 జూలైలో చెల్లించవచ్చు.

9-10 a. m.

(శ్రీ కె. గోవిందరావు:—వారు సూత్రప్రాయంగా ఆమోదించామని అన్నారు. రాష్ట్రంలో దీనిని అమలు జరపడానికి ఎప్పటికి పూర్తి అవుతుంది?

(శ్రీ జి. రాజారాం:—ప్రస్తుతానికి మూడు రెవెన్యూ ఆఫీసు ప్రాంతాలలో అమలు జరపాలని ఆదేశాలు ఇచ్చాము. అందులో ఒకటి చిత్తూరు జిల్లాలోని చిత్తూరు రెవిన్యూ ఆఫీసు, రెండవది తూర్పుగోదావరి జిల్లాలోని సామర్లకోట రెవిన్యూ ఆఫీసు మూడవది కరీంనగర్ జిల్లాలోని కరీంనగర్ సౌతు రెవిన్యూ ఆఫీసు.

(శ్రీ ఎమ్. ఓంకార్:—ఈ 6 నెలలకు ఒకసారి బిల్లుతీసుకునే విషయమై ఆరునెలలకు ఒకసారి బిల్లు తీసుకునే విషయమై ఆరు నెలలకు సరిపోయే డిపాజిట్ మొదట కట్టించుకున్న తరువాత మాత్రమే అప్పుడు ఈ స్కీము అమలు జరపడానికి నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. నిజమేనా? అదే అయితే 6 నెలల డబ్బు ముందే డిపాజిట్ పెట్టుకొన్న తరువాత మీరు ఇచ్చే కన్‌సెషన్ ఏమిటి? దీనిని మారుస్తారా?

(శ్రీ జి. రాజారాం:—6 నెలల డిపాజిట్ ఇప్పుడు ఇన్‌సిస్టు చేయడంలేదు. ఇప్పుడు ఉన్న డిపాజిట్ మీదవే కార్యక్రమం నడిపిస్తున్నాము.

(శ్రీ పి. వెంకటరావు (నూకవీడు):—ఒకవేళ 6 నెలలకు వచ్చి ఆ పంట అమ్మలేక కట్టలేని పరిస్థితి వస్తుంది. అప్పుడు డిస్‌కనెక్టు చేయడం జరుగుతుంది. అందువల్ల పీనల్ ఇంట్రెస్టు అని పెట్టుకుని, డిస్‌కనెక్షన్ కాకుండా, ఆ పీనల్ ఇంటెరెస్టుతో రైతుల నుంచి కట్టించుకునేందుకు మార్గం ఏమన్నా ఆలోచిస్తారా?

Sri G. Rajaram .—In the Act, it is provided that only for non. payment of Bills, the action proposed is disconnection and not penel interest

(శ్రీ పూల సుబ్బయ్య —గార్లమడుగులో ఉన్న రైతాంగం బిల్లును స్టేట్ బ్యాంక్, బ్రాంచిలో కట్టాలని మీ ప్రభుత్వం జారీ చేశారు. Financial Advisor & Chief Accounts Officer, Collection of electricity consumption bill through banks like State Bank of India అని చెప్పి ఉత్తర్వులు ఇచ్చారు రైతాంగం పోయి 10, 15 మైళ్ళలో ఉన్న బ్యాంకులలో కట్టడం సాధ్యమా? ఆ ఉత్తర్వులు రద్దు చేసి, గ్రామాలలో పోస్టాఫీసులు వున్నాయి కదా, వాళ్ళకు వసూలు చేసే అధికారం యిస్తారా?

(శ్రీ జి. రాజారాం : గ్రామాలలో పోస్టాఫీసులలో మనియార్డరు చేయవచ్చు. పోస్టాఫీసు ద్వారా పంపించండి.

(శ్రీ పూల సుబ్బయ్య :— పోస్టాఫీసులో డిపాజిట్ చేయమంటే చేస్తారు, పోస్టల్ ద్వారా పంపించమంటే రైతాంగానికి ఎమ్.ఒ. చార్జిలు దండగ కదా. నేను వారితో మాట్లాడినప్పుడు గ్రామాలలో ఉండే పంచాయితీల ద్వారా గాని లేక పోస్టాల్ ద్వారా గాని పంపుకునే సదుపాయం కలుగజేస్తామని చెప్పారు. కాబట్టి పోస్టల్ ద్వారా కట్టుకునేదానికి సదుపాయం కలుగజేయండి. బ్యాంకులలో పోయి ఎలా కట్టగలరు? ఈ ఉత్తర్వు ఏమిటి?

(శ్రీ జి. రాజారాం :—బ్యాంకులలోనే కట్టాలి అని ఏమీ లేదు. ఎమ్.ఒ. చేయవచ్చు. ఏజెన్సీల ద్వారా డ్రాఫ్టు కూడా పంపవచ్చును

(శ్రీ పూల సుబ్బయ్య :—అట్లా అయితే 21-2-79న ఈ ఉత్తర్వు ఎందుకు జారీ చేశారు? దానివల్ల రైతాంగానికి అన్యాయం జరుగుతుంది. కష్టాలు కలుగుతాయి. ఈ ఉత్తర్వు మీరు అవుచేయించండి. ఆ తర్వాత కోర్సు ఏమిటో అలోచిద్దాము.

(శ్రీ జి. రాజారాం :—ఏమి ఇబ్బంది వస్తుందో నాకు అర్థం కావడం లేదు. మా బిల్ కలెక్టరు గ్రామానికి పోతుంటాడు. అక్కడ అతనికి ఇవ్వవచ్చును. లేక ఏమ్. ఒ. పంపించవచ్చును. బ్యాంకులో కట్టవచ్చు. ఒక బ్యాంకులలోనే చెల్లించాలని ఎక్కడ లేదు

(శ్రీ నిమ్మలపూడి రాజేశ్వరరావు :— రైతులు అనేక కారణాల వల్ల సకాలంలో బిల్లులు చెల్లించకపోతే డిస్‌కనెక్టు చేస్తున్నారు. లేక పెనాల్టీ వేస్తున్నారు. పంటలు ఇంకా చేతికి రానప్పుడు, ఎట్టి పరిస్థితులలోను కూడా పొలం పైన పంట ఉన్నప్పుడు డిస్‌కనెక్టు చేయకూడదు. హార్వెస్టు అయిన తరువాతనే బిల్లు వసూలు చేయాలి. అనే పద్ధతిలో మీ ఆదేశాలు సవరించి రైతాంగానికి తోడ్పడుతారా? ఎందుకంటే పంటలు ఉండగా డిస్‌కనెక్టు చేస్తే పెనాల్టీ కాదు కదా, వారి ఆదాయం అంతా సర్వనాశనమైపోతుంది. కాబట్టి పంటలు ఉండగా ఏ పరిస్థితులలో కూడా డిస్‌కనెక్టు చేయకూడదు అని చెపుతారా?

(శ్రీ జి రాజారాం :—దాని దృష్ట్యానే ఆరు, ఆరు మాసాలకు కట్టాలని ఎలా పెట్టామంటే డిసెంబరులో పంటలు వస్తాయి. జనవరిలో కట్టాలి అన్నాము. మళ్ళీ జూలైలో చెల్లించాలి అన్నాము. కానీ పంట ఉన్నప్పుడు డిస్‌కనెక్టు చేయకూడదు అంటే చేతికు 18 మాసాలు ఉంటుంది. 18 మాసాలవరకు డిస్‌కనెక్టు చేయవద్దంటే ఎలా?

(శ్రీ) పి. వెంకటరావు —మేము బోర్డరు వైపు నష్టం లేకుండా నూట్లాడుతున్నాము. ప్రభుత్వం పట్టిపీరాలనే స్టాప్యుటరీ ప్రొపజల్ పెట్టి వారి [illegible] చేసింది. ప్రతిసెలా కట్టడానికి రైతు ఉద్యోగి కాడు. మీరు డిసెంబర్ జనవరి నాటికి ఎనిమిది 15 రోజులు కాపిండా నెలలో, రెండు నెలలో వైపు ఇచ్చి, మానివేసి ఇబ్బందులు తీసుకొంచే, ఎప్పుకుండా రైతు కడతాడు అటువంటి వీలు లేకపోతే ప్రభుత్వం ఇంటిలో ఉన్న మంగళసూత్రం తాకట్టు పెట్టుకొనో, ఇల్లు తాకట్టు పెట్టుకొనో కట్టాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నాడు. కాబట్టి ఈ ప్రొపజల్ ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను.

(శ్రీ) బి. రాజారాం —ఇప్పుడు కూడా ట్రేసింగ్ పిరియడ్ 15 వారాలు ఉంది.

(శ్రీ) సి.హెచ్. విఠల్ రెడ్డి :—కేబినెట్ నిర్ణయం చేసింది ఏమంటే ఒక్కసారి బిల్లులు పెట్టడంలో 6 నెలలను విద్యుచ్ఛక్తి బిల్లు తీసుకోవాలని, ప్రభుత్వం ఇలా నిర్ణయం చేసింది కాబట్టి దానిని వెంటనే అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటారా?

(శ్రీ) బి. రాజారాం :— అమలులో పెట్టాము కానీ ప్రయోగాత్మకంగా మూడు జిల్లాలలో ఇప్పుడు పెట్టాము.

(శ్రీ) సి.హెచ్. విఠల్ రెడ్డి (నరసాపూర్) :—మూడు జిల్లాలలో ప్రవేశ పెట్టవలసిన అవసరం ఏమి వచ్చింది? కేబినెట్ నిర్ణయాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయడానికి చర్య తీసుకుంటారా?

(శ్రీ) జి. రాజారాం —వారే కేబినెట్‌లో ఉన్నట్లు చెబుతున్నారు

(శ్రీ) పూల సుబ్బయ్య :—రైతు నాయకులతో సంప్రదించాము. రైతుకు ఆరు నెలలకు ఒకసారి పంట వస్తుంది కాబట్టి సంవత్సరానికి రెండు సార్లు వసూలు చేయండి అన్నారు. వాయిదా వేస్తాము అన్నారు. ఇప్పుడు రైతులకు ఉన్న ఇబ్బందుల దృష్ట్యా దానిని అమలు జరుపుతారా? రైతులయెడ మీరు సహృదయత ప్రదర్శిస్తారా?

(శ్రీ) జి. రాజారాం —దీని విషయం చాలా భిన్నాభిప్రాయాలు ఉన్నాయి సూటికి 80 మంది చిన్నరైతులు దీనికి విరుద్ధంగా ఉన్నారు. 6 మాసాలకు ఒకసారి చెల్లించడానికి మాకు ఇబ్బంది ఉంది. నెలనెలా తీసుకోమని చెప్పడం జరిగింది. 6 మాసాల పద్ధతిని ఈ మూడు ప్రాంతాలలో ప్రయోగం చేస్తున్నాము. అది విజయవంతం అయితే ఇతర ప్రాంతాలలో పెడతాము.

(శ్రీ) సి.హెచ్. విఠల్ రెడ్డి :—రైతులనుంచి నెలకు ఒకసారి కడతామని, అర్జీలు వచ్చాయా?

(శ్రీ) జి. రాజారాం :—వేలకొద్దీ వచ్చాయి,

(శ్రీ) ఎస్.వి. వెంకటేశ్వర చౌదరి (చిత్తూరు) —పంటలు ఉన్నప్పుడు డిస్కనెక్టు చేస్తే పంటలు పాడవుతాయి, ఆ విధంగా లేకుండా దానిపైన పీనల్ ఇంటెరెస్టు వేసుకొని చేస్తే బాగుంటుందని గౌరవసభ్యులు చెప్పినప్పుడు, మంత్రి

చెరుకు తోటలు సంవత్సరం అంతా ఉంటాయి, సంవత్సరం అంతా ఉన్నప్పుడు ఇక డిస్ట్రిబ్యూట్ చేసే పద్ధతి ఎట్లా వస్తుంది అని అన్నారు. చెరుకు తోటలు సంవత్సరమంతా ఉంటాయని అన్నప్పుడు, మూడు నెలలకు ఒకసారి కట్టాలంటే, చెరుకు వేసే రైతు మూడు నెలల మధ్యలో ఎక్కడ ఉండండి తెచ్చి కడతాడు? అటువంటి వారికి మన్సరాని పద్ధతులు చేసే వీలున్నదా? చిన్న రైతులు చాలామంది సర్కిల్ నెలా కడతామని అంటున్నారు. చెరుకు రైతుల దగ్గిర సంవత్సరానికి వసూలు చేసుకోండి, నెలనెలా కట్టే వారిదగ్గిర అలా కట్టించుకోండి. అలా చేయడానికి వీలు ఉన్నదా?

(శ్రీ వి. రాజగోపాల్ :—చెరకు పండించేవారు మొత్తం 10 ఎకరాలలోనూ 9-20 a.m
చెరకు పండించరు చిన్నవారిలో మీరు మరగకాయలు కూడా వేస్తారు. దానితో కట్టవచ్చు

(శ్రీ ఎ. ఈశ్వర్ రెడ్డి (నిజామాబాద్) :—ఎలక్ట్రిసిటీ బిల్లులు కట్టడం రైతులకు చాలా ఇబ్బందిగా ఉంది. అందుకని దీనిని మనము మోటారు వెహికల్స్ టాక్సులు ఏ విధంగా పోస్టాఫీసులలో కడుతున్నామో అలాగే ఈ బిల్లులు కూడా పోస్టాఫీసులలో వేసే ఏదైనా పద్ధతిని ఎవరయినా వ్యక్తిని పెట్టి కలక్ట్ చేసే పద్ధతి ఏమయినా చేస్తారా?

(శ్రీ వి. రాజగోపాల్ :—మేము ప్రయత్నము చేశాము. Postal authorities have not accepted to take up this responsibility.

Completion of Polavaram Project on Godavari River

235-

*3669 Q Sarvasri Nallapareddy Sreenivasul Reddy (Venkatagiri) and M. Yerraiah Reddy (Yellandu):—Will the Minister for Major Irrigation be pleased to state:

(a) whether the State Government have sent the Project Report on the Proposed Polavaram Project on the River Godavari to the Central Water and Power Commission;

(b) the estimated cost of Polavaram project;

(c) whether it is a multipurpose project; and

(d) when will the work be started and completed?

పెద్దతరహా నీటిపారుదల, వాణిజ్య పన్నుల శాఖ మంత్రి (శ్రీ జి.వి. సుధాకరరావు):

(ఎ) అవునండీ.

(బి) ప్రథమ దశ మొదటి స్టేజి అంచనా వ్యయం రూ. 298.50 కోట్లు, యావత్తు పథకపు అంచనా వ్యయం రూ. 550 కోట్లు.

(సి) అవునండి.

(డి) భారత ప్రభుత్వం నుండి అనుమతి పొందిన తరువాత, ప్రణాళికా నిధుల లభ్యతపై ఆధారపడి పని ప్రారంభించబడుతుంది. నిధుల లభ్యతను ఆధారంగా చేసుకొని, పని ప్రారంభించిన సంవత్సరం నుండి 7 సంవత్సరాల వ్యవధిలోపల ప్రాజెక్టును పూర్తి చేయుటకు కార్యక్రమం రూపొందించబడింది.

(శ్రీ) నల్లా రెడ్డి (శ్రీనివాసుల్ రెడ్డి :— దీనిని సెంట్రల్ వాటర్ అండ్ పవర్ కమిషన్ ఆమోదించిందా? మల్టీ పర్పస్ ప్రాజెక్టుగా దీనిని ఒప్పుకున్నారు. ఈ మల్టీపర్పస్ అనేది ఏ ఏ పర్పసెస్ కి ఉపయోగపడుతుంది ?

(శ్రీ) జి.వి. సుధాకరరావు :—డిశంబరు, 1978లో సెంట్రల్ వాటర్ అండ్ పవర్ కమిషన్ కు ఈ పథకం పంపబడింది ఇప్పటికి వారి దగ్గర నుండి ఎలాంటి సమాధానం అందలేదు. బహుశా వారు ఈ ప్రాజెక్టును వివరంగా చూస్తూ ఉండవచ్చు. మల్టీ పర్పస్ అంటే నేవిగేషన్, ఇరిగేషన్ అండ్ హైడల్ పవర్ — ఈ మూడు కలిసినప్పుడు మల్టి పర్పస్ ప్రాజెక్టుగా పరిగణించబడుతుంది.

(శ్రీ) కె. గోవిందరాసు :— ఒక వేళ స్టీలు ప్లాంటు వచ్చినప్పుడు దానికి పోలవరం బాండేజ్ లేకుండా యింకో మార్గంలేదు కాబట్టి దానికి పర్మిట్ చేయడంకోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుంటుందా ?

(శ్రీ) జి. వి. సుధాకరరావు :—స్టీలు ప్రాజెక్టు కొరకు తాత్కాలికంగా వేరే ఏర్పాటు చేయడం జరుగుతుంది. బహుశా వారికి తెలిసే ఉంటుంది పట్టిసీమ ప్రాజెక్టు ద్వారా వైజాగ్ స్టీలు ప్లాంటుకు నీరు పంపడం జరుగుతుంది రెండవ విషయం సెంట్రల్ ఇరిగేషన్ డిపార్టుమెంటు వారు స్టీలు ఫ్యాక్టరీకి నీళ్లు పంపాలని చెబితే అది మా సమస్య మీది కాదు అది ఇండస్ట్రీస్ డిపార్టుమెంటుది మీది ఇరిగేషన్ కు సంబంధించిన ప్రాజక్టే. మీరు ఇరిగేషన్ గురించే మాట్లాడండి. స్టీలు ప్లాంటుకు నీళ్లు కావాలని మాత్రం మీరు మాకు చెప్పవలసిన అవసరం లేదు? మేము వినదలచుకోలేదని చెప్పాను.

(శ్రీ) కాట్టం (శ్రీరామమూర్తి :— డిశంబరు 1978లో సెంట్రల్ వాటర్ అండ్ పవర్ కమిషన్ కు ఇది వెళ్లదని అన్నారు. నేటి వరకు జవాబు రాలేదు. కాబట్టి ఫార్మల్ గా వారిని పంపితే జరిగే పని కాదు కాబట్టి ప్రత్యేకించి దీనిని పర్సూ చేసేందుకు ఏమయినా అదనపు ప్రయత్నాలు జరుగుతున్నాయా? రెండు—ఇది చాలా ముఖ్యమైన ప్రాజెక్టు ఇది తొందరలో చేబట్టబోతున్నామని పదే పదే పత్రికలలో పెద్దలు చెబుతున్నారు. ఈ సంవత్సరం దీనిని ప్రారంభించేందుకు ఏదయినా ఫైనాన్సియల్ ప్రొవిజన్ ఉందా ? ఎందుకంటే కేవలం టెక్నికల్ సాంక్షను వారి దగ్గరనుండి రావడమే కాకుండా **With any financial provision is this Government ready !**

(శ్రీ) జి వి. సుధాకరరావు .— ఫైనాన్సియల్ ప్రొవిజన్ అన్నది సెంట్రల్ వాటర్ అండ్ పవర్ కమిషన్ ఒప్పుకొన్నప్పుడు, ప్లాన్ ఎలొకేషన్ జరిగినప్పుడు ఫైనాన్సియల్ కమిట్ మెంటు అనేది వస్తుంది కాని ప్రిలిమినరీ ఇన్ వెస్టిగేషన్ కొరకు సరిపోయేంత నిధులు యివ్వడం జరిగింది. దానివలన ఇన్ వెస్టిగేషన్ కూడా పూర్తయింది.

(శ్రీ) పి. వెంకటరావు :—మల్టీ పర్పస్ ప్రాజెక్టని ఒప్పుకున్నారు. దీనికి నేషనల్ ఇంపార్టెన్స్ ఉంది. గతములో మనము నాగార్జునసాగర్ తీసుకొనడం మూలముగా ఇంకొక డెవలప్‌మెంటల్ ఏక్టివిటీ గోలికి స్టేట్ గవర్నమెంటు పోలేకపోయింది. దీనికి నేషనల్ ఇంపార్టెన్సు ఉన్న దృష్ట్యా బ్రాహ్మా, నంగాల్ హీరాకుడ్ ప్రాజక్టులను ప్లానింగ్ కమిషన్ ఏ విధంగా వాటిని నేషనల్ ఇంపార్టెన్సు ప్రాజెక్టుగా కన్సిడర్ చేసి తీసుకున్నారో అలాగే దీనిని కూడా కేంద్ర ప్రభుత్వం తీసుకొని ఖర్చు పెట్టాలి. లేకపోతే మొత్తం అంతా ఈ ప్రభుత్వం నెత్తిన వేసుకొని కొత్త ప్రాజెక్టులు షేప్ చేయకుండా మిగతా డెవెలప్‌మెంటల్ ఏక్టివిటీని స్టాల్ చేసుకొనే పరిస్థితి ఉంటుంది అందుకని సెంట్రల్ గవర్నమెంటు దీనిని తీసుకునే దానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రయత్నం చేస్తుందా ?

(శ్రీ) జి. వి సుధాకరరావు :—నేషనల్ ప్రాజెక్టు క్రింద కేంద్ర ప్రభుత్వం తీసుకుంటే మాకు సంతోషం, కాని ఇప్పటి దో పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం దీనిని నేషనల్ ప్రాజక్టు క్రింద తీసుకునేటందుకు సిద్ధముగా లేదు.

श्री ज्ञानप्रकाश —यह बहुत पहले की परियोजना है । इस परियोजनाके अन्तरगत कितें मेगावाट बिजली का उत्पादन होगा और कितने एकड भूमि की सिचाई होगी । और क्या यह पबलिक सेक्टर मे है या प्राईवेट सेक्टर मे ?

(శ్రీ) ఖాట్టం (శ్రీ)రామమూర్తి :—ఇప్పుడు కనీసం ఇది ఈ సంవత్సరం ప్రారంభించబోతున్నాము, లేదా రెండు సంవత్సరాలలో ప్రారంభించబోతున్నాము అది ఏదయినా ఒక అంచనా ఉందా ?

మిస్టర్ స్పీకరు :—వారి దగ్గర నుంచి రాలేదు

(శ్రీ) ఖాట్టం (శ్రీ)రామమూర్తి ;—అది నాకు తెలుసు. ఈ పని ఇప్పటిలో చేయగలుగుతాము, ఇటువంటి నిర్ణయం కాని, ఇటువంటి ఆలోచన కాని, ఇటువంటి ఆశయం కాని ప్రభుత్వానికి ఏమయినా ఉందా ? ఉంటే అది ఆలోచిస్తారా ?

(శ్రీ) జి.వి. సుధాకరరావు —నేను పదేపదే మనవి చేశాను. ఎంతవరకయితే కేంద్రము నుంచి (సెంట్రల్ వాటర్ అండ్ పవర్ కమిషన్), ప్లానింగు కమిషన్ అమోదము అయిందో అంతవరకు రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో ఏమీ చేసేది లేదు. గౌరవసభ్యులకు ఉన్న ఆవేదన. ఆందోళన మాకు కూడా— ప్రభుత్వానికి కూడా ఉంది. ఈ ప్రాజెక్టును తొందరలో కంప్లీట్ చేయాలనే కుతూహలం మాకు కూడా ఉంది. మేము కూడా గుర్తిస్తున్నాము. కాని ఎంతవరకు కేంద్ర ప్రభుత్వం. ప్లానింగు కమిషన్ అనుమతికి అంగీకరించదో, నిధులు కేటాయించదో అంతవరకు దీనిపైన పని ప్రారంభించడం సాధ్యం కాదు.

Objection of Orissa Govt. to the Increase of Height of Polavaram Dam

236

* 3621-Q. **Sri Kasu Venkata krishna Reddy (Narasaraopet) - Will the Minister for Major Irrigation be pleased to state :**

(a) whether it is a fact that the Orissa Government have objected to the increase in the hight of Polavaram Dam on Godavari river, and

(b) if so, the action taken by the Government in the matter ?

(శ్రీ జి.వి. సుధాకరరావు :—

(ఎ) అవునండీ.

(బి) 1978, డిశంబరు 15వ తేదీ హైదరాబాదులో జరిగిన సమావేశంలో ఈ ప్రాజెక్టు నిబంధనలను మట్టం ఎత్తును ÷ 50.00 అడుగులకు పెంచడానికి ఒరిస్సా ప్రభుత్వంతో ఒప్పందం కుదిరింది

(శ్రీ ఎ వాసుదేవరావు (ఖమ్మం) —ఆ ఒప్పందం వివరాలు సభ ముందు పెడతారా ?

(శ్రీ జి. వి. సుధాకరరావు —సభ ముందు పెట్టడానికి నాకేమీ అభ్యంతరం లేదు ఆ వివరాలు చెప్పమన్నా సిద్ధముగా ఉన్నాను.

9-30 a m. మిస్టర్ స్పీకర్ ఇప్పుడు టైం లేదు. అది సభావేదిక మీద పెట్టండి.

Clearance from the Govt of India for Starting Work on Polavaram Barrage

237—

*2296-P Q.- Sri S Alwar Das (Visakhapatnam).-Will the Minister for Major Irrigation be pleased to state:

(a) whether it is a fact that orders were issued by the Government to take up north canal of Pochumpadu Project immediately to feed Adilabad district without even submitting phase II of Pochampadu Project in which north canal is included, to the Government of India, and getting the clearence of Central Water and Power Commission and Planning Commission; and

(b) if so, the reasons for not taking similar expenditious steps to start work immediately on Polavaram Barrage which is the life of northern Andhra pending clearence from Government of India?

Sri G. V. Sudhakar Rao :— (a) Yes, Sir, since the Stage-II estimate is a continuing scheme of the main Profect estimate, and that the Stage-II estimate has been sent to Central Water Commission and Planning Commission for clearance This procedure has also been adopted in respect of other project like, Vamsadhara and Janjhavathi.

(b) There is difference between Pochampad, Vamsadhara and Janjhavathi Projects., and the Polavaram Project While the other projects are already approved schemes, the Polavaram Project is to be basically approved as it is a new scheme It requires sanction involving basic questions of water allocation, estimates, designs etc. The reservoir level of Polavaram Project was linked up with the dispute among the riparian States on the sharing of waters of river Godavari. In the absence of the settlement of the dispute as also provision of adequate funds, the construction work could not be taken up so far. It is only on 15-12-78, an agreement was reached in the meeting between the Chief Ministers of Andhra Pradesh and Orissa on the question of sharing Godavari Waters as well as M W.I. of the Polavaram Reservoir. The Project report on Stage-I phase (i) on the

polavaram Project has been sent on -12-1978 to the Central Water Commission, Government of India for technical clearance. It could therefore be seen that Government are very anxious to start the work on Polavaram Project on its clearance by the Central Water Commission, Government of India.

Sri S Alwar Dass:-Sir, I am not objecting for taking the second phase at Pochampadu Project canal In fact I have been advocating this, when I pointed out that Tamil Nadu took such teps and got, their Steel Plant earlier. I am only anxious that the hon'ble Minister should take similar steps in the case of Polavaram Barrage also and ask these questions:-(1) What action have you taken to expedite the clearance from C W.C., and the Planning Commission? and (2) What provision you have made to provide infrastructure facilities for this?

సెంట్రల్ వాటర్ అండ్ పవర్ కమిషన్‌లో క్లియర్ చేయించడానికి మన ప్రభుత్వం మన మినిస్టర్ గారు ఏమీ స్టెప్స్ తీసుకొన్నారు -ంత పెద్ద ప్రాజెక్టు ఏప్రిల్ మే లో స్టార్ట్ చేస్తామని తెలిపిచ్చారు. దాకోసం యిన్ ఫ్రాస్ట్రక్చర్ పైనాలిటిస్ రోడ్స్ వగైరహమేవ్ ప్రొవైడ్ చేయడానికి బడ్జెట్‌లో ఎంతడబ్బు పెట్టారు. దానిపైన ఏమి యాక్షన్ తీసుకొన్నారు ?

శ్రీ జి.వి. సుధాకర రావు: —ఇది బహో హాకో గాని దయచేసి వారుప్రశ్న చూసినట్లయితే thers is an insinuation attributed to me, as the Minister Irrigation. The hon'ble Member has stated in the question that I started 'to take up North Can l of Pochampad Project immediately to feed Adilabad District, and incidentally I happen to come from Adilabad and the hon'ble Member has pointedly referred to Adilabad District, which I submit Sir, as an insinuation and reflection for me, for which I take objection.

శ్రీ ఎస్. ఆళ్వార్ దాస్ :-నేను ఒక యింపార్టెంట్ క్వశ్చన్ రెయిజ్ చేశాను. the Minister is saying 'Insinuation" I want to submit that అసలు ఈ ప్రశ్న క్రిందటి బడ్జట్ మందు అడిగాను. ఆ రోజులలో మన మినిస్టరుగారు డబ్బు ఎక్కడ ఉన్నదయ్యా? ఈ ప్రాజెక్టు ఎలా తీసుకుంటాము అని ఏదేపదే చెప్పారు. అందుచేత పర్స్యూ చేద్దామనే ఉద్దేశంతో అడిగాము. ఈకాన్‌సెప్ట్ కూడ వచ్చినది. I am thankful for both the Minister and the hon'ble Chief Minister for accepting this and getting into an agreement with the Orissa State and sending it for clearance and I am sure they will start in April or May as promised.

Sri G.V. Sudhakar Rao:—Sir, I am grateful to the Member....

Mr. Speaker:—Just you please resume your seat.

Payment of Compensation in Lumpsum for Lands Acquired by Govt

238—

*2264-Q.-Sri B. Rama Rao (Jaggaiahpet) : —Will the Minister for Social Welfare be pleased to state:

(a) whether compensation, payable in respect of the land acquired by the Government from individuals, will be paid in lumpsum instead of five instalment, as is being done at present; and

(b) if not, whether making of lumpsum payment will be considered atleast in the case of ryots having less than five acres to avoid hardship to them?

సాంఘిక సంక్షేమ, ఆదివాసి సంక్షేమ శాఖల మంత్రి (శ్రీ కె.వి.ఆర్.ఎస్. పద్మనాభరాజు) :—

(ఎ, బి).—1978 భూసేకరణ సవరణ చట్టం ప్రకారం, సేకరించిన భూములకు చెల్లించే నష్టపరిహారం రూ. 500 లకు మించనట్లయితే అది ఒకేసారి చెల్లించబడుతుంది. సార్టుపరిమిని లోపే భూములను కలిగి ఉండి, వాటిని స్వయంగా సాగుచేస్తున్న స్వంతదారులనుండి సేకరించిన భూములకు చెల్లించగగు నష్టపరిహారం వాయిదాలలో చెల్లించాలని సవరు చట్టపు కివ విభాగపు (4)వ ఉప విభాగములో ఉన్న నిబంధనలు రాజ్యాంగ విరుద్ధమని, చెల్లవని, అట్టి భూములకు సవరు చట్టపు కి (4) విభాగం వర్తించునని ఇటీవలే ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పు ఇచ్చింది. ఆ తీర్పుపై అప్పీలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకున్నది.

శ్రీ బి. రామారావు —5 ఎకరాలు కంటె తక్కువ భూములు ఉన్న రైతులు ఉన్నారు. గతంలో బడ్జెట్ సీఎచ్‌లో గాని అంతకుముందుగాని మంత్రి గారికి చెప్పినము. హైకోర్ట్ తీర్పు అనేది మంత్రిగారు యిచ్చిన సమాధానం 5 ఎకరాలు లోపు ఉన్నటువంటి రైతులు, వారు యింకా నిరుపేదలు అయిపోతున్నారు. 5 ఎకరాలు తీసుకొనేటట్లయితే వారికి మొత్తంగా చెల్లించే ఏర్పాటు ప్రభుత్వం చేస్తుందా ? 5 ఎకరాలు పైన ఉన్న వారి సంగతి అడగడం లేదు 5 ఎకరాలు లోపు ఉన్న భూములు రైతాంగం నుంచి సేకరించినట్లయితే ఒక్కసారి చెల్లించడానికి ప్రభుత్వం చర్య తీసుకుంటుందా ?

శ్రీ కె. వి ఆర్. ఎస్. పద్మనాభరాజు :—ప్రభుత్వం స్మాల్ ఫార్మర్స్ విషయంలో ఆలోచన జరుపుతున్న సమయంలో హైకోర్టు తీర్పు యిచ్చినది. ఈ తీర్పు విషయం ఆలోచనలో వున్నది. ఆరున్నర పర్సంట్ వడ్డీ కూడ యిస్తున్న పరిస్థితి వున్నది. దీనిమీద థరోగా ఎగ్జామిన్ చేస్తాము.

శ్రీ బాట్టం శ్రీరామమూర్తి :—మొత్తం అంతా ఒకే మారు చెల్లించవలసి వస్తే ఎంత చెల్లించవలసి ఉంటుంది ?

శ్రీ కె. వి. ఆర్. ఎస్. పద్మనాభరాజు :—నా దగ్గర కరెక్టు ఫిగర్స్ లేవు గాని హైకోర్టు యిచ్చిన డెసిషన్ ప్రకారం 10 కోట్ల రూపాయలు ఉంటుంది. కావాలంటే కరెక్టు ఫిగర్స్ తెప్పించి హౌస్‌కు యిస్తాను.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు (ఉయ్యూరు):—అధ్యక్షా, లోగడ కూడా రెండున్నర ఎకరాలు మాగాణి, అయిదెకరాలు మెట్ట వుంటే తీసుకోకూడదని వుంటే కూడ తీసుకున్నారు. తీసుకుని రెండేళ్ళయిసప్పటికి, వారికిప్పటివరకూ

కాని కాంపెన్‌సేషన్ యివ్వలేదు బడ్జెట్ అయిపోతున్నది కాబట్టి, ఒక నెల రోజుల్లో యిస్తామని హామీ యివ్వాలి మంత్రిగారు. అక్కడ రైతులు చచ్చి పోతున్నారు.

(శ్రీ వి. నిరంజనరావు :—ప్రభుత్వం చెయ్యండి, హైకోర్టు న్యాయమైన తీర్పు యిచ్చింది. ఈ ప్రభుత్వం దాని మీద సుప్రీం కోర్టుకు ఎందుకు అపీలుకు వెళ్ళవలసివచ్చింది ?

(శ్రీ కె. వి. ఆర్. ఎస్. వర్మనాభరాజు —హైకోర్టు యిచ్చిన డెసిషన్ పై సుప్రీంకోర్టుకు వెళ్ళడం జరిగింది. అది 18 వ తేదీకి వాయిదా పడింది.

Establishment of Munsiff Courts at Udayagiri and Rapur

239—

*1551-Q.—Sri M. Venkaiah Naidu (Udayagiri) :—Will the Minister for Law & Ports be pleased to state

(a) whether it is a fact that the Government have taken a decision to establish one court for each taluk in the State in the year 1966;

(b) the reasons for the non-establishment of Munsiff Courts at Udayagiri and Rapur in Nellore district; and

(c) whether there is any proposal before the Government for the establishment of the Munsiff Magistrate Courts in the above taluk headquarters?

Minister for Law & Ports (Sri N. Bhaskar Rao) —(a) Yes Sir.

(b) The work-load does not warrant the establishment of an independent Courts in these places

(c) No Sir.

(శ్రీ ఎస్. పి. వెంకటేశ్వరచౌదరి (చిత్తూరు) :—ప్రతి తాలూకాలోను న్యాయస్థానం నెలకొల్పుతారా అంటే—ప్రశ్నలో 'ఎ'కి మంత్రిగారు 'అవును' అన్నారు, ఆ విధంగా అన్ని చోట్లా, ప్రతి తాలూకాలోను ఎప్పటిలోగా నెలకొల్పుతారు ?

(శ్రీ ఎన్. భాస్కరరావు :—పరిశీలన ఉద్దేశం మాత్రం ప్రతి తాలూకాలోను కోర్టు నెలకొల్పాలనే. కొన్ని తాలూకాలలో ఇప్పటికే ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సంవత్సరం దాదాపు పదికోట్లు కేటాయించాము. వచ్చే సంవత్సరం బడ్జెట్‌లో కూడ ఎంతవరకు సాధ్యమవుతుందో ప్రయత్నిస్తామని మనవిచేస్తున్నాను.

Decentralisation of Agricultural Development Banks

240—

*2825 Q.—Poola Subbaiah:—Will the Minister for Co-operation be pleased to state:

(a) whether the Government propose to decentralise the Agricultural Development Banks in the State, and

(b) if so, whether they will be established at Firka level for the convenience of the farmers?

Minister for Co-operation (Sri Amarnath Reddi):—(a) No, Sir

(b) Does not arise

శ్రీ పూల సుబ్బయ్య —అగ్రికల్చరల్ డెవలప్ మెంట్ బ్యాంక్సు యిప్పుడు తాలూకాకు ఒకటి వున్నది. కొన్నిచోట్ల తాలూకాకు ఒకటి లేదు. కొత్త తాలూకాలలో. అందువలన రైతుల అభివృద్ధిని కోరే మీరు ఫిర్కాకు ఒకటి చొప్పున ఏర్పాటు చేస్తారా? అని ప్రశ్న. ప్రభుత్వంగనుక మేము రైతులను అభివృద్ధిపరచము అనే నిర్ణయం తీసుకునివుంటే ఇప్పుడు వారు ఇచ్చిన సమాధానం సబబుగా వుంటుంది. అట్లా కాదు, మేము రైతులను ఆదుకుంటాము అని అంటే మాత్రం వారు నా ప్రశ్నను ఒప్పుకోవలసి వుంటుంది. అందువలన, వారు దీనిని ఒప్పుకునేది లేనిది చెప్పాలి

9-40 a m

శ్రీ ఎన్. అమరనాధరెడ్డి :—సుబ్బయ్యగారు అడిగిన ప్రశ్న-ఫిర్కాకు ఒక లాండ్ మార్టిగేజ్ బాంకు పెడతారా? అని ఆ ఆలోచన లేదు. లాండ్ మార్టిగేజ్ బ్యాంక్ మన యిష్టంవచ్చినట్లుగా రాష్ట్ర ప్రభుత్వం పెట్టేది కాదు. బాంకింగ్ రెగ్యులేషన్ యాక్టు ప్రకారంగా, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియావారి పర్మిషన్‌తో వీటిని పెట్టవలసివుంటుంది తాలూకాకు ఒకటి పెట్టాలనే నిర్ణయం ఉంది. అయితే యిటీవల అప్‌గ్రేడ్ చేసిన 14 తాలూకాలకు అవి వయబుల్‌గా లేవని, వాటిని కూడా రిజర్వ్‌బ్యాంక్‌వారు యింకా ఆమోదం తెలుపలేదు. వాటినిగురించి మళ్ళీ స్టాటిస్టిక్స్ కలెక్ట్ చేసి, వయబులిటీ ఉందా, లేదా అనేది వర్కవుట్ చేసి రిజర్వ్ బ్యాంక్‌కు అది పంపించే యేర్పాటు చేస్తున్నాం.

శ్రీ పూల సుబ్బయ్య :—ఈ వయబులిటీ నిర్ణయించడానికి గల క్రైటీరియా యేమిటి?

శ్రీ ఎన్. అమరనాధరెడ్డి :—సబ్ తాలూకాలుగా వుండేవాటిని యిప్పుడు అప్‌గ్రేడ్ చేశాము. ఇంతకు ముందు అవి మెయిన్ తాలూకాలో వుండేవి. బైఫరికేట్ చేసిన తరువాత 45-50 లక్షలవరకు అప్పు ఇచ్చివుండాలి అంత ఔట్ స్టాండింగ్ వుంటే వయబులిటీ అన్నారు సభ్యులు ఎరగొండపాలెం గురించి ఇంటరెస్టెడ్ అనుకుంటాను. Regarding Yeragondapalem, this is the report: "As the concerned D.R.A D.P. has reported that the proposed Banks will not be viable units, the proposals have been dropped for the present." అని రిపోర్టు యిచ్చారు. దీనిపై ఒక డెసిషన్ తీసుకున్నాం. ఇవన్నీ కలిపి ఇండిపెండెంట్‌గా అగ్రికల్చర్ డెవలప్ మెంట్‌కొరకు, వయబులిటీ వున్నా లేకపోయినాసరే, అవసరమైతే అసిస్టెన్స్ యిచ్చి, యింతకు ముందు క్రైబల్ యేరియాస్‌కు సంబంధించి పెట్టినట్లు, ఇండిపెండెంట్‌గా పెట్టాలని గవర్నమెంటు ఆలోచన. రిజర్వ్ బ్యాంక్‌వద్ద ఆ పాయింట్‌పై క్లైరిస్ట్ చేస్తున్నాము.

(శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు —అధ్యక్షా, ఈ ప్రైమరీ లాండ్ డెవలప్ మెంటు బ్యాంక్సు వయొబుల్ గా వుండి రైతులకు తక్కువ వడ్డితో రుణం దొరకాలంటే సెంట్రల్ లాండ్ డెవలప్ మెంటు బ్యాంక్ యొక్క బ్రాంచెస్ గా వుంటే జరుగుతుందిగాని లేకపోతే లేదు సెంట్రల్ డెవలప్ మెంట్ బ్యాంక్సు విపరీతంగా వడ్డి వసూలు చేస్తున్నారు ఈ రెండింటికి సంబంధం లేకపోవడం వలన రైతులు చాలా ఇబ్బందిపడుతున్నారు, అక్కడవుండే ఉద్యోగులు కూడా చాలా ఇబ్బందిపడుతున్నారు అందువలన యీ సెంట్రల్ లాండ్ డెవలప్ మెంటు బ్యాంక్సుకు యీ ప్రైమరీ బ్యాంక్సును బ్రాంచెస్ గా మార్చాలని బ్యాంకు ఉద్యోగులు ఉద్యమరూపంలో తెలియజేసిన విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా ?

(శ్రీ ఎన్. అమరనాథ రెడ్డి :— నేను ఇంతకుముందు చెప్పాను. బ్యాంకింగ్ రెగ్యులేషన్ యాక్టు ప్రకారం యీ బ్యాంక్సు స్థాపించబడతాయి ఏ విధమైన కార్యక్రమంగాని, మార్పుగాని చెయ్యాలన్నా దానికి రిజర్వు బ్యాంక్ పర్మిషన్ కావాలి. వారు ఆలిండియా పాలసీని దృష్టిలో పెట్టుకుని చేస్తూవుంటారు. ఆలిండియా పాలసీలో ఇప్పుడు టు-టయర్ సిస్టమ్ వుంది. ఎంప్లాయీస్ నుంచి యీ కేటగిరైజేషన్ గురించి రిప్రజెంటేషన్ వచ్చింది. కాని, ఆ విషయం రాష్ట్రప్రభుత్వం చేతుల్లో లేదు. ఇది ఆలిండియా పాలసీని మార్చి, వారు యీ ప్రైమరీ అగ్రికల్చరల్ డెవలప్ మెంటు బ్యాంక్సుకు సెంట్రల్ అగ్రికల్చరల్ డెవలప్ మెంటు బ్యాంక్సుకు బ్రాంచెస్ గా చేస్తేతప్ప జరగదు

(శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :—గుజరాత్‌లో ఆ పద్ధతిగా వుంది

(శ్రీ అమర నాథ రెడ్డి:—నా వద్ద ఆ సమాచారం లేదు. ఆ విషయం నేను కనుక్కుంటాను.

Short Notice Questions and Answers

Non-Supply of Text books to the S.C. & S T, School Students

240—A:

S. N. Q. No. 3935–O: Sarvasri D. Narsaiah, M. Omkar, M. Yerraiah Reddy, Smt. G. Dhana Suryavathi, and Sri Poola Subbaiah :—Will the Minister for Social Welfare be pleased to state:

(a) Whether the Government are aware of the fact that so far many students belonging to SC and ST studying in Primary Upper Primary and High Schools in the State have not been supplied with text books on different subjects, and

(b) if so, the reasons therefor and the steps that will be taken for supply of books atleast now in view of the fact that the annual examinations are fast approaching?

సాంఘిక సంక్షేమ, ఆదివాసీ సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ వి ఆర్ .ఎస్. పద్మనాభరాజు) :—(ఎ) (బి) వివరణ సభాసమక్షంలో ఉంచబడింది

During the current year, there was shortfall in supply of Nationalised Text Books by the Director of Text Book Press, Hyderabad as against the indents placed by the Director of Social Welfare

Director of Tribal Welfare and Director of Backward Classes Welfare. So far as classes 1 to xth are concerned, the position is as follows.

	No of books indented	No of books supplied	No of books yet to be supplied.
Scheduled Castes.	32,93,000	22,70,126	10 22,874
Scheuled Tribes	6,90,427	5,31'584	1,58,833
Backward Classes.	2,27,668	2,09,387	18,281

The Director of Text Book Press has reported that he could not supply the Books in full to Social Welfare Department as the exution of printing programmes for 1977–78 has been continued even after the schools were reopened for 1978–79 because of the circumstasnces beyond the control of the Directorate. However, instructions were issued to the District Officers to purchas and supply the Books by purchasing them from local markets.

(శ్రీ ఎం. ఓంకార్ :— సభా సముఖంలో పెట్టిన సమాచారంలో పెదూళ్లు కులాల వారికి 10,22,874, పుస్తకాలు యివ్వలేదు. అలాగే పెదూళ్లు తెగల వారికి 1,57,883 మందికి యివ్వలేదు. వెనుకబడిన తరగతుల వారికి 18,281 మందికి యివ్వలేదు. ఇది యీనాడు వున్న పరిస్థితి. మూడింట ఒక పంతు మందికి ఇవ్వడం జరగలేదు. ఇంక క్రిందికి వచ్చేప్పటికి జరిగిన వాస్తవ స్థితి ఏమిటంటే 77–78 వ సంవత్సరంలో చదువుకున్న పిల్లలు దగ్గర వున్న పాత పుస్తకాలు తీసుకుని 78–79 లో చదువుకునే పిల్లలకు యివ్వమని ఆదేశించారు. అది ఎట్లా సాధ్యమవుతుంది ? చివరకు, యీ రోజున వున్న పరిస్థితి ఏమిటంటే–సుమారు పన్నెండు లక్షల మందికి పుస్తకాలు అందలేదు, మీరు చెప్పిన మోతాదులో కూడా అక్కడ వారికి పుస్తకాలు అందలేదు. వార్షిక పరీక్షలు దగ్గరకు వస్తున్నవి. ఈ దుస్థితికి మూల కారణమేమిటి ? మీరు అక్కడ చెప్పారు– డైరెక్టోరేట్ వారు నిస్సహాయత వెలిబుచ్చినట్లుగా, ఇది ఎలా వుందంటే–పిల్లకి చెలగాటం, ఎలక్కి ప్రాణ సంకటంలాగా వుంది. పిల్లల చదువుతో ఎందుకు చెలగాటమాడుతున్నారు ? లక్షల మంది హరిజన, గిరిజన విద్యార్థులకు యీ రోజు వరకూ పుస్తకాలు యివ్వకపోతే వారెట్లా చదువుకుంటారు ? ఎట్లా పాస్ అవుతారు ? దీనికి ఎవరు బాధ్యులు ? దీనిపై ఏమి చర్య తీసుకున్నారు ? వారు పరీక్షలో ఉత్తీర్ణులు కావడానికి మార్గమేమిటి ?

(శ్రీ కె. వి. ఆర్. ఎస్. పద్మనాభరాజు :— వారు చెప్పిన లెక్కలగురించి మాత్రం నేను కాదనడం లేదు. ఈ విషయం కౌన్సిల్‌లోను, అసెంబ్లీలోను ప్రస్తావనకు వచ్చింది గతసారి, ప్రింటింగ్ ప్రెస్ వారు, ఎడ్యుకేషన్ మినిస్టర్ అందరూ కూర్చుని ఒకటి రెండు సార్లు చర్చించడం జరిగింది. రేపు 15 వ తేదీన కూడ ఒక మీటింగు పెట్టాను. వచ్చే సంవత్సరానికి ఇటువంటి ఇబ్బంది లేకుండా వుండడానికి జనవరి నుంచి సప్లయ్ చేయడం మొదలుపెట్టాము. హరిజన కాయ్స్‌కు

4 లక్షలు 91 వేల చిల్లర, గిరిజన బాయ్స్‌కు సంబంధించి వరంగల్లు, ఆదిలాబాదు, కరీంనగర్ జిల్లాలలో కూడా 5 లక్షల 40 వేల చిల్లర పుస్తకాలు ఇచ్చాము. గత సంవత్సరం అనుభవం దృష్ట్యా యీ చర్య తీసుకున్నాము, వచ్చే సంవత్సరము యిబ్బంది వుండదు. తేదు 15 న తేదీన మళ్ళీ ఎడ్యుకేషన్ మినిష్టర్, ప్రింటింగ్ ప్రెస్సు వారు కూర్చుని మాట్లాడడానికి ఒక నిర్ణయం తీసుకున్నాం

9-50 a.m.

(శ్రీ) పి. సుబ్బారావు : మేము యిటీవల చిత్తూరు కడప జిల్లాలకు వెళ్ళినాము హాస్టల్సులో వ్యయంగా చూచినాము మిగతా తరగతుల విషయం అట్లా వుంచినప్పటికీ, 7, 10 తరగతులకు కామన్ ఎగ్జామినేషన్, పబ్లిక్ పరీక్ష ఉంటుంది కనుక వారికైనా పుస్తకాలు సరిగా క్రమంగా సప్లయి చేయకపోతే పరీక్షలకు ఎట్లా ఎప్పియర్ కాగలరు? ఒక చోట సోపల్ ఇస్తే మరొక చోట స్లేట్సు ఇస్తారు. ఒక చోట ఇంగ్లీషు ఇస్తే మరొక చోట లెక్కలు ఇస్తారు. ఈ రకంగా ఉంది However instructions were issued to the District Officers to purchase and supply the books by purchasing them from local market. అని ఇక్కడ చెప్పారు పట్టైనప్పటికి వారికి ఇప్పటికిప్పుడే అందచేసి వారిని ఆదుకుంటారా? ఎంతైనా సరే శాసన సభ సమావేశాలు ముగిసే లోపల అందరికి పుస్తకాలు అందచేసినట్లు కంప్లయిన్స్ రిపోర్టు మాకు ఇస్తారా?

(శ్రీ) కె.వి.ఆర్.ఎస్. పద్మనాభ రాజు — నేను అదే బాధపడుతున్నాను. వారితో సంపూర్ణంగా పరీక్షిస్తున్నాను రెండు మూడు సంవత్సరాలుగా యిబ్బంది వస్తున్నది.ఇప్పటివరకు వచ్చిన వివరాలు చెప్పాను దొరికితే ప్రయివేటుగా అయినా కొనాలని చెప్పాము. వచ్చే సంవత్సరానికి యిబ్బంది లేకుండా ప్రయత్నం చేస్తున్నాము.

(శ్రీ) పి. సుబ్బారావు :— ఈ సంవత్సరం ఇప్పుడే ఇచ్చి—

మిస్టర్ స్పీకర్ :— 7, 10 తరగతుల గురించి ప్రత్యేకంగా చెప్పారు. ప్రయివేటు మార్కెట్‌లో కొని అయినా ఇవ్వాలని—

(శ్రీ) కె. వి. ఆర్. ఎస్. పద్మనాభ రాజు :— అప్పుడే ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చాము.

(శ్రీ) బి. రామారావు :— ఆగస్టు నెల ప్రాంతంలో పుస్తకాలు ఇస్తున్నారు. అట్లా కాకుండా స్కూల్సు తెరచేటప్పటికి, జూన్ నెల నాటికే, సప్లయి చేసే ఏర్పాటు చేస్తారా?

(శ్రీ) కె.వి.ఆర్.ఎస్. పద్మనాభ రాజు :—అదే నేను మనవి చేసాను. వచ్చే సంవత్సరం యిబ్బంది ఉండదని మనవి చేస్తున్నాను.

(శ్రీ) బి. మల్లీందరరావు (సికింద్రాబాద్ కంటోన్‌మెంటు) — గత సంవత్సరం నేను సోపల్ వెజ్జేరు డిమాండు పై చర్చ సందర్భంలో మనవిచేసాను. పుస్తకాలు సకాలమైన పద్ధతిలో విద్యార్థులకు ఇవ్వడం లేదని చెప్పాను. ఇండెంటు పెట్టిన తరువాత మూడు మాసాలకు ఒక మాసాలకు కొన్ని పుస్తకాలు

(శ్రీ ఎమ్. వెంకాచారి :— డైరెక్టరుగారికి వారెంట్ ప్రశ్నలు ఇచ్చినప్పటికి జరుగుతున్న దేమిటంటే డబ్బు లేదనో పుస్తకాలు లేవనో చెప్తూ పట్టులో వేస్తున్నారే తప్ప కొనడంలేదు. 7, 10 క్లాసులకు కామన్, పబ్లికు పరీక్షలుంటే మిగతా క్లాసులకు ఇంటర్నల్ ఎగ్జామినేషన్ ఉంది. మిగతా క్లాసులో కూడా డిస్టెన్ చేసే అవకాశం ఉంది. పుస్తకాలు సప్లయి చేయలేదు కనుక ఎస్.టి, ఎస్.సి, బిసి పిల్లందరూ ఫయిల్ అయ్యే అవకాశం ఉంది, అందువల్ల వారిందరిని ఈ సంవత్సరం తప్పనిసరిగా ప్రమోట్ చేసే ఉద్దేశం ప్రభుత్వం తీసుకుంటారా ? లేకపోతే వారందరు ఫెయిల్ కావలసివస్తుంది. ఇది ప్రభుత్వంపై ఉంటుంది ఇప్పుడు పుస్తకాలు ఇచ్చినప్పటికి ఎన్ని రోజులలో ఎట్లా చదవగలరు ?

(శ్రీ కె. వి. ఆర్ ఎస్ పద్మనాభరాజు : మీరు ప్రస్తావించిన ప్రశ్న చాలా ఆశ్చర్యంగా ఉంది. ఈ స్టాండర్డ్సుకు సంబంధించిన విషయం నేనేమి జవాబు ఇవ్వలేను.

(శ్రీ ఎమ్. వెంకాచారి : — పుస్తకాలు ఇవ్వకుండా ఎట్లా చదువుతారు ? ఎట్లా పాస్ కాగలరు ?

(శ్రీ కె. వి. ఆర్ ఎస్. పద్మనాభ రాజు :—పుస్తకాలు ఇవ్వడానికి తీసుకోవలసిన చర్య తీసుకుంటున్నాం. అందరిని పాస్ చేయాలంటే స్టాండర్డ్సు విషయం ఆలోచించాలి.

(శ్రీ యమ్. వెంకాచారి : స్టాండర్డ్సు చక్కగా వుంటాయి. వాందరిని పాస్ చేయాలి. వచ్చే సంవత్సరం జూన్ నెలనుంచి ప్రైవేటు క్లాసులు పెట్టి టీచింగ్ సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలి. చక్కగా అభివృద్ధి అవుతారు ప్రభుత్వ వైఫల్యానికి పిల్లలను ఎందుకు బలి చేస్తారు ? లేకపోతే 3 లక్షల మంది పిల్లలలో ఎవ్వరూ పాస్ కారు.

(శ్రీ కె. వి. ఆర్ ఎస్ పద్మనాభ రాజు :—మంత్రిగా నేను చేయవలసిన పని చేస్తాను, మానవుడుగా ప్రయత్నం చేస్తాను.

(శ్రీ పి. సుబ్బయ్య :— వారి పుస్తకాలు సప్లయికాక చదువులు పోయినాయి. పాస్ కాలేదు దానికి బాధ్యత ప్రభుత్వానిదే. కాబట్టి వారిందరిని ఈ ఏడు పాస్ చేసి వచ్చే సంవత్సరం కోచింగ్ ఏర్పాటు చేయాలి. వీరి వైఫల్యానికి పిల్లలను బలి చేయడం న్యాయంకాదు. మంత్రిగారు యిక్కడ సమాధానం చెప్పకపోయినా ఆ విధంగా చేయాలని మా కోరిక

(శ్రీ వి. రంగారావు : —7, 10 తరగతుల పిల్లలకు పుస్తకాలు యిస్తారో లేదో చెప్పలేదు. చెప్పమనండి లేకపోతే బయట బజారులో కొనుక్కుంటారు.

H.R. A. TO THE LOCAL EMPLOYEES OF NARASARAOPET TOWN

240—B:

S. N. Q. No. 3939—M: Sarvasri Kasu Venkata Krishna Reddy (Narsaraopet); M. Venkaiah Naidu (Udayagiri), B. Machender Rao,

Dr V Sivarama Krishna Rao (Budvel) and N P Venkateswara Chowdary (Chittoor) - Will the Minister for Finance be pleased to state :

(a) whether it is a fact that there are many representations from the local employees of Narasaraopet town of Guntur district form immediate approval of H. R A;

(b) whether it is also a fact that many houses collapsed in the cyclone of 1977, and the rents have gone upto two three times,

(c) whether it is a fact that the HRA was approved to the municipalities of Anakapalli and Chirala by taking middle census into consideration, and

d) if so, the steps the Government propose to take to remedy the situation ?

ఆర్థిక మంత్రి (శ్రీ) :

(ఎ) అవునండి. ఆంధ్రప్రదేశ్ ఎస్. టి. ఓ ల సంఘంనుండి విజ్ఞాపన పత్రం అందింది.

(బి) అవును. 1977, నవంబరులో సంభవించిన తుఫానులో అనేక ఇండ్లు పూర్తిగాను, కొన్ని గాని దెబ్బతిన్నమాట నిజమే. కాని ఆ తరువాత అంటి అద్దెలు రెండు, మూడు రెట్లు పెరగలేదు

(సి) అవునండి. 1961-71 దశాబ్దికాలంలో ఆ పురపాలక సంఘాల జనాభా పెరుగుదల దృష్ట్యా, అక్కడ ఇంటి అద్దె భత్యం ఆమోదించడం జరిగింది అంతేకాని మధ్యకాలిక జనాభా లెక్కలను బట్టి ఆమోదించలేదు

10-00 a.m. (డి) మేము వివరాలు సంఘం కమీషనరుకు నిర్దేశించిన పరిశీలనా అంశాలలో పరిశోధన కృత్యం నిర్వహించి నివేదించడం ఒకటి. ఇందులో ఇంటి అద్దె కృత్యంకూడా చేరి ఉంది. ఆయన నివేదిక అందిన మీదట, ఆయన చేసిన సిఫారసులపై తదుపరి చర్య తీసుకునే విషయం పరిశీలించబడుతుంది.

(శ్రీ) వి. కృష్ణారెడ్డి:—ఈ విషయంగురించి ముఖ్యమంత్రిగారికి, ఫైనాన్స్ మినిష్టరుగారికి అనేకపర్యాయాలు రిప్రజెంటేషన్లద్వారాను, పెర్సనల్‌గాను, రిప్రజెంట్ చేయడం జరిగింది. జనవరి లోపల యిస్తామని, పరిశీలిస్తున్నామని, తప్పకుండా వాళ్ళకివ్వవలసిన న్యాయం వుందని చెప్పడం జరిగింది నరసరావుపేట పాపులేషనుగురించి మాకు తెలుసు. ముఖ్యముగా గుంటూరు జిల్లా దురదృష్టమేమో కాని ఏ ముఖ్యమంత్రి వచ్చినా గుంటూరు జిల్లా ఎంతో అభివృద్ధి చెందిన పాపులేషనని అనుకుంటూ వుంటారు మా పాపులేషనువారు ముఖ్యమంత్రిగా వున్నరోజులలో కూడా ఇదేవిధంగానే వుండేది. విజయవాడ, పల్నాడు తాలూకాలను ఎవరూ గుర్తించిన పాపు లేరు. యస్ యస్. పి. పాపులేషన్ కమాండు ఏరియా ఆఫీసులు అన్నీ అక్కడే వున్నాయి. అక్కడ ఉద్యోగులు పెరుగు తున్నారు ఖీరు చాల చెన్నది. జనాభా పెరుగుతున్నది. 1971,1977 లలో వచ్చిన తుఫానుల తర్వాత ఆ చుట్టుపక్కల పాపులేషనువారు అక్కడ రిజులు తొక్కుకొని డానికి వస్తున్నారు. దాంవల్ల అక్కడి సిబ్బంది చాల యిబ్బందులు పడుతున్నారు.

మూలాలోచన చేసి ఏదైనా చేయకపోతే చాలా యిబ్బంది అవుతుంది అందువల్ల చేయడానికి కార్యక్రమం తీసుకుంటారా?

(శ్రీ జి.రాజారాం —ఆంధ్రా అడ్డ అనేది జనాభామీద అధారపడివుంటుంది. ఎవరు ముఖ్యమంత్రి, ఏమి చేశారు, ఏ పార్టీతము అనేదానికీ దీనికి ఏమి సంబంధం లేదు.

(శ్రీ వి.శివరామకృష్ణారావు : 1941 నుంచి 71 సెన్సస్ వరకు చూస్తే 42.7 శాతము పెరిగింది జనాభామీద అధారపడి వుంటుందని మంత్రిగారు చెబుతున్నపుడు అంత పెర్సంటేజీ పెరిగినపుడు ఇంటి అద్దె కూడ పెరిగినదా?

(శ్రీ జి.రాజారాం : పెర్సంటేజీ అఫ్ హెచ్.ఆర్.ఏ.ఫిక్స్ చేశాము. 50 వేల జనాభా వున్న వాటికి 7 1/2 శాతము శాలరీనిబట్టి యిస్తారు. ఆంధ్రా ప్రదేశ్‌లో హైదరాబాదు ట్విన్ సిటీస్ వరంగల్లు, విశాఖపట్టణం, విజయవాడ, గుంటూరు మొదలైన కొన్ని టౌన్స్‌లో 15 పెర్సంటు చొప్పున వుండి, 50 వేల జనాభాకు తక్కువ వున్న పట్టణాలలో హెచ్.ఆర్.ఏ. మస్య ఉత్పన్నముకాదు.

(శ్రీ భాట్టం శ్రీరామమూర్తి : 1951 లో 51 వేల జనాభా వుంది, 1978 లో 65 వేల జనాభా వుంది. జనాభా ప్రాతిపదిమీద చూసినప్పటికి ఇక్కడ హెచ్ ఆర్ . ఎ. యివ్వవలసి వుంటుంది అనకాపల్లిలో ఇంతే జనాభా వుంటే అక్కడివారికి యిస్తున్నారు. కొందరికి యిచ్చి కొందరికి యివ్వకపోతే హార్టు బర్నింగ్‌గా వుటుంది. దీనుక పునరాలోచిస్తారా?

(శ్రీ జి. రాజారాం :—1971 జనాభా లెక్కలనుబట్టి వర్తింపచేస్తున్నాం. ఆ సెన్సస్ ప్రకారం సర్సంటేజీ పేట 50 వేల జనాభాకు మించలేదు. 50 వేల కన్న తక్కువ వుంది.

(శ్రీ భాట్టం శ్రీరామమూర్తి —1978 ప్రకారం లేటెస్టు జనాభా ఎంత?

(శ్రీ జి. రాజారాం :—1981 జనాభా లెక్కలనుబట్టి వస్తుంది.

(శ్రీ పి. సుబ్బయ్య :—చీరాల, అనకాపల్లి ఏ ప్రాతిపదికమీద నిర్ణయించారు?

(శ్రీ జి రాజారాం :—1971 సెన్సస్ ప్రకారము.

(శ్రీ పి. సుబ్బయ్య :—1977 తుఫానులో చాల యిళ్ళు కూలి పోయాయి. దానితో రెంట్స్ పెరిగాయి, జనాభా 42 పెర్సంట్ పెరిగింది. హౌసెస్ తక్కువ, జనాభా పెరుగుతున్నప్పుడు తప్పకుండా ఇంటి అద్దె అలవెన్స్ పెంచడి వస్తుంది. పాత సూత్రము ప్రకారం అనుసరిస్తున్నామనడం న్న ఇప్పటి జనాభాను, పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని ఎందుకు నిర్ధారణ చేయకూడదు? వారు ఆందోళన చేస్తే ప్రభుత్వమే బాధ్యత్వాలు వహించవలసి వుంటుంది కదా.

(శ్రీ జి. రాజారాం :—మీరంతా 10 సంవత్సరాల పరిశీలన చేసుకుని చెబుతున్నారు అది పద్ధతి కాదు. ఇండియా గవర్నమెంటుకు ప్రాణం వారు దానికి ఒప్పుకోనడం లేదు. 10 సంవత్సరాల సెన్సస్ ప్రాతిపదిక ప్రకారమే ఒప్పుకోవాలని వారు చెబుతున్నారు

Matters under Rule 329 re. Loss due to damage of Virginia Tobacco crop in Prakasam District

Entrusting Works of Somasila Project to the State Construction Corporation

204- B:

3936 K: Sri B Sundararama Reddy —Will the Minister for Major Irrigation be pleased to state

(a) Whether it is a fact that the Government have decided to entrust some of the work of the Somasila Project, Nellore Dist to the construction Corporation of Andhra Pradesh instead of private contractors;

(b) If so, the reasons for such action?

(శ్రీ జి. వి. సుధాకరరావు :—(ఎ) లేదండి

(బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(శ్రీ బి. సుందరరామిరెడ్డి (అల్లగడ్డ) .— సోమశిల ప్రాజెక్టు పనులను కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్‌కి అప్పజెప్పడం లేదని చెప్పినందుకు ఎంతో సంతోషము మంత్రి గారిని అభినందిస్తున్నాను. కన్‌స్ట్రక్షన్ కార్పొరేషనుకు 7 కోట్ల వరకు నష్టము వచ్చినట్లు ఇక్కడ ఒక ప్రశ్నకు సమాధానము చెబుతూ అన్నారు. ఆ కారణము దృష్ట్యా కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్‌ని లిక్విడేట్ చేస్తారా?

(శ్రీ జి. వి. సుధాకరరావు :—నన్ను అభినందించవలసిన పని, అవసరం ఏమీ లేదు. ఎందుకంటే కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్ స్టేట్ కార్పొరేషన్. అది కొన్ని అవసరాలను పూరి చేయడానికి నియమించబడ్డ సంస్థ. అది జరుగుతూనే వుంటుంది. ఇవ్వ కన్‌స్ట్రక్షన్ కార్పొరేషనుకు రిపోయినంత పని వుంది. 20 కోట్ల రూపాయల పని వుంది. అంతకుమించి పని చేయలేదని ఈ పని దానికి యివ్వడం మానివేయడం జరిగింది.

MATTERS UNDER RULE 329

re: Loss Due to Damage of Virginia Tobacco Crop in Prakasam District Due to Heavy Rains.

(శ్రీ కొట్టం శ్రీరామమూర్తి .—అధ్యక్షా, ఈ మధ్య వచ్చిన వర్షాల మూలంగా మొత్తం వర్జినియా పొగాకు ఒంగోలు జిల్లాలో పూర్తిగా పోయింది. పైకాంగం సర్వనాశనం అయింది. ఘోరమైన దుస్థితి పర్యవసించి. ఈ పరిస్థితులలో పైకాంగాన్ని ఆదుకోటానికి ప్రభుత్వం కొంత సదుపాయం కల్పించవలసి వుంది వచ్చే సంవత్సరం పంట ఏవిధంగా వేస్తారు, నష్టపడిన వారికి ఏ విధంగా ఇప్పుడు నష్టపరిహారం ఇస్తారు, కల్గిన నష్ట ఎంత తక్షణ కార్యక్రమం ఏమి తీసుకుంటున్నారు అనే వివరాలుమంత్రిగారు తెలియచేయాలి.

(శ్రీ వై. వెంకటరావు : అధ్యక్షా, ప్రకాశం జిల్లాలో వర్జీనియా పొగాకును 79,007 హెక్టార్లలలో పండిస్తున్నారు. దానిలో 61741 హెక్టార్లు నల్లరేగడి భూమి కాగా 27,266 హెక్టార్లు తేలిక భూమి. పంట బాగా వుంది' మంచి నాణ్యమైన పొగాకు అధిక పరిమాణంలో లభించ గలదని ఆశించబడింది. కాని 79 ఫిబవరి 10, 11 తేదీలలో వర్షపు జల్లు పడటంతో నాణ్యమైన పొగాకు ఉత్పత్తి శాతం బాగా తగ్గిపోయింది. ప్రకాశం జిల్లాలో పొగాకు పంట పూర్తిగా దెబ్బతిన రైతులకు బ్యారెన్‌కు నష్టం ఏమీ సంభవించలేదు. గత సంవత్సరం 80 వేల హెక్టార్లలలో వర్జీనియా పొగాకు వేయడం జరిగింది పొగాకు బోర్డు వారు కొన్ని నిబంధనలు పెట్టటం వల్ల ఈ సంవత్సరం 61 వేలకు వచ్చి తరువాత విస్తృత పరచి 70 వేల వరకూ పోయింది ప్రతి మొక్కలో 18 ఆకులు వుంటాయి. క్రింద ఆకులు 6 పైన ఆకులు 6 కాక మధ్య వున్న 6 ఆకులలో ప్రమే వుండి అవి హైబ్రీడ్‌గా వుంటుంది ఈ హార్వెస్టు 8 పికింగ్స్‌లో అవుతుంది దాదాపు 10,12 ఆకులు వర్షాలు పడేటప్పటికి హార్వెస్ట్ చేయడం జరిగింది కొద్దిగా మడ్డి కారి నష్టం వచ్చింది. బారెన్స్ మాత్రం నష్టం రాలేదు సి1. కాంపొజిట్ 1టు4కు టాప్ గ్రేడ్స్‌కు పుట్టి 1150 1200 గా వేసి ఐ.ఎల్.టి.డి. వారిని, టొబాకో బోర్డు వారిని జాగ్రత్తలు తీసుకోవలసిందనే, వర్కేజింగ్ సెంటర్స్‌కు వెళ్ళి ఏమి చేయాలో చూసి అది చేయ లసిందని ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

(శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—అధ్యక్షా, ఇది మీరు మాకు సహాయ పడవలసిన సమయం. స్వయంగా తమ జిల్లా విషయం అయినప్పుడు ఏమీ జరగ లేదని చెబితే ఎలా ? కొద్దో గొప్పో జరిగింది కాని పెద్ద ప్రమాదంలేదనే పద్ధతిలో వారి సమాధానం సాగుతున్నది. రైతాంచాన్ని ఆదుకోవలసిన సమయం ఇది వారి కష్టాలను తొలగించి ధైర్యం చెప్పవలసిన సమయం ఇది తమ జిల్లా పరిస్థితి మీకు బాగా తెలుసు స్పీకరుగా మీరు ఎప్పుడూ మాట్లాడకపోయినా ఇటు వంటి సమయంలో తమరు మాట్లాడవచ్చు. మీరు కూడా మంత్రిగారికి ఒకమాట చెప్పండి. ఇంత ఘోరం జరిగినప్పుడు ఏమీ లేదని మంత్రిగారు చెబితే ఎలా ? వున్న పరిస్థితిని తమరు కూడా చెప్పండి.

Mr Speaker —There was loss accurred to the barrens. It is our experience. బ్యారెన్ పోయిందని వారూ చెప్పలేదు. మీరు చెప్పింది నిజం కాదేమోనని నేను అనుకుంటున్నాను. ఫస్ట్ టూ పికింగ్స్ ఆర్ గ్రీన్. దానికి విలువలేదు. మిడిల్ నాలుగు పికింగ్స్ వుటాయి తరువాత టాప్ పికింగ్స్ వుంటాయి. దర్డ్, ఫోర్త్ పికింగ్స్ వచ్చేసరికి వర్షం వచ్చింది. అంతా బ్లాక్ అయింది దానివల్ల ఎక్కువ నష్టం వచ్చింది. బ్లాక్ బ్రౌన్ అయింది. ప్రతి బ్యారెన్‌కు 17, 20 వేలు నష్టం వస్తున్నది. రైతులను ఆదుకోవాలి.

(శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—అదే సర్, నేను చెప్పింది.

(శ్రీ) వై. వెంకటరావు :—కందుకూరు, దర్శి, పొదిలి తాలూకాలలో 60 మిల్లిమీటర్ల వర్షం పడింది. అబ్బినన్న మాట నిజమే. మడ్డి కారినందువల్ల క్వాలిటీ పోయింది. దీనికోసం బోర్డువారు 15 మిలియన్ కే.జి.లు డైరెక్టుగా రైతుల్లో కొనగా, ఏపరోక్షంగా కొంత స్మాల్ ప్యాకర్స్ ద్వారా ఇలా చేసే ప్రయత్నం జరుగుతున్నాయి. ఈ రోజు మధ్యాహ్నం మూడు గంటలకు మీటింగ్ పెట్టి, ఎక్కడ సప్లై అవసరమో గత సంవత్సరం కూడా ఎక్కువ ప్రైవేటు పార్టీ సప్లై చేసినందువల్ల 15 మిలియన్ కే.జి.ల పొగాకు ఉత్పత్తి చేయడం జరిగింది. వాల్యుమేషన్‌కు డబ్బు ఇవ్వడం జరిగింది. అందులో కొంతకొంత నష్టం వచ్చిన మాట వాస్తవమే. బోర్డు వారు, ఎస్.టి.సి. వారు, ప్రైవేటు ట్రేడర్సు, స్మాల్ ప్యాకర్స్ వీరిద్వారా క్రెడిట్ పద్ధతి చేయడానికి మార్కెట్‌లోకి ఎంటర్ అయితే రైతాంగానికి ఎక్కువ ధర వచ్చే అవకాశం వుంది. బ్యాంకుల ద్వారా క్రెడిట్ ఇప్పించటానికి ప్రయత్నిస్తామని మనవి చేస్తున్నాను.

(శ్రీ) పి. సుబ్బయ్య :—తెలిసీ తెలియనట్లు కన్పించేవారికి చెప్పడం కష్టం. డిసెంబరులో వర్షాలు పడ్డాయి. పంట దెబ్బతిన్నది. మళ్ళీ జనవరి 17, 18 తేదీల్లో వర్షం పడింది. చాలా గట్టిగా పడింది. దానితో ఆకు పడుకారింది చారుడు అయింది. అది వాస్తవమైన నష్టం. దానిని పరిగణనలోకి తీసుకొనకుండా నష్టం లేదని చెప్పడం శోచనీయం. ఫస్ట్ గ్రేడ్‌కు 925 రూపాయలు ఇవ్వడం లేదని రైతులు గోల పెడుతున్నారు. ఇప్పటికైనా మంత్రిగారు సీరియస్‌గా ఆలోచించి రైతులను ఆదుకోటానికి పూనుకొంటారా ?

(శ్రీ) వై. వెంకటరావు :—నష్టం రాలేదని నేను అనలేదు. పొగాకు మడ్డి కారి క్వాలిటీ తగ్గిన మాట వాస్తవమే. ఈల్డు తగ్గిన మాట వాస్తవమే. ఇటీవల నేను రాజమండ్రి, నందిగామ వెళ్ళి చూశాను.

10.10 a.m.

మిస్టర్ స్పీకర్ :—ఇక్కడ వున్నది ధరల ప్రశ్న కాదండీ. లక్షా 60 వేల ఎకరాలలో పంట పండించారు నాకు తెలుసు ఎకరానికి వేయి రూపాయలు ఖర్చు అయింది. క్యూర్ చేస్తే వచ్చేది 300 రూపాయలు కూడా కావడంలేదని రైతులు క్యూర్ చేయలేదు. మీరు ఎస్టిమేట్స్ తెప్పించుకోండి. లక్షా 60 వేల ఎకరాలలో ఎకరానికి 500 రూపాయలు నష్టం వేసుకున్నా ఎన్ని కోట్ల రూపాయలు రైతాంగం నష్టపడుతుందో మీరే లెక్కలోచి చండి.

(శ్రీ) వై. వెంకటరావు :—నష్టం వచ్చిన మాట నిజమే రైతాంగం దగ్గర వున్న పొగాకును రిలీజ్ చేయించటానికి, మంచి ధర వచ్చేట్లుగా కొనటానికి ఏర్పాట్లు చేస్తున్నాము. ఈ రోజు మధ్యాహ్నం మూడు గంటలకు మీటింగువుంది. ట్టోబాకో బోర్డువారు వచ్చారు. రైతు ప్రతినిధులు కూడా తమ సలహాలు ఇవ్వవచ్చు.

శ్రీ భాట్టం (శ్రీ [illegible] గారు 8.10 గంటలకు రుంపొంగులు కైతాంనం సస్టం [illegible] మాట్లాడుతూ, [illegible] మంత్రిగారు ఆలోచించాలి అప్పుడు మంత్రి మరియు [illegible] చేయవచ్చు. చేయవచ్చు వారు మరల ఇంకొంతమంది [illegible] ఎంత సమయం ఇవ్వగలరు, వీటి వివరం చేశారు, ఏ చర్యలు తీసుకున్నారు అనేది [illegible] తెలియజేయవలసి ఉంటుంది.

(శ్రీ [illegible]: [illegible] సమయం సరిపోదు గనుక మరో గంట పొడిగించాలి.

మిస్టర్ స్పీకర్ : మీరు [illegible] ఇచ్చినప్పుడు సమాధానం చెప్పండి.

re: Illtreatment of Hostel Students by the Matron of College Harijan Girls' Hostel in Cuddapah.

శ్రీ వై. వి. సుబ్బారెడ్డి (కడప) :—అధ్యక్షా, కడపలోని వారిలర్ కాలేజీ విద్యార్థినులు హాస్టలు ఎదుట బైఠాయించి [illegible] వున్నారు. ఆ హాస్టలులో 30 మంది మాత్రమే వుండడానికి వీలు [illegible] మంది కంటే ఎక్కువగా వుంటూ అనేక యిబ్బందులకు గురి అవుతున్నారు. కూర్చోవడానికి కూడా లేకుండా వుంది. అక్కడి విద్యార్థినులు వార్డెన్లు [illegible] లేవని, మేట్రన్ తమ్మల్లకు అక్రమంగా భోజన వసతి [illegible] యిబ్బందులను జిల్లా కలక్టరుకు ఎస్. పి. కంప్లయింట్ యిచ్చి దృష్టికి [illegible] వారు చర్యలు తీసుకోలేని పరిస్థితిలో 8-11-78 తేదీన హాస్టలు విద్యార్థినులు సామూహికంగా నిరాహార దీక్ష నిర్వహించడం జరిగింది. నేను ప్రస్తుతం యిలాంటి సంఘటన హాస్టలు విషయములో సీరియస్సు వేగుకుండా పట్టించుకుని మేట్రనుపరిచి వారికి వత్తి [illegible] డానికి సత్వర చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

(శ్రీ [illegible] ఎస్. పద్మనాభరాజు :—అధ్యక్షా, కడప కళాశాల బాలికల కోసం విద్యార్థినులు వసతి [illegible] వార్డెన్ ఒక బృందంగా తన వద్దకు వచ్చారని, మేట్రను తమపట్ల అమర్యాదగా వ్యవహరిస్తున్నట్లు ఫిర్యాదు యిచ్చింది ఆరోపణలు చేశారని తెలియజేశారు. మేట్రను, తనను తక్కువ కులం, ఎందుకు నియామక ఫిర్యాదు పిలుస్తున్నది. మేట్రను, హాస్టలు వంటగదిలో ఒక బయటి వ్యక్తి భోజనం చేయడానికి అనుమతించింది. మేట్రను బోర్డర్లను ఇంకు మయిలు చేస్తున్నది. హాస్టలులో మెస్ కమిటీకై ఎంపిక జరుగలేదు.

కడప కలక్టరు యిచ్చిన [illegible] 18-11-1978 సాయంత్రం 7-30 గంటల ప్రాంతంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి అకస్మాత్తుగా హాస్టలును తనిఖీచేసి ఆరోపణలపై దర్యాప్తు జరిపి, అవి నిరాధారమైనవని కనుగొన్నారు. సుహృద్భావ వాతావరణం నెలకొల్పుకోవలసిందిగా మేట్రనుకు

బోర్డర్లకు ఆయన సలహా యిచ్చారు. అందుకు బోర్డర్లు, ఇకముందు తాము మేట్రనుతో కలసిమెలసి అన్యోన్యంగా వుంటామని వ్రాతపూర్వకంగా అంగీకరించారు.

సంఘ వ్యతిరేక కార్యకలాపాలు సాగిస్తుండే శ్రీ యుగంధరరెడ్డి అను వ్యక్తి, తన స్వప్రయోజనాలకై కొంతమంది బాలికలను మేట్రనుపైకి పురిగొల్పు తున్నాడని కలక్టరు నివేదించారు. 28-1-1979న హాస్టలు సందర్శించిన శాసన సభ్యుల సంఘం, బోర్డర్ల మధ్య కొన్ని అపోహలు, అపార్థాలు వున్నట్లు గమనించి, సీ యక్రోయసు దృష్ట్యా కలసిమెలసి జీవించవలసిందని బోర్డర్లకు, మేట్రనుకు సలహా యిచ్చింది. 30-1-1979న సదరు శ్రీ యుగంధరరెడ్డి అక్రమంగా హాస్టలు ఆవరణలోనికి ప్రవేశించి, మేట్రనును చాలా అసభ్యంగా తిట్టాడు. మేట్రను యిచ్చిన ఫిర్యాదుపై, పోలీసులు అతన్ని అరెస్టు చేసి, బెయిలుపైన విడుదల చేశారు. అతనిపై ఒక కేసు గూడ రిజిస్టరు చేయబడింది.

10-20 a.m. శ్రీ యుగంధరరెడ్డి ప్రేరణపై, ఇయిదుగురు బోర్డర్లు మేట్రను తమను తిట్టి, అమర్యాదగా వ్యవహరిస్తున్నారనే మిషతో నిరాహార దీక్ష చేస్తామని బెదిరించారు ఈ సమాచారం అందిన మీదట, కలక్టరు స్వయంగా హాస్టలును సందర్శించి సమస్యను పరిష్కరించారు. 3-2-1979 మధ్యాహ్నం బోర్డర్లు భోజనాలు చేశారు. సెలవుపై దరఖాస్తు చేసిన మేట్రను 4-2-79న రిలీవు చేయబడింది ఆమె స్థానంలో తాత్కాలికంగా ఒక కొత్త మేట్రను నియమించబడింది.

ఈ గొడవకంతకూ బయటివారి ప్రోద్బలమే కారణమని, క్రమశిక్షణారహితంగా ప్రవరిస్తూ క్రమశిక్షణను అమలు పరచబోయినందుకు ఆగ్రహం చెందిన బాలికలను బాహ్యశక్తులు కీలుబొమ్మల్లాగా ఉపయోగించుకున్నాయని కలక్టరు పేర్కొన్నారు.

శ్రీ పి. సుబ్బయ్య :— అధ్యక్షా, నేను కడప పోయినప్పుడు స్వయంగా చూశాను. మేట్రనుకు విద్యార్థులకు సరిపోవడం లేదు. పైగా అక్కడ వున్నటువంటి విద్యార్థినులు వయస్సు గలవారు. వారు రెండు పర్లాంగులు వెళ్ళి నీరు తెచ్చుకోవాలి. టాప్ సౌకర్యం లేదు అంత వయస్సు గలిగిన విద్యార్థులు ఒయటకు పోవడం అంటే రోడ్డిల బాధలకు గురికావడమే. ఈ విషయం దృష్టికి తెచ్చాము. తాత్కాలికంగా మేట్రనుకు తిసొమ టున్నారు. అది పరిష్కారం కాదు. శాశ్వత పరిష్కారం కావాలంటే ఆమెను మార్చి వేరే మంచి ఆమెను వేయడమే.

Sri Ch. Parasurama Naidu:— Sir, Mr. Jaipal Reddy is reading the News Paper.

Sri S. Jaipal Reddy:— I am not reading, Sir; I am handling a news paper. Mr. Parasurama Naidu never believes in reading the news papers.

Mr Speaker:—He says that he is not reading the news paper Let us go to the next item.

Sri S Jaipal Reddy:— Sir, I would like to make one submission Yesterday, the Chairman, Legislative Council spoke to the Chief Minister

Mr Speaker — Let us finish the business and then you can raise another matter Do not disturb the present business

Sri S Jaipal Reddy — I am interested in eliciting the information and I am not interested in disturbing the order of the business If we wanted to disturb the business, we would have started by 8-30 a m itself.

Mr. Speaker — Still there is a 329 matter. Let that be completed

(శ్రీ) కె.వి.ఆర్ ఎస్. పద్మనాభ రాజు — హాస్టలు ఎమినిటీస్‌కు సంబంధించి సుబ్బయ్యగారు చెప్పారు. వాటరు ట్రబుల్ వుంది, ఎకామొడేషను చాలదని చెప్పారు ఇప్పుడు వచ్చిన రిపోర్టు ప్రకారము పొటుపైడవ్వు హాస్టలు లోకి వచ్చి అక్కడి వాతావరణం పాడు చేస్తున్నారనే అభిప్రాయం వచ్చింది. కాబట్టి ఎగ్జామిన్ చేయడానికి సీనియరు ఆఫీసర్సును పంపిస్తాను. ఆ విధంగా సమస్యను పరిష్కారం చేయాలని చూస్తున్నాము

re . (3) Lobbing Tear Gas Shells on the Processionists of N G.Os 'Joint council of Action, marching towards the Assembly

(శ్రీ) ఎస్. జయపాల్ రెడ్డి (కల్వకుర్తి) :— అధ్యక్షా, ఆర్థిక మంత్రిగారు (శ్రీ) రాజారాం శాసనసభలో సమాధానం చెబుతూ మాకు ఎన్.జి.ఓ. పట్ల బ్రహ్మాండమైన సానుభూతి వుంది, సుహృద్భావం వుందని చెబుతున్న సమయాన ఎన్.జి.ఓల పైన ప్రభుత్వం టియర్ గ్యాస్ షెల్స్ ఓపెన్ చేయడం జరిగింది ప్రభుత్వం వారు చెప్పింది మా ఎన్.జి.ఓల ప్రతినిధులతో సంభాషణలు జరుగుతున్నాయి చాలా సంతృప్తికరంగా జరిగాయన్నారు. నేను మనవి చేసేది, సంతృప్తికరంగా జరిగడం లేదు, లాంఛనప్రాయంగా సంభాషణలు జరిపించారు, వారు తీవ్రమైన అసంతృప్తితో వున్నారు. అందుకే బ్రహ్మాండమైన ప్రదర్శన చేస్తున్నారని మనవి చేసినప్పుడు, వారేమి సెలవిచ్చారంటే, అది ఇప్పుడు అనుకున్న ప్రదర్శన కాదు, ఎప్పుడో అనుకున్నారు లాంఛనప్రాయంగా చేస్తున్నారన్నారు. నేను అడుగుతున్నాను, టియర్ గ్యాస్ షెల్స్ ఓపెన్ చేసింది లాంఛనప్రాయంగా చేశారా? ప్రదర్శన అసెంబ్లీ దాకా వచ్చినప్పుడు వన ప్రభుత్వం తరఫున ప్రభుత్వ సిబ్బందికి రిసిప్షన్ యివ్వకపోతే అవమానమని భావించారా? వారు ప్రభుత్వ యంత్రాంగం యొక్క సిబ్బంది. They are the diciplined force. They came in a diciplined manner and they wanted to gather at Sardar Patel Statue Square. దానికోసరకు వారిపైన టియర్ గాస్ షెల్స్ వేయవలసిన అవసరం వచ్చిందా? మీ టాక్స్ ఏమి అయినవి? ఇప్పుడు సమస్య ఎక్కడ వుంది ప్రభుత్వం లవిన్వాలి.

10-30 a.m.

శ్రీ ఎమ్.ఓంకార్ —అధ్యక్షా, గౌరవనీయులైన ఆర్థికమంత్రిగారు గత 15 రోజులలో దాదాపు రెండుసార్లు మనం వివిధ సందర్భాలలో చర్చించాము. ఆ సమయంలో ప్రభుత్వం ఉద్యోగులపట్ల సానుభూతి బోలెడంత ఒలకబోసారు, ఆచరణలో మాత్రం అడుగంటింప జేసారు. మేము ఒకటే కోరాము ఉద్యోగులు ప్రదర్శన ఎందుకు చేస్తున్నారంటే అంతకుముందు పెట్టుకున్న కార్యక్రమం ప్రకారం చేస్తున్నారు కాని మా ఎడమెంటు వెలికి మూలంగా చేయడం లేదని మాట చెప్పారు. గౌరవనీయులైన ఫైనాన్సు మినిస్టరుగారు, అందులోను పవర్ ఫుల్‌గా ఉన్న పవర్ మినిస్టరుగారి మాట కనుక నిజమే అని నమ్మడానికి కొంత ప్రయత్నించాము. కాని మాయొక్క నమ్మకం వృధా అని, మంత్రిగారు గురించి నేను చెప్పిన విశేషణాలన్నింటికి విరుద్ధమైన భాష్యం చెప్పుకోవలసి వస్తుందని ఆచరణలో నేర్చుకున్నందుకు బాధ పడుతున్నాము. వారి సమస్యలు న్యాయం సమ్మతమైనవి. అందులో సర్వీసు మాటర్సు ఉన్నాయి, ఫైనాన్షియల్ మాటర్సు ఉన్నాయి మీరు వే కమీషనరుయొక్క నిబేదికకు దీనికి ముడి పెట్టకుండా ఇంటీరియం రిలీఫ్ ఇవ్వండి, తరువాత వారియొక్క సర్వీసెస్‌కు గ్యారంటీ ఇవ్వండి ముఖ్యంగా వర్క్ ఛార్జిడు, ఎన్.ఎమ్.ఆర్, కంటింజెన్సీ స్టాఫ్ యొక్క సమస్యలు ఉన్నాయి వారికి పెన్షనబుల్ సర్వీసెస్సీ కావాలని కోరుతున్నారు. తరువాత ఉద్యోగుల రిపైర్ మెంటు ఏజ్ పెంచాలనే విషయం ఒకటి ఉంది. కనుక వీటన్నింటిపైన త్వరగా చర్య తీసుకోండి.

శాంతియుతంగా ప్రభుత్వోద్యోగులు మెమోరాండం ఇవ్వడానికి వస్తే, వారు నీడను కూర్చుందామని కదలితే వారిమీద బాష్పవాయువు ప్రయోగించిన తరువాత అందులో హైదరాబాద్ నగరంలో అసెంబ్లీ ముందు జరిగితే ప్రభుత్వంయొక్క స్వభావం ఎట్లాగ అర్థం చేసుకోవాలి. ఇటువంటి ప్రజా ప్రదర్శనలను ఇదేవిధంగా పోలీసులు అణచివేయాలని చూస్తే, ఇదేవిధంగా కొనసాగితే ఈ ప్రభుత్వంయొక్క స్వభావాన్ని మేము తీవ్రంగా గర్హిస్తూన్నాము. దానిమీద సమగ్రమైన విచారణ జరుపవలసిన అవసరం ఉంది. స్పీకరుగారి దగ్గరకు వచ్చేవారికి రక్షణ లేని పరిస్థితి ఉంది. శాంతియుత ప్రదర్శనలకు రక్షణ లేని పరిస్థితి ఉంది. రైతు కూలీల ప్రదర్శనలకు రక్షణలేని పరిస్థితి ఉంది. కాని లోపలకువచ్చి గలాటా చేసేదానికి అవకాశం ఇస్తారు. లోపలవరకు రానిస్తారు, తలుపులు బద్దలు కొట్టేవరకు పోలీసులు ఉంటారు. మంత్రుల ముందు, శాసనసభ్యుల ముందు వారి తలకాయలు పగలగొట్టడానికి సిద్ధం అవుతారు మా ఏజెన్సీని ధిక్కరిస్తే, పోలీసును విమర్శిస్తే నోరు మూయిస్తాము అని చెప్పడానికి ఇది చేస్తున్నారు. మా పోలీసు తలచుకుంటే ఏమైనా చేస్తామని చెప్పడానికి, అధికారంలో ఉన్న మా పక్షాన్ని ధిక్కరిస్తే నోరు మూయిస్తా మని బెదిరింపుల రూపంలో చేస్తున్నారు. కనుక ఈ ద్వంద్వ విధానాన్ని, శాంతియుతంగా జరిగే

ప్రజా ఉద్యమాలను పాశవికంగా అణచే ధోరణిని, అదేరకంగా కావాలని అరాచకాన్ని రెచ్చగొట్టి పరిణామాల దృష్టిలో, శాసన సభ్యుల దృష్టిలో అపరిణితపాలు అయ్యే విధంగా పోలీసు వ్యవహరించే దుర్మార్గపు రీతిని తీవ్రంగా ఖండిస్తూ దీనిమీద సమగ్ర విచారణ జరపాలని కోరుతున్నాను. వారి డిమాండులను అంగీకరించాలని దీనిమీద ముఖ్యమంత్రిగారు చేయాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను

శ్రీ పి.సుబ్బయ్య —పరిశుత్వ విధానం చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకునే విధంగా ఉంటుంది ఉద్యోగులు 16 కోరికలను ప్రభుత్వానికి తెలియజేశారు. ఆ 19 కోరికలపైన ప్రభుత్వం ఏమి సమాధానం చెబుతుందని చాలాకాలం వేచి చూసారు. ప్రభుత్వం వారి కోరికలకు తగిన సమాధానం ఇవ్వలేదు. గత్యంతరం లేక హైదరాబాద్‌కు వేల సంఖ్యలో వచ్చారు ఆధ్యక్షా, తమరిని ఆ రోజున అడిగితే నన్ను కూర్చోమని అన్నారు, కూర్చున్నాను. అప్పుడు ఆర్థిక శాఖామాత్యులు ఒక మాట అన్నారు. మీరేమిటి, వారు-మేము సంధి చేసుకున్నాము, కాంప్రమైజు అయినాము అని అన్నారు. వాస్తవం అనుకున్నాము. వారూ, మీరూ సంధి చేసుకున్నప్పుడు, తమకు వారు మెమోరాండం ఇవ్వాలని అనుకున్న సందర్భంలో టియర్ గాస్ షెల్సు వారిపైన ఎందుకు ప్రయోగించారో అర్థం కావడం లేదు. రాజీ పడ్డారని చెప్పినప్పుడు దాదాపు 60 వేల మంది ఇక్కడకు ఎందుకు రావలసి వచ్చింది దానికి సమాధానం చెప్పరు. ఎన్.జి.ఓలు ప్రభుత్వయంత్రాంగంలో ఒక భాగం. మెషినరీలో ఒక భాగం. అటువంటివారిపై మీరు టియర్ గాస్ వదలడం న్యాయమా, సబబా? ఏ కారణంచేత వారిపైన మీరు టియర్ గ్యాస్ చేసారు? దీనిని విచారణ చేయించాలంటారా, లేదా? చేయించవలసిన అంశం అంటారా, కాదా? మీరు చెప్పినట్లు కాంప్రమైజు అయిన తరువాత టియర్ గాస్ వదలడం అనేది చాలా అన్యాయమైనటువంటి వ్యవహారం. అందువల్ల దీనిపైన సమగ్రమైన విచారణ జరిపి తీరాలి. వారు ఏమి కోరారు? మాకు పే రివిజను అన్నారు. ఈ నెలాఖరులో అది ప్రకటిస్తామని అన్నారు లేపోతే 30% ఎన్‌హాన్సు చేస్తామని అన్నారు. ఆ విషయం తెలుసుకోవడానికి వచ్చారు. అది సబబు అంటారా, అసబబు అంటారా చెప్పండి. లక్షన్నర మంది వర్కు ఛార్జిడు, కంటిన్‌జెంటు వర్కర్సు ఉన్నారు. వారి సర్వీసెస్ రెగ్యులరైజేషను కోసం వారు వచ్చారు వారు 10, 15 సంవత్సరాల తరువాత ప్రాజెక్టుల తరువాత ప్రాజక్టులలో పని చేస్తూ వచ్చిన వారు తమిళనాడులో వారి సర్వీసెస్ రెగ్యులరైజు చేసారు ఆంధ్ర ప్రదేశ్‌లో ఎందుకు రెగ్యులరైజు చేయలేదు. దానికి సమాధానం చెప్పాలి. ఈ అన్ని విషయాలు ఉన్నాయి. ఏమైనా వారు శాంతియుతంగా ఇక్కడకు వచ్చి మెమోరాండం ఇచ్చి ప్రభుత్వానికి చెప్పుకోవాలని అనుకున్నప్పుడు వారిమీద బల ప్రయోగం చేయడం అన్యాయం, అసమంజసం, కాబట్టి దీనిపైన విచారణ జరిపించి దానికి సకర్మమైన పరిష్కారం ఇవ్వాలి. ఇతరత్రా ఇటువంటివి జరగకుండా చర్యలు తీసుకోవాలి.

మీరు ఈ 19 కోరికల మీద మాకు సమాధానం చెప్పాలి. ఇంత క్రమానికి ఓర్చి ఇక్కడకు రాగా మీరు టియర్ గ్యాస్ చేసారు వారు దానిని ఖండించారు. పర్యవసానంగా మీరు ఏమి చెబుతారో చెప్పండి లేకపోతే వారియొక్క కోపాగ్నికి, పెద్దప్రమాదాన్ని మీరు ఎదుర్కోవలసిఉంటుందని హెచ్చరిక చేస్తూ దీనిమీద ముఖ్యమంత్రిగారిని ఒక స్టేట్‌మెంటు చేయాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను

(శ్రీ భాట్టం శ్రీరామమూర్తి —అధ్యక్షా, ఇది ప్రభుత్వానికి వారు చేస్తున్నటువంటి విజ్ఞప్తికి తరువాత ప్రభుత్వం తీసుకునే చర్యలకు సంబంధించింది కాదు. వారు శాసనసభ దగ్గరకు రావాలని ప్రయత్నం చేస్తున్నారు. శాసనసభ అధ్యక్షుడుని కలసి వారికి ఒక నివేదిక అందజేయాలని ప్రయత్నం చేస్తున్నారు. తమరు అనుమతించి వారి తాలూకు రాయబార వర్గానికి అవకాశం కల్పించి వారు చెప్పిన మాటలు మీరు విన్నారు. అందుచేత శాసనసభకు వస్తున్నటువంటి మనుషులను రావడానికి మీరు అవకాశం కల్పించిన తరువాత అసెంబ్లీలో ఆ అంశం చర్చకు ఉన్నప్పుడు వారి మీద లారిఛార్జి చేసినా, టియర్ గ్యాస్ వదిలినా, ఏమి అత్యాచారాలుచేసినా తమరు ఏ అవకాశాన్ని అయితే కల్పించారో దానిని దిక్కరించారని మనవిచేస్తున్నాను. కనీసం శాసనసభకు కూడా చెప్పుకొనడానికి వీలులేనటువంటి పరిస్థితులు కల్పిస్తే ఎవరికి చెప్పుకోని ప్రజలు బ్రతకాలి? అది కూడా ఆలోచన చేయాలని మనవిచేస్తున్నాను. ఇంతకుముందు హైనాన్సు మినిస్టరుగారు మాట్లాడుతూ సామరస్యంగా చర్చలు జరుగుతున్నాయని అన్నారు. మేము సంతోషించాము ప్రభుత్వం నిత్యకళ్యాణం పచ్చతోరణంగా నడుస్తున్నది ఎవరు వద్దని అన్నారు వాళ్ళు ఎక్కడనుంచో వచ్చి అక్కడ ఆగారు అంటే వెళ్లిపోమ్మని అయినప్పుడు ముందు తోటలో విడిది చేస్తారు. ఆలాగే వారికి విడిది చేసారు. వారు అతిథి సత్కారాలు చేయడానికి మీరు సిద్ధంగా ఉన్నారేమో అనుకున్నాము. వారు చేసినటువంటి సత్కారం ఏమిటంటే లారీ ఛార్జిలు, టియర్ గ్యాస్ సెల్సు వదలడం ఆశతో ఉన్న మనుషులకు కన్నీరు తెప్పించారు. ఇది చేసినటువంటి పని. ఆశతో ఉన్న మనుషులకు కన్నీరు తెప్పించి ఇక్కడనుంచి పంపించారు ఇది ఏమి బాగుంది? ఏమి న్యాయంగా ఉంది? మీమీదవారు ఇంకా ఆశవదలుకోలేదు, మేమూ వదలుకోలేదు. అది వదులుకుంటే పరిస్థితి తీవ్రం అవుతుంది. ఈ రకంగా రెచ్చగొట్టే పని అయింది. అన్యాయంగా జరిగిన పని అయింది. ఈ రకంగా మీ ఉద్యోగులమీద మీరు చేయి చేసుకుంటే మీరు ఎవరిని వదలిపెడుతారు? ఎవరినీ వదలిపెట్టింది లేదు. శాసన సభ్యుడు అయిపోయాడు, అన్ని రకాల మనుషులూ అయిపోయారు. ప్రభుత్వోద్యోగులు మీద కూడా పడ్డారు. అందుచేత మీ దగ్గర ఎవరూ కూడా దక్కేటట్లు లేదు. ఎవరికీ మినహాయింపులు లేవు ఎవరికి రాయితీలు లేవు ఇందులో. మొత్తం అందరికీ వడ్డిస్తున్నారు. ప్రతిఫలం అందరూ అనుభవిస్తూనే ఉన్నారు. దీనితో ఇంతటితో ఆపండి. ఇదీ నేను చేసే విజ్ఞప్తి

re Lobbing tear gas shells on the processionists of N,G Os' Joint Council of Action, marching towards Assembly.

Dr M Chenna Reddy —The A P N G Os Association and various employees unions and associations in the Government, Semi and Quasi Government departments of the State constituted themselves into Joint Council of Associations on 22nd October, 1978 G Rama murthy, General Secretary, A P N G Os Association is the Convenor of the Joint Council of Associations (JCA) 10 40 a.m.

The General Council of the J C A met on 17th December, 1978 at Hyderabad and identified 19 common demands The JCA gave a call on 11th February, 1979 to organise 'March to Assembly' on 5th March 1979 to press for their 19 point Charter of demands In pursuance of this decision the Office Bearers of the JCA mobilised about 6,000 members of the Constituents of JCA by early hours of 5th March, 1979 at Hyderabad from various districts as well as the city They assembled at Gandhi Bhavan and started in a procession. The Commissioner of Police, gave them permission in terms of the regulatory orders in force to proceed in a procession from Gandhi Bhavan to Sanjeevaiah Statue, opposite to Public Gardens. After reaching the Sanjeevaiah Statue, the procession was to proceed to the Foot Ball ground adjacent to Lalbahadur stadium via Parade Villa road and then to converge into a meeting at the foot ball ground.

The procission which left Gandhi Bhavan at about 11 a m, on 5th March, 1979 adhered to the prescribed route upto Sanjeevaiah statue On reaching the Sanjeevdiah statue at about 12,10 p m, the processionists wanted to proceed to the foot ball ground via Sardar patel statue and the Control Room instead of proceeding on the prescribed route via Parade villa As the prohibitory orders are in force, not allowing any procession within radius of 1 K M around the Assembly building, permission for the processionists to proceed to the foot ball ground via Sardar Patel Statue was not given Though the police persuaded the processionists to go to the foot ball ground via Parade villa, they were not in mood to listen to the advise of the police officers but began to surge forward and break the police cordon

Platoons of Armed Reserve had been lined up across the road in 3 Cordons near Sanjeevaiah Statue to ensure that the processionists adhere to the prescribed route. Inspite of the best efforts of the Police to stop them, they broke in groups through first two cordons of the Police force and began rushing towards the Assembly The Dy Commissioner of Police, Law and Order, Secunderabad who was supervising the bandobust arrangements had reasonable apprehension that after breaking the first two cordons they would storm the Assembly while in session and thought it necessary that they should be

stopped before they broke the 3rd cordon. He therefore, warned the groups to stop advancing further and to go back to the Sanjeevaiah statue, failing which Police would use tear-gas for their unlawful acts of violating the Regulatory orders besides defying the prohibitory orders the Dy Commissioner of Police. Law and Order lobbing 2 shells of tear gas. Accordingly two tear gass shells were lobbed which had the desired affect of stopping the groups from breaking the 3rd cordon No one was reported to have been injured due to lobbing of teargas shells There was lathi charge A case in Crime No 56/79 under section 21/76 City Police Act has been registered at Saifabad Police Station against the processionists responsible for violating the prohibitory orders. The police officers and men acted with great restraint in order to prevent nearly, 1,500 persons who were in defiant mood from Jumping over the gates or scaling over the railings to enter into the Assembly premises

A delegation of 21 Representatives of the J.C.A. who had obtained permission of the Speaker was allowed to proceed to the Speaker where they presented a memorandum to the Speaker containing list of their demands After presenting the memorandum, the representatives of JCA came out and took the groups of their members gathered outside the Assembly to the meeting place at foot ball ground adjacent to Lalbahadur Stadium where a meeting was held and addressed by the office bearers of JCA and members of the Legislature

(శ్రీ గౌతు లచ్చన్న (సోంపేట) —అధ్యక్షా, ఈ ఎన్. జి. ఓ.ల డిప్యుటేషను మీ దగ్గరకు కూడా వచ్చారు మీరు చీఫ్ మినిష్టరుతో మాట్లాడి ఏదైనా పరిష్కారం చేస్తాను అన్నారు. వారు స్టయికు నోటీసు ఇచ్చిన సంగతి మీకు తెలుసు. స్టయికు నోటీసు దృష్ట్యా ఏదైనా చీఫ్ మినిష్టరుతో మాట్లాడి పరిష్కార మార్గం ఎంతవరకు ఉన్నదో తెలుసుకొని మీకు ఏ సంగతి తెలియజేస్తాము అని అన్నారు. అందువల్ల తమరు ఈ విషయంలో ఏమైనా ప్రయత్నం చేశారా ? దాని ఫలితము ఏమైనా ఉంటే ఈ సభకు తెలియజేస్తారా ?

(శ్రీ బి శ్రీరామమూర్తి —అప్పుడు ఇది సవ్యముగా జరిగిపోతుంది అని ఆశ కలిగింది—

మిష్టర్ స్పీకర్ —దీనిని ఇంతటితో మనం వదలివేస్తే బాగుంటుంది. ఎందుకంటే సంప్రదింపులు సాగుతూ ఉన్నాయి. సాగనటువంటి పక్షంలో మనం మాట్లాడడంగాని మనం ఏదైనా ఆలోచన చెలిబుచ్చడంగాని జరగాలి. కాని ఇప్పుడు అవసరంలేదు. నా దగ్గరకు వాళ్ళు వచ్చినారు. వారి కోరికలు అన్నీ చెప్పినారు. ఇంతవరకు జరిగిన సంప్రదింపుల సరళి కూడా నాతో చెప్పారు.

వారు కోరింది ఏమిటంటే ఈ సంప్రదింపులు ప్రభుత్వం తరపున మాట్లాడేప్పుడు సి. ఎం గారు కూడా ఉండాలి అని. మేమందరము కలిసి ఒక విషయం మాటాడినాము. ఆ విషయం సి.ఎం గారికి చెప్పిన తరువాత మరల నన్ను రేపు ప్రొద్దున కలుసుకోమని చెప్పినారు. వారు మరునాడు వచ్చి నన్ను కలిసినారు. రామమూర్తి గారు వారు వచ్చి కలసినారు నేను ఏమి చెప్పినా నే 19 డిమాండులు ఉన్నాయి కదా, వారు, ప్రభుత్వము తరపున ఉండే ప్రతినిధులు కలుసుకొని సామరస్యంగా తీర్చుకోవలసినవి ఉంటే వెంటనే తీర్చుకొండి, మిగతావి ఉంటే సి ఎం.ని కూడా వారి ఇంటర్ వెన్షన్‌కి అవసరం అయితే తీసుకువచ్చే దానికి నేను వారిచేత ఒప్పిస్తాను. తరువాత అవసరమైతే నేను కూడా ఇందులో కూర్చుంటాను అని చెప్పినాను. దానికి వారు సంతృప్తి పడినారు. ఈ విషయం నేను సి.ఎం. గారికి చెప్పినాను ఇప్పుడు ప్రభుత్వము తరపున జనార్ధనరెడ్డిగారు, ఆర్థిక మంత్రిగారు, ఉద్యోగస్తుల తరపున వారి ప్రతినిధులు నిన్ననే మాట్లాడినారు. ఈ వేళ కూడా మాట్లాడతారు. షెడ్యూల్డ్ ప్రకారం జరుగుతూ ఉంది. మనం ఎదురు చూద్దాము

శ్రీ జైపాల్ రెడ్డి :—షెడ్యూల్ ప్రకారం జరగలేదు.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు (సిర్‌సిల్ల) —తమరి చాంబరులోకి వచ్చినప్పుడు వారు చెప్పారు ఏమిటంటే మేము అంతా వారితో చెప్పాము. ఆర్థిక మంత్రి గారు శాసన సభలో చెప్పారు. సంప్రదింపులు సంతృప్తికరంగా ఉన్నాయని వారే పత్రికలలో ప్రకటించారు అని. సంతృప్తికరము అని మేము వారితో అంటే వారు అది కుద్ర పొరబాటు, అట్లా జరగలేదు, కాకపోతే మేము స్నేహపూర్వకమైన వాతావరణంలో మాట్లాడినామేగాని సంతృప్తికరంగా ఉన్నాయి అని మేము అనలేదు. అలాంటి అభిప్రాయం, అలాంటి నమ్మకం ఇంకా మాకు కలగలేదు అని వారు స్పష్టం చేశారు. కాబట్టి సంప్రదింపుల సరళి ఇంకా దగ్గరికి వచ్చి వారు 19 కోరికలను న్యాయసమ్మతంగా అంగీకరించాలి అనే ఉద్దేశంతోనే వళ్ళీ మీ దృష్టికి తీసుకువస్తున్నాము తమరు దయచేసి మీ గుడ్ ఆఫీసెస్ ఉపయోగించి తొందరగా వారి సమస్యలను పరిష్కరించేటట్లు చేయాలి.

డాక్టరు ఎం. చెన్నారెడ్డి :—అధ్యక్షా, ఈ సందర్భంలో ఇంతకన్నా పూర్వం నేను ఈ సభలో మాట్లాడుతూ అప్పుడే నేను చెప్పాను. మీ ముందు ఫైనాన్సు మినిష్టరుగారు, రెవెన్యూ మినిష్టరుగారు అధికారులతో సహా వారితో చర్చిస్తున్నారు ప్రొవిండ్లీ ఎట్‌మాస్ఫియర్ ఉంది. సంతృప్తి అని చెప్పేది పత్రికలలో వచ్చింది. దానిని గురించి నేను ఎక్కువ వివాదం లోనికి పోదలచుకోలేదు. వారిద్దరు మాట్లాడుతున్నప్పుడు ఎప్పుడు అవసరమైతే అప్పుడు నేను అందులో కలుగచేసుకుంటాను అనే చాంట్లో ఏ మాత్రము సందేహము ఉండకూడదు అని నేను చెప్పాను అప్పుడు కూడా రాత్రి మళ్ళీ సుదీర్ఘమైన చర్చలు జరిగినాయి. నాకు తెలిసినటువంటి సమాచారాన్నిబట్టి ఇంకా కొంత ముందుకు పోయినారు. ఉభయ పక్షాలవారు ఆలోచన చేయడానికి వారికి ఇంకా అవకాశాలు ఉన్నాయి.

అందుకని మేము మాటలాడకుండా ఉన్నాము అనే అభిప్రాయం లేనేలేదు. ఇవి తొందరలో చేయాలని చెప్పి ప్రభుత్వానికి కూడా ఆతృత ఉంది.

(శ్రీ జి. లచ్చన్న :—మాటలు జరిగాయి అన్నారు. నిన్న కలుసుకున్నారా? మరల ఈ వేళ కలుసుకునే అవకాశం ఉందా?

మిస్టర్ స్పీకర్ :—నిన్న కలుసుకోవడం జరిగింది.

డాక్టర్ ఎం చెన్నారెడ్డి —రాత్రి 10½ గంటల వరకు మాట్లాడినారు. 5 గంటలకు మొదలుపెట్టారు.

మిస్టరు స్పీకరు :—రాజేశ్వరరావుగారు మీరు అన్నది వాస్తవమే. సంతృప్తికరంగా లేదు కాని కార్డియల్‌గా జరుగుతున్నాయి అన్నారు. పేపరులో అది మేము ఇవ్వలేదు అన్నారు ప్రెస్ రిపోర్టే వారు ఉటంకించారు. దానిలో తప్పు ఏమీ లేదు. చాల కార్డియల్‌గానే జరుగుతున్నవి అనవసరంగా ప్రొలాంగు చేయరాదని వారు కోరారు. నేను ప్రభుత్వం వారికి కూడా చెబుతున్నాను. త్వరలోనే దీనికి పరిష్కారం ఏదైనా వీలు ఉండేటువంటి వాతావరణం మనము అందరము సృష్టించడం చాల అవసరమని మనవి చేస్తున్నాను.

(శ్రీ భాట్టం శ్రీరామమూర్తి:— ఆటాక్స్ ఎక్స్‌పెక్ట్ కావాలని మేము కోరుతున్నాము. వారి కోరికలు నెరవేరాలని కోరుతున్నాము. We do not want to embarass anybody now We leave it at that stage

10-50 a.m.

(శ్రీ ఎమ్. ఓంకార్ :— మీతోటి మాట్లాడిన సందర్భంలో, మీరు చెప్పిన విషయాలతోపాటు వారు ఒక మాట ఏమి అన్నారంటే ఇంతవరకు ప్రదింపులు నామ్‌కేవాస్తే అన్నట్లుగా జరిగినాయి తప్ప సీరియస్‌గా జరగలేదు, అసలు విషయాలు టచ్ చేయకుండా పైపైన మాత్రమే ఏదో చెప్పి తోలుతున్నారు అని అన్నారు. అది కూడా దృష్టిలో పెట్టుకొని సమస్యను శాంతియుతంగా, సంతృప్తికరంగా పరిష్కరించమని కోరుతున్నాను. కానీ ఉన్న వార్డిల్ ఎక్కడ ఉంది మీ దృష్టికి తీసుకవస్తున్నాను. ఇప్పుడు రెండు వర్షాన్సు వస్తున్నాయి. ఇంతవరకు జరిగిన సంభాషణల మీద వారు వెలిబుచ్చిన అభిప్రాయాలు కూడా మనం తెలుసుకోవాలి. ప్రస్తుత్తి వాతావరణంలో జరిగాయి అని ఒప్పుకుంటున్నారు. అసలు సమస్యే టచ్ చేయలేదు అన్నారు. రెండవది నామ్‌కేవాస్తే అన్నట్లుగానే ఉన్నాయి తప్ప సీరియస్‌గా దీనిమీద చర్చలు జరగడం లేదు అన్నారు. ఇవి దృష్టిలో ఉంచుకొని అసలు వారి సమస్యలు పరిష్కారం అయ్యేట్లు సీరియస్‌గా చర్చించి, సాధ్యమైనంత త్వరలో, ఈ ఎసెంబ్లీ సమావేశాలు ముగిసేలోగానే నిర్ణయాన్ని పరికటిస్తారా అని మేము అడిగాము. అయితే వారు ఒక కండిషన్ పెట్టారు. మార్చి ఆఖరుకు పే కమిషన్ రిపోర్టు రాని పక్షంలో మేము చేస్తామని అన్నారు. నా మనవి ఏమంటే పే కమిషన్ నిర్ణయం కోసం మీరు వేచి చూడకండి కనీసం 15 రోజులలో ఏదో ఒక నిర్ణయాన్ని మాకు ముందు ప్రకటించాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ — మీరు చెప్పింది బాగుంది. Leave it at that stage. You have brought it to the notice of the Government. Let us go to other question.

re. The Incident of Throwing Bomb on Sri M. Omkar, M L A. at Old M L.As, Quarters.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు.— అధ్యక్షా, మొన్న సాయంత్రం గౌరవ శాసనసభ్యులు, మార్క్సిస్టుపార్టీ ఉపనాయకులు, చాలా బాధ్యతగా చాలా ఎక్కువగా శాసనసభలో ప్రజాసమస్యల పరిష్కారంపట్ల ఎప్పుడూ కూడా ఈ శాసనసభ చర్చలకు ఉపయోగపడుతున్న మన సహచరుడైన ఓంకార్ గారి పైన మారణాయుధాలైనటువంటి బాంబులతో కొంతమంది దుండగులు, ఏవ తేదీ నాడు రాత్రి దాదాపు 9 గంటలకు, వారు ఓల్డు ఎమ్ ఎల్ ఎ. క్వార్టర్సు బ్లాకులో హోటలులో భోజనం చేసి వస్తుండగా, గేటు దాటగానే, కొన్ని గజాల ల పలనే వారి పైన, దుర్మార్గులు కొంతమంది దౌర్జన్యానికి పూనుకొని 8 బాంబులు విసిగారు. ఓంకార్ గారు బహుశా ఆ బాంబులు పేలకపోవడంవల్ల బాంబులు చేతి పైన, వీపుపైన తగిలి క్రిందపడుతుంటే, రాళ్ళతో కొడుతున్నారు అని భావించుకొని, వెంటనే అవే బాంబులు తీసుకొని వెంబడి కొట్టబోయారు. అవి బాంబులని, అవి పేలలేదని, అప్పటికి వా కి తెలియలేదు. వెంటనే ఆ దుర్మార్గులను వెంటాడి తరిమికొడదామని సాహసంతో ముందుకు వెళ్లారుగానీ వారు తప్పించుకున్నారు. ఆ బాంబులు తీసుకొని వాసు ఇంటికి వచ్చి, బహుశా సుందరయ్య గారి ఇంటికి వ్ళ్ళి, బాంబులు చూపిస్తూ, వారు అంత సులభంగానే తీసుకున్నారు. అప్పుడు తెలిసింది అవి బాంబులని. వెంటనే పోలీసులకు రిపోర్టు ఇచ్చిన తరువాత ఆ ప్రదేశం అంతా వెతికితే ఒకటి కాదు రెండు కాదు ఆరు బాంబులు కనిపడ్డాయి. మొత్తానికి రాజకీయ దురుద్దేశాలతో, కక్షలతో ప్రజా సేవలో అనేక బాధ్యతలతో తన నియోజక వర్గంలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా బాధ్యతగలిగిన వ్యక్తిని, ఒక రాజకీయ పార్టీకి ముఖ్య నాయకుడుగా ఉండి తన బాధ్యలు నిర్వహిస్తున్నప్పుడు, ఆ ప్రాంతంలో కొంతమంది రాజకీయ కక్షతో, ఆంబిలో కేవలం నక్సలైట్లే ఉన్నారని ధృవీకరణ మాకు లేకపోయినా, నక్సలైట్లు ఉండవచ్చు, కాంగ్రెసు—ఐ వాళ్ళు ఉన్నారని తెలుస్తున్నది. ఎవరు ఉన్నారో ఆ సమాచారం స్పష్టంగా లేనప్పుడు చెప్పడానికి తయారుగా లేను. కానీ స్థానికులు రాజకీయ కక్షలకు గురైన వారు, ఆ వ్యక్తిని ఆ విధంగా హింసాకాండకు గురిచేసి, ఆయన ప్రాణం తీసి, తమ స్వార్థమైన, సంకుచితమైన రాజకీయాలు సాధించుకోవాలనే పద్ధతికి దిగజబడడం, ఆది కేవలం ప్రజాస్వామ్యంలో ఎవరు కూడా సహించరానిది దానిని నిర్ద్వంద్వంగా అందరూ ఖండించవలసి ఉన్నది. నేను కూడా మా పార్టీ తరపున దానిని తీవ్రంగా ఖండిస్తున్నాను. రాజకీయాలలో ఈ దేశంలో ప్రజాస్వామ్యం అంటూ కూడా ప్రజాస్వామిక ఆర్థిక వ్యవస్థ పునర్నిర్మాణం కాకపోవచ్చుగానీ, రాజకీయ రంగంలో రాజకీయాలలో తమ ప్రత్యర్థులైన చర్చల ద్వారా, విమర్శల ద్వారా, ఎన్నికల

ద్వారా, ఓట్ల ద్వారా అనేక రంగాలలో తమ ప్రత్యర్థులపైన రాజకీయ వ్యతిరేకత ప్రదర్శించుటని, తమ గెలుపును, జయాపజయాలను నిర్ణయించుకునే అవకాశాలు ఇంకా మనకు ఉన్నప్పుడు, ఇలాంటి హింసాకాండకు దిగజారడం, దుర్మార్గాని తలపడడం నిజంగా గర్హించతగ్గది. అటువంటి అవకాశాలు ఏర్పడుతున్నాయనే ఇది కేవలం, ఆ రాత్రి ఆ క్షణంలో దుండగులు కొంతమంది అప్పుడు బాంబులు పుచ్చుకొని వచ్చి, దీనిని వాళ్లు హోమ్ మినిస్టరును అడిగి వచ్చారా, చీఫ్ మినిస్టరును అడిగివచ్చారా, ఎందుకు పోలీసు బందోబస్తు చేస్తాము, అనవచ్చు. కానీ అది అలాంటి వెర్రితీయవలసిన విషయం కాదు ఎందుకో ఈ రాష్ట్రంలో ఇలాంటి అరాచక శక్తులకు, దుర్మార్గపు శక్తులకు ధైర్యం వస్తున్నది. సాహసం వస్తున్నది. మేము ఈ ధైర్యాన్ని, ఈ సాహసాన్ని చేతపట్టుకొని ఎవరి పైన అయినా కక్ష సాధించుకోవచ్చు, పగ సాధించుకోవచ్చు, అనే పరిస్థితిలో తెగబడుతున్నారంటే ఇలాంటి వాతావరణం కలగడానికి ఈ దౌర్జన్యాలకు ఇలాంటి శక్తి రావడానికి, ఇలాంటి దమ్ములు, గుండెలు రావడానికి అవకాశం కల్పిస్తున్నటువంటి వాస్తవిక పరిస్థితులు ఏమిటి? దానికి బాధ్యత వహించాలి ఈ ప్రభుత్వం. లా అండ్ ఆర్డర్ నిర్వహణం చేస్తున్న మంత్రులు దానికి బాధ్యత వహించాలి ఈ మొత్తం అధికారంలో ఉన్న పార్టీ దానికి బాధ్యత వహించాలి. అలాంటి పరిస్థితులు మార్చి, మార్చడానికి అవసరమైన చర్యలు తీసుకొని, సమాజంలో సాంఘిక సమస్యలు పరిష్కారానికి పూనుకొని, సంఘంలో ఉన్న బడుగు వర్గాలు, సామాన్య ప్రజలు అందరూ కూడా ముందుకువచ్చి, ఆ సమస్యను పరిష్కరించడానికి, ముందుకు పోతున్నాము అనే ఆత్మవిశ్వాసం వచ్చినప్పుడే ఈ అరాచక ధోరణి పోయి, ఈ కన్ఫ్యూషన్ పోయి, కన్ఫ్యూషన్ పోయిన వాతావరణంలో తప్పకుండా ప్రజాస్వామ్య శక్తులు ముందుకు రావడానికి మంచి అవకాశం ఏర్పడుతుంది. కాబట్టి అధికార పార్టీ వారే కాకుండా, అధికారంలో ఉన్న ప్రభుత్వము, అందులో ప్రధానంగా ముఖ్యమంత్రిగారు ఈ మన్యను అత్యంత తీవ్రమైన సమస్యగా తీసుకుని దీని నివారించడానికి, భవిష్యత్తులో ఇటువంటి చర్యలు రాకుండా చూడడానికి, తీసుకోవలసిన అత్యవసర చర్యలు, దీర్ఘకాలిక చర్యలు తీసుకొని వాతావరణాన్ని ఇంప్రూవ్ చేయడానికి పూనుకోవాలని ముఖ్యమంత్రిగారి దృష్టికి మీ ద్వారా తీసుకువస్తున్నాను.

11-00 a. m.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి —అధ్యక్షా, ఈ మధ్యన శాసనసభ్యులకు అతిథి సత్కారాలు ఈ ప్రభుత్వ ఆధ్వర్యంలో బాగానే, సజావుగానే సాగిపోతున్నాయి. ఎక్కడో బెల్లకాదు, శాసనసభ అతిథి గృహముల దగ్గరే ఇవి జరుగుతున్నాయి ఇదివరకు శేషశయనరెడ్డిగారి మీద జరిగింది, ఇప్పుడు టంకార్ గారికి అతనికి దురదృష్టం బాగుంది 10 వేళ్ళు ఆయువు ఆయనకు ఉంది, అంచేత ఆయన మిగిలి బైటపడ్డాడు. లేకపోతే మనము సంతాపాన్ని ప్రవేశపెట్టవలసి వచ్చేదో! ఇటువంటి పనులు శాసనసభ అతిథిగృహాల ప్రాంగణములో జరుగుతూ ఉంటే ఎలా చెప్పండి? ఏమి స్థితికి వచ్చామో చెప్పండి. కొంచెమయినా భయము లేదు; కొంచెము కూడా జంకడం లేదు. కనీసం శాసనసభ జరుగు

తున్న కాలములో అయినా వీరికి రక్షణ ఉంటుందో అన్న మాట లేదు. మనము ఏమిచేసినా ఫరవాలేదు—ఆ పద్ధతిలో మాట్లాడుతున్నారు. అంటే ఎంత దిగజారిపోయాము. అటు పంటి పరిస్థితి వచ్చాము, ఎంత వల్నర్ బుల్‌గా ఉన్నారు లెజిస్లేటర్స్ అన్నది మీరు ఆలోచన చేయాలి. ఎందుకంటే బయట ఒక మాట చెపితే ఒక అధికారికి కోపం. ఇంక, ఇక్కడ వేదయినా నిర్ణయం తీసుకుంటే ఇంకొకరికి కోపం. ఒకరు ఇటువైపు చాడిచేస్తారు. ఒకరు ఒంటివైపు చాడిచేస్తారు అసలు ప్రాణానికి ప్రమాద పరిస్థితిని ఏర్పడిన తరువాత—ఈ దుస్థితి ఏర్పడిన తరువాత ఏమి చేయాలి. చాలా విచారకరమైన పరిస్థితిని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఇటువైన అయినా సరే వీటిని నిలువు అ చేయాలి. ఈ ప్రభుత్వం శాలూకు స్టేమత, శక్తిని—ముఖ్యమంత్రిగారు ఇదివరకు చెప్పారు. "నా శక్తిని తక్కువ అంచనా వేశారు అనే పద్ధతిలో మాట్లాడుతున్నారు" అన్నారు నేనేమి తక్కువ అంచనా వేయలేదు ఎత అంచనా ఎక్కువగా ప్రజలు వేసుకోవాలో మీరు చేసిన పనివల్ల వారి అంచనా పెంచే అవకాశం కలిగించాలని నేను కోరుతున్నాను.

శ్రీ యస్ ఆళ్వార్ దాస్ (విశాఖపట్టణం) — అధ్యక్షా, మొన్న శేష శయనరెడ్డి గారికి ప్రమాదం జరిగింది ఈనాడు సోదరులు ఓంకార్ గారికి ఇట్లాంటి అన్యాయం జరగడం, మరి ప్రజాస్వామ్యములో విభేదాలు ఏమి ఉన్నా సరే అవి చర్చించుకొని పరిష్కారము చేయ లసినదే కాని ఇట్లా దౌర్జన్యాలకి దిగడం మన ప్రజాస్వామ్యానికి, మన దేశానికి కూడా చాలా ప్రమాదకరం ఇది ప్రతి ఒక్కరూ ఖండించాలి. ఇటువంటివి జరక్కుండా ప్రభుత్వముతో కూడా సహకరించాలి. ఇది వినగానే ప్రతిఒక్కరికీ కూడా చాలా బాధ కలిగింది వెంటనే వారి యొక్క ఆరోగ్యం గురించి, వారి ఏమి ప్రమాదం జరగలేదు కదా అని మేము అంతా ఎంక్వయిరీ చేశాము. నేను కూడా వారికి కనుక్కోవడం జరిగింది. అయితే బేసిక్‌గా something is wrong with our democracy. We are still ameture. We have not yet realised the norms of matured democracy అంటుచేత ఏ పార్టీకి చెందిన వ్యక్తి అయినా వారిని రక్షించవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. దీని గురించి ప్రభుత్వం మ్యూ యమ్. యల్. ఏ. క్వార్టర్సులోనూ ఓల్డు యమ్ యల్ ఏ. క్వార్టర్సులోనూ కూడా తగిన బందోబస్తు ఏర్పాట్లు చేయాలి అక్కడ పోస్ట్ పోస్టును పెట్టమని చెప్పాము. తరువాత, రాత్రి పగలు కూడా గస్తీ తిరగాలి. వచ్చే పోయే వారిని అందరినీ కూడా నోట్ చేయడం. పాస్‌లు ఇస్యూ చేయడం వంటి ఏర్పాట్లు జరగాలి. ఇక రెండవది We expect the concerned Minister to take proper action on that point. I request the Home Minister to post police to guard day and night and also to regulate the visitors both at Old and New Legislators Quarters as at Secretariat. I think yau have understood the problem. పైన కూడా మరి ఇంపార్టెంటు నాయకులు ఉన్నారు. వారంతా కూడా వారి బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించాలి అంటే వారి ప్రాణానికి, దేహానికి మువ్వ కలుగకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద, పోలీసు మీద కూడా ఉంది. పైన కూడా వారికి ప్రమాదము జరగకుండా నిఘా వేసి

ఉంచాలి. వారికి తెలియకుండానే ప్రొటెక్షన్ ఇవ్వాలి. ప్రభుత్వ అధ్వర్యంలో ఇది ఉరుగుతోందని చెప్పి శ్రీరామమూర్తిగారు మనవి చేశారు అది న్యాయం కాదు. అటువంటి ప్లేస్ ఇన్సిడెంట్సు ఏ పరిస్థితుల్లో ఉన్నా సరే వాటిని కర్బ్ చేయడం—ఇండివిడ్యుయల్‌గా ప్రతి వారికి ప్రొటెక్షన్ ఇవ్వడం కష్టం. యమ్.యల్ ఏ లు ప్రమాద స్థితిలో ఉన్నట్లు పోలీసులకు తెలుస్తుంది వారందరికి తెలుపల, లోపల కూడా ప్రొటెక్షన్ ఇవ్వవలసిన అవసరం ఉంది దీనిని ప్రతి పార్టీ కండెమ్ చేయాలి. ఇటు వంటివి ఇకముందు జరకుండా చూడాలి. తరువాత Even otherwise, we have to educate the people about the norms of democracy, the fineness of democracy and the need to represent so that they can discharge their duties without fear or favour అంతే కాని దినదిన గండముగా ఉండి వారు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలకు అనుకూలంగా ఉండి లేక మరొక పార్టీ తప్పు చేసిన కండెమ్ చేయడం అన్న ఫ్రీడమ్ లేనప్పుడు ఈ స్వతంత్ర దేశములో మనము స్వతంత్రులము కామని మనవి చేస్తున్నాను.

(మిస్టర్ స్పీకరు అధ్యక్ష స్థానములో ఉన్నారు)

I once again condemn it and I only pray that our colleague should live long and do service to the people and God may give him long life. He is one of the few Legislators who working are according to their conviction whether it is right or wrong. అందు చేత తమందరితో కూడా, నేను కూడా మా పార్టీ తరపున ఇది కండెమ్ చేస్తున్నాము. ఇక ఇటువంటి ఇన్సిడెంట్సు జరక్కుండా ప్రభుత్వం, మనము ప్రజలు కూడా బాధ్యత తీసుకొని ఇప్పటికయినా ఏర్పాట్లు చేస్తారని మనవి చేస్తూ శెలవు తీసుకుంటున్నాను

శ్రీ కె.వి సిద్దయ్య (పుతూరు):—829 కిందఫలానా ఫలానా వారి పేర్లు మీద ఇచ్చినవి ఫలానా తేదీలో వస్తున్నట్లు ముందుగా తెలియచేయాలి. నేను ఈరన్న గారి పైన ఒక బస్‌లో జరిగిన సంఘటనపై దాని మీద వారం రోజుల క్రితమే ఇచ్చాను. అది 12-8-79 కి పెట్టినట్లు తెలుస్తోంది. జరిగి 20 రోజులు అయింది. . ...

మిస్టర్ స్పీకర్:—ఇదివరకు 829 కిందఇచ్చిన వాటిని వెంటనే ఎజెండాలో పెట్టడం జరుగుతూ ఉంది తరువాత మన సభ్యులందరూ—శ్రీరామమూర్తి వగైరాలు ఏమి అన్నారు అంటే ఏ రోజు సమస్య ఆరోజే తీసుకోకపోతే అటు కౌన్సిల్‌లో మొదలు వస్తోంది మన హౌసులో తరువాత వస్తే మన హౌస్‌కి డిస్‌రెస్పెక్టుగా ఉంటుందని అంటే ఏ రోజు ఇచ్చినవి, ఆరోజే రావాలి దానికి సమాధానం ఉంటే మంత్రిగారు చెప్పాలి. లేకపోతే తరువాత అయినా చెప్పాలి అనే పద్ధతిలో జరపాలి అనుకొన్నాము అందువల్ల ప్రాముఖ్యం ఉన్న వాటిని ఏరోజు కారోజే తీసుకోవడం జరుగుతోంది. మీరు చెప్పిన విషయం 12-8-79 ఎజెండాలో ఉన్నది.

(శ్రీ కె బి సిద్దయ్య .— మార్పు చేసినందుకు చాలా సంతోషం. ఓమ్‌కార్ గారి మీద జరిగిన సంఘటన పై 329 కింద ఆ ఉదయం 7-35 కి ఇచ్చాను.

మిస్టరు స్పీకరు —ఇక్కడ ఉన్నది.

(శ్రీ కె బి సిద్దయ్య —అది మీకు తెలుసు. నాకు తెలుపవలసిన పని లేదా? వ్యతిరేకంగా నాకు మాట్లాడే అవకాశం ఇవ్వాలని నేను కోరుతున్నాను.

మిస్టరు స్పీకరు—తమరు కూడా మాట్లాడవచ్చు. పేర్లు ఉన్న వారికి ఒక పద్ధతిగా గుర్తించి అవకాశం ఇవ్వడం మంచిది.

Sri E Ayyapu Reddy (Panyam).— It is always necessary that the Member must be known that his name would be called, even earlier, so that he would be ready.

Mr. Speaker —When I call him, he must be fully prepared to his talk ఇదివరకు వచ్చినది అయితే ఎజెండాలో ఉంటూ వచ్చినది ఇప్పుడు యిమీడియేట్‌గా తీసుకోవాలనేది మన అందరి యొక్క ఉద్దేశం

Sri E. Ayyapu Reddy :—Sri, Atleast prior to that, he must be informed that his name would be called. Atleast he must be informed of the fact that his name would be called, by an Assistant, earlier. It is better if this procedure is followed.

Mr Speaker . We shall follow.

(శ్రీ ఎన్ జైపాల్ రెడ్డి —అధ్యక్షా, శాంతిభద్రతలు ఈ రాష్ట్రంలో క్షీణించడమే కాదు అత్యంత అధ్వాన్నం అయిపోయిందని చెప్పడానికే ఈ ఉదంతం ఓంకార్ గారు శాసనసభ్యుడే కాదు. రాష్ట్రస్థాయిలో ప్రముఖ రాజకీయవాది. వారి ప్రాణంపైన ఏ ప్రయత్నం జరిగిందో యిది మొట్టమొదటి ప్రయత్నం కాదు ఇంతకుముందు ఎన్నో మార్లు జరిగినాయి. అది ఎమ్.ఎల్.ఎ. క్వార్టర్సు ముందు జరిగింది కాబట్టి మన దృష్టికి వచ్చింది. ఈ ప్రయత్నాలు ఎవరు సాగిస్తున్నారు దీని వెనుక ఏ అదృశ్య హస్తాలు పని చేస్తున్నవి అనే విషయం గురించి సమగ్రమైన విచారణ చేయాలి మాకు ఉండే సమాచారాన్ని బట్టి స్థానికంగా ఉండేటటువంటి ఇందిరా కాంగ్రెస్ వాదులు నక్సలైట్సును వాడుకొని ఫాక్షనల్ వర్గాలకోసం వాటుకు టున్నారు ఇది మొట్టమొదటి ప్రయత్నం కాదు. ఇది చివరి ప్రయత్నం కూడ కాదు.

11-10 a m.

. I am qualifying my statement They are bent upon making something against his life ప్రభుత్వం దీని పట్ల ఎటువంటి చర్యలు గైకొంటుంది? ఇకముందు కూడ ప్రభుత్వం ఎటువంటి చర్యలు గైకొంటుంది?

(శ్రీ కె. బాపిరాజు (కృష్ణాలూరు) :—శాంతిభద్రతలు క్షీణిస్తూ ఉన్నాయి అన్నారు ఈ మాంబు వాళ్లే వేసి మమ్మల్ని అంటున్నారు, ఆ మాంబులు కనుక మేమే వేసి ఉంటే ఆయన చచ్చిపోయేవారు. వారే కావాని ప్రక్కన వేసి ఆయనను బ్రతించి యివ్వడు యిలా అంటున్నారు ఇదంతా కపట నాటకం

(శ్రీ) ఎస్. జైపాల్ రెడ్డి :—జాపిరాజుగారు యిండిపెండెంటుగా ఉన్నప్పుడు ఈ విషయం తెలిసినట్లు వున్నది.

(శ్రీ) కె వి సిద్దయ్య :—అధ్యక్షా, ఇది చాల తీవ్రమైన విషయం మన రాష్ట్రంలో శాంతిభద్రతలకు సంబంధించిన విషయం. తమకు తెలుసు. శాసన సభ్యుల ప్రాణాలకు రక్షణలేని పరిస్థితి ఏర్పడింది. శాసన సభా ప్రాంగణంలో గాని, హాస్టల్ లోగాని శాసనసభ్యుల విషయంలోనే శాంతిభద్రతలులేని పరిస్థితిలో రాష్ట్రంలో సామాన్యమైన జనంయొక్క ప్రాణాలకు శాంతిభద్రత ఉంటుందని చెపితే నవ్వేవాళ్ళుగానికి ఆస్కారం లేదు. ఇది మొదటి ఉదంతం కాదు ఇంతకుముందు ఒక ఉదంతం జరిగింది. ఇప్పుడు కూడ మరల గౌరవనీయులైన ప్రతిపక్ష నాయకుడైన శాసనసభ్యునిమీద ఆరు నాటు బాంబులు వేయడం చిన్న విషయం కాదు. పత్రికలలో చూస్తే ఉంటారు దేశంలో అనేక చోట్లలో నాటు బాంబులు వేస్తున్నట్లు, ఈ దేశంలో నాటు బాంబులు తయారు చేస్తున్నట్లు తెలుస్తున్నది. శాసనసభా ప్రాంగణంలోనే ఇంకు డా హాస్టల్ లో శాసనసభ్యులకు కాకుండా యితరత్రా శాంతిభద్రతల రక్షణ కోసం ఎలాంటి చర్యలు జరుగుతోంది నాటు బాంబులు మన రాష్ట్రంలో ఎక్కడెక్కడ తయారు చేస్తున్నారు? ఈ నాటు బాంబుల బాధనుంచి తప్పించుకొనే దానికి ఏ చర్యలు తీసుకుంటున్నారో వివరిక రించ వలసిందవిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతూ తెలపు తీసుకుంటున్నాను.

డా. ఎమ్. చెన్నారెడ్డి —అధ్యక్షా, మొట్టమొదటలో ఈ సంఘటన గురించి యిది చాలదుర ష్ట కరముగా నేను భావిస్తూ అటువంటి పరిస్థితిలో ఏమి అపాయం కేకుండా సురక్షితంగా ఉన్నందుకు ఓంకార్ గారిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. ఆ రాత్రి ఈ మాట వినగానే నేను వెళ్ళి చూశాను. పోలీసు ఆఫీసర్ అక్కడ ఉన్నారు. నాటు బాంబులు పరిశీలన కొరకు ఏర్పాట్లు చేయడం, కుక్కల యూనిట్ ను పిలిపించి పంపించడానికి ప్రయత్నం చేయడం, యిపన్నీ ఏర్పాట్లు చేయబడ్డాయి. దానిలో 15 మంది ఉన్నారని, అందులో కొంతమంది ఆ రాత్రి వరంగల్ లో ఉన్నట్లు విచారణలో కనబడ్డది. మిగతా విషయాలపైన విచారణ జరుగుతున్నది. విచారణ సి. ఐ. బి. వారికి అప్పచెప్పాము. వారుదానిపైన తీవ్రంగా విచారణ చేసి యిందులో ఏమి ఉన్నది ఎందుకు జరిగిందని అక్కడ వరంగల్ జిల్లాలో ఉండే పరిస్థితులు దృష్టిలో పెట్టుకొని అక్కడ కొన్ని సంఘటనలు దృష్టిలో పెట్టుకొని, దానికి సంబంధించి ఈ విధంగా జరిగిందేమోనని అనుమానం వున్నది. అయితే దానిని విచారణ చేసి గాని వివరంగా చెప్పడం సాధ్యంకాదు అసెంబ్లీ క్వార్టర్స్ లో కాయన రెడ్డిగారికి జరిగింది. తరువాత వీరికి జరగడం దురదృష్టకరం. గౌరవ ఛ్యులు అక్కడ ఉంటారని అక్కడ జిల్లాలలో గ్రామాలలో ఉండే పరిస్థితులు దృష్టిలో పెట్టుకొని, అదే ఆలోచనబడుతున్నది. వీలైనంతవరకు పోలీసు బందోబస్తు అధికంగా చేయడానికి ఏర్పాటు చేయబడుతుందని మనవిచేస్తున్నాను

శ్రీ ఎమ్ ఓంకార్ (నరసీపట్నం) :—అధ్యక్షా, ఈ సంఘటన జరిగిన తరువాత నున్న పరామర్శించడానికి గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు వచ్చారు వారికి నా కృతజ్ఞతలు అదే విధంగా అనేక మంది ఉన్నతపోలీసు అధికారులు వచ్చారు వారికి నా కృతజ్ఞతలు. ఈ హౌస్‌లో యివ్వాళ చర్చకుముందు నిన్న మొన్న అనేక మంది మంత్రులు, సోదర శాసనశ్యులు వ్యక్తిగతంగా కూడ కలుసుకొని తమయొక్క శుభాకాంక్షలు అందజేసినందుకు నా ధన్యవాదాలు చెపుతున్నాను అ లు విషయానికి వచ్చినప్పుడు ఇది క్రొత్త కాదు. ఇది యింతటితో ఆఖరు కాదు ఇది వ్యక్తిగతంగా నాకు భూమి తగాదా కాదు పాలి తగాదావల్ల వచ్చినది కాదు. నా మీద హత్యకు మూలకారణం నా నియోజకవర్గంలో ఉన్న జనం అత్యధిక మెజారిటితో నన్ను గెలిపించడం ఒక నేరం నేను నమ్ముకున్న రాజకీయ సిద్ధాంతానికి గట్టిగా ఉండి మార్క్సిజం, లెనినిజంకు వ్యతిరేకంగా, లెఫ్టు డీవియేషన్ గాని లెఫ్టు ఆడ్వంచరిజమ్‌కుగాని, రైటరిజంకుగానిలేక ఆస్ ఫెన్‌కైై గాని ఏమైనా గాని వీటన్నిటికి వ్యతిరేకంగా గట్టిగా నిలబడి పోరాడటం ఒక నేరం పోలీసు డిపార్ట్‌మెంట్ ఈ భూస్వాములకు పాలకవర్గానికి ఒక పనిముట్టుగా ఉండి సామాన్య ప్రజలయొక్క ఉద్యమాలను అణిచి వేస్తున్నారు. లంచాలకు అవినీతికి పక్షపాతానికి అది ఆశ్రయంగా వున్నదని రాజీ లేకుండా పోరాటం చేయడం ఒక నేరం. నక్సలైట్స్‌ను అణచే పేరుతో ఈప్రభుత్వం తీసుకొన్న వివిధ నిర్బంధ చర్యలను మేముఖండించడం అందులో నక్సలైట్స్ యొక్క పాలసీలు. మార్క్సిజమ్ లెనినిజమ్‌కు విరుద్ధం కాబట్టి, ప్రజా తంత్ర వ్యవస్థకు విరుద్ధము, ప్రజా ఉద్యమాలకు కూడ విరుద్ధం అయివటువంటి సమస్యలను శాంతిభద్రతల సమస్యలతో ముడిపెట్టకూడదు. దానికి పునాదిఅయిన ఆర్థిక రాజకీయ సాంఘిక ఏమిటో అధ్యయనంచేసి వాటిని తాలగించి తద్వారా పరిష్కారం చేయాలి తప్ప శాంతిభద్రతలతో ముడిపెట్టకూడదు. పోలీసు నిర్బంధ విధానం ద్వారా అ చి వేయడం, వారితో సంబంధం ఉన్న వారిని వారి బంధువులను తాల్చివేయడం, వారితో సంబంధం ఉన్నకుటుంబాలను కాల్చి వేయడం, విచారణ లేకుండా జైలులో పెట్టడం మంచి పద్ధతి కాదని చెప్పడం ఒక నేరం. ఇలా చెప్పుకుంటూ పోతే చాల వున్నది నక్సలైట్స్ కొండపల్లి సీతారామయ్య, సత్యమూర్తి గ్రూప్ ఒక వైపు. లిబియావో గ్రూప్ మరొక వైపు యిదే కాకుండా ఎమ్.ఎల్ గ్రూప్‌లో ఒక సెక్షన్ ఇంకో వైపు - దానిలో అనేక విభేదాలు ఉన్నా నన్ను చంపేదానికి అందరు ఏకం మా జిల్లాలో తాలూకాలలో కాంగ్రెస్ ఐ వారు నక్సలైట్స్‌ను కిరాయి గుండాలుగా హంతకులుగా ఉపయోగించుకుంటున్నారు. నక్సలైట్ పార్టీలో వారు తాలూకా కాంగ్రెస్ (ఐ) కమిటీలలో మెంబర్స్‌గా ఉంటారు అదేరకంగా నక్సలైట్స్ కాంప్స్‌లో రేయింబవళ్ళు ఉంటుంటారు, మందిని తీసుకుని 11-20 a. m.
ఫలానా నాయకుడు ఎట్లాపుంటాడు అని ఆయన రూపురేఖలు ఐడెంటిఫై చేస్తుంటారు, అవన్నీ కూడా నేను అనేక ఆధారాలతో చాలా మందికి చెప్పాను. దానికి పోలీసు డిపార్టుమెంటులో కూడా— వెంగళరావుగారి హయాంలోనే, ఏదో

పేరుతో నన్ను చంపించడానికి కుట్ర జరిగింది. గూండాలతో చంపిస్తారా, దోవలో పోతుంటే యాక్సిడెంటులో పోయాడు అనిపిస్తారా, లేక ఏదయినా సందర్భంలో పోలీసు వారు చంపిస్తారా, లేక ఏ పద్ధతిలో చంపిస్తారు అనేది వేరే విషయంగాని, నా పీడ వదిలించుకోవాలనేది వారికి బలంగా వున్నదని నేను శాసనసభలోనే చెప్పాను అంతేకాదు ఈ రోజుకు కూడా అటువంటి భావాలు గలిగిన, అభిప్రాయాలు గలిగిన మనిషిగా, ఎవరికి వ్యతిరేకంగానయితే భార్గవ కమిషన్ ముందు వాదించానో, అసెంబ్లీలో వాదించానో, హైకోర్టులో వాదించానో —అటువంటి వారందరూ కూడా—కాని కార్యం గంధర్వులే తీర్చడం కోసం చేయవలసిన పని అంతా చేసుకున్నారు, విఫలం కావడంతో ఈ రోజున తలలు పట్టుకుని కూర్చున్నారు. ఇంకొక దురదృష్టకరమైన విషయం చెప్పడానికి కూడా నేను బాధపడుతున్నాను. మా జిల్లాలో వున్న మంత్రులు తమ పార్టీని పెంచుకోనచ్చు. నాకు అభ్యంతరం లేదు, పెంచుకోండి, వివిధ గ్రూపులను ఏకం చేసుకోండి, నాకు అభ్యంతరం లేదు కాని, పోలీసు అధికారులు ఏ రకంగా వుపయోగించారు? ఇంత హీనస్థితికి, యింతదూరం వెళ్ళడానికి ఎవరూ బాధ్యులు అనేది ఆలోచించుకోమని, వారికే వదిలిపెడుతున్నాను. శివ తాకీకుని ఎవరు ఏమి ప్రోత్సాహం చేశారు? ఎవరు ఎక్కడ ఏమి మాట్లాడారో గుర్తు చేసుకోమని ఆ విషయం కూడా వారికే వదిలిపెడుతున్నాను. ఎందుకంటే నా వద్ద టేప్ రికార్డు లేదు, సాక్ష్యాధారాలు లేవు. నా బుర్రలో మాత్రం ఉన్నాయి. ఇది ఒక రాజకీయ కుట్ర ఖచ్చితంగా నక్సలైట్లు, కాంగ్రెస్-(ఐ) వలంటీర్లు-చాలా బాధ్యత గలిగిన కాంగ్రెస్-(ఐ) తాలూకా, జిల్లా స్థాయిలో నాయకులు కలిసి చేస్తున్నటువంటిది నేను యీ విషయాన్ని, ఇంత సీరియస్‌గా చెప్పడానికి కారణమేమిటంటే - వ్యక్తిగతంగా నేను ఎవరినీ నిందించడం లేదు, బహుశా నేను తెల్లవారేవరకూ వుంటానో, లేదో, రేపు పోలీసు డిపార్టుమెంటు నాకు ఓపెనింగ్‌కు అవకాశం ఇచ్చారు. మా గౌ. ప్రతిపక్షనాయకులు, అది నేను ఓపెన్ చేస్తానా? చేసిన తరువాత వుంటానా? అనే విషయం వేరు, ఎప్పుడయినా నేను చావవచ్చు, బ్రతకవచ్చు. వ్యక్తులు వుండడం, పోవడం ముఖ్యం కాదు వారి రాజకీయాలు మాత్రం ముఖ్యం ఎందుకన్నా మంచిదని, ఇది సభకు తెలిసి వుండాలని నేను మనవిచేస్తున్నాను —ఇది రాజకీయ కుట్ర. చాలా ఉన్నత స్థాయిలో జరుగుతున్నది. బలమైన శక్తులు దీని వెనక ఉన్నాయి. ఏమి జరిగినప్పటికి నేను నమ్ముకున్న రాజకీయ సిద్ధాంతాల నుంచి ప్రక్కకు తొలగేది లేదు ఇంకోవిధంగా పోయేది లేదు సరే, పాల్గొన్న వ్యక్తులు ఎవరు, ఏమిటి అన్నది పోలీసు విచారణలో—జరగవలసిన పద్ధతిలో జరనివ్వండి. వారు క్రైమ్ బ్రాంచ్‌కి వదిలిపెడతారా, స్పెషల్ బ్రాంచ్‌కి వదిలిపెడతారా? ఏమిటి చేస్తారు అన్నది—అది వారిష్టం, వారే నిర్ణయం తీసుకోవాలి. నాకు దానితో సంబంధం లేదు ఉన్న విషయం మాత్రం స్పష్టంగా మనవిజేస్తున్నాను.

(శ్రీ టి హయగ్రీవాచారి —అధ్యక్షా, ఒక విషయం చెప్పాలి. వరంగల్లు జిల్లాకు సంబంధించిన మంత్రులెవరయితే వున్నారో వారంత బలహీనులుకారు—ఒకరిని చంపించి రాజకీయ కక్షలు తీర్చుకోవడం కొరకు మా రాజకీయ జీవితం 42 సంవత్సరాలు. ఓంకార్ కంచే డబుల్ రాజకీయ జీవితంగలిగినవారం రజాకార్ రోజుల్లో కూడా ఎన్నడూ ఆయుధం పట్టుకున్నవారం కాదు బహుశా అంతకంచే ఎక్కువగా 1950 లో, దేశంలో అరాచకం వచ్చినప్పుడు అప్పుడు కూడా ఆయుధం లేకుండా మేము తిరిగినవారం. ఇవాళ ఓంకార్ గారిని హత్య చేయించినంతమాత్రంచేత రాజకీయంగా మేము విజయం పొందుతామనుకునేటంత బలహీనులం కాదు. ఎంక్వయిరీ కానివ్వండి, ఎంక్వయిరీ అయ్యేంతవరకు ఓపికపట్టి అనాలిగాని, కాంగ్రెస్-(ఐ) అని పదేపదే అనడం సరికాదు. ఒకసారి రెవ్యూ కమిటీలో వారు అన్నప్పుడు—తప్పకుండా చూద్దాం, రండి అన్నాను. స్థానికంగా రాజకీయకక్షలు ఉంటాయి. దానికి ఇది పద్ధతి కాదు ఇవాళ మంత్రుల పని కేవలం ఓంకార్ పై కక్షతీర్చుకోవడం కాదు మా ముఖ్యమంత్రిగారు మాకు మంత్రిపదవి ఇచ్చింది కేవలం దీనికొరకు కాదు కాబట్టి, ఓంకార్ గారు ఇప్పటికియినాసరే, కాంగ్రెస్-ఐ అని, మంత్రులు అని పదేపదే ఆక్షేపణ పెట్టడం సరికాదు. ఎంక్వయిరీ కానివ్వండి. ఎంక్వయిరీ అయిన తరువాత, తప్పకుండా లోపం వుంచే చూసుకోవచ్చు. కాంగ్రెసు-(ఐ) వారు నక్సలైట్సుతో కలిసి వున్నారు అని వారు చెబుతున్నారు ఒకవేళ కాంగ్రెస్ వారు నక్సలైట్సును ఎంకరేజ్ చేయడమంచే అది మాకు కూడా యిష్టం కాదు. నక్సలైట్సును ఎంకరేజ్ చేసి పరిపాలన చేయాలనుకుంచే అంత దౌర్భాగ్యమే వుంచే పరిపాలన చెయ్యలేము, నక్సలైట్సును కూడగట్టుకుని రాజ్యం చేయాలనుకుంచే ఎంతకాలం రాజ్యం చేస్తారు? కాబట్టి, మాట్లాడేటప్పుడు ఆరోపణలు చేసేటప్పుడు రాజకీయాలు రాజకీయాలుగా మాట్లాడాలిగాని, ఇతరతాగి, వ్యక్తిగతంగా మాట్లాడడం బాగుండదని నేను మనవి జేస్తున్నాను

(శ్రీ ఎం. ఓంకారు —అధ్యక్షా, గౌరవనీయులైన మంత్రిగారు వారి ఎక్స్ప్లనేషన్ ఇచ్చారు, నేను ఎక్స్పెక్టు చేసేది అటువంటి ఎక్స్ప్లనేషన్. ఫిబ్రవరి 19 వ తేదీన ఒక కాలెటన్షన్ మోషన్ వచ్చింది. వరంగల్లు జిల్లాలో నాలుగు తాలూకాలలో నక్సలైట్స్ దాడుల సందర్భంలో మీ ద్వారా ఒక విషయం మనవిజేశాను. కాంగ్రెస్-ఐ, నక్సలైట్సు కలిసి ఏ విధంగా దాడులు చేస్తున్నారో చెప్పాను దానిపై విచారణ జరిపించండి, నేను రుజువు చేస్తాను. రుజువుకాకపోతే, నా శాసనసభ్యత్వానికి రాజీనామా ఇస్తానని చెప్పాను. ఈ రోజుకూ నేను అదే మాటపై నిలబడుతున్నాను.

(శ్రీ భాట్టం శ్రీరామమూర్తి .—అధ్యక్షా, పంచాయతీ ఎన్నికలు తిరిగి వాయిదాపడినట్లుగా పత్రికలలో వచ్చింది అనేక వర్గాలతోబాటు విద్యార్థులు కూడా పాల్గొనే పరిస్థితి వున్నదృష్ట్యా ఈ వర్గాలను సర్దుబాటు చేయవలసి

వస్తున్నదనే మాట వారు కూడా చెలవిచ్చారు, అది కూడా పత్రికలలోచదివాము ఈ విషయంపై నేను వ్యాఖ్యానించేబదులు శాసనసభ జరుగుతున్నది కాబట్టి, అటువంటి ఉద్దేశం ఏగయినా వుంటే ముఖ్యమంత్రిగారు ఒక ప్రకటనద్వారా యదార్థపరిస్థితి తెలియజేయవలసినదిగా కోరుతున్నాను

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి :—అధ్యక్షా, ఈ పంచాయతీ ఎన్నికల గురించి నిర్ణయం పరిశుత్వం మనమేమి చెయ్యలేదు విద్యార్థులు కొంతమంది ఈ సందర్భంలో మాకు పరీక్షలు వుండే సమయంలో ఈ ఎన్నికలు జరపడం వలన మాకు ఇబ్బందిగా ఉంటుందని అనడంవలన అది ప్రభుత్వం ఆలోచిస్తుంది అనే మాట చెప్పడం మాత్రం జరిగిందని మనవిచేస్తున్నాను

(శ్రీ భాట్టం శ్రీరామమూర్తి —ఇప్పుడు కాకపోతే రేపయినా ఆ ప్రకటన శాసనసభలోనే చేయడం మంచిది.

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి — నిర్ణయం, ఎప్పుడయినా మేము తీసుకుంటే, తప్పకుండా శాసనసభలోనే చేయడం జరుగుతుంది.

(శ్రీ నరసింహారెడ్డి —మునిసిపల్ ఎన్నికల గురించి ఏమైనా చెబుతారా?

డాక్టర్ ఎం చెన్నారెడ్డి —అవన్నీ కూడా ఆలోచనలో వుంటాయి. దాని గురించి నిర్ణయించినా తప్పకుండా శాసనసభలో వస్తుంది.

BUSINESS OF THE HOUSE

re Allowing the Privilege Motion.

Mr. Speaker —Now let us go to the next item of the Agenda.

Sri S Jaipal Reddy :—Sir, I would like to make a submission.

మిస్టర్ స్పీకర్ : దేని గురించి?

(శ్రీ యస్. జైపాల్ రెడ్డి:—చెబుతాను, నిన్న ఎం.ఎల్.సి. వెంకటప్పయ్య గారు లెజిస్లేటివ్ కౌన్సిల్ చైర్మన్ ద్వారా ముఖ్యమంత్రి గారికి ఒక వర్తమానం పంపించారు. అది ఏమిటంటే నేను రాత్రి 10 గం.లకు కొత్త గూడెం చేరతాను, ఎంత రాత్రి అయినప్పటికి, యీ పెర్చి వారెంట్ ఎగ్జిక్యూషన్‌కు నాకు అభ్యంతరం లేదు అవి నైట్ ఫాల్ తరువాత పెర్చి చేయకూడదని అబ్జెక్షన్ వుంటే నేనుస్వయంగా ఆ అబ్జెక్షన్ పేయివ్‌చేసి, నేను ఆఫర్ చేస్తాను అని చైర్మన్‌ద్వారా ముఖ్యమంత్రిగారికి వర్తమానం పంపించారు. ఆ తరువాత, వారు రాత్రి 10 గం.లకు కొత్తగూడెం వెళ్లారు

Sri K Venkatramaiah.—Sir, What is the relevency?

Sri S. Jaipal Reddy—Sir, if Mr. Venkatramaiah wants me to create relevance, I can make it.

Sri K Venkatramaiah —Sir. yesterday this issue was over.

(శ్రీ యస్. జైపాల్‌రెడ్డి:—మీరు పర్మిషన్ ఇచ్చారు, నేను మాట్లాడుతున్నాను. The Speaker was good enough to give me permission to make a submission.

మిస్టర్ స్పీకర్ —మీరు ఏ విషయమైనా లేవదీయ్యాలంటే ఒక మోషన్‌ద్వారా తీసుకురావాలిగాని. మీరు ఎబ్రప్ట్‌గా తీసుకువస్తే ఎట్లా?

ఏ విషయం మీద మాట్లాడబోతున్నారని మొదటే అడిగాను.

Sri S Jaipal Reddy,—Until I complete you will not be able to know. 11-30 a. m.

Mr Speaker —If you givey notice of a resolution or motion I can understand You must let me know beforehand Otherwise, if you abruptly rise and speak what am I to do

Sri S Jaipal Reddy,—I would have made my submission by now This is a waste of time

Mr Speaker.—Everybody knows who is wasting time.

(శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి.—అంటే మీ ఉద్దేశం ఏమిటి?

Mr. Speaker —I am only repeating what you have said. Everybody knows who is wasting time You give notice of a motion. Then you can talk

Sri S Jaipal Reddy —If I come to know of something after the sitting of the Assembly has commenced, what is it that can be done? రాత్రి 10 గంటలైన పెర్చి కాలేదు. ఉదయం కాలేదు.

Mr Speaker —Give it (the motion),

Sri S. Jaipal Reddy.—Are you going to permit me if I give my motion?

(Interruption of "What is the relevance of this" from Treasury Benches)

(శ్రీ గౌతు లచ్చన్న:—నా మనవి వినండి. గౌరవ సభ్యులు లేచి ఒక నబ్ మిషన్ అన్నారు తమరు ఏమిటి అన్నారు, చెబుతానంటే చెప్పమన్నారు. కొత్తగా నోటీసు ఎందుకు? సబ్జెక్టు అందరికి తెలిసినదే. గత మూడు రోజులుగా చర్చలో ఉంది.

Sri S. Jaipal Reddy —We will create relevance if they want it.

మిస్టర్ స్పీకర్ —ఎదో ఒక పద్ధతికి, ప్రొసీజరుకు అలవాటు పడ్డాం కదా.

Sri S. Jaipal Reddy —In regard te procedure, if we receive any information before commencement of the sitting of the House we can table a motion If we receive it during the proceedings of the House what shall we do? Should we wait till tomorrow?

(Interruptions from Treasury Benches)

Mr. Speaker:—Do it; I ask the hon. Member to give it in writing. That is what I am telling.

Sri S. Jaipal Reddy:—You have fiirst permitted me to speak.

Mr. Speaker:—No, No.

(శ్రీ గొతు లచ్చన్న (సోంపేట) —చర్చ ముగింపు ఇకాలేదు. సెర్చికి సంబంధించిన సమాచారం, తెలిసినది తమకు చెప్పడంలో సభా సాంప్రదాయానికి విరుద్ధం ఏమిలేదు

Sri E Ayyapu Reddy:—Rule 344 says "The Speaker shall have power to regulate the conduct of business in the Assembly in all matters not specifically provided for in the Constitution or the rules." Then rule 345 says "All matters not specifically proviped for in these rules and all questions relating to the detailed working ofthe rules shall be regulated in such manner as the Speaker may from time to time decide." You have got residuary powers, What Mr. Jaipal Reddy says it he has taken the permission of the Chair and is making a submission It is for the Speaker to decide. If the Speaker decides that it is not relevant he will say "I am overruling it" Let us follow some procedure If tomorrow the members on the Treasury Benches raise a question you may listen to it and say the same thing "I am overruling it" Let the Speaker hear and overrule the member. Let us not interfere with the Speaker's discretion,

Mr, Speaker:—It is true that the Speaker has got residuary powers. But we have got an agenda here,
వెంకటప్పయ్యగారి విషయమని తెలియగానే రిలెవెంట్ కాదన్నాను.

(శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి:— మీరు చెప్పలేదు. వారు చెప్పారు.

Sri E. Ayyapu Reddy.—You have pormitted him, Sir.
(Interruptions from Treasury Benches).

Mr. Speaker:—Anyway, what is the thing the hon. Member is going to raise?

(Again interruptions)

(శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి:—మీరు పర్మిట్ చేసినా వారు పర్మిట్ చేయడం లేదు.

Mr. Speaker.—Don't listen to them. Listen to me.

Sri S. Jaipal Reddy:—True, Sir, The whole trouble is we are listening to you and you are listening to them. That is our complaint.

Mr. Speaker:—I am not listening to them. Whom am I listening to? If everobody wants to rise and speak, what is it that can be done. Now there is an important serious matter. I want to go to that item.

Sri S. Jaipal Reddy :— You have permitted me Please examine the record.

Mr Speaker:—I want to go to the other important matter on the agenda I will examine the record and see, If it is permissible I will permit it under the rules. ఏది కావాలన్నా నాకు వ్రాసి పంపండి

శ్రీ ఎస్ జయపాల్ రెడ్డి —ఉదయం 9 గంటల వరకు నెల్ల ఉరుగలేదు. 11 గంటల వరకు కూడా జరగలేదు. ఎందుకు చేయడం లేదని అడుగుతున్నాను. ముఖ్య మంత్రిని చెప్పమనండి.

(కొల్లిజరి బెంచిల నుండి ఇంటరప్షన్స్)

శ్రీ గౌతు లచ్చన్న —సభలో ఇంత గలాభా జరగకపోతే రిలెవెంట్ కాదంటే ఎట్లా?

(Interruptions from Treasury Benches)

Mr Speaker:—That will be taken up after giving a notice.

Sri P Janardhan Reddy:—You can treat this as notice.

శ్రీ కొట్టం శ్రీరామమూర్తి —దయచేసి దీనిని కాంట్రవర్సి కింద చేయకండి. ఒక మాట వారు చెబుతున్నారు. ఎవరిని విమర్శచేయడం లేదు. తమ దృష్టిని ఒక పబ్లిక్ ఇంపార్టెన్స్ విషయంపైకి డ్రా చేస్తున్నారు దీనిని కాంట్రవర్సి కింద డెవలప్ చేయకూడదని నా కోరిక. ఎవరిని నిందించడం లేదు.

Sri S. Jaipal Reddy.—I received information after commencement of the sitting of the House If I had received information earlier

(Interruptions from Treasury Benches)

Mr Speaker:—Hereafter I am not going to allow this I am making it clear to all the members Nobody should speak without my permission In a matter like this, there should be a proper notice of motion or resolution in writing beforehand so that I may know what the member is going to talk and what is going to happen So, please observe the rules.

శ్రీ యస్. జైపాల్ రెడ్డి:—అధ్యక్ష, రాత్రి 10 గంటలకు వెంకటప్పయ్య గారితో సహా

ప్రభుత్వ పక్ష సభ్యులు:—నో సర్, నో సర్.

Mr Speaker:—Please wait a bit.

11-40 a. m.

Sri S Jaipal Reddy.—Please permit us to make them listen to you. రాత్రి 10 గంటలకు వెంకటప్పయ్య గారితో సహా విధాన మండలిలోవున్న ప్రతిపక్ష నాయకులు శ్రీ రోశయ్యగారు. శాసన సభ్యులు వెంకయ్యనాయుడుగారు, కాశయ్యగారు పి. రామారావుగారు చాలామంది వెళ్లినప్పటికి వారు ఏమి చెప్పినప్పటికి రాత్రి పెర్చ్ చేయలేదు. ఉదయం చేస్తామన్నారు. ఆవేళ 6 గంటలకు తలుపులు కొట్టిన పోలీసులు ఈ రోజున 9 గంటలకు కూడా లేవలేదు. 9 గంటలకు వస్తామని చెప్పిన పోలీసులు

11 గంటలకుకూడా రాలేదు. దానికి కారణము ఏమిటి? లెజిస్లేటివ్ కౌన్సిల్ చైర్మన్ ముఖ్యమంత్రిగారికి స్వయంగా వర్తమానమును పంపారు. అందువల్ల అసలు దీనివెనుక ఏమి కుట్రవుంది? would like to know whether the Chief Minister is running the State or an I.A S officer is doing it Let the matter be clarified.

Dr. M Channa Reddy.-The point is the hon'ble Chairman of the Legislative Council wrote to me on the 5th as follows "Dear Dr. Channa Reddy Garu, I have received your letter dated 3-3-1979. I have informed Sri T. Venkatappaiah M L C about the contents of the letter and advised him to go to Khammam early He promised that he would go to Khammam latest by 8 p m on Tuesday the 6th. This is for your kind information దీని తరువాత 6 మార్చినాడు మధ్యాహ్నం వారు పోదలచుకోలేదని, ఇక్కడ వుంటున్నారని చెప్పారు. వారి యిష్టము. నిన్న ఇక్కడ హౌస్‌లో చర్చ జరిగిన తరువాత నేను యింటికి వచ్చి భోజనము చేసిన తరువాత నారు టెలిఫోన్ చేశారు. చైర్మన్‌గారికి ఒక టప్పయ్యగారు వ్రాసిన ఉత్తరం యిది.

" To the hon'ble Chairman, Legislative Council,–

Sir, in response to your enquiry I wish to inform you that I will be reaching Kothagudem by about 10 p. m I waive the rule to search my premises in the night and that I have no objection. I request you to kindly inform the concerned authorities in view of the assurence given by you to me that my house will not be subjected to search till I reach there రూల్ వెయివ్ చేయడం ఎక్కడ వుందో నాకు తెలియదు. అది వ్రాయడములో పొరపాటు వుండేమో. ఇదివరకు జరిగిన చర్చలలోకి పోవడం లేదు ఉన్న పొజిషన్‌ని దృష్టిలో పెట్టుకొన్నప్పుడు నాకు వచ్చిన సమాచారమువల చీఫ్ సెక్రటరీద్వారా పంపించాము తప్ప ఇది చేయాలి అని రిన వస్తున్నారు అని చైర్మన్‌గారు చెప్పినప్పటికి నేను ఏమీ మేనేజ్ ఇవ్వలేదు వారు ఏమి చేస్తారో అది వారు చేయవలసినదే నిన్న సమాచారం అందగానే చీఫ్ సెక్రటరీ ద్వారా పంపించాను. అయన వెయివ్ చేయడమనేది కాదు ఆ ఆఫీసర్ డిస్క్రిషన్ ఉపయోగించుకొనవచ్చు. ఎందుకు చేయలేదని చెప్పను కాని our job was only to pass the information and I did pass the information in time

(శ్రీ యస్ జైపాల్ రెడ్డి :— అధ్యక్షా.

(శ్రీ గౌతు లచ్చన్న — రాత్రి సెర్చ్‌కి పోవడానికి కారణము ?

(శ్రీ యస్. జైపాల్ రెడ్డి :— 11 గంటల వరకు పోవడానికి కారణము ఏమిటి ? ఆ సమస్య లేదని అంటే ఎట్లా ?

Mr. Speaker .— I am not yielding on that point.

(శ్రీ గౌతు లచ్చన్న :— మీరు ఎవరికి ఈల్డు కాకుండా వుండాలనే మా అభ్యర్థన. ఆవాళ ఉదయం సెర్చ్ ఎందుకు జరగలేదని అడుగుతున్నాను.

Mr Speaker — On that, we will have to get information

శ్రీ గొతు లచ్చన్న —ఇన్ఫర్మేషన్ లేదంటారా ముఖ్యమంత్రిగారి దగ్గర

డాక్టర్ యం చెన్నారెడ్డి —నా దగ్గర ఏమి లేదు వారికే సమాచారం వచ్చిందంటున్నారు. ఫలానా అప్పుడు చేయండని చెప్పము మేం ఏమి చేయలేదు

శ్రీ గొతు లచ్చన్న - ఇంతవరకు సెర్చ్ జరగలేదనే ఇన్ఫర్మేషన్ అయినా వుందా?

డా యం చెన్నారెడ్డి —మినిట్ మినిట్ ఇన్ఫర్మేషన్ రావలసిన అవసరం మా. ఏమిలేదు

శ్రీ గొతు లచ్చన్న —ఆ కేసుతో వారికి సంబంధం లేదంటారా? సెర్చ్ చేస్తామంటే రాలేదన్నారు. ఇప్పుడు వస్తే వారికి సంబంధము లేదంటారా?

Mr Speaker —I have received the following No-confidence motion by Sarvasri G Latchanna

Sri S Jaipal Reddy —Before No-confidence motion, we would like to know what happened to the Privilege motion

Mr Speaker —That is under my consideration. I don't want to talk anything about it I am not referring to it I am considering it

Sri S Jaipal Reddy —Under Rule 171 you can first hear the Member on the Privilege Motion before giving a ruling on that.

Mr Speaker —I know Rule 171.

Sri S. Jaipal Reddy:—I draw your attention to Rule 171.

Mr Speaker.— Unless I decide about it, it cannot be moved in the House it cannot be referred to in the House

Sri S Jaipal Reddy —On a Point of Order

Mr Speaker,—What you say will be relevent when I give consent under Rule 168 otherwise you cannot refer to it

Sri S Jaipal Reddy —We tabled a Privilege motion before the commencement of the House

Mr Speaker —You have no right till I give consent.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి:—ఈ రూలు అర్థము ఏమిటో కలవు యివ్వండి. "A Member wishing to raise a question of privilege shall give notice in writing to the Secretary before the commencement of the sitting on the day the question is proposed to be raised.

మిస్టర్ స్పీకర్ .—బిజినెస్ అడ్వైజరీ కమిటీలో చర్చించాం దీన్ని గురించి మరల చర్చించవలసిన అవసరం లేదు All this is subject to Rule 186

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి —రూలు 168 లో "A Member wishing to raise a question of privilege shall give notice in writing to the Secretary before the commemement of the sitting on the day question is proposed to be raised." ఏ రోజున అయితే చేస్తామో ఆ రోజున అర్ధగంట

ముందు ఇవ్వాలని ఉంది. అర్థగంట ముందు ఇచ్చాము ఈ రోజున రెయిజ్ చేయగలచుకున్నాం. ఏమి అయినదని అడుగుతున్నాం

Mr Speaker —All that is subject to Rule 168 There is no question of arguing with me. I have given my ruling Unless I give consent you cannot raise the matter in the House

Sri S Jaipal Reddy —I will read Rule 168. "A Member with the consent of the Speaker raise a question involving a breach of privilege either of a Member or of the House or a Committee thereof

Mr Speaker —There must be "the consent of the Speaker'

Sri S Jaipal Reddy . That is a saving provision

శ్రీ గోతు లచ్చన్న —రూలు 170 చదవండి "Right to raise a question of privilege shall be governed by the following conditions, namely ' ఈ 8 కండిషన్స్ శాటిస్ఫై అయితే there is the right to raise a question.

Mr Speaker All these provisions are subject to the first provision under Rule 168.

శ్రీ గోతు లచ్చన్న :—170 లో ఆ మాట వ్రాయలేదు.

మిస్టర్ స్పీకర్ .—నేను చెబుతున్నాను. వినండి

శ్రీ గోతు లచ్చన్న —నేను సర్వజ్ఞుడనని అనుకోవలేదు. మీలాంటివారు అనుకోడానికి అవకాశం వుంది

11-50 a m

శ్రీ వి గోపినాథ్‌రెడ్డి (ఉయ్యూరు) —అధ్యక్షా, తరువాత మీరు డిస్పోజ్ చేయవచ్చు కింది సారి ఇటువంటి సమస్య వచ్చినప్పుడు మెంబర్స్ ఎక్స్‌ప్లెయిన్ చేయడానికి మీరు అవకాశం ఇచ్చారు

Mr. Speaker:—There are four stages so far as allowing the Privilege Motion is concerned Please go through the Rules properly

ఇందులో నాలుగు స్టేజీలు ఉన్నాయి నేను కన్సెంట్ ఇచ్చి తరువాత డిస్కస్ చేయడం, నేను అక్కడే డిజ్‌అలో చేయడం, ఇలా ఉన్నాయి

శ్రీ సి.హెచ్. శ్యామలరావు —* * *

(Interruptions)

Mr. Speaker: No. I am expunging that remark.

---

* * *Expunged as ordered by the Chair.

NO CONFIDENCE MOTION AGAINTS COUNCIL OF MINISTERS

Mr Speaker —I have received the following No Confidence Motion signed bo Sarvashri G Latchanna, S Jaipal Reddy, B. Sreeama murthy, Ch. Rajeswara Rao, M Omkar and others The Motion eads as follows —

"This House expresses want of confidence in the Council of Ministers headed by Dr M Channa Reddy.

As the Motion is in order, I am requesting those Members who re in favour of leave being granted to rise in their places

(All the Opposition Members rose)

As the Members rising are not less than one tenth of the otal membership of the House I announce that leave is granted Under Rule 75 (3), I have to allot time in consultation with the BAC shall convene the B A C meeting at 11-30 a.m tomorrow and announce to the House when the No Confidence Motion will be taken

(శ్రీ గౌతు చ్చన్న :—బి ఎ సి ని ఈ రోజు పిలవ వలదని ఎక్కడా లేదు.

(శ్రీ భాట్టం శ్రీరామమూర్తి —అధ్యక్షా, నో కాన్ఫిడెన్స్ మోషన్ వచ్చినప్పుడు అది ముందు చర్చించి దానిని డిస్పోజ్ చేస్తే అది ప్రభుత్వానికి మంచిది దానిని పెండింగ్‌లో పెట్టి ఏమి మాట్లాడమంటారు? ప్రభుత్వానికి కూడా అది మంచిది కాదు ఈ రోజే బి ఎ.సి. మీట్ అయితే బాగుంటుంది.

Mr Speaker:—I have no objection. Let us have the B.A.C meeting to-day at 1-30 p m

Now, I am going to the Calling attention matters.

CALLING ATTATION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE

re: (1) Death of three persons due to obstruction on the E.K. Minar to Darus-Salam Road in Hyderabad

మునిసిపలు పరిపాలన శాఖా మంత్రి (శ్రీ వడ్డె నాగేశ్వరరావు) — ఏక్ మీనార్ మసీదు నుండి దారుసలాం రోడ్డు 28 అడుగులు వెడల్పు వుంది ఆ రోడ్డుపై కంకర కుప్పలుగా పోయడంవల్ల 14 అడుగుల నుండి 21 అడుగులుమాత్రమే మిగిలింది అది ఒక వైపు దారికి మాత్రమే సరిపోతున్నది అని హైదరాబాదు మునిసిపలు కార్పొరేషను చీఫ్ ఇంజనీరు తెలియజేశారు రోడ్లు బాగ చేస్తున్నపుడు రోడ్డు ప్రక్క కంకర కుప్పలు వేయడం పరిపాటి, ముఖ్యంగా ఈ విషయంలో పెద్దపైజు కంకర సేకరణ మొదలగు వాటిలో కాంట్రాక్టరు రోడ్డుపని పూర్తిచేయడంలో జాప్యం చేయటంతో అనేక సమస్యలు ఎదురైనాయి. మునిసిపలు కార్పొరేషను ఇంజనీర్లు ఆ కాంట్రాక్టరుకు నోటీసులు జారిచేసి రోడ్డుపై ఉన్న కంకరను తొలిగించేందుకు చర్య తీసుకొంటున్నారు 5-3-1979 తేదీ సాయంత్రానికల్లా ఆ కంట్రాక్టరు అచ్చటి కంకరను తొలగించే పనికి పూనుకొన్నట్లయితే ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పంచనామా చేసి కంకర తొలగించే పని చేపట్టగలరని మునిసిపలు కార్పొరేషను చీఫ్ ఇంజనీరు తెలియజేశారు

2. కంట్రాక్టర్లు రోడ్డు పక్కలో వేసిన కంకర కుప్పలకు తోడు, వాటరు వర్క్సు, విద్యుచ్ఛక్తి, టెలిఫోను శాఖల వారు తమ పనుల కోసం తాత్కాలికంగా రోడ్డు ఆక్రమించడం జరిగింది. ముఖ్యంగా ఈ రోడ్డుపై వాటరు వర్క్సు శాఖ 1979, జనవరిలో 304 మీటర్ల పొడవునా పైపు లైను వేసే పని చేపట్టింది. 450 మి.మీ. పోత ఇనుము పైపులు వేయడానికి 5 అడుగులు వెడల్పు కందకాలు త్రవ్వారు. రోడ్డు వెంబడి పైపును వేయడం జరిగింది పైపులను కందకాలలోకి దింపేపని పూర్తయినట్లు, దీని విషయంలో మిగిలిన పని జరుగుతున్నట్లు వాటరు వర్క్సు శాఖ తెలియజేసింది.

3. రాకపోకలకు సాధ్యమైనంత తక్కువ అంతరాయం కలిగేలా పనులు జరిగేట్లు చూడవలసిందని, ప్రస్తుత విషయంలో వలే రోడ్లు ఇరుకుగా ఉన్నప్పుడు కంకరను సేకరించిన వెంటనే ఎట్టి కాలయాపన చేయకుండా రోడ్లు మీద పరిచివేసేట్లు చూడవలసిందని ఆ చీఫ్ ఇంజనీరు సంబంధించిన అధికారులకు ఆదేశాలు జారీచేస్తున్నట్లు తెలుపబడింది.

4. సావధాన నోటీసులో ప్రస్తావించిన మరణాల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:—

(i) 12—2—1979 తేదీన ఒక లారీ హర్యానా నుండి హైదరాబాదుకు వచ్చింది. అందులో వోర్లిక్పు సీసాలు ఉన్నాయి. అది దారుసలాం వైపుకు

వెళ్ళుతూ, సైకిలుపై ఎదురు వస్తున్న వ్యక్తిని ఢీకొంది. ఆ వ్యక్తి అక్కడికక్కడే మరణించాడు.అశ్రద్ధగాను నిర్లక్ష్యంగాను లారీ నడిపినందుకు ఆ లారీ డ్రైవరుపై మోజంజాహీ మార్కెటు ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌లో ఒక కేసు నమోదు చేయబడింది కొంతమంది మండగులు లారీకి నిప్పంటించి కాల్చి వేసినందుకు హబీబ్‌నగరు పోలీసు స్టేషన్‌లో మరో కేసు నమూదు చేయబడింది. ఈ రెండు కేసులు దర్యాప్తులో వున్నాయి

(ii) 14-2-1979 తేదిన, దారుసలాంలో సైపులు ఎత్తి అందించాల్సి దించేందుకు వాటరు వర్క్సు శాఖవారు ఒక క్రేన్‌ను ఉపయోగించారు. ఈ క్రేను సైపులను పైకి ఎత్తుతుండగా, ఆ క్రేన్‌పుల్లీ, కరెంటు తీగలకు తగిలినందున, విద్యుత్ సరఫరా అవుతున్న ఆ తీగలు తెగిపోయి, రోడ్డుమీద పడినాయి దారుసలాంలోని ఒక వ్యక్తి ఆ తీగ తగిలి విద్యుద్ఘాతం వల్ల ఆయన చనిపోయాడు.

(శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి -- అధ్యక్షా, మినిష్టరుగారు స్వయంగా ఒప్పు 12-00noon
కుంటున్నారు. రోడ్డు యిరుకుగా వున్నందువల్ల రిపేర్సు చేయడములో కాంట్రాక్టరు జాప్యం చేయడంవల్ల వాటరువర్క్సువారు క్రేన్‌ను కేర్‌లెస్‌గా వుంచడం వల్ల వారం రోజుల్లో మూడు నిండు ప్రాణాలు పోయినవి. అందుకని హైదరాబాదు చట్టములో రిపేర్సు జరిగేప్పుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కోడ్ ఆఫ్ యిన్ స్ట్రక్షన్సు అని పెట్టి అమలుపరుస్తారా ?

(శ్రీ వి నాగేశ్వర రావు.— రోడ్సు రిపేరు చేసే సందర్భములో మూడు నెలల్లో రిపేర్సు చేయాలని కాంట్రాక్టర్సుకు నిబంధనలలో వుంది. ఆ కంట్రాక్టరు ఆలస్యం చేసినందువల్ల ఫైన్ చేసి చర్య తీసుకున్నాం, గౌరవ సభ్యులు సూచించిన మేరకు యికముందు ఏ రోడ్సు అయినా ఆర్డరు యిచ్చిన ప్రకారం మూడు నెలల్లో పని పూర్తి చేసి ప్రజలకు అసౌకర్యం కలగకుండా చేసేట్లు తప్పకుండా ప్రయత్నం చేస్తామని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

(2) Domolition of Huts at Pan Bazar, Secunderabad

మున్సిపల్ పరిపాలనా శాఖ మంత్రి (శ్రీ వడ్డె నాగేశ్వరరావు) — సికింద్రాబాదు, కాంచన్ బజారులో ఉన్న శ్రీ జైన్ దేవాలయం, 1956 ఫస్లీలో దేవాదాయ శాఖ పుస్తకంలో రిజిస్టరు చేయబడి ఉన్నది. ఆ దేవాలయం, శ్రీ ప్రేమరాజ్ భాటియా తమంతకు తామే ఏర్పరుచుకొన్న సంఘపు యాజమాన్యం క్రింద ఉన్నదని, దానికి ఆయనే అధ్యక్షులుగా వున్నారని దేవాదాయ శాఖ డిప్యూటీ కమీషనరు తెలియజేశారు. దేవాలయ అధికార్లు, 1960 లో సికింద్రాబాదులోని ప్రధాన వాణిజ్య ప్రాంతమైన పాన్ బజారులో 90 అ — 6 అం × 61 అ — 2 అం కొలతలుగల 600 గజాల స్థలాన్ని కొన్నారు. ఆ స్థలం 7—1—1971 తేదీన దేవాదాయ శాఖలో రిజిస్టరయింది ఆ స్థలం చుట్టూ ప్రహరీ గోడ, ఇనుప కంచె వంటి రక్షణ లేనందువల్ల దానిని క్రమముగా గుడిసెలు నిర్మించుకోటానికి కొంతమంది అనధికారంగా ఆక్రమించుకొన్నారు. అంతకు ముందు ఆ ఆవరణలో 40 మంది గుడిసెలు వేసుకొని ఉండేవారు. దేవాలయ అధికార్లు సుదీర్ఘ ప్రయత్నాల అనంతరం ఆ ఆవరణలో 26 మందిని గుడిసెల నుండి ఖాళీ చేయించి ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకొన్నారు మిగిలిన 14 మందిని ఖాళీ చేయించవలసివుంది దేవాలయాధికార్లు ఆవరణను ఖాళీచేయమని అడిగినపుడు వారు, ఆ స్థలాన్ని ఖాళీ చేయడానికి గాను ఒక్కొక్కరికి రూ. 1,500 లు చెల్లించాలని కోరారు. దేవాలయ అధికార్లు సదరు మొత్తాన్ని 12 మందికి చెల్లించారు. ఆ మేరకు రసీదులు కూడ పొందారు ఆ రసీదుల్లో, సదరు మొత్తాన్ని ఎక్స్-గ్రేషియోగా తీసుకొన్నట్లు, ఆ స్థలాన్ని ఖాళీ చేసి స్వాధీనపరుస్తామని ఇకనుండి ఎట్టి క్లెయిం చేయమని వారు స్పష్టంగా వ్రాసిచ్చారు. అయినప్పటికి దేవాలయం ఆవరణను ఖాళీచేయటానికి వారు నిరాకరించారు. అంతేకాకుండా వారు దేవాలయ అధికార్ల స్వాధీనంలో ఉన్న దేవాలయ ఖాళీ స్థలాన్ని కూడ ఆక్రమించడానికి ప్రయత్నిస్తున్నారు.

2. దేవాదాయ శాఖ డిప్యూటీ కమీషనరు అభ్యర్థనపై, గుడిసెలను తొలగించడానికి 1955, హైదరాబాదు మునిసిపలు కార్పొరేషను చట్టంలోని 452, 636 విభాగాల క్రింద శ్రీ మొండ మల్లయ్యకు మరో 13 మందికి నోటీసులు జారీచేయబడ్డాయనియు, ఆక్రమణ దారుల్లో ఒకరైన శ్రీ బి. కృష్ణ వాటిని అందుకొన్నాడనియు, హైదరాబాదు మునిసిపలు కార్పొరేషను అధికార్లు తెలియజేశారు.

3. హైదరాబాదు మునిసిపలు కార్పొరేషను సికింద్రాబాదు విభాగం డిప్యూటీ కమీషనరు, 15—2—79 తేదీని ఆ గుడిసెలను తొలగించటానికి నిర్ణయించి పోలీసు కమీషనరు సహాయం కోరారు. అనధికారికంగా వేసుకొన్న ఆ గుడిసెలను సికింద్రాబాదు మహంకాళి పోలీసు స్టేషనుకు చెందిన పోలీసు ఇన్స్పెక్టరు సమక్షంలో, సంబంధించిన సానిటరీ ఇన్స్పెక్టరు

ఎన్‌క్రోచ్‌మెంటు ఇన్‌స్పెక్టరు పర్యవేక్షణ క్రింద 15-2-79 తేదీన శాఖాపరంగా పడగొట్టడం జరిగింది గుడిసెలను అన్యాయంగాను అమానుషంగాను పడగొడుతున్న వారిని ఎదిరించిన గుడిసెవాసులతోపాటు ప్రముఖ కార్మిక నాయకులను కూడా గూండాలతో దారుణంగా కొట్టించారన్న మాట నిజంకాదు గుడిసెలను పడగొట్టించడానికి ఎవరూ గూండాలను నియమించలేదు.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల):—అధ్యక్షా, మంత్రిగారు వివరాలు అన్నీ చెప్పారు. ఎన్ని వివరాలు చెప్పినా సమస్య యిండ్లకు సంబంధించింది. వారిని ఇబ్బందిగా బేఖలు చేయడం జరుగుతోంది 14, 28, 30 అని గాకుండా కొంత మందికి డబ్బులు యిచ్చినా పోలేదు, కొంత మందికి దిక్కులేని వారికి గబ్బిలిచ్చి పొమ్మన్నాగు ఇప్పటికి ఆ సమస్య వుంది. సికింద్రాబాద్‌లోని పాన్ బజారులో 9 దమంది యిండ్లు లేకుండా గత్యంతరం లేక విధిలేని పరిస్థితిలో వుంటున్నారు ఖైన మతానికి సంబంధించిన దేవాలయ ట్రస్టువారు గూండాలను పోగుచేసి వారి యిండ్లు పీకి పారవేసి వారి నాయకులు జి యం అంజయ్య, అజీజ్ పాషాలాంటి వారు వస్తే వారిని హింసించి దౌర్జన్యానికి వూనుకున్నారు. ఆ పరిస్థితిని గమనించి వూరుకోవడం ప్రభుత్వానికి న్యాయం కాదు. ఈ దౌర్జన్య పద్ధతులద్వారా, యిండ్లు లేకుండా గుడిశెలు వేసుకొని వున్నవారిని తీసివేస్తే మరి ఏమి ఆధారము లేకుండా వున్నవారికి ప్రత్యామ్నాయంగా ఏదైన చూపించారా? ఏదో ఖర్చుపెట్టి దేవాలయానికి అవసరం అన్నాగు ఆ స్థలం వారికి యిచ్చేట్లు ప్రయత్నం చేయాలి ఇది ప్రభుత్వ పాలసీ మీద ఆధారపడి వుంది మీకు అనవసరమని దేవాలయాన్ని ఒప్పించి 40, 50 ఏండ్లుగా వుంటున్న వారిని వుండనివ్వండి అని చేయవచ్చును ప్రభుత్వం బాధ్యతతో వేస్తే బాగుంటుంది, ఎదో లా జరిగిపోయింది, అలా జరిగిపోయింది అని స్టేటుమెంటు చేస్తే సమస్య పరిష్కారం కాదు నిర్దుష్టంగా 40 ఏండ్లుగా వారు అక్కడ వుంటున్నప్పుడు అలా వుంది యిలా వుంది నోటీసు పంపినాము, ఏమి చేసేది లేదు అని బాధ్యతగల ప్రభుత్వం చెప్పడం మంచిదికాదు. అక్కడ వారికి రక్షణ కల్పించి వారి యిండ్లు కట్టుకోవడానికి ఏర్పాటు చేయాలని కోరుతున్నాను

శ్రీ పి. సుబ్బయ్య:—అధ్యక్షా, ఒకే ఒక విషయం వేసవారు సంవత్సరాల తరబడి గుడిశెలు వేసుకొని నివసిస్తూ వుంటే ప్రత్యామ్నాయంగా గృహ వసతి కల్పించకుండా వారిని తీసివేయడం అన్యాయం. 40 సంవత్సరాలుగా వున్నటువంటి వారిని తీసివేస్తారా? ప్రత్యామ్నాయ వసతి కల్పించి తీసివేయండి అది న్యాయము గాని అలా గాకుండా ప్రత్యామ్నాయ పరిస్థితులు కల్పించకుండా తీసివేయడం అన్యాయం. మున్సిపాలిటీలలో ఎక్కడైనా ఇటువంటి ఘటనలు జరుగుతున్నాయి. ప్రత్యామ్నాయ వసతి కల్పించి మీరు ఏ చర్య తీసుకున్నా సబబుగా వుంటుంది లేకపోతే సబబుగా వుండదు. న్యాయంగా వుండదు మంత్రివర్యులు యిప్పటికైనా ప్రత్యామ్నాయ వసతి కల్పిస్తామని కేటగారికల్‌గా స్టేటుమెంటు చేయడం న్యాయం ఆ విధంగాచేసి వేదలకు రక్షణ కల్పించాలని కోరుతున్నాను.

(శ్రీ వి. నాగేశ్వరరావు —అధ్యక్షా, ఈ స్థలములో 1974 కు పూర్వం యీ గుడిశెలవారు లేరు. దానికి ఎదురుగుండా వున్న స్థలములో వున్నారు. 1974 లో ఇక్కడికి వచ్చారు ఈ విషయం కౌన్సిల్‌లో కూడా ప్రస్తావనకు వచ్చింది. ఎం ఎల్ సి మహేంద్రగారు ప్రస్తావన చేసి నప్పుడు పోలీసు శాఖ డి.ఎస్ పి. దేవాలయ ట్రస్టువారు కూర్చుని వారికి ప్రత్యామ్నాయ స్థలాలు చూపించడానికి హామీ తీసుకొని ముగ్గురు కలసి కార్యక్రమం తీసుకుని ఏమి జరిగించి చెబుతామన్నారు.

ఆ విషయం నేను మనవిచేస్తున్నాను ఇంతవరకు ఆ విషయం ఏమి జరిగినది నాకు చెప్పలేదు ఏమైనాసరే ప్రత్యామ్నాయంగా ఆ 14 మందికి కాని ఇ కా ఎవరై నా ఉంటే వా కి కాని వేరే స్థలాలు చూపించడానికి తప్ప కుండా చర్య తీసుకుంటాము

12-10 p.m (శ్రీ సి హెచ్ రాజేశ్వరరావు —ప్రత్యామ్నాయ స్థలాలు మీరు చూపించే వరకు వారు సికింద్రాబాద్ రోడ్లమీద ఉండవలసిన గతి రాకుండా ఇదివరకున్నటు వంటి స్థలాలలో, ఇదివరకు ఉన్నటువంటి గుడిశెలలో ఉండే అవకాశం ఇస్తారా? పర్యాత్యామ్నాయ స్థలాలు ఇవ్వడంలో ఆలస్యం అవుతుంది ఇప్పటివరకు వాని ఇళ్లు లేకుండా పేవ్‌మెంట్సుమీద ఉండమంటారా?

(శ్రీ వి. నాగేశ్వరరావు —నేను అట్లాగ అనలేదు నేను ఎమ్.ఎల్.సి. అయిన (శ్రీ కె. ఎల్ మహేంద్రగారు ఒక నిర్ణయా నికి వచ్చాము ఆ విషయంలో డిస్‌ప్యూట్ లేదు

(శ్రీ పి. సుబ్బయ్య —మీరు వారికి ప్రత్యామ్నాయ వసతి కలిగించేవరకు వారిని అక్కడే ఉంచండి.

(శ్రీ వి నాగేశ్వరరావు —వారు ఎక్కడున్నారు. ఎక్కడలేరు అనే విషయంలో ప్రస్తుతం డిస్‌ప్యూట్ లేదు వారు వచ్చి ఏ విషయమూ నాకు తెలియజేస్తారు

(శ్రీ పి. సుబ్బయ్య —ఈ కమిటి రిపోర్టు పంపించే విషయం వేరు. ఇప్పుడు ఈ కమిటి రిపోర్టు పంపించి ప్రత్యామ్నాయ స్థలం వారిచ్చేవరకు వారు ఎక్కడ ఉండాలి? అంతవరకు వారు అక్కడే ఉండవచ్చుకదా, కమిటి తరువాత ఏ నిర్ణయం చేస్తుందో ఆ నిర్ణయం వారు పాటిస్తారు ఈ లోగా వారికి అక్కడే వసతి కలిగిస్తారా?

మిస్టర్ స్పీకర్ —వారికి డబ్బుకూడా ఇచ్చారట

(శ్రీ వి. నాగేశ్వరరావు —వారికి కావలసిన ఏర్పాట్లు చేస్తున్నాము వారు ఏమి జరిగింది నాకు చెప్పిన తరువాత గౌరవముఖ్యులకు మనవిచేస్తానని చెబుతున్నాను

(శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :—వారిని వెళ్ళగొట్టారు వారిని మెడలు పట్టి గెంటివేసారు అక్కడి వారు ఇప్పుడు లేరు. వారు పేవ్‌మెంట్సు మీద ఉన్నారు. నేను బాధ్యతగా చెబుతున్నాను.

(శ్రీ వి. నాగేశ్వరరావు —(శ్రీ కె. ఎల్. మహేందర్)గారు దీనిని ఒప్పుకొని ఆ కార్యక్రమం తీసుకున్నారు ఆ కార్యక్రమం ఏమి జరిగిందో గౌరవ సభ్యులకు స్పీకరుగారి ద్వారా మనవిచేస్తాను.

(శ్రీ సిహెచ్. రాజేశ్వర రావు:— అంతవరకు వారిని ఎరెస్టు చేయకుండా ఉండండి. వారికి రక్షణ కల్పించండి. వారిని రక్షించమని పోలీసులకు చెప్పాయండి.

PAPERS LAID ON THE TABLE

re : Amendment to Rule 12-A of the A. P. Co-operative Societies rules 1964.

Sri N Amarnatha Reddy:—Sir, I beg to lay on the Table, a copy of the amendment to rule 12-A of the Andhra Pradesh Co-operative Societies Rules, 1964 issued in G.O.Ms No 600, Food and Agriculture (Coop. IV) Department, dated 17—10—1978 and published in the Rules supplement to Part-II of the Andhra Pradesh Gazette issue No. 43, dated 30-11-1978 as required under Sub-section (2) of section 130 of the Andhra Pradesh Co-operative Societies Act, 1964.

re : Notifications Issued in G.Os under Andhra Pradesh Motor Vehicles Taxation Act, 1968

Sri N, Amarnatha Reddy :—Sir, with your permission on behalf of the Minister for Transport I beg to lay on the Table under sub-section (2) of section 9 of the Andhra Pradesh Motor Vehicles Taxation Act, 1963 (Act 5 of 1963) a copy in each of the following notifications issued in the G. Os under sub-section (1) of section 9 of the said Act

Sl. No.	G. O. Rt. No. and Dates	Date of Publication in the Andhra Pradesh Extraordinary Gazette
1.	1089, T.R & B (Tr. II) Department dated 12—10—1978	14—12—1978
2.	21, T.R. & B.(Tr. II) Department dated 6—1—1979	11—1—1979
3.	100, T.R. & B (Tr. II) Department dated 30—1—1979	31—1—1979
4	133, T R. & B. (Tr II) Department dated 9—2—1979	9—2—1979

(శ్రీ ఎన్. ఎస్. ఎన్. రెడ్డి :—అధ్యక్షా. ట్రాన్స్‌పోర్టు మినిష్టరు హౌసులో ఉండగా ఆయన చదువుతున్నారు.

శ్రీ ఎస్. అమరనాథ్ రెడ్డి —నేను ఆయన పర్మిషను తీసుకున్నాను. ఈ లోపు ఆయన వచ్చారు.

మిస్టరు స్పీకరు —ట్రాన్స్‌పోర్టు మినిస్టరు హౌసుకు రాకముందు వారి పర్మిషన్ తీసుకున్నారు. ఇంతలో వారు వచ్చారు. ఆయన హౌసుకు రాక ముందు కన్సెంటు ఇచ్చారు. Papers laid

Annual Financial Statement (Budget) for 1979-80

Demands for grants Social Welfare, Tribal Welfare, Women and Child Welfare, Tourism

శ్రీ గాదె లచ్చన్న (సోంపేట)—అధ్యక్షా, సోషల్ వెల్ఫేరు సబ్జక్టు ఆఖరుకు సోషగా మిగిలిపోయే పరిస్థితికి వస్తున్నది కాని దానికి ఎలాంటి ఎదుగు కాని అభివృద్ధి కాని లేదనే సంగతి తమరు గమనిస్తారని అడుగుతున్నాను ఇందులో ఈ అంకెలు తమరు పరిశీలిస్తే, మన ప్రభుత్వంవారు ఇచ్చిన రెవ్యూ ఆఫ్ ఎకనామిక్సు రెఫ్రెండ్సు చూస్తే తెలుస్తుంది. 1979-80 స్టేట్ ప్లాన్ తమరు పరిశీలిస్తే తెలుస్తుంది. వెల్ఫేరు ఆఫ్ బ్యాక్‌వర్డు క్లాసెస్‌కు 1978-79 లో 18 కోట్ల 42 లక్షల రూపాయలు మన ప్రభుత్వం ఖర్చు చేసింది. ఈ సంవత్సరం ఏలాట్‌మెంటు చూస్తే 7 కోట్ల 69 లక్షల 65 వేల రూపాయలు మాత్రమే ఉంది. ఈ ప్రభుత్వం తీసికట్టు పద్ధతి అవలంబిస్తున్నదనేది గవర్నమెంటు లెక్కలవల్ల స్పష్టంగా కనిపిస్తున్నది. 1978-79 వ సం త్సరమునకు స్టేట్ ప్లానులో సోషల్ వెల్ఫేరుయొక్క ఎలాట్‌మెంటు 8 కోట్ల 88 లక్షల 81 వేలు ఉంటే ఈ సంవత్సరానికి 2 కోట్ల 86 లక్షల 69 వేలు మాత్రమే ఇచ్చారు. ఇందులో సుమారుగా 50 లక్షల రూపాయలు తగ్గించారు. డైరక్టర్ ఆఫ్ ఉమెన్ అండు చైల్డు వెల్ఫేరుకు ఇచ్చిన లెక్కలు చూస్తే 1978-79 లో 1 కోటి 80 లక్షల 15 వేల రూపాయలు ఉంటే ఈ సంవత్సరానికి 84 లక్షల 89 వేలు మాత్రమే స్టేట్ ప్లానులో ఉంచారు. ఆ విధంగా మొత్తం మీద సోషల్ వెల్ఫేరు అనేది మనరాష్ట్రంలో, మన ప్రభుత్వంలో ఒక కంత్ర తోషగా మిగిలి పోయిందని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదని మనవిచేస్తున్నాను. ఇది ట్రయిబల్, హరిజన, ఉమెన్ అండ్ చైల్డు వేల్ఫేరు, బ్యాక్‌వర్డు క్లాసెస్‌కు సంబంధించిన సబ్జక్టు. ఇందులో ట్రయిబల్ వెల్ఫేరు సంగతి కొంచెము క్లుప్తంగా మనవిచేస్తాను. పెర్ఫార్మెన్స్ ఆఫ్ ది బడ్జెటు 1979-80

లోని 4 వ పేజీ చూస్తే తెలుస్తుంది. 1978-79 లో కోఆపరేషన్ క్రింద 2కోట్ల 46 లక్షల 72 వేల రూపాయలు ఖర్చు చేసిన ఈ గవర్నమెంటు ఈ సంవత్సరానికి సగానికి సగం తగ్గించి 1 కోటి 71 లక్షల 72 వేలు మాత్రమే కేటాయించింది. ట్రయిబల్సులో పీరు చేస్తున్నటువంటి ఉద్ధరింపు ఎట్లాగ ఉందో ఒకసారి ఆలోచించండి గిరిజన పిల్లలకు పోస్టు మెట్రికు స్కాలర్ షిప్ ల క్రింద 1977-78 లో 14 లక్షల 71 వేల రూపాయలు ఖర్చు చేసారు. ఈ సంవత్సరానికి 12 లక్షల 2 వేల రూపాయలు మాత్రమే కేటాయించారు. వారిలో పోస్టు మెటిక్ చదివేవారు లేరని ప్రభుత్వం భావించిందా? లేక వారు ఎక్కువమంది చదువుకుంటే బాధ అని చేసారా? అదేవిధంగా పబ్లికు హెల్తు విషయంలో కూడా ఏమాత్రమూ ఇంప్రూవ్ మెంటు లేదు గత సంవత్సరం ఎంత ఖర్చు పెట్టారో అంతే ఈ సంవత్సరం కూడా ఖర్చు పెడతామని అంటున్నారు. వాటర్ సింగు విషయం ఆలోచిస్తే లాండు ఎక్విజిషనుకు, సివిక్ ఎమినిటీసుకు గతసంవత్సరం 30 లక్షలు ఖర్చు అయిందని ఒప్పుకొంటున్నారు. ఈ సంవత్సరం 27 లక్షలు మాత్రం కేటాయిస్తున్నారు. గిరిజనులకు ఇళ్ళ స్థలాల అవసరం తీరిపోయిందని ప్రభుత్వం భావిస్తున్నదా? డ్రింకింగు వాటర్ వెల్సు గురించి ఆలోచిస్తే గత సంవత్సరం 2 లక్షలు ఖర్చుపెట్టారు. ఈ సంవత్సరం ఖర్చు పెట్టనవసరం లేదని ఏమీ కేటాయించలేదు. ఈ విధంగా చెబుతు వస్తే ఎన్నో విషయాలు ఇందులో బయట పడతాయి. గిరిజనులకు 12-20 p.m.
సివిక్ ఎమినిటీస్ గురించి గత సంవత్సరం దమ్మిడీ ఖర్చు పెట్టలేదు. ఈ సంవత్సరం కూడా ఖర్చు పెట్టము అని నిర్ణయించుకున్నారు. ఏమీ కేటాయింపులు లేవు. అందువల్ల మీరు ఆలోచన చేస్తే ప్రభుత్వం యొక్క ధోరణి మాత్రం మీరు పోస్టు మెట్రిక్ స్కాలర్ షిప్స్ డీనోటిఫైడు గురించి ఆలోచించండి డీనోటిఫైడు గురించి వీరు ముఖ్యంగా పోస్టు మెట్రిక్ స్కాలర్ షిప్పులు విషయంలో గత సంవత్సరం 7 లక్షల 21 వేలు ఖర్చుపెట్టి ఉన్నామని వారు లెక్కలు ఇచ్చారు. ఈ సంవత్సరం మాత్రం 1 లక్షా 8ని వేలు ఖర్చు పెడితే సరిపోతుందనుకుంటున్నారు. వారి ధోరణి ఏమిటో వారి తత్వం ఏమిటో ఈ అంకెల వల్లనే మనకు రుజువు అవుతున్నది ఈ ఫైనాన్సియల్ సోర్సెస్ విషయంలో వారు చెప్పిన లెక్కలు గాని మీరు చూస్తే షెడ్యూల్డ్ ట్రయిబ్స్ వెల్ఫేరుకి 44 లక్షల 88 వేల రూపాయలు చూపించారు, కాని ఈ సంవత్సరం మాత్రం 18 లక్షల 25 వేలు మాత్రమే చూపిస్తున్నారు. ఇది అభివృద్ధి. ఎంత ప్రోగ్రెసివ్ గా ఉందో తమరు ఆలోచన చేయండి. సప్లయి ఆఫ్ బుక్స్ విషయానికి వస్తే అది మరీ చిత్రమైన పరిస్థితి. 1977-78లో 47 లక్షల 82 వేల రూపాయలు ఖర్చు అయిందని లెక్కలు ఇచ్చారు కాని ఈ సంవత్సరానికి మాత్రం ఈ బుక్స్ క్రింద 32 లక్షల 25 వేలు ఇస్తే సరిపోతుందని తక్కువ ఎలాట్ మెంటు పెట్టినారు. ఈ విధంగా చెప్పాలి అంటే వారు ఇచ్చిన లెక్కల ప్రకారంగానే హవుస్ సైట్సు ఎక్విజిషన్ గురించి మీరు ఆలోచించండి. గత సంవత్సరం 30 లక్షల రూపాయలు ఖర్చు పెట్టాము అన్నారు. ఈ

సంవత్సరం 27 లక్షలు మాత్రమే చూపించారు. వాటి అన్నిటికంటే ముఖ్యంగా గిరిజనుల గురించి మీరు ఆలోచిస్తే గత సంవత్సరం 78–79లో 41 లక్షలు ఖర్చు అయిందని చెప్పారు. ఈ సంవత్సరం 15 లక్షల 95 వేలు మాత్రమే ఖర్చు పెడతామని అంటున్నారు. ఈ విధంగా దీనిలో సుమారు 25 లక్షలకుపైగా తగ్గించి ఉన్నారు. గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్ గురించి ఒక మాట మనవి చేస్తున్నాను. దీనిలో వారు చాల లెక్కలు ఇచ్చినారు. అటవీ ఉత్పత్తులు ఎంతవరకు కొన్నాము, చేశాము, ఎంత ఖర్చు అయినది ఇవి అన్నీ చెబుతున్నారే తప్ప ఇందులో ఒకటి ఎందుకు విడిచిపెట్టారో, కావాలని విడిచిపెట్టారో తెనిఫిషరీస్ సంగతి. ఈ గిరిజన కార్పొరేషను తమకు తెలిసినదే. 1956లో ప్రారంభం అయింది. ఇప్పటికి 23 సంవత్సరాలు అయింది. 23 సంవత్సరాలలో గిరిజన కార్పొరేషను వల్ల ఆర్థిక ఆదాయం పెరిగినటువంటి కుటుంబాలు ఇవిగో ఇన్ని ఉన్నాయిఅని టేబులు మీరు ఎందుకు పెట్టకుండా విడిచిపెట్టారోనాకు అర్థం కావడంలేదు. అది మాత్రం ఇందులో లేదు. ఎంత ఖర్చు పెట్టాము ఎంత భోంచేశాం అని మాత్రం ఇందులో ఉన్నది. ఏమైనా లెక్కలు అడిగితే మా దగ్గర ఇన్ఫర్మేషను లేదు అని చెప్పడం అలవాటు అయిపోయింది మంత్రులందరికి. గిరిజన కార్పొరేషను స్థాపించి 23 సంవత్సరాలు అయింది ఎన్ని గిరిజన కుటుంబాలను ఏ యే పార్టిసిపేటింగ్ ఏ సంవత్సరానికి ఎంతవరకు వారి యొక్క ఆర్థిక ఆదాయం పెరిగింది, దానివల్ల ఎన్ని కుటుంబాలు స్థిరపడ్డాయి ఈ లెక్కలు చెప్పకుండా గిరిజన కార్పొరేషను చేసినటువంటి సేవ ఏమిటి అనే మాట కూడా నేను అడగవలసి ఉన్నది. అందువల్ల దీనిని గురించి మీరు ఆలోచన చేస్తే మీకు తేనె విషయం చూస్తే ఏ యే సంవత్సరం ఎన్ని క్వింటాలు కొన్నారో పేజి 22లో లెక్కలు ఇచ్చారు. 1976లో 478 క్వింటాళ్లు తేనె కొన్నాము అన్నారు 82 క్వింటాళ్లు అమ్మారు. మిగతా తేనె మళ్ళీ తేనె పట్టులలోనికి వెళ్ళిపోయింది ఏమిఅయిందో ఇందులో లెక్క లేదు. అదే 1977 లో 693 క్వింటాళ్ళ తేనె కొన్నారు. అమ్మకం 88 క్వింటాళ్లు ఎన్నివంతులు తేడాలు అంటే 6,7 రెట్లు తేడాలు ఉన్నాయి. అలాగనే 78 లో 448 క్వింటాళ్లు కొంటే మరి 86 ఇక్కడ అమ్మామని చెప్పారు. అంటే దాని తాలూకు ఇంకా మీరు లెక్క చూస్తే మొత్తము మీద దానిలో మిగులు లెక్క తెలిసింది. ఈ విధంగా ఆలోచిస్తే వారిని బాగుచేయడానికి పోవు ప్రివిలేషను ఒకటి పెట్టాము అన్నారు. దానిలో ఎంతమంది బాగు పడుతున్నారు ఎన్ని కుటుంబాలకు ఉపాధి కల్పించారో ఆ లెక్కలు లేవుగాని వారు 1977–78 లో 1665 కారులు, 4,847 సబ్బులు వారు తాయారు చేశారు అని చెప్పారు. అమ్మకము చేసింది మాత్రము 128 మాత్రమే. కాని ఈ 78 లో కూడా అమ్మకం ఏమీ లేదు అని చూపిస్తున్నారు. ఈ సబ్బులు ఉన్నాయా, ఏమి అయిపోయినాయి దీనిని ఎవరైనా పరిశీలన చేశారా లేదా అనేది చూడాలి. పళ్ల రసాలు కూడా బాటిల్స్ తయారు చేసినవే చెప్పారు. కాని అమ్మకం అయినవి చెప్పలేదు. పైన్ ఏపిల్ బాటిల్స్ 818 లెమన్ బాటిల్స్ 1277 ఆరెంజి బాటిల్స్ 6,412 ఈ బాటిల్స్ అన్ని కూడా అమ్మకం అయినట్లు

ఒక లెక్క కూడా ఇందులో లేదు. మొత్తం మీద నేను మనవి చేసేది ఈ గిరిజన కార్పొరేషను క్రింద ఈ లెక్కలు, వాకు వ్యవధి ఏమో తక్కువగా ఉంది గాని... స్టాఫ్ క్రింద ఆవుతున్న ఖర్చుకన్న అసలు గిరిజనులకు దక్కుతున్న ఆదాయం లెక్కలు తీసి చూపిస్తే ఆ గిరిజన కార్పొరేషను ఏదైనా సేవ చేసింది అని అనుకోవటానికి అవకాశం ఉంటుంది తప్ప లేకుంటే ఉద్దేశము లేని వ్యవహారము అని మాత్రం నేను చెప్పవలసి ఉంటుంది. ఆ దుచేత ఈ పనిలో మాత్రము గిరిజన కార్పొరేషను గురించి ఒక స్పష్టమైనటువంటి సమాధానం మంత్రిగారిచే చెప్పించాలని కోరుతూ ఉన్నాను. ఇక గిరిజన వేల్ఫేరు విషయానికి వస్తే రక్షణ హరిజన గిరిజన సభ్యుడు అధికార పార్టీలో ఉన్న హరిజన సభ్యునికే ఇత బ్రహ్మాండమైన రక్షణ కలిగితే అమాయకులైన పేదలకు వేరే ఎటువంటి రక్షణ ఉంటుందో నేను ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు అందువల్ల ఈరన్నగారియొక్క పరిస్థితి.. ఇప్పుడు అనవచ్చు మేము హౌసు కమిటీ వేశాము హౌసు కమిటీ విచారణ చేస్తుంది అని హౌసు కమిటీ విచారణ కావాలి అన్న మెట్టరు. క్రింద మన హరిజన గిరిజన సభ్యునికి అధికార పార్టీలో ఉన్న సభ్యునికి మంత్రిగారి సమక్షంలో దేవాలయంలో జరిగిన అమర్యాదకు ఇంతవరకు చీమ కుట్టినట్లు ఈ ప్రభుత్వానికి ఉందా అని నేను అడుగుతున్నాను. వారు ఏమైనా చర్య తీసుకున్నారా? ఎన్నాళ్ళు అయింది? మరి ఏదో హరిజనులను ఉద్ధరించడానికే మేము పుట్టాము అని చెబుతున్నారు. ఇంతవరకు వారు ఏమి చర్య తీసుకున్నారు? నేను ఈ విషయంలో మనవి చేసేది ఏమిటంటే నాకు ఇచ్చినటువంటి మహజరుల్లో ఈ హరిజనులకు మన రాష్ట్రంలో నాకు తెలిసినంతవరకు గత బడ్జెట్టు సమావేశము అయిన తరువాత అంటే సెప్టెంబరు 19వ తేదీనుంచి నాకు వచ్చినటువంటి పెటిషనులు నేను గవర్నమెంటుకి పంపినవి, కలెక్టర్లకు మంత్రులకు పంపించిన విషయాలనుబట్టి..... ఆధ్యంతా, అక్టోబరు 29వ తేదీ వాడు ఒక మేడి రాములు, భువనగిరి నల్లగొండ జిల్లా He was murdered by Sri Medi Prabhakar Rao and four others by administering poison in taddy కల్లులో విషము కలిపి ఈ మేడి రాములు అనే వాడిని చంపారు అని గత సంవత్సరం 26 అక్టోబరున వచ్చిన పిటీషను నేను ఐ. జి. పి. కి ఉత్తరం వ్రాసి నేను 28వ నవంబరునే పంపించివాను. ఇంతవరకు ఏమి జరిగింది? ఎక్నాలెడ్జిమెంటు మాత్రం చాల చక్కగా వస్తుంది. ఒక్కొక్కప్పుడు మంత్రులకు తీరుబాటు ఉండదు మీరు మంత్రిగారికి వ్రాసిన ఉత్తరం మాకు అందిందని అధికారి దగ్గరనుంచి వస్తుంది. ఈ మంత్రులు ఏమి చేస్తున్నారు రాత్రింబవళ్లు తీరుబాటు లేకుండావుండి అవుతున్నారో వాకు అర్థము కాలేదు. ఇది చాల అవసరమైన పద్ధతి. మంత్రే జవాబు ఇవ్వాలి. మంత్రే దానియొక్క ఫలితాలు కూడా తెలియజేయాలి. ఉద్యోగస్తులనుంచి జవాబులు పంపించే ఈ అనవసరపు పద్ధతి విరమించుకోవాలని నేను మంత్రులను తమ ద్వారా హెచ్చరిస్తున్నాను. వారు జవాబు చెప్పవలసిన కనీస సాంప్రదాయం ఉంది. వారికి ఈ సభమీద గాని గౌరవ సభ్యులమీద గాని మర్యాద ఉంటే వారే డైరెక్టుగా జవాబు చెప్పాలి గాని ఎవరిచేతో చెప్పించే పద్ధతి మాత్రం చాల

తప్పుడు పద్ధతి అని మనవి చేస్తున్నాను. అలాగనే నవంబరు 23 వ తేదీన ఎస్. మల్లయ్య అనే హరిజనుని ఇందుపల్లి, బద్వేల్ తాలూకాలో మర్డరు చేయబడ్డాడని 28 నవంబరునే ఐ. జి గారికి ఉత్తరం వ్రాస్తే ఇంతవరకు కూడా జవాబులేదు హరిజనులను ఉద్ధరించడానికే మేము ఉన్నాము అంటున్నారు అదే విధంగా అక్టోబరు 31 వతేదీన కే. విమలాదేవి, టీచరు, హరిజన అమ్మాయి, పెనుగొండ పట్టు గోదావరి జిల్లా ఆమెని ఆమె యొక్క కుమార్తెని, వారి మీద దౌర్జన్యంగా వెళ్లి రెవ్ చేస్తాము అని కూడా కేకలు వేస్తున్నారు, మమ్మల్ని భయపెడుతున్నారు అని ఆమె పిటిషన్ పెట్టుకుంటే ఇంతవరకు ఎంక్వయిరీ జరగలేదు అనేది ఈ కంప్లయింటు యొక్క సారాంశం. నవంబర్ 27 వ తేదీన కె. ఓబయ్య అనే హరిజనుడు, వరదాపల్లి, ప్రొద్దుటూరు
12-30 p.m. తాలూకా, కడపజిల్లాలో obstructing him from going on the cart-track leading to his field. ఆయన పొలం దున్నుకోడానికి బండి తీసుకు వెళ్ళుతుంటే అక్కడ ఉన్న ఎవ్వణ్ణలు అడ్డగించి ఆయనను ఇబ్బంది పెడితే పిటిషన్ పెడితే చర్యలు లేవు. తార్ల గార్లపు, ఎల్లెందు తాలూకా, ఖమ్మంజిల్లాలో కెంపంటి ఎంకులు అనే హరిజనుణ్ణి మార్చి 78లో పోలీసులు బలవంతంగా ఎత్తుకుపోయారు. He has not seen thereafter and the police have not taken any act on. అని వారు ఇచ్చిన పిటిషన్ నేను అధికారులకు పంపిస్తే ఇంతవరకు దానికి అతీగతీ లేదు. హరిజనులను ఉద్ధరిస్తున్నామని చెప్పుకునే ఈ ప్రభుత్వంలో, డిసెంబరు 18 వ తేదీన రామన్న అనే సోషల్ వర్కరు, వేటూరు గార్లపు ఆత్మకూరు తాలూకా, కర్నూలుజిల్లాలో He was grabed out of his house and they bet him in connection with a land dispute. దానిమీద ఆయన ఫిర్యాదు పెట్టుకుంటే ఇంతవరకు అతీగతీ జరగలేదు. ఈ సంవత్సరం జనవరి 11వ తేదీన అర్సు వెంకటేశ్వర్లు అనే ఆయన ఇల్లు అందరూ చుట్టుముట్టి కొట్టడానికి వెళితే, ఆయన ఇల్లు తగలవెడుతాము అని బయపెడుతుంటే ఆయన పిటిషన్ పెట్టుకున్నారు. ఇంతవరకు రక్షణ కలగలేదు. నడించెర్ల గ్రామం, వాయిల్పాడు తాలూకా, చిత్తూరుజిల్లాలో గుండువల్లి వెంకటస్వామి 1952 సంవత్సరం నుంచి తనకు ఉన్న రెండు ఎకరాల భూమి దున్నుకుంటుంటే అక్కడఉన్న కరణం ఎసైన్‌మెంట్ మీద The Village Karanam got the land assigned. గ్రామ కరణం 1952 నుంచి దున్నుకుంటున్న ఈ హరిజనుడి భూమి తన పేరున వ్రాయించుకున్నాడు; 1973 వ సంవత్సరంలో The Karanam converted that dry land into wet land. వాళ్లు అందరూ జబర్దస్తీగా దానిలోకి వెళ్ళకుండా చేశారు. The petitioner dug a well and forcibly occupied the land. అది మెట్ట భూమి అయితే ఐదుమంది సహాయంతో బావి త్రవ్వుకుని మాగాణిగా మార్చడం జరిగింది. కానీ ఈ కరణం సుబ్రహ్మణ్యం అనే ఆయన అతని భూమిని బలవంతంగా ఆక్రమించుకున్నాడు. ఇదీ జరుగుతున్న అరాచకం. ఇదీ ఈ ప్రభుత్వంలో జరుగుతున్న హరిజనుల రక్షణ. కడప జిల్లా కొత్తూరు

గ్రామంలో 26-1-79న చెప్పల మాటయ్య అనే హరిజనుణ్ణి నడిపి బాయన్న అనే ల్యాండు లార్డు అయిదు రూపాయలు బాకీ ఉన్నాడని ఇంటికి పిలిపించి కొడితే ఆయన భుజం కుడిచేయి ఫ్రాక్చర్ అయిన సంగతి ఆయన కంప్లయింట్ చేస్తే ఇంతవరకు అతీగతీ లేదు. ఇలా చెప్పాలంటే చాలా వున్నాయి ఒక ప్రక్క హరిజనుల గురించి ఇందిరా కాంగ్రెసు అనేది మరి ఎవరి గురించి కాదు, ఒక్క హరిజనుల గురించే మేము పుట్టాము మేము బ్రతుకుతున్నాము అని చెప్పుకుంటున్నటువంటి వాళ్ళ ఓట్ల మీద బ్రతుకుతున్నటువంటి కాంగ్రెసు ప్రభుత్వంలో ఒక సంవత్సరంలో సెప్టెంబరు నుంచి జనవరిలోగా జరిగిన కొన్ని సంఘటనలు నాకు తెలిసినవి మాత్రం మీకు మనవి చేస్తున్నాను. చెప్పడానికి ఆధారం కూడా లేనివి, ఎన్ని ఉన్నాయి అనేది ఆలోచిస్తే, విచారణ చేయిస్తే తెలుస్తుంది. జిల్లావారీగా హరిజనులకు జరుగుతున్న అత్యాచారాల గురించి ప్రత్యేక విచారణ కమిటీని వేయడానికి ప్రభుత్వం సిద్ధపడుతుందా? దాని గురించి మీరు ఆలోచించాలి. సోషల్ వెల్‌ఫేర్ గురించి పెరఫారమెన్సు బడ్జెటులో పేజీ రెండులో Monetory relief and legal aid to the victims belonging to Scheduled Castes అనిఉంది. 1977-78 లో రూ. 17,84,000 ఖర్చు పెట్టారు. 1978-79 వచ్చేసరికి దిగజార్చే పద్ధతిలోకి వచ్చింది. రూ. 16,50,000 మాత్రం ఖర్చు పెట్టారు. ఈ సంవత్సరం కూడా అంతే ఖర్చు పెడతామని అంచనా వేశారు. హరిజనులపై అత్యాచారాలు మేము సహించము అని ఉపన్యాసాలు చెబుతున్నారు ఈ విధంగా చెబుతున్న సందర్భంలో వారికి ఇచ్చిన లీగల్ ఎయిడ్ చూస్తే ఈనాడు దేశంలో నూటికి 14 శాతం హరిజనులు ఉన్నారు అని లెక్కలు వప్పుకుంటే, వారి మీద అత్యాచారాలు జరుగుతున్నాయి అని కూడా అంగీకరిస్తే, ఎలాట్‌మెంట్ విషయం క్రియలో మాత్రం సూన్యం నేతిబీరకాయ లాంటి మాటలు చెప్పడం తప్ప ఆచరణలో సూన్యం అని ప్రత్యేకంగా చెప్పనవసిన అవసరంలేదు కమ్యూనిటీ సర్వీసెస్ విషయంలో 1977-78లో రూ. 69,00,000 ఖర్చుపెట్టారు. అది నాగంభొట్లు లాగా 1978-79 కి రూ. 56,40,000 లకు తగ్గిపోయింది కానీ ఈ సంవత్సరం రూ 50,40,000 కి మాత్రమే కేటాయించారు. ఈ విధంగా వారి కమ్యూనిటీ సర్వీసెస్ గురించి కూడా ఆలోచించాలి. సోషల్ సెక్యూరిటీ గురించి ఆలోచించండి. వారి సోషల్ సెక్యూరిటీయే మా ప్రధాన కర్తవ్యం అనిచెబుతున్న ఇందిరా కాంగ్రెసుప్రభుత్వం 1978-79లో 330 లక్షల 22 వేల రూపాయలు ఖర్చుపెడితే ఈసంవత్సరం 301 లక్షలు మాత్రమే కేటాయింపు చూపించారు. దాని అంతరార్థం ఏమిటో తెలుపాలి. హరిజనులకు స్కాలర్ షిప్పు విషయంలో ఎమ్. డి., ఎమ్. ఎస్., ఎమ్. ఫిడి ఇతర పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సెస్‌లో రు. 2,25,000 మాత్రమే చూపించారు. ఇప్పుడు ఆ కోర్సెస్‌లో చదువుతున్న విద్యార్థుల సంఖ్య పెరుగుదలనుబట్టి తప్పనిసరిగా. వారి మీద అభిమానం ఉంటే బడ్జెట్ కేటాయింపు కూడా విద్యార్థుల సంఖ్య ఎంత శాతం పెరిగిందో అంత శాతం పెంచడం కనీస ధర్మం.

12-40 p.m. కాని తమరు పరిశీలిస్తే ఇందులో ఎంతో డిస్‌క్రిమినేషన్ కనపడుతుంది. వారికి అభిమానము ఉన్న చోట్ల ఎక్కువగా పెట్టారు. మొత్తం జిల్లాలు 22 ప్లస్ హైదరాబాదు సిటీ కలుపుకుంటే 23 అవుతాయి హైదరాబాదు సిటీ కలుపుకొని మొత్తం హాస్టల్స్ బాలురకు కాలేజి హాస్టల్సు 48 ఉన్నాయి. ఇవి జిల్లాలో ఉన్నటువంటి జనాభా ప్రకారంగా పెట్టారా అంటే లేదు. కొన్ని జిల్లాలో ఒక్కొక్క హాస్టలు, కొన్ని జిల్లాలలో 6,8 కూడా పెట్టుకొన్నారు. పెట్టినందుకు మాత్రం నేను సంతోషపడుతున్నాను. ఈ హాస్టల్సు ఏమీ పెరగడం లేదు. ఇంకా పెరగాలి. ఏమి పెడతారు ఇంకా ఎక్కువ చేస్తారా అంటే ఇందులో ఏమీ కనబడడం లేదు. డిస్‌క్రిమినేషన్ జరుగుతూ ఉన్నది హైస్కూల్స్ హాస్టల్స్ చూసినా వాటిల్లో కూడా కావలసినంత డిస్‌క్రిమినేషన్ ఉంది. ఎకనామిక్ బెటర్‌మెంటులోకి మనము వచ్చినపుడు అనేక స్కీముల లిస్టు మాత్రం వ్రాశారు. ఫైనాన్సియల్ కార్పొరేషన్ ఇచ్చిన లెక్కలు ఉన్నాయి. గత సంవత్సరం రు. 475.15 లక్షలు ఖర్చు పెట్టినట్లు చెబుతున్నారు మరి ఈ సంవత్సరం వచ్చే సరికి ఎకనామిక్ కడిమన్ను బాగయ్యాయని మంత్రిగారు అనుకొన్నారో లేకపోతే వారికి కల వచ్చిందో తెలియదు ఈ సంవత్సరం రు. 998.16 లక్షలు కేటాయించారు దీనికి కారణం ఏమిటో మంత్రిగారు సెలవు ఇవ్వాలి. ఈ విధంగా నేను చెప్పాలంటే చాలా ఉన్నాయి బాండెడ్ లేబర్ గురించి ఒక ఎలాట్‌మెంటు ఉన్నది. బాండెడ్ లేబర్ ఉండాలని మానవత్వం కలిగిన ఏ మనిషి చెప్పడు. పార్టీ ప్రమేయాలు లేకుండా ఏ మనిషి బాండెడ్ లేబర్ ఉండాలని చెప్పుతారని నేను అనుకోను. ఇది తప్పకుండా నశించాలి. ఎవరయినా ప్రామిసోట్లు కట్టించుకొని శాశ్వత కాలం బానిసలుగా చేసుకొని ఉన్నవారిని ఎదిరించడానికి మనము ఎన్నో ఉద్యమాలు నడిపించుకొన్నాము. దాని గురించి కాదు ఈనాడు జరిగిన సంఘటన ఈ బాండెడ్ లేబర్ నెపము మీద ఒక గౌరవ శాసనసభ్యుని మీద జరిగిన చర్య, తతంగము, చర్చ తమరు గమనించే ఉంటారు. వారు ఇల్లు సోదా చేశారు. మాకు వచ్చిన రిపోర్టు ప్రకారం సోదాలో ఏమీ దొరకలేదట బాండెడ్ లేబర్ ఉన్నదని, ఇంటి మీద అభియోగం మోపిన వారు వెళ్లి ఇల్లు పరిశీలిస్తే ఏమీ దొరకలేదట. ఈ బాండెడ్‌లేబర్ అనేది మన అధికారులు దగ్గర ఎంతవరకు చెలామణిలవుతోంది – ఉద్యోగస్తులు కాని, మంత్రులు కాని, శాసనసభ్యులు కాని ఎవరయినా సరే తమ దగ్గర ఉన్నటువంటి నౌకర్ల చేత తెల్లవార్లూ పనిచేయించుకోవడం, ఆ పనిచేయించుకొన్న దానికి అరవంగా ఎలవెన్సు కాని భృతికాని ఇవ్వకుండా తెల్లవార్లూ నౌకరీలు చేయించుకొనేటటువంటిది బాండెడ్ లేబర్ అవుతుందా కాదా అనేది తమరు శెలవు ఇవ్వాలని మనవి చేస్తున్నాను. అటువంటి వారికి ఎటువంటి శిక్ష వేస్తే మనకు ఇప్పుడు న్యాయముగా ఉంటుందో కూడా ఆలోచించవలసిన అవసరం ఉందని నేను మనవి చేస్తున్నాను. బాండెడ్ లేబర్ రిహేబిలిటేషన్ స్కీమ్ను క్రింద 1977-78 లోరు. 26.78 లక్షలు ఖర్చు పెట్టాము అంటున్నారు 1978-7

రివైజ్డ్ ఎస్టిమేట్స్‌లో రు. 88.00 లక్షలు ఖర్చు అయితే ఇప్పుడు 1979-80 బడ్జెట్‌లో రు 45 లక్షలు కేటాయించామన్నారు ఈ బాండెడ్ లేబర్ విషయంలో ఇప్పటికి ఎంత మందిని రిలీవ్ చేశారు. ఎంత ఖర్చు పెట్టారు. ఎన్ని కుటుంబాలకు జీవనాధారం దొరికింది, డిపార్టుమెంట్స్ క్రింద ఎ త ఖర్చయినదీ నిజముగా రిలీవ్ అయిన వారికి దక్కిందా లేదా అన్న వివరాలు మంత్రిగారు దయచేసి వారి సమాధానములో చెబుతారని ఆశిస్తున్నాను.

స్త్రీ, శిశు సంక్షేమం శాఖ విషయంలో—మన జనాభాలోసగానికి పైగా ఆడవారు ఉన్నారని తమందరూ అంగీకరిస్తున్నారు. కాని వారికి జరిగిన సహాయము, వారికి ఏర్పాటు చేస్తున్న కేటాయింపులు మాత్రము బజారులో తిరుగుతున్న ముష్టి వాడికంటే అన్యాయముగా ఉంది ఈ ప్రభుత్వములో ముష్టి వాడికంటే అన్యాయ పరిస్థితిలో ఈ ఉమెన్సు వెల్ ఫేర్ ఉందని వారు ఇచ్చిన లెక్కలవల్ల మనకు స్పష్టముగా కనబడుతోంది ఈ శాఖ డిమాండు క్రింద 1978-79 లో రు 8 9 కోట్లు ఖర్చు పెట్టారు. ఈ సంవత్సరం అంటే 1979-80 కి రు 801.18 లక్షలు కేటాయింపు చేశారు అనేక హెడ్డింగుల క్రింద చాలా వివరణలు ఉన్నాయి మొత్తము మీద ఈ శాఖ గురించి తమకు తెలుసు. మొన్ననే మన శాసనసభలో ఒక ప్రశ్న మీద ఇప్పుడు ప్రొయినింగుకు సెలక్టు చేస్తున్న అనాధ బాలికల విషయమై మన శాసనసభలో చర్చ జరగడం దాని మీద మంత్రిగారు సమాధానం ఇవ్వడం జరిగింది. మంత్రిగారు ఇచ్చిన సమాధానములో ఉన్న వరస్పర వైరుధ్యాన్ని వారు తరువాతయినా పరిశీలించి గ్రహించి ఉంటారని నేను ఆశిస్తున్నాను అడ్వయిజరీ కౌన్సిల్ కు గవర్నమెంటు వేసిన మెంబర్ లిస్టు వారు చదివారు. కాని దాని మీద పరిశీలించడానికి నాకు అధికారంలేదని వారు అంటున్నారు మరి ఇంక గవర్నమెంటు వీరికి గ్రాంటులు ఎందుకు ఇవ్వాలి. ఇది చాలా అవసవ్యమైన పరిస్థితిగా ఉన్నది. పిల్లల పేరుతో ప్రజల సొమ్ము ప్రభుత్వం గ్రాంటుగా ఇస్తే అది దుర్వినియోగం అవుతుందా లేదా పరిశీలించండి అంటే మాకు అధికారము లేదని చెప్పుకొనే వెల్ ఫేర్ డిపార్టుమెంటు ఎందుకు పడవనా, తగలబెట్టడానికా అని అడుగుతున్నాను. అది చాలా పోరపాటు పని. వారి బాధ్యతలు వారు విస్మరిస్తున్నారు. ఇది ఒకరు చెప్పవలసిన అవసరం లేదు. సామాన్య మానవుని రక్తము, పిండి తెచ్చినసొమ్ము ప్రభుత్వానికి శిస్తు రూపములో, యస్.టి. రూపంలో. ఎక్సయిజ్ డ్యూటీల క్రింద వసూళ్ళ రూపములో వచ్చిన ఆదాయం సామాన్య ప్రజల రక్తం పిండి తెచ్చిన డబ్బు వెల్ ఫేర్ ఏక్టివిటీస్ క్రింద ఇస్తే దానిని స్వప్రయోజనాలకు వినియోగించుకొని దుర్వినియోగం చేస్తున్నారు ఏమిటి అంటే మాకు విచారణ చేసే అధికారం, మాకు లేదని చెబుతున్నారు. ఇది ఎంత అవమానకరమైన పని మంత్రి యొక్క హోదానే కించపరచడం తప్ప మరొకటి కాదని మనవిచేస్తున్నాను దీని మీద మంత్రిగారు ప్రతిష్ట గురించి ప్రాధాన్యం ఇస్తారని నేను అనుకోను. వారికి తెలిసి అన్నారో, తెలియక అన్నారో నాకు తెలియదు. ఏ ప్రయివేటు సంస్థ సొమ్ము

దుర్వినియోగం జరిగినా అది ప్రభుత్వ దృష్టికి వస్తే ఒకరి పిటిషన్‌తో నిమిత్తం లేకుండా సియో మోటోగా ఎంక్వయిరీ చేసి ప్రాసిక్యూట్ చేసే అధికారం ప్రభుత్వానికి ఉంది ప్రభుత్వం, నాకు అధికారంలేదని చెప్పి అంటే అది వారి చేతకానితనం తప్ప మరొకటి కాదని మనవి చేస్తున్నాను ఇది అనాధ బాలికల గురించి ఇచ్చిన డబ్బు ఈ విధంగా దుర్వినియోగం అవుతూ ఉంటే చూస్తూ ఊరుకోవడం ప్రజలకు, అనాధలకు, ప్రజల సొమ్ముకు వారి యొక్క విధ్యుక్త ధర్మానికి వారు మోసము. దగా చేసిన వారు అవుతారని నేను హెచ్చరిస్తున్నాను ఇక వెనుకబడిన తరగతుల వారి సమస్యల గురించి మాట్లాడాలి అంటే ఇందులో మాత్రం న్యాయముగా జరగలేదని మాత్రము నేను మనవిచేస్తున్నాను స్కాలర్‌షిప్స్ గురించి తమకు తెలుసు. అనంతరామన్ కమిటీవారు వెనుకబడిన తరగతుల జాబితా తయారుకు నియమించ బడిన సందర్భంలో వారు ఇచ్చిన రిపోర్టులో సుమారుగా జనాభాలో హరిజనులు

12-50 p m. గిరిజనులు కాక 48 శాతం వెనుకబడిన తరగతుల వారు ఉన్నారని స్పష్టముగా చెప్పారు.వీరు 25 పర్సంట్ ఇస్తున్నాము అన్నారు, సంజీవయ్యగారి కాలంలో ఉన్నపర్సంటేజ్ తగ్గించారు. బ్యాక్ వర్డ్ క్లాస్ మీద ప్రేమ ఎక్కువ కాబట్టి,అభిమానం ఎక్కువ కాబట్టి, స్కాలర్‌షిప్స్ కూడ తగ్గించవలసిన కడుపుమంట ఎందుకు పుట్టిందో నాకు అర్థం కాలేదు. స్కాలర్‌షిప్స్ 1978-79 లో 286.42. ఇప్పుడు 281.50 లక్షలు. రు. 45 లక్షల చిల్లర పెంచారు. స్టూడెంట్స్ ఎంతమంది ఉన్నారు? స్టూడెంట్స్ లెక్క ఎందుకు చెప్పరు? ఆ నాడు మీ దగ్గర ఉన్న దరఖాస్తులు ఎందుకు చెప్పరు? స్కాలర్‌షిప్స్ ఇవ్వాలంటే ప్రాపర్టీ సర్టిఫికెట్ ఉండాలి. ప్రాపర్టీ దరఖాస్తు ఉన్నవారు దరఖాస్తు పెట్టాలి. ప్రాపర్టీ సర్టిఫికెట్ మీదఎన్ని దరఖాస్తులు వచ్చినాయి? మంత్రిగారు సభను మిస్‌లీడ్ చేశారు. క్రిందటి సంవత్సరం ఈ చర్చ వచ్చినది, కాకినాడ ఐ.టి.ఐ. కాలేజీ విద్యార్థులకు 77-78లోఇచ్చిన స్కాలర్‌షిప్స్ రెన్యూ కాకుండా తిరస్కరించిన మాట వాస్తవమా కాదా అని అడిగాను. నిజం ఒప్పుకొని రెన్యూ చేశాము అన్నారు. ఈ రోజు వరకు రెన్యూ కాలేదు 1978-79లో రెన్యూ కాలేదు, ఎంతమందికి ఇచ్చారో లెక్కలు చెప్పమని అడుగుతున్నాను. ఈ రకంగా సభకు అబద్దాలు చెప్పడం ఆచారమా? ఉన్నది ఉన్నట్లు మాట్లాడడానికి అవకాశం లేదా? వీరి విద్యార్థుల గురించి ఏదో ఉద్దరిస్తున్నాము అన్నారు. లోకం అంతా బాక్‌వర్డ్ క్లాస్ దే. వారికే ఉద్యోగాలు, వారిదే అధికారం అంతా, సర్వం వారిదే అని ప్రచారం జరిగిపోతున్నది మాటికి మారు మంది అర్హులైన వారు దరఖాస్తు పెడితే 10 మందికి యిచ్చి 90 మందికి నిరాకరిస్తూ వచ్చినారు. స్కాలర్‌షిప్స్ ఎలాట్‌మెంట్ పెంచలేదనే సగతి గమనించాలని మనవిచేస్తున్నాను. ఏ విధంగా చూసినా మానిటరి రిలీఫ్‌లో చూచినా పెంచలేదు. గత సంవత్సరం మానిటరి రిలీఫ్ రు. 4 లక్షలు ఇచ్చారు. ఈ సంవత్సరం నాలుగు లక్షలు అంటున్నారు. రు. 4 లక్షలు మానిటరి రిలీఫ్‌తో

బ్యాక్‌వర్డ్ క్లాస్‌కు ఇచ్చాము. వారందరు స్వర్గలోకానికి వెళ్ళారు. మాకు అందడం లేదు. ఈ రకంగా తప్పుడు ప్రచారం, చేసినది తక్కువ. చెప్పేది ఎక్కువ. పార్టుటరమ్ ట్రెయినింగ్ కోర్సెస్. ఇంక్రీజింగ్ ఎంప్లాయిమెంట్ ఎలిటి 77-78లో రు 7 లక్షలు ఖర్చు పెట్టారు. 1978-79లో రు. 6 లక్ష లకు దిగిపోయారు. ఈ సంవత్సరం రు. 4 లక్షలు చూపిస్తున్నారు. అంటే మిగతా వారందరికి ఎంప్లాయిమెంట్ అయిపోయింది అన్నమాట. ఈ విధంగా బడ్జెట్ ఎలాట్‌మెంట్ మాటల యొక్క తీరు వున్నది. ఈ విషయంలో ఒక మాట మనవిచేయాలి తమకందరికి తెలుసు. సోషల్ వెల్‌ఫేర్ గురించి, బ్యాక్‌వర్డ్ క్లాస్ వెల్‌ఫేర్ గురించి క్రిందటి ప్రభుత్వం వసంత్ కమిటీని ఏర్పాటు చేసి పరిశీలన చేశారు. రిపోర్టు ఇచ్చారు. అది ఎందుకు చర్చకు పెట్టరు? అది చర్చించడానికి ఎందుకు అవకాశం ఇవ్వరు ? మేము క్రిందటి మారు చెప్పాము. వచ్చే సంవత్సరం చూస్తాము అన్నారు. ఈ సంవత్సరం ఇంత వరకు చర్చకు అవకాశం ఇవ్వలేదు. ఎందుకు ఈ రిపోర్టు ప్రవాయించుకోవడం? ప్రవాయించుకొన్నందున వచ్చిన ఫలితం ఏమిటి ? వసంత్ కమిటీ అంటే రూలింగ్ పార్టీ మెజారిటి ఉంటుంది. ప్రతి పక్షం నుంచి కొంతమందికి ప్రాతినిధ్యం ఉంటుంది. వారందరు కలిసి ఇచ్చిన రిపోర్టు శాసనసభలో చర్చకు పెట్టేదానికి ఏదైనా తేది మంత్రిగారు చెపుతారా ?- ఈ బడ్జెట్ డిమాండుకు సంబంధం లేదు - నిజంగా దానిమీద శ్రద్ధ ఉంటే అభిమానం ఉంటే, చర్చకు పెడతారా ? ఏ రూపంగా ఆలోచించినా, ఇదంతా మాటలు చెప్పుకోవడం తప్ప వాస్తవంగా ఏమి లేవని మనవి చేస్తున్నాను. ఆఖరకు ఒక మాట చెప్పాలి. సోషల్ వెల్‌ఫేర్ అనేది సమాజానికి ఒక పునాది. సమాజం యొక్క అభివృద్ధి అనేది సాంఘిక సంక్షేమం అనేది లేకుండా అభివృద్ధి చేశాము, చేస్తున్నాము అని చెప్పుకుంటే అత్మవంచన లోకాన్ని మోసం చేయడం, దగా చేయడం తప్ప మరొకటి కాదు. బ్యాక్‌వర్డ్ క్లాస్ విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ 6వ తరగతి నుంచి ఇస్తారు. అంతకు తక్కువ ఉన్న వారికి లేవు 82 సంవత్సరాల తరువాత గత సంవత్సరం వారిజనులకు మాత్రం ఒకటవ తరగతి నుంచి స్కాలర్‌షిప్స్ ఇవ్వడానికి అంగీకరించినది. ఎంత ఇచ్చినది ? ఆ లెక్కలు చూస్తే ఉన్నటువంటి పరిస్థితికి వారు ఇచ్చిన దానికి ఆకాశానికి భూమికి ఉన్నంత తేడా వున్నది. సూత్రం అంగీకరించారు. బ్యాక్‌వర్డ్ క్లాస్ వారిలో చాల హీనమైన సాంఘిక స్థితిలో ఉన్నారని అంగీకరించి నాలుగు గ్రూప్స్ పెట్టారు. ఎ,బి.సి.డి. అని. ఏ తరగతి వారైనా హీనాతిహీనమైన సాంఘిక పరిస్థితిలో ఉన్న వారిని ఎ. గ్రూప్ అన్నారు మత్స్య పారిశ్రామికులు, ఎరుకులు, ఏనాదులు కైబ్స్‌లో వచ్చారు. ఒడ్డెర, నాయీ బ్రాహ్మణులు బుడబుక్కల వారు మొదలైన చిన్నచిన్న జాతులవారు హీనాతిహీనమైన వారు. కొండ జాతివారిని వీరిని కంపేర్ చేస్తే ఒకరికంటె ఒకరు పోటీ పడతారు. వెనకబడినతనంలో మించిన వారికి ఎందుకు ఇవ్వకూడదు ? ఇవ్వడానికి ఎందుకు అంగీకరించలేదు ? ఈ నవతి తల్లి ప్రేమ ఎంతకాలం ? అది చేశాము, ఇది చేశాము అని ఊకదంపుడు ఉపన్యాసాలు చెప్పడం. ఇటువంటి మాటలు చెప్పవద్దు. ఇళ్ల

విషయంలో చెప్పడానికి టైమ్ చాలదు. ఉపన్యాసాలలో బ్రహ్మాండమైన మాటలు ఎలాట్ మెంట్ లలో మాత్రం శూన్యం. ఈ విధంగా మాటలు చెప్పుకొని బతుకు తాము ఒని ఎన్నాళ్లు అనుకుంటారు? కొంతమందిని కొన్నాళ్లు మాత్రమే మోసం చేయగల్లుతారు ఎల్ల కాలం మోసం చేయలేరు ఆలోచించి కనీసం కొన్ని గ్రాంట్స్ అయినా పెంచడానికి ప్రయత్నం చేయండి. ప్రధానంగా చదువుకోడానికి ఇచ్చినవి, స్పెషల్ ట్రెయినింగ్ కోర్సెస్, పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులలో ట్రెయినింగ్‌కు ఇచ్చినది నామకః మాత్రమే నలుగురు స్టూడెంట్స్‌కు కూడ చదువు చెప్పలేనటువంటి ఎలాట్ మెంట్ వీటిని గరించి పునరాలోచన చేసి న్యాయమైన నిర్ణయానికి గవర్న మెంట్ రావాలని, నేను అడిగిన ప్రశ్నలు అన్నింటికి సంపూర్ణమైన వివరాలతో సమాధానం ఇవ్వాలని కోరుతూ శెలవు తీసుకుంటున్నాను

1-00 p p, శ్రీ వై యస్. రాజశేఖర రెడ్డి (పులివెందుల) —అధ్యక్షా, శ్రీ పద్మనాభ రాజు గారు ఈ సాంఘిక సంక్షేమ డిమాండును సభముందు ప్రవేశపెట్టారు. ఈ సాంఘిక సంక్షేమానికి పోయిన సంవత్సరం 27 కోట్లు కేటాయించబడింది. అంతకుముందు సంవత్సరం 17 కోట్లు కేటాయించబడింది. ఈ సంవత్సరం 48 కోట్లు కేటాయించడం జరిగింది. ఇంతకుముందు అధ్యక్షగారు చెప్పినట్లుగా,— ఈ ప్రభుత్వం కేవలం హరిజనుల కొరకే పుట్టిందని, హరిజనోద్ధరణే తమ లక్ష్యంగా సభలలో చెబుతున్నారని, ఆచరణలో మాత్రం సున్నా అని అన్నారు. కాని ఈ సంవత్సరం బడ్జెట్ చూసినట్లయితే-గత సంవత్సరం కంటే 20 కోట్లు ఎక్కువగా కేటాయించడం జరిగింది దీనినిబట్టి హరిజనులకు, వెనుకబడిన వర్గాలకు వారి అభివృద్ధి కొరకు కృషి చేయాలని, వారి బాగోగులను దృష్టిలో పెట్టుకుని ఈ ప్రభుత్వం కష్టపడి పనిచేస్తున్నదనే విషయం ఈ బడ్జెట్ చూస్తే తెలుస్తుంది అందుచేత వారు చెప్పినది అంతా వక్రీకరణేతప్ప అందులో నిజం లేదని స్పష్టంగా కనబడుతున్నది హరిజనులు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలను ఏవిధంగా అభివృద్ధి చేయాలి, ఏవిధంగా బాగుచేయాలనేది, ఏవిధంగా డబ్బు ఖర్చు పెట్టాలనేది ఈ ప్రభుత్వం తీవ్రంగా ఆలోచిస్తూ చేస్తున్నది. హరిజనులు, తదితర ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమానికి సంబంధించి—గృహ వసతిగాని, విద్యగాని, సాంఘిక భద్రతగాని ఈ విషయాలన్నింటికి సంబంధించి ఏవిధంగా ఖర్చు పెట్టాలి ఏవిధంగా పథకాలు చేయాలనే విషయం దీర్ఘంగా ఆలోచించి వారి స్థితిగతులు మెరుగుపరచాలనే విషయమే దృష్టిలో పెట్టుకుని ఈ ప్రభుత్వం పని చేస్తున్నదని నేను మనవి చేస్తున్నాను.

ఈ గృహవసతి పథకానికి సంబంధించి-10,31,418 కుటుంబాలకు ఇళ్ళ స్థలాలు ఇవ్వబడ్డాయి. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఎక్కువగా ఇవ్వబడ్డాయి. ఇళ్ళ స్థలాలైతే ప్రభుత్వం ఇవ్వడం జరిగిందిగాని, వారు ఇళ్ళు కట్టుకోవడానికి మాత్రం ప్రభుత్వం పూర్తిగా సహాయం చేయలేకపోయింది. అది చేయడం కొరకు, ఈ సంవత్సరం అటు ఎల్.ఐ.సి ద్వారా పదికోట్ల రు. లు రుణాన్ని సేకరించడానికి ప్రయత్నిస్తున్నది. గ్రామీణ ప్రాంతంలో 40 వేల ఇళ్లు, పట్టణ ప్రాంతంలో 50 వేల ఇళ్లు, ఈ 98 వేల ఇళ్ళేగాక, ఈ ఆర్థిక

సంవత్సరంలో ఇంకొక 25 వేల ఇళ్లు ఈ వెనుకబడిన తరగతుల వర్గాలవారికి కట్టించాలని ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. రాబోయే సంవత్సరంలో ఒక లక్ష ఇళ్ళు నిర్మించడానికి ప్రయత్నిస్తున్నది. ఇళ్ళులేని వారు రఫ్‌గా ఏడెనిమిది లక్షల మంది వరకు ఉన్నారని తెలుస్తున్నది. వొచ్చే ఆర్థిక సంవత్సరంలో రెండు మూడు లక్షల ఇళ్ళయినా నిర్మించాలని ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది

ఆర్థిక లక్ష్యాన్నాతి సాధించడానికి ఎన్నో పథకాలు వేసి అందుకోరకు ఈ ప్రభుత్వం ఎంతో ప్రయత్నిస్తున్నది. ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డు కులాల ఆర్థిక సంస్థ, వెనుకబడిన తరగతుల ఆర్థిక సంస్థ, ఇటువంటి ఆర్థిక సంస్థలనుండి, బ్యాంకుల నుండి ఎక్కువగా డబ్బు తీసుకొచ్చి వెనుకబడిన తరగతుల వారి అభివృద్ధి కొరకు కృషి చేయాలని, వారికి సేవ చేయాలని ప్రభుత్వం ఎంతో దృఢ నిశ్చయంతో ఉంది వీటిలో భాగంగానే పశుసంవర్థక, మత్స్య, చేనేత విభాగాలకు సంబంధించి ఆయా తరగతులవారు ఎంతో ప్రయోజనం పొందారు ఇప్పటి వరకు 1,60,610 మంది దీనివలన ప్రయోజనం పొందారు. ఈ సంవత్సరం ఇంకా కొంతమంది ప్రయోజనం పొందుతారని ఆశిస్తున్నాను.

ముఖ్యంగా, ఎడ్యుకేషన్‌కు సంబంధించి ఈ వెనుకబడిన తరగతుల వర్గాల వారు నిజంగా చాలా మేలు పొందుతున్నారని చెప్పవలసి వుంది వీరు ఆర్థికంగా ఎంత ముందుకు వచ్చినప్పటికి, చదువు లేకపోతే ఆ ముందుకు రావడాన్ని వుప యోగించుకోలేరు కాబట్టి ప్రభుత్వం ఆ విషయాన్ని గ్రహించి ఎడ్యుకేషన్‌కు ఎంతో ప్రాముఖ్యతనిచ్చి ఎన్నో హాస్టల్స్ తెరిచింది భోజన వసతి కల్పించడం, స్కాలర్‌షిప్స్ ఇతర ఖర్చులు కూడా భరించడం, ఎన్ని విధాలుగా వీరికి సహాయ పడాలో అన్ని విధాలుగా ప్రభుత్వం ఈ ఆర్థికంగా వెనుకబడిన వర్గాలవారికి సహాయపడుతున్నది. మా పులివెందల పట్టణంలో ఈ మధ్యనే ఒక వెనుకబడిన తరగతుల వారి హాస్టల్ సౌకర్యం కొరకు డబ్బు శాంక్షను చేసింది. ఎవరయినా ఈ హాస్టల్ భవన నిర్మాణానికి స్థలం ఉచితంగా ఇవ్వమని అడిగారు. నేను ఈ విషయంలో ముందు వుండి, మాకు తెలిసిన వేరొకరి దగ్గర నుండి స్థలం ఉచితంగా ఇప్పించడం జరిగింది. ఈ హాస్టల్ పని ఈ సంవత్సరం మొదలు పెడతామంటున్నారు. అలాగే, ఎక్కడయితే చెంపొరరీ బిల్డింగ్సు ఉన్నాయో అక్కడ పర్మనెంట్ బిల్డింగ్సు ఏర్పాటు చేయాలనే ఉద్దేశం ప్రభుత్వానికి ఉంది. ఇంకా అవసరమైతే ఎక్కువ కష్టపడి, ఈ బడ్జెట్ ఎలాట్‌మెంట్ ఎక్కువచేసి ఆర్థికంగా వెనుకబడిన తరగతులవారి అభివృద్ధి కొరకు చేయాలని ప్రభుత్వానికి తెలుపు, ఆ లైన్‌లో ప్రభుత్వం తప్పకుండా పని చేస్తుందని మనవిజేస్తున్నాను.

ఇంక, ఈ హాస్టల్స్‌లో వుండే స్టూడెంట్సు ఒక్కొక్కరికి యాభై రు.లు. మాత్రం కేటాయించారు. యాభై రులు చాలవు. ఇప్పుడున్న రేట్సు ప్రకారం రెండు పూటలా ఆహారానికి ఇంకా ఎక్కువ ఖర్చు అవుతుంది కాబట్టి, ఈ మొత్తాన్ని పెంచి వారికి రెండు పూటలా సరియైన ఆహారం ఇచ్చి, చదువుకుని ముందుకు రావడానికి అవకాశం కల్పించవలసిందిగా ప్రభుత్వంవారిని నేను కోరుతున్నాను.

ఇంక, టూరిజం డిమాండు వుంది శ్రీమతి రోడా మిస్త్రీ గారు ప్రవేశ పెట్టారు. బాధాకరమైన విషయం - ఈ డిమాండు చాలా తక్కువగా ఉంది. ఈ మొత్తాన్ని పెంచి, మన రాష్ట్రంలో టూరిజమ్‌ను బాగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం వారు చర్యలు తీసుకుంటారని నేను ఆశిస్తున్నాను ఇప్పుడు ఈ కేటాయింపులో చేయగలిగినది ఏమీ వుండదు. ఈ మొత్తాన్ని పెంచడానికి అవకాశం వుందేమో పరిశీలించవలసిందిగా నేను కోరుతున్నాను అసలు మాకు ఆంధ్రప్రదేశ్‌లో టూరిజమ్ అనేది వున్నదా అనే అనుమానం వస్తూ ఉంటుంది. కడప జిల్లాలో ఈ డిపార్టుమెంటుకు సంబంధించి ఏమి కార్యక్రమాలు చేస్తున్నారో తెలియదు కడప జిల్లాలో టూరిస్టును ఎట్రాక్ట్ చెయ్యడానికి, టూరిజమ్‌ను డెవలప్ చెయ్యడానికి ఎన్నో అవకాశాలు వున్నాయి. కడప జిల్లాలో గండి క్షేత్రం వుంది దీని గురించి ఎన్నో రిప్రజెంటేషన్స్ ఇచ్చాము. గండి అంజనేయులు దేవుడి పేరుతో వున్నది. ఇక్కడ టూరిస్టు బంగళా కావాలని రిక్వెస్ట్ చేశాము త్వరలోనే అక్కడొక టూరిస్టు బంగళాను ఏర్పాటు చేయవలసినదిగా మంత్రిగారిని కోరుతున్నాను

ఇంకొంటి మైలవరం అనేచోట ఈ మధ్యనే ఒక డామ్ కట్టడం జరిగింది గండిపేట పసిద్ధి చెందినది కాబట్టి, మైలవరం నుంచి గండిపేటకు లాంచీలు ఏర్పాటు చేసి ఒక టూరిస్టు కేంద్రంగా అభివృద్ధి చేస్తే బాగుంటుంది. మోటారు లాంచీలు ఏర్పాటు చేస్తే తప్ప మైలవరం డామ్ నుంచి పోవడానికి వీలు వుండదు అందువలన, అక్కడ మోటారు లాంచీలు ఏర్పాటు చేయవలసినదిగా కోరుతున్నాను. నేను సూచించిన విషయాలలో శ్రద్ధతీసుకుని చేయవలసినదిగా మంత్రి రోడామిస్త్రీ గారిని కోరుతున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు స్పీకర్ గారికి ధన్యవాదాలు అర్పిస్తున్నాను.

1-10 p m.

శ్రీ ఎమ్. ఓంకార్ (నరసంపేట) :— అధ్యక్షా, నిన్న ఈ వేళ ఆంధ్ర ప్రదేశ్ అంతటా ఉభయ వ్యవసాయ కార్మిక సంఘాల నాయకత్వాన వ్యవసాయ కార్మికులు, ఇండ్లు లేని పేదలు, హరిజనులు, గిరిజనులు తమకు ఇండ్ల స్థలాలు కావాలని చూపించిన స్థలాల్లో తమ గుడిసెలు, ఇండ్లు కట్టుకోడానికి అవసరమైన ఆర్థిక సహాయం కావాలని పెద్ద యెత్తున ధర్నాలు, సత్యాగ్రహాలు చేస్తున్నారు. ఇప్పటికి నాకు అందిన సమాచారంబట్టి 800 కేంద్రాలలో లక్ష మందికి పైగా హరిజనులు, గిరిజనులు, వ్యవసాయ కార్మికులు, ఇతర పేదలు, ఇండ్లు లేనివారు కేవలం ఇండ్ల స్థలాలు వెంటనే ఇవ్వండి, చెప్పిబడిన ఇండ్ల స్థలాల్లో మేము ఇండ్లు కట్టుకోడానికి ఏదైనా మాకు సహాయం చేయండి అని అడుగుతున్నారు. దీనిని బట్టి అర్థం చేసుకోవచ్చును. ఈ రోజున గ్రామీణ ప్రాంతాలలో ఈ సమస్య ఎంత తీవ్రంగా ఉన్నది, ఎంత కలవరపెడుతున్నది అనేది. ఈ సమస్య పట్టణాలలో ఉంది, గ్రామాలలో కూడా ఉంది. ఇండ్ల సమస్యకు టాప్ ప్రయారిటీ ఇచ్చి చేస్తున్నట్లు ప్రకటనలు చేస్తుంటారు మంత్రులు. ఆచరణలో బడ్జెటులో చూచినట్లయితే ఎట్లా ఉంటున్నది ఇదివరలో అనేక సందర్భాలలో వ్యక్తపరచినాను నా అభిప్రాయాన్ని. ఇదివరకు ఎక్వైర్ చేసిన భూములకు డబ్బు చెల్లించవలసిన దానిలో ఐదు శాతం కూడా లేదు, ఇంత జటిలమైన

సమస్యను కొద్దిపాటి డబ్బుతో ఎట్లా పరిష్కరిస్తారో ఏ విధంగా పరిష్కారం సాధ్యమవుతుందో అర్థం కావడం లేదు ఈ సమస్య ఇంకా తీవ్ర రూపందాల్చబోతున్నదని మనవిచేస్తున్నాను. మీరు ఎక్వైర్ చేసిన భూమి కుడి డి. డిక్లరేషను పూర్తియైన తరువాత కూడా ఇప్పటికి ఇవ్వవలసిన డబ్బు పూర్తిగా ఇవ్వకపోవడంవల్ల అనేక చోట్ల భూస్వాములు తిరిగి అమ్ముకుంటున్నారు చట్టరీత్యా అది నేరమే కావచ్చును కానిఆచరణలో మరొక రకి బ్జాలో పడిపోతున్నది. అనేక గందరగోళాలలో పడి ఒక చిక్కు తీర్చబోయి మరొక చిక్కులో చిక్కుకుంటున్నారు. బురదలో పడ్డ కొంగ మాదిరిగా, ముక్కు బైటకు లాగబోతే కాలు, కాలు లాగబోతే ముక్కు బురదలో చిక్కుకుని, చివరకు మొత్తం ఇరుక్కుని శాశ్వతంగా గల్లంతయే పరిస్థితిలో సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు ఈ రోజున ఉందని నేను చెబుతున్నాను ఇది చాలా తీవ్రమైన విషయమని మనవి చేస్తున్నాను. ఇంత తీవ్రమైన ఉద్యమం రాష్ట్రంలో జరుగుతుంటే సుమారు లక్ష మంది పేద ప్రజలు, హరిజనులు, గిరిజనులు ఇందులో పాల్గొంటుంటే మన మంత్రి గారికి ఏమైనా కలవరం పుట్టిందా? కనీసం ఏమైనా ఆందోళన ఐనా కలిగిందా? ఏ వర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటును తాము తీసుకున్నారో వారి పట్ల మీ బాధ్యత ఏమిటి? వివిధ జిల్లా నుంచి రిపోర్టులు తెప్పించుకుని—కొన్ని జిల్లాలనైనా సందర్శించి మీలో సానుభూతి ఉంటే వ్యవసాయ కార్మికుల వద్దకు వెళ్ళి మీ ఇబ్బందులు నేను చూస్తాను చక్కబెడతాను అని చెప్పవచ్చును. అటువంటి బాధ్యత వారికి ఉంది. దానికి బదులు సత్యాగ్రహం చేసే వారి విషయంలో మీ అధికారులు కఠినమైన వైఖరి తీసుకుంటున్నారు. లారీ ఛార్జీలు, అరెస్టులు చేస్తున్నారు. కాగితాల మీద ఇదంతా ఉందా అంటే ఉండకపోవచ్చును. ఉదలి వేయవచ్చును. కాని నిర్బంధం సాగిస్తున్నారు. వారి సమస్యను సానుభూతితో తీసుకుని సానుభూతితో ఆలోచించలేకపోతున్నారని మనవి చేస్తున్నాను. వ్యవసాయ కార్మికులతోబాటు ఇండ్లు లేని పేదవారితోబాటు గౌరవనీయులైన శాసన సభ్యులు కూడా పాల్గొంటున్నారు. ఉభయ కమ్యూనిస్టు పార్టీలకు చెందిన శాసన సభ్యులు ధర్నాలో పాల్గొంటున్నారు. నాయకత్వం వహిస్తున్నారు. శాసన సభ్యులు వెళ్ళి స్వయంగా నాయకత్వం వహించే సత్యాగ్రహం చేయవలసిన పరిస్థితికి పోయిందంటే ఎంత తీవ్రమైన సమస్యయో ఇది అర్థం చేసుకోవలసి ఉంటుంది. ఇండ్ల స్థలాలు లేని పేదల విషయమై మీరు తీసుకునే వైఖరిలో సమూలమైన మార్పులు రావాలి. వెన్వెంటనే, ఈ సంవత్సరం అంతానికైనా, ఇండ్లులేని హరిజనులకు గిరిజనులకు ఇతర పేదలకు ఇండ్ల స్థలాలను చూపించే కైం—బౌండ్ కార్యక్రమం పెట్టుకోండి. ఏవో క్రొత్త ఫైనాన్సియల్ ఏజెన్సీలను సృష్టిస్తున్నాం అంటున్నారు. మీరేమి చేస్తారో, మీ పద్ధతి ఎటువంటిదో కాని ఇండ్లు కట్టుకోడానికి ఎంతో కొంత ఇవ్వండి. శాసన మండలిలో ఇంటికి రెండువేల రూపాయలు ఇవ్వాలని ఇల్లు కట్టుకోడానికై ఒక తీర్మానం పాసైనది. ఆ తీర్మానానికి పట్టిన గతి ఏమిటి? దానికి సంబంధించిన రిఫరెన్స్ ఐనా ఇందులో ఉందా? దాని ప్రకారంగా డబ్బు కేటాయింపులు చేసారా? అది కూడా లేదు. అటువంటప్పుడు

ఇండ్లు లేని పేదల గురించి మీరు కార్చే మొసలి కన్నీరు విలువ ఏమిటో చూడవలసి ఉంటుంది. రెండవ అంశం—వృద్ధాప్యం పెన్షన్లు. సోషల్ వెల్ఫేరు డిపార్టుమెంటువారు వృద్ధ్యాం పెన్షన్లు అని పెట్టారు. నేను వరంగల్లు జిల్లాకు సంబంధించి వృద్ధాప్యం పెన్షన్లు దొరకడంలేదని డిస్ట్రిక్టు ట్రెజరీ ఆఫీసరుకు లేఖ వ్రాశాను. ఆయన 1979 ఫిబ్రవరి 7వ తారీఖున జవాబు ఇచ్చారు లెటర్ నెం.డి.వో. జె-1/8022/78-79. అందులో తెలిపిన విషయం చాలా ఆసక్తికరంగా ఉంది. 1977-78 సంవత్సరంలో గ్రాంటు ఐన వారికి సంబంధించి వరంగల్లు జిల్లాకు లైవ్ రిజిస్టర్ ప్రకారం రు. 4,75,000లు రావలసి ఉండగా రు. 1,45,000లు మాత్రమే ముట్ట చెప్పారని తెలియచేసారు. అంటే ఏమిటి? రిలీజ్ కావలసిన దానిలో మూడు వంతులకు ఒక వంతు మాత్రమే రిలీజైనది, మిగతా రెండు వంతులు రిలీజ్ కానేలేదు. 1977-78లో గ్రాంటైన వారి గతి ఇట్లా ఉంటే 1978-79లో గ్రాంటైన వారికి ఒక్క పైసా కూడా వచ్చే అవకాశం లేదు. జిల్లా కలెక్టరు ఇచ్చిన ఆదేశం ఏమిటంటే-గత సంవత్సరంలో మంజూరైన వారికి మాత్రమే రిన్యూ చేయండి, ఎవరైనా చచ్చిపోతే చచ్చిపోయిన కేసులు ఎన్ని ఉన్నాయో అంతవరకే తీసుకోండి, అంతకంటె తీసుకోకండి, డబ్బు లేదని ఆదేశం ఇచ్చారు. ఆర్ డి.వోలకు తహసిల్దారులకు ఇచ్చిన ఆదేశాలు ఇవి. మేము కట్టలకు కట్టలు పంపుతున్నాము. ఒకటే విచారిస్తున్నాం అని తప్ప డబ్బు మాత్రం లేదు మా చేతులు బంధింపబడ్డాయని చెబుతున్నారు. హాస్టల్సులో పిల్లవాడికి పుస్తకాల విషయం ఈ రోజునే వచ్చింది. హరిజన పిల్లలకు పుస్తకాలు ఇవ్వడం లేదు బట్టల సదుపాయం లేదు. రాత్రి పూట ప్రత్యేకంగా ట్యూషను సౌకర్యం ఏర్పాటు చేయడంలేదు. దీనివల్ల విద్యాస్థాయి పడిపోతున్నది. సోషల్ వెల్ఫేరు హాస్టల్సు గురించి ఈ సంవత్సరం బడ్జెటు చూచినప్పుడు గత సంవత్సరం బాధాకరమైన విషయాలు గుర్తుకు వస్తున్నాయి. ఎంతమంది క్రొత్త వారికి హాస్టలు సదుపాయాలు కలిగించగలరు? గత సంవత్సరం సుమారు లక్ష మంది హరిజనులకు అర్హత కలిగిన ఇతర పేదవారికి సీట్లు దొరకలేదు. ఈ సంవత్సరం? పెద్ద ఎత్తున హాస్టల్సు సంఖ్య పెంచబోతున్నారా? నా నియోజక వర్గానికి చెందిన నాచనపల్లి గ్రామంలో హాస్టలు కోసం పెడితే ఎడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఐనది. కాని ఇంతవరకు డబ్బు రిలీజ్ కాలేదు. ఐ.సి. హాస్టలు కావాలని అన్నాం స్థలాలు ఇచ్చారు. అన్నీ జరిగాయి. ఈ రోజు వరకు శాంక్షన్ కాలేదు. ఇదే పరిస్థితి రాష్ట్రమంతటా. హైస్కూలు ఉన్న ప్రతి గ్రామానికి హాస్టలు సదుపాయం, కలిగిస్తే తప్ప పేదలు చదువుకోలేరు. హైస్కూలు ఉన్న ప్రతి చోట కూడా పెట్టండి. ఆర్థిక శాఖా మంత్రిగారికి ఇది దూరంగా తోచవచ్చు. పేదవారికి చదువుకోవాలంటే ఇది తప్పనిసరి అని చెబుతున్నాను. సోషల్ వెల్ఫేరు డిపార్టుమెంటు అస్పృశ్యత అనే దానిని ముఖ్యమైన సమస్యగా చేపట్టవలసి ఉంటుంది. అస్పృశ్యత పోలేదు. ఇంకా వెన్నాడుతోంది. వివిధ స్థాయిలలో వెన్నాడుతోంది మంత్రులనుంచి క్రింది వరకు కాంగ్రెసు నాయకులైనా మరొకరైనా భూస్వామ్య వర్గాలు బలంగా ఉన్న చోట చట్టాలు ఎన్ని ఉన్నప్పటికి అవి అమలులోనికి రావడం లేదు. ఫ్యూడల్ వ్యవస్థకు వ్యతిరేకంగా

చేసే ఉద్యమంలో భాగంగా అస్పృశ్యతకు వ్యతిరేకంగా ఉద్యమం తీసుకోవలసి ఉంటుంది గదులలోను కాగితాల మీద పరిష్కారం కాదు ఈరన్న గారికి పరాభవం తెలుగు జాతికి తలవంపు, డిపార్టుమెంటుకు అంతకంటె తీవ్రమైన మచ్చ అని మనవి చేస్తున్నాను.

ప్లైీబల్ వెల్ఫేర్ కి సంబంధించి ఇంటిగ్రేటెడ్ ప్లైీబల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ అని ఒకటి పెట్టారు అది కేంద్ర ప్రభుత్వ ప్రాజక్టు వరంగల్లుకు సంబంధించిన ఐ డి ఏ.కు 60 లక్షల బడ్జెటు వుంటే 8 డుతల చేసినది 20 లక్షలు ఇంకా 40 లక్షలు రిలీజ్ కావాలి. ఇది కేంద్ర ప్రభుత్వ బాధ్యత. లేక రాష్ట్ర ప్రభుత్వ బాధ్యతా అనేది వేరు సంగతి. ఇచ్చినవి 20 లక్షల ఉద్యోగుల జీతాలకే సరిపోతుంది తప్ప అభివృద్ధి కార్యక్రమాల మీద ఒక్క పైసా కూడ ఖర్చు పెట్టలేకుండా పోతున్నారు. గిరిజన సంక్షేమశాఖకు కావలసిన నిధులను వెంటనే మంజూరు చేయాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను. 1-20 p.m.

శ్రీమతి యన్. యం. విజయలక్ష్మి :— అధ్యక్షా, సాంఘిక సంక్షేమానికి సంబంధించి కొన్ని విప్లవాత్మకమైన మార్పులతో రిజర్వేషన్స్ పెట్టినందుకు ప్రభుత్వమును అభినందిస్తున్నాను. But the implementation should be more rigorous and there need not be any discrimination while implementing అని చెప్పి మనవిచేస్తున్నాను. చాలమంది సభ్యులు సాంఘిక సంక్షేమ విషయాలను గురించి మాట్లాడారు అవకుభ్ర పని చేసేవారి గురించి ప్రస్తావించదలిచాను షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తరగతులవారికి ఎన్నో సౌకర్యాలను కల్పిస్తున్నాం. అవకుభ్ర పని చేసేవారికి సరియైన న్యాయం చేయడం లేదు. వారి పిల్లలు మెట్రిక్యులేషన్ వరకు చదువుకొనడానికి ఇచ్చామని ఈ బడ్జెటులో చెప్పారు అది ఒక్కటే చాలదు. ఈ పనిని పూర్తిగా నిషేధించాలని నేను చెప్పడం లేదు మనము 20 శతాబ్దములో వున్నాం. సాటి మానవునిగా గుర్తించి వారు వారి వృత్తిని గౌరవప్రదముగా చేసుకునేట్లు ఏదైనా చేస్తే బాగుంటుంది. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల కోస్టల్ ఏరియాస్‌లో మేదరులు వున్నారు. అటవీ సంపదను ఉపయోగించుకుంటూ జీవనాన్ని గడుపుతారు వారు. వారిని యస్.టి లలోకి చేర్చాలని కేంద్ర ప్రభుత్వము ప్రతిపాదన తీసుకవచ్చారు. దానిని మన హౌస్ కూడ రికమెండ్ చేసి వారిని యస్.టి.లలో చేర్చి. వారికి సౌకర్యాలను కల్పించాలని కోరుతున్నాను.

హౌస్ సైట్స్ బడ్జెటులో 11 కోట్లు ఇచ్చారు. దీనిని అమలుచేసే టప్పుడు అధికారులలో అవినీతి విపరీతముగా పెరిగిపోతున్నదని చెప్పడానికి విచారిస్తున్నాను హౌస్ సైట్ లేనివారికి సైట్ దక్కకుండాచేసి అంతకు ముందు ఒక కుటుంబములో వున్న వారిలోనే మరొకరికి ఇచ్చే పద్ధతిలో నడుస్తున్న అత్యాచారాన్ని మంత్రిగారు కలెక్టర్లకు ఆదేశాలిచ్చి సరిచేయాలని మనవి చేస్తున్నాను. ఆర్టిజాన్స్‌కి బ్యాక్‌వర్డు ప్లైనాన్స్ కార్పొరేషన్ ద్వారా కొంతవరకు

సహాయం చేస్తున్నారు. కాని వృత్తి పనులను చేసుకునే వారిని నెగ్లెక్ట్ చేస్తున్నామనుకుంటున్నాను. దీనికి ఒక నిర్దిష్టమైన స్కీములు పెట్టి గ్రామీణ వృత్తులు భూస్థాపితం కాకుండా చేస్తే బాగుంటుంది.

విమెన్ వెల్ఫేర్ · If the womanhood is neglected half of the population is neglected అని చెప్పి మనమంతా అనుకోవాలి ప్రతి సంవత్సరం మేము చెబుతున్నాం ఈసారి కూడ అదేవిధంగా తక్కువ బడ్జెటు ఇవ్వడం జరిగింది ఇంటర్నేషనల్ చైల్డు ఇయర్ జరుపుకుంటున్నాం. The year of the Child is consequently the most important year అని మనము అనుకోవాలి. The basic needs of the child are - love, security, food, protection from all diseases and education వాటిని ప్రతిపాదికగా తీసుకుని చైల్డు వెల్ఫేర్ మంత్రిగారు చక్కటి స్కీములు అమలు చేస్తే చైల్డు ఇయర్ ఆర్ధంచుకుంటుందని అభిప్రాయపడుతున్నాను ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రామ్ క్రింద అయినా గ్రామసీమలలో స్త్రీలకోసము లేట్రిన్స్ ఏర్పాటు చేయాలి స్కూలు భవనాలు ఏర్పాటు చేయడం వంటి కొన్ని కార్యక్రమాలను విమెన్ వెల్ఫేర్ డిపార్టమెంటుకు కేటాయిస్తే బాగుంటుంది అని అభిప్రాయ పడుతున్నాను. మహిళా సోదరీమణులు స్త్రీలకు కూడ రిజర్వేషన్ కావాలని అడిగారు నన్ను కూడ కోరమని చెప్పారు మాకు ఇవ్వవలసిన ఫెసిలిటీస్ మాకు ఇస్తే మేము తప్పకుండా అన్ని రంగాలలో పురుషులతోపాటు సమానముగా రిజర్వేషన్స్ పెట్టకుండా కూడ నిలబడడానికి అవకాశం వుంటుంది కాబట్టి ఆ ఫెసిలిటీస్ ఎక్కువగా కల్పించాలని మనవిచేస్తున్నాను. విద్యార్థినులకు రెసిడెన్షియల్ స్కూల్స్ హాస్టల్స్ పెట్టడానికి ఎక్కువ నిధులను కేటాయించాలి. ప్రతి జిల్లా కేంద్రములో వర్కింగ్ విమెన్‌కి హాస్టల్ పెడితే ఎక్కువ సెక్యూరిటీ వారికి వుంటుంది కొన్ని స్కూల్స్, కాలేజీలలో డెయిటింగ్ రూమ్స్ వుండవు ఆడపిల్లలు రాగింగ్‌కి తట్టుకోలేక స్కూల్స్‌కి వెళ్ళడం మానివేస్తున్నారు. స్కూల్స్‌కి రికగ్నిషన్ యిచ్చేటప్పుడే వెయిటింగ్ రూమ్ కంపల్సరీగా వుండాలని చెప్పడము చాల అవసరం గరల్స్ స్టూడెంట్స్‌కి సెక్రటేరియల్ కోర్సులు, బ్రాడ్‌కాస్టింగ్ అనౌన్సర్స్‌గాను ఎంకరేజ్ చేయాలని మనవిచేస్తున్నాను ఒక సెమినార్ జరిగింది చైల్డు వెల్ఫేర్ మీద జరిగిన సెమినార్‌లో మేము పార్టిసిపేట్ చేయాలంటే మాకు ఇన్విటేషన్ రాలేదు. ఆ సెమినార్ ప్రొసీడింగ్స్ మాకు తెలియదు. ఆ ప్రొసీడింగ్స్ ఏమిటో దానిమీద విమెన్ వెల్ఫేర్ మంత్రిగారు ఏ విధమైన నిర్ణయాలను తీసుకున్నారో వారి సమాధానములో చెబితే సంతోషిస్తామని చెబుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి సీతారామయ్య (నుజాత్‌నగర్) :—అధ్యక్షా, సోషల్ వెల్ఫేర్ శాఖ మంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండ్లను బలపరుస్తూ కొన్ని సూచనలు మనవి చేయదలచుకున్నాను లాండ్ అక్విజిషన్ విషయంలో చాల చురుకుగా పని జరుగుతున్నపుడు ఒక లోపము కొట్టవచ్చినట్లు కన్పిస్తున్నది 2, 3 సంవత్సరాల క్రితము లాండ్ అక్వైర్ చేసి హరిజనులకు ఇతర వెనుకబడినవారికి పంచి

పెట్టినప్పటికి ఇళ్లు కట్టకము ఉండగలేదు. ఆర్థిక కారణాలవల్ల అయితేనేమి, ఇతర కారణాలవల్ల అయితే నేమి వారు వారి గూడెము నుంచి కదలకుండా అక్కడే వుంటున్నారు. కొన్ని చోట్ల ఇచ్చిన భూమిని సాగుకుమ్మడిగా సాగుకు కాలుకు యిచ్చి ఆ కౌలుమీద వచ్చే ఫలసాయాన్ని అంతా సమిష్టిగా అనుభవిస్తున్నారు ఇళ్ళు కట్టుకోనడానికి భూమిని యిస్తే వ్యవసాయం కోసము ఉపయోగిస్తున్నారు. అందుచేత ప్రభుత్వం ఇతోధికంగా ఫండ్స్ ఇచ్చి వారు తప్పకుండా ఆ సైట్స్‌లో ఇళ్ళు కట్టేట్లు చూడవలసినదని కోరుతున్నాను. మనము యిట్లా సైట్స్ యిస్తూ పోతూవుంటే వారు ఇళ్లు కట్టుకుండా పోతూవుంటే మన ఎక్స్ చెకర్ మీద భారము పడి కష్టానికి, నష్టానికి దారి తీస్తుంది లా గ్రాడ్యుయేట్స్ ఫైనాన్షియల్ అసిస్టెన్స్ ఇది చాలా హర్షదాయకమైనది. ఈ పాస్ అయిన గ్రాడ్యుయేట్స్‌కి మొదట 2 సంవత్సరాల వరకు ఏమీ ఆదాయం వుండదు. వారు కోర్టు ప్రాక్టీసర్స్ నేర్చుకోనడానికే ఆ కాలము అంతా పోతుంది. పుస్తకాలకు, వాగు బార్‌లో మెంబరుగా ఎన్‌రోల్ కావడానికి ప్రభుత్వం సహాయం ఇస్తున్నది ప్రభుత్వాన్ని నేను కోరేది షెడ్యూల్డు కాస్టునుండి వచ్చే గ్రాడ్యుయేట్స్‌కు సెలగు వంద రూపాయలు మాత్రమే కాకుండా వీరికి ఒక సంవత్సరంపాటు యిస్తే ఆయా వృత్తులలోని కాంపిటీషనుకు తట్టుకొని నిలబడటానికి ఆత్మ విశ్వాసము కలిగివుంటారని మనవి చేస్తున్నాను గిరిజనులకు సంబంధించి చట్టంలో ఎన్ని రక్షణలు వున్నప్పటికి వాస్తవముగా వారికి ఆ రక్షణలు దొరకటం లేదు. ల్యాండు రెగ్యులేషను అమలు జరిగినప్పటికి వారి భూములు స్వాధీనము చేయ వలసినదని కోర్టు తీర్పు యిచ్చినప్పటికి భూస్వాములు డబ్బు తీసికొన్నావుకదా. భూమి ఇచ్చావు కదా కాబట్టి నీవు సగం నేను సగం అనుభవిస్తాము అని అంటున్నారు. లిక్కరుకు సంబంధించి గిరిజన కోఆపరేటివ్స్ పేరుకు మాత్రమే వుంటున్నాయి కాని వాటిలో నాన్ ట్రైబల్స్ పెత్తనం వహిస్తున్నారు మేమే మెయిన్‌టయిన్ చేసుకొంటామని గిరిజనులు చెప్పుతుంటే అడుగడుగునా అవాంతరాలు కల్పిస్తున్నారు. అటువంటి నాన్ ట్రైబల్స్‌పై ప్రభుత్వం చర్య తీసికొని ఆ లిక్కరు సొసైటీలను ట్రైబల్స్ నడుపుకొనేట్లుగా గట్టి చర్యలు తీసికోవాలని కోరుతూ సెలవు తీసికొంటున్నాను.

*శ్రీ వి. మచ్చీంద్రరావు :—అధ్యక్షా, సోషల్ వెల్ ఫేర్ డిపార్టుమెంటుకు సంబంధించి గత సంవత్సరంకన్నా ఈ సంవత్సరం తక్కువ ఎలాట్ చేశారని మనవి చేస్తున్నాను. షెడ్యూల్డు కాస్టు విద్యార్థులకు పుస్తకాలు కొని యిస్తామని చెప్పారు కాని యింతవరకు కొన్ని హైస్కూల్స్‌లో ప్రాథమిక పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు యివ్వలేదు. ఒకప్రక్క హరిజనులను ఉద్ధరిస్తామని చెపుతున్న ప్రభుత్వం కనీసం ఆ విద్యార్థులకు పుస్తకాలు సప్లయి చేయకపోతే వారు ఎలా చదువుకుంటారు? ఆ విద్యార్థులకు స్కాలర్‌షిప్స్, ట్యూషన్ ఫీజు ఇంతవరకు ఇవ్వలేదు హరిజనుల విద్యార్థుల సంఖ్య గత సంవత్సరం ఎంత, ఈ సంవత్సరం ఎంతకు పెరిగిందో, ఎంతమంది బెనిఫిట్ పొందారో, ఆ వివరాలు తెలుపలేదు. హరిజనులకు హౌస్ సైట్స్‌కు యిచ్చిన పట్టాలు కాగితాల మీదనే ఉన్నాయికాని వాస్తవంగా వారికి ఆ స్థలాలు యివ్వలేదు. ఈ జంటనగరాలలో మురికివాడలలో

వారికి స్థలాలు కేటాయించారు కాని అక్కడ వారికి కావలసిన సౌకర్యాలు కల్పించటం లేదు మంచినీటి సౌకర్యాలు కాని లైట్లు కాని, రోడ్లు కాని, మరుగు దొడ్లు కాని లేవు హౌసింగు కార్పొరేషను వారు పట్టణాభివృద్ధి సంస్థవారు వీరికి రావలసిన రిజర్వేషను ప్రకారం కూడ వీరికి కేటాయించడం లేదు. హరిజనులలో ఎడ్యుకేటెడ్ అనెంప్లాయీస్‌కు డిప్లొమా హోల్డర్స్‌కు షెడ్యూల్డ్‌కాస్ట్ ఫైనాన్స్ కార్పొరేషన్ డబ్బు కేటాయించిన అది వర్కింగు కాపిటల్‌కుకూడ సరిపోదు. కార్పొరేషన్ మార్జిన్ మనీ ఇచ్చింది కాని దానిపైకూడ వడ్డీ వసూలు చేస్తున్నారు. మార్జినల్ మనీ యిచ్చిన పిమ్మటకూడ బ్యాంకులు సెక్యూరిటీ లేదని, గ్యారంటీ లేదని ఎన్నో బాధలు పెడుతున్నారు. షెడ్యూల్డ్‌కాస్టులోని వారికి మార్జినల్ మనీ వడ్డీ లేకుండా ఇచ్చి ఎస్ సి ఫైనాన్స్ కార్పొరేషనే బ్యాంకు గ్యారంటీ యిచ్చేటట్లు చేయాలని కోరుతున్నాను. హరిజన క్రైస్తవులకు స్కాలర్‌షిప్స్ యిస్తామంటారు 1,800 అప్లికేషన్లు వుంటే డబ్బు పాపిబను లేదని అంటున్నారు. అందువల్ల ఆ అప్లికేషన్లు పరిశీలించటం లేదు. ఈ పద్ధతిలో డబ్బు కేటాయించడంలేదు ఒకటినుండి మూడు తరగతుల హరిజన విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ యిస్తామని చెప్పారు. హైదరాబాదు ప్రభుత్వంవున్న రోజుల్లో ఒకటినుండి ఐదవ తరగతివారికి 50 రూపాయలు స్కాలర్‌షిప్ యిచ్చే వారు 1956 నుండి ఆది తీసివేశారు తరతరాలను డి అంటరానివారుగా సమాజములో చూడబడుచున్నవారికి విద్యనభోధించడానికి సౌకర్యములు అవలంబించక పోతే వారు అభివృద్ధిలోనికి రాలేరు హాస్టల్స్‌లో యిచ్చిన డబ్బుకూడా వారికి సరిపోదు ప్రస్తుతం మార్కెట్టులో బియ్యం కూరగాయల ధరలు చూస్తే వారికి యిచ్చే డబ్బు చాలడంలేదు. సివిల్ రైట్స్ కమీషన్ వేశారు హరిజనుడ్ని చైర్మన్‌గా వేశారు. కాని ఆ కమిటీకి సరయిన అధికారాలు లేవు. రెస్పాన్సిబిలిటీ లేదు. హరిజనులకు ఈనాటికీ దేవాలయాలలో ప్రవేశం లభించడంలేదు ఒక గౌరవ సభ్యునికే మంత్రాలయంలో ఏమి జరిగిందో బస్సులో ఏమి జరిగిందో మనకు తెలుసు కమిటీ చైర్మన్ ఒక రిపోర్టు అందజేసినప్పుడు ఆయన చేసిన రెకమండేషన్స్ అమలు చేసేట్టు ప్రభుత్వం వుండాలి. హరిజనులపట్ల ఎవరు అత్యాచారం చేసినా అగౌరవంగా ప్రవర్తించినా, అన్యాయం చేసినా వారిపై కఠినశిక్ష తీసుకోవాలని కోరుతూ సెలవు తీసికొంటున్నాను

1-40 p.m. శ్రీ కె వి సుబ్బారెడ్డి (నెల్లూరు):—అధ్యక్షా, సాంఘిక సంక్షేమ గిరిజన శాఖామాత్యులు ప్రవేశపెట్టిన డిమాండు అత్యంత ప్రధానమైనటువంటిది. సమాజములో యీరోజు ఏ బడుగు వర్గాలకు అయితే బలహీనవర్గాలకు అయితే మనం ఖర్చు పెడుతున్నామో దానికి ముఖ్యమయిన డిమాండు యిది. ఈ డిమాండులో గత సంవత్సరంకన్నా ఎక్కువ మొత్తం కేటాయించినప్పటికికూడ చాలా తక్కువగా వుంది. మనమీద ఆశలు పెట్టుకొన్న అనేక వర్గాలవారు మన ప్రభుత్వంవైపు చూస్తున్నారు. ముఖ్యంగా వారి ఇండ్ల సమస్య వుంది. ఇండ్లు కట్టించే కార్యక్రమం చేపట్టినప్పటికి అనుకున్నంతమందికి సహాయం జరగదు. అందుకని ఇండ్ల కార్యక్రమంక్రింద స్థలాలు యిచ్చే కార్యక్రమంలో యింకా ఉదారంగా పని చేసి పల్లె

ప్రాంతాలలో ఇండ్లు కట్టుకునే అవకాశం కల్పించడానికి ముందుకు పోవాలి. ఒక హైముబౌండు ప్రోగ్రాం పెట్టుకోవాలి. పట్టణ ప్రాంతాలలో హరిజన గిరిజన వర్గాలవారికి ఇండ్ల విషయంలో—వెల్లూరుముకూడా చేర్చారు—ఒక్కొక్కరికి ఇంటికి అయిదు వేలు యివ్వడం సంతోషమే ఈ విషయంలో అనుమానాలు వస్తున్నాయి. ఈ విధంగా చేయడంవల్ల కొన్ని వేల మందికి మాత్రమే సౌకర్యం కలుగుతుంది పట్టణ ప్రాంతాలలో స్థలాభావంచేత బాధపడటం జరుగుతుంది లంచుకని మద్రాసులోవలె మల్టిస్టోరీడ్ బిల్డింగ్సు కట్టి హరిజన గిరిజనులకు ఆర్థికంగా వెనుకబడినవారికి ఒకేచోట నివేశన ఏర్పాటుచేస్తే తక్కువ స్థలములో ఎక్కువ మందికి సౌకర్యం కల్పించడానికి వీలుంటుంది ఆదే డబ్బుతో అన్ని సదుపాయాలు కల్పించవచ్చు. రోడ్సు, లైట్సు, పారిశుధ్యం అని ఏర్పాట్లు జరుగుతాయి. కేవలం 1500 ఇండ్లకు 5000 చొప్పున యిస్తే ఎక్కువ కలసిరాదు చేసేప్పుడే సమగ్రంగా ఆలోచన చేసి ముందుకు పోవాలి అని సాంఘిక సంక్షేమ మంత్రిగారిని కోరుతున్నాను.

పల్లెప్రాంతాలలో బలహీనవర్గాల వారు ఆర్థికంగా సమాజంలో ముందుకు పోవాలని స్వశక్తితో ముందుకు పోవాలని అందుకు కావలసిన కార్యక్రమాలు చేపట్టాలని ఎస్.సి. ఎస్.టి, బి.సి. కార్పొరేషన్సును ఏర్పాటు చేశాము కొన్ని నిధులు కేటాయించాము. వీటి ఉపయోగం ప్రజలకు చాలా క్లిష్టంగా వుంది. పల్లె ప్రాంతాలలో బి.డి.ఓ. లు సహాయపడి అప్పులు యిప్పిస్తున్నాగు. పట్టణాలలో ఆ బాధ్యత తీసుకున్నవారు ఎవరూ లేరు. మార్జిన్‌మనీ మాత్రం శాంక్షన్ చేస్తున్నారు 20. 25 పర్సంటు యిస్తున్నారు. మిగతా 80 పర్సంటు బ్యాంకుల నుండి రావడంలేదు బ్యాంకులవారివద్దకు వెళ్లితే అప్లికేషను చూచే దిక్కు లేదు. తిరుగ డబ్బు యిచ్చే హామీ ప్రభుత్వంనుండి లభించడం లేదు ఒక ఆశ చూపించి వెనుకకు పోయినట్లు అవుతుంది. ఈ కార్యక్రమం అంతా సాంఘిక సంక్షేమ మంత్రిగారితోనే కాదు ఇచ్చిన డబ్బు వసూలు కావలసిందే. అందుకని ప్రభుత్వం వారు ఒక నిర్ణయానికి వచ్చి యీ డబ్బును కలక్ట్ చేసే వీజన్నీని ఏర్పాటు చేయాలి. దానికి ఏ రెవెన్యూవారో బాధ్యత తీసుకోవాలి. ఇది చాలా ముఖ్యమైనటువంటిది. కొన్ని వేల అప్లికేషన్సు వస్తున్నాయి. ఈ కార్యక్రమాన్ని ముమ్మరంగా పాగించాలంటే ప్రభుత్వంకూడ బాధ్యత తీసుకోవాలి. డబ్బు యిచ్చినంతమాత్రాన కాదు, సద్వినియోగం కావాలి. గతంలో యిచ్చిన డబ్బు దుర్వినియోగం అయిపోయింది.

ఇక వృద్ధులకు అంధులకు ఎక్కువ సౌకర్యాలు కల్పించాలి. అంధులకు పాఠశాలలు వున్నవి. వారికి అనాథ శరణాలయాలు, పాఠశాలలు పెట్టి సేవ చేయకపోతే వారు సమాజములో యిబ్బందులపాలు అవుతారు. ఈ భిక్షువులకు సంబంధించి చట్టాలు చేస్తున్నాము. కాని అమలులో జరగడం లేదు వారి బెడద ఎక్కువగా వుంటున్నది క్రమ పద్ధతిలో వారికి వృత్తిశిక్షణ యిప్పించి సమాజములో వారిని మనుష్యులుగా తయారు చేయడానికి మంచి కార్యక్రమము చేపట్టాలి.

ఇక వృద్ధాప్యం పెన్షను గురించి ఓంకారు గారు చెప్పారు. మనం ఎన్నో వాగ్దానాలు చేస్తున్నా ఆచరణలో విఫలులమవుతున్నాం. గతములో పెట్టుకొన్న

అప్లికేషన్లు కొన్ని పేపర్ పెండింగ్‌లో వున్నవి. కనీసం ఆ యిచ్చే 25 రూపాయలు అయినా సకాలములో యిస్తే మనం యిచ్చిన మాట నెరవేర్చుకున్నవారం అవుతాము ప్రభుత్వం ప్రాజక్టులు కట్టేప్పుడు కొన్ని కోట్లు దుర్వినియోగం అవుతున్నది. పది, పదిహేను కోట్లు వెచ్చించి యీ సమాజములో ఆ బడుగు వర్గాల వారిని ఆదుకునే ఏర్పాటు చేయాలి

ఇక స్త్రీ శిశు సంక్షేమం చాలా ప్రధానమైనది. దేశములో 50 పర్సంటు పైగా స్త్రీలు వున్నారు గ్రామాలలో పట్టణాలలో స్త్రీలు మరుగుదొడ్లు లేక ఎన్నో అవస్థల పాలు అవుతున్నారు సమాజములో రోజు రోజుకు జనం క్రిక్కిరిసి పోతున్నారు. ఇదివరలో వున్న సదుపాయాలు ఇప్పుడు లేవు. మున్సిపాలిటీలను అడిగితే స్థలాలు లేవు అంటారు ఎక్కడైనా స్థలం వుంటే డబ్బు వుండదు డబ్బు వుంటే స్థలం వుండదు ఈ కార్యక్రమాలు చేపట్టి ప్రాక్టికల్‌గా చేస్తేతప్ప ఉష్కవాగ్దానాలతో ప్రజలను నమ్మించడానికి వీలు లేదు మరుగుదొడ్ల విషయం ఎక్కువ శ్రద్ధ తీసుకోవాలి ముఖ్యంగా బలహీనవర్గాలవారు వున్న చోట అమలు జరుపాలి. ఇక శిశు సంక్షేమం ఈ సంవత్సరము అంతర్జాతీయ పిల్లల సంవత్సరముగా పరిగణిస్తున్నాం కనీసం పాలకు నోచుకోని పిల్లలు అనేక యిబ్బందులతో కుమిలిపోతున్నారు వారి సంరక్షణకొరకు యింకా ఎక్కువ నిధులు కేటాయించాలి ఆర్థికంగా వారి తల్లిదండ్రులకు చేదోడువాదోడుగా సహాయం చేయాలి ముఖ్యంగా ఫ్యామిలీ ప్లానింగు చాలా అవసరం మళ్లీ యీ ప్రోగ్రాంలో వెసులుబాటు కల్పిస్తున్నాం. ఈ కార్యక్రమాన్ని ముమ్మరంగా జరిపించి అనాథ బాలబాలికల కొరకు తగిన ఆర్థిక వనరులు సమకూరిస్తే తప్ప సమాజము ముందుకు పోదు

ఇక టూరిజం. మన రాష్ట్రములో యాత్రా స్థలాలకు అనువైనవి అనేక సముద్ర ప్రాంతాలున్నవి. మదరాసులో ఎక్కువ విలాస కేంద్రాలు తయారు చేశారు. ఆ విషయములో మనము వెనుకబడి వున్నాం నాగార్జునసాగరు వుంది, నెల్లూరులో పైరవికొన, ముత్తుకూరు, మైపాడు వున్నాయి వాటిని యాత్రా కేంద్రాలుగా అభివృద్ధి పరిచి వినియోగించుకోడానికి టూరిజం శాఖ ప్రత్యేం శ్రద్ధ చూపించి నిధులు కేటాయించాలని కోరుతున్నాను. నెల్లూరు జిల్లాలో ఉదయగిరి తాలూకాలో దుత్తమూరు గ్రామములో హరిజనుల ఇళ్ళు పడగొట్టారు వారికి ఆర్థిక సహాయం చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

1-50 p.m.

శ్రీ సిపెచ్. విరల్ రెడ్డి (నరసాపూర్) .— అధ్యక్షా, సోషల్ వెల్ఫేరు, ట్రయిబల్ వెల్ఫేరు, ఉమెన్ అండ్ చైల్డు వెల్ఫేరు, టూరిజం డిమాండులకు ప్రవేశ పెట్టారు. ఇందులో చాలా తక్కువ డబ్బు పెట్టారు. ఈ డబ్బుతో ఇంత జనం ఉన్న వర్గాన్ని అభివృద్ధి చేస్తారనే విశ్వాసం నాకు లేదు. ఇది పోత పాలు విధానం. ఈ పోతపాలు విధానం ఉన్నంతవరకు ఈ సంఘం అభివృద్ధి కాదని మనవిచేస్తున్నాను ఈనాడు ఏ ప్రధానమైన సమస్యలు ఉన్నాయో ఆ సమస్యలను తీసుకొని పని చేయగలిగితే అభివృద్ధి జరుగుతుంది కాని మనం అది చేయడం లేదు ఈనాడు భూసంస్కరణలు కావాలి. అట్లాగే పరపతి సంస్కరణలు కూడా ప్రధానమైనది. పరిశ్రమలు విరివిగా తెరవాలి. దానితోబాటు

అప్లికేషన్స్ కొన్ని పెండింగ్‌లో వున్నవి. కనీసం ఆ యిచ్చే 25 రూపాయలు అయినా సబ్సిడీతో యిస్తే మనం యిచ్చినమాట నెరవేర్చుకున్నవారం అవుతాము ప్రభుత్వం ప్రొడక్టులు కట్టేప్పుడు కొన్ని కోట్లు దుర్వినియోగం అవుతున్నది. నది, పది కోట్లు వెచ్చించి యీ సమాజములో ఆ బడుగు వర్గాల వారిని ఆదుకునే ఏర్పాటు చేయాలి.

ఇక స్త్రీ శిశు సంక్షేమం చాలా ప్రధానమైనది. దేశములో 50 పర్సంటు పైగా స్త్రీలు వున్నారు గ్రామాలలో పట్టణాలలో స్త్రీలు మరుగుదొడ్లు లేక ఎన్నో అవస్థలు పడుతున్నారు. సమాజములో రోజు రోజుకు జనం క్రిక్కిరిసి పోతున్నారు. గతంలో వున్న సదుపాయాలు ఇప్పుడు లేవు. మున్సిపాలిటీలను అడిగితే స్థలాభావం లేదు అంటారు ఎక్కడైనా స్థలం వుంటే డబ్బు వుండదు డబ్బు వుంటే స్థలం వుండదు ఈ కార్యక్రమాలు చేపట్టి ప్రాక్టికల్‌గా చేస్తేతప్ప కుటుంబ నియంత్రణా కార్యక్రమాలతో ప్రజలను సమ్మించడానికి వీలు లేదు మరుగుదొడ్ల విషయం ఎక్కువ శ్రద్ధ తీసుకోవాలి ముఖ్యంగా బలహీనవర్గాలవారు వున్న చోట అమలు జరుపాలి. ఇక శిశు సంక్షేమం. ఈ సంవత్సరము అంతర్జాతీయ పిల్లల సంవత్సరంగా పరిగణిస్తున్నాము కనీసం పాలకు నోచుకోని పిల్లలు అనేక యిబ్బందులతో కుమిలిపోతున్నారు వారి సంరక్షణకొరకు యింకా ఎక్కువ నిధులు కేటాయించాలి. ఆర్థికంగా వారి తల్లిదండ్రులకు చేదోడువాదోడుగా సహాయం చేయాలి ముఖ్యంగా ఫ్యామిలీ ప్లానింగు చాలా అవసరం మళ్లీ యీ ప్రోగ్రాంలో వెనుకంజవేస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని ముమ్మరంగా జరిపించి అనాథ బాలబాలికల కొరకు తగిన ఆర్థిక వనరులు సమకూరిస్తే తప్ప సమాజము ముందుకు పోదు

ఇక టూరిజం. మన రాష్ట్రములో యాత్రా స్థలాలకు అనువైనవి అనేక సముద్ర ప్రాంతాలున్నవి. మదరాసులో ఎక్కువ విలాస కేంద్రాలు తయారు చేశారు. ఆ విషయంలో మనకు వెనుకబడి వున్నాం నాగార్జునసాగరు వుంది, నెల్లూరులో పైరవికొన, ముత్తూకూరు, మైపాడు వున్నాయి వాటిని యాత్రా కేంద్రాలుగా అభివృద్ధి పరిచి వినియోగించుకోడానికి టూరిజం శాఖ ప్రత్యేక శ్రద్ధ చూపించి నిధులు కేటాయించాలని కోరుతున్నాను. నెల్లూరు జిల్లాలో ఉదయగిరి తాలూకాలో దుత్తమూరు గ్రామములో హరిజనుల ఇళ్ళు పడగొట్టారు వారికి ఆర్థిక సహాయం చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

2-00 p.m.

శ్రీ సిహెచ్. విరల్ రెడ్డి (నరసాపూర్) :— అధ్యక్షా, సోషల్ వెల్ఫేరు, ట్రయిబల్ వెల్ఫేరు, ఉమెన్ అండ్ చైల్డు వెల్ఫేరు, టూరిజం డిమాండులకు ప్రవేశ పెట్టారు. ఇందులో చాలా తక్కువ డబ్బు పెట్టారు. ఈ డబ్బుతో ఇంత జనం ఉన్న వర్గాన్ని అభివృద్ధి చేస్తారనే విశ్వాసం నాకు లేదు. ఇది పోత పాలు విధానం. ఈ పోతపాలు విధానం ఉన్నంతవరకు ఈ సంఘం అభివృద్ధి కాదని మనవిచేస్తున్నాను. ఈనాడు ఏ ప్రధానమైన సమస్యలు ఉన్నాయో ఆ సమస్యలను తీసుకొని పని చేయగలిగితే అభివృద్ధి జరుగుతుంది కాని మనం అది చేయడం లేదు. ఈనాడు భూసంస్కరణలు కావాలి. అట్లాగే పరపతి సంస్కరణలు కూడా ప్రధానమైనది. పరిశ్రమలు విరివిగా రావాలి. దానితోపాటు

ఈ వర్గానికి స్వావలంబనం ఏర్పడాలి. కాని పోతపాలు విధానంతో ఈ సమస్యలు పరిష్కారం కావు. సామ్రాజ్యవాదులు ఏ విధానం ప్రవేశ పెట్టారో ఆ విధానమే 30 సంవత్సరాలనుంచి దేశాన్ని పరిపాలిస్తున్న కాంగ్రెస్ కూడా అవలంబిస్తున్నది. సాంఘికంగా మార్పులు తీసుకొని రావాలంటే ఈ సంస్కరణలు ఎంతో అవసరమని మనవి చేస్తున్నాను. ఈ ప్రభుత్వం అది చేయగలుగుతుందా అంటే చేయలేదు. అది ఈ ప్రభుత్వానికి చేతకాని పని ఈ ప్రభుత్వానికి ఈ సంస్కరణలను తీసుకొని రావడమనేది చేతకాని పని. ఈనాడు 20 అంశాల ఆర్థిక కార్యక్రమం ఉంది. దానిని ఈ ప్రభుత్వం అమలు చేస్తున్నదా ? మీరు చిత్తశుద్ధితో, హృదయపూర్వకంగా, మనస్ఫూర్తిగా ఆ 20 అంశాల ఆర్థిక కార్యక్రమాన్ని అమలు చేయండి. దానిని మేము బలపరుస్తాము. కాని ఇది మీకు సాధ్యం అయ్యే పని కాదని మాకు తెలుసు. ప్రభుత్వంలో ఈ భూస్వామ్య శక్తులు ఉన్నంతవరకు ఈ వర్గాన్ని అణచి పారవేస్తారు దేశంలో కాని మన రాష్ట్రంలో కాని ఈనాడు ఏమి జరుగుతున్నది. హరిజనులపైన, గిరిజనులపైన హత్యాకాండలు జరుగుతున్నాయి ఈనాడు గ్రామాలలో భూస్వాముల దౌర్జన్యాలు మితిమీరిపోతున్నాయి వీటిని అరికట్టవలసిన అవసరం ఉంది. కాని అది ఈ ప్రభుత్వానికి చేతకానిపని ఈ పని ఈ ప్రభుత్వం చేయదని విశ్వసిస్తున్నాను. షెడ్యూల్డు కాస్టువారికి, బ్యాక్‌వర్డు క్లాసెస్ వారికి ఎన్నో ఎకరాల ఇళ్ళ స్థలాలు ఇచ్చామని బడ్జెటు స్పీచ్‌లో చెప్పారు. 12,445 గుంటలు ఇచ్చారు. దీనితో 2,32,299 మంది లాభ పడ్డారని చెప్పారు. ఈనాడు ఇన్ని ఎకరాలు ఇచ్చారు ఆ భూములు వారి చేతులలో ఉన్నాయా ? ఇళ్ళ స్థలాలు ఉన్నాయా? ఈనాటివరకు అపరిష్కృతంగా ఉన్న కేసులు చాలా ఉన్నాయి. భూస్వామ్య శక్తులు ముందుకు పోనీయకుండా అడ్డంకులు పెట్టి ఈ సమస్యలు పరిష్కారం కాకుండా చేస్తున్నాయి. 2,32,299 మందికి మీరు పట్టా ఇచ్చినట్లు చెప్పుకొంటున్నారు. ఇది పెద్ద విషయం కాదు. వారి జనాభా సుమారు 74,90,000 మంది ఉన్నారు. ఇది హరిజన, గిరిజనుల సంఖ్య మాత్రమే. బలహీన వర్గాల సంఖ్య కూడా కలిపితే 8 కోట్లు ఉంటారు. ఈ ఇళ్ళ సమస్యను మీరు పరిష్కారం చేస్తారని అంటే నాకు నమ్మకంలేదని మనవి చేస్తున్నాను. హాస్టల్స్ విషయం చూస్తే చాలా అధ్వాన్నమైన పరిస్థితులలో ఉన్నాయి ఆ విద్యార్థులు చాలా నికృష్ట జీవితాలు గడుపుతున్నారు. వారు ఉండడానికి స్థలం లేక తినడానికి పుష్టికరమైన ఆహారం దొరకక ఆ విద్యార్థులు నానా బాధలు పడుతున్నారు. ప్రభుత్వం 1822 హాస్టల్స్ను తీసుకున్నది. ఇప్పుడు 1683 భవనాలు కట్టారు, 298 భవనాలు కనస్ట్రక్షనులో ఉన్నాయి. ఇంకా 834 భవనాలకు డబ్బు కావాలి. ఈ విధంగా మీరు డబ్బు ఇస్తే 5 సంవత్సరాలలో కాదు, ఇంకా 10 సంవత్సరాలలో కూడా మీరు పూర్తి చేయలేరు. ఇది ప్రభుత్వం గమనించాలని మనవిచేస్తున్నాను. నాగార్జునసాగర్‌లో గిరిజన హాస్టలు ఉంది, హరిజన హాస్టలు ఉంది. ఇతర హాస్టల్స్ ఉన్నాయి. అందులోని విద్యార్థులకు కూర్చోవడానికి కాని, పండుకొనడానికి కాని స్థలం లేదు, నికృష్ట జీవితం గడుపుతున్నారు, ఈనాడు మీరు కొన్ని చట్టాలు

తెచ్చారు. వాటిని మీరు సక్రమంగా అమలు చేస్తున్నారా ? ఈనాడు కట్టుబానిస చట్టాన్ని తెచ్చారు మేము సంతోషిస్తున్నాము కాని మీరు దానిని అమలు జరుపుతున్నారా ? ఏదో రాజకీయ కక్షతో చేస్తే ఎక్కడైనా చేయవచ్చు కాని మనస్ఫూర్తిగా ఈ కట్టుబానిస చట్టాన్ని అమలు చేస్తున్నారా అంటే అమలు చేయడంలేదు అట్లాగే రుణ విమోచన చట్టాన్ని అమలు చేస్తున్నారా అంటే లేదు ఎంతోమంది హరిజనులు, గిరిజనులు, బలహీన వర్గాలు రుణ విముక్తి కావాలని తహశీల్దారుకు పిటీషనులు పెట్టుకుంటే సంవత్సరాల తరబడి కేసులు పరిష్కారం కాకుండా ఉన్నాయి. వారు తిరిగి యాష్టకు వచ్చి కేసులు విత్ డ్రా చేసుకొని ఇళ్ళలో కూర్చున్న ఉదాహరణలు ఎన్నో ఉన్నాయి. ఆ సమస్యను మీరు ఏమైనా పరిష్కారం చేస్తున్నారా అంటే చేయడంలేదు మీరు ప్రొహిబిషన్ ఆఫ్ ఎలియనేషన్ యాక్టును చేసారు. ప్రభుత్వం ఇచ్చిన భూములను, హరిజనుల భూములను ఎంతోమంది వడ్డి వ్యాపారస్థులు తమ చేతులలో పెట్టుకొని ఉన్నారు, ఆక్రమించుకొని ఉన్నారు. హరిజనులు పోయి మా భూములు మాకు ఇమ్మని పిటిషనులు పెట్టుకున్నారు. ఎన్నో కేసులు ఈనాటికి తహశీల్దార్లవద్ద ఉన్నాయి ఈనాటికి పరిష్కారం అయిన కేసు ఒక్కటి కూడా లేదు ఇది చాలా ముఖ్యమైంది. ఈనాడు మనం అస్పృశ్యతా నివారణ చేయాలని అంటున్నాము మీరు ఏమి చేయకపోయినా కనీసం ఇది అయినా చేయండి. మీరు దేశాన్ని 30 సంవత్సరాలనుంచి పాలిస్తున్నారు. అస్పృశ్యతా నివారణకు చట్టం ఉంది కాని మీరు దానిని అమలు చేస్తున్నారా అంటే లేదు. ఈ హరిజనులను, గిరిజనులను, బలహీన వర్గాలను ఆర్థికంగా బాగుచేస్తే, దానికి విప్లవాత్మకమైన మార్పులు తీసుకొని వస్తే ఈ అస్పృశ్యత అనేది పోతుందని మనవిచేస్తున్నాను కాని మీరు చేయడంలేదు. ఈ అస్పృశ్యత నివారణ కాదు. ఇది ప్రధానంగా

2-00 p.m.

మీరు తెలుసుకోవలసిన విషయం. నేను చిన్న ఉదాహరణ ఇస్తాను గతములో మనకు సంజీవయ్యగారు ముఖ్యమంత్రిగా ఉన్నారు వారు ఆర్థికంగానేగాని, రాజకీయంగానే గాని బాగుండేకనుక స్వరంగా స్వావలంబన శక్తి ఉంది కనుక వారిని అంగరిని గౌరవించారు అస్పృశ్యత లేకుండా. అందుకే దేశంలో ఈ వర్గానికి అస్పృశ్యత నివారణ కావాలి అంటే ఈ చర్యలు తీసుకోకుండా మొదలే మీరు అస్పృశ్యత నివారణ చట్టము తెచ్చి పెట్టి మేము అస్పృశ్యత నివారణ చేస్తాము అంటే మేము నమ్మే పరిస్థితిలో లేము మీ నుంచి అది కాదు. మీ నుంచి పాధ్యమయ్యేది కాదు. మీరు ప్రధానమైన మార్పులు తీసుకు రాకుండా ఈ నామమాత్రమైన బడ్జెట్టు ఆప్రూవల్ చేయమంటున్నారు. నాకు తెలుసు. డబ్బులు కూడా చాల కొద్దిగా ఉన్నాయి. మీరు ఏమీ చేయలేరు అని మాకు తెలుసు. చేసినప్పటికైనా ఈ అనివార్య పరిస్థితిలో ఈ కోత విధానాన్ని మేము అంగీకరించాలని ఉన్నది కాబట్టి నేను ఎక్కువ ఉపన్యాసం ఇవ్వకుండా ఇంతటితో ముగిస్తున్నాను.

Mr Chairman :—The House now stands adjourned to meet again at 5-00 p.m. today.

(The House then adjourned till 5 00 p m)
(The House reassembled at 5.00 p m.)

(Mr. Speaker in the Chair)

శ్రీ సిహెచ్. వరకురాంనాయుడు (పార్వతీపురం) :—అధ్యక్షా మన సాంఘిక సంక్షేమ బడ్జెటు ఇతర రాష్ట్రాలు అన్నిటికంటే ఎక్కువగా ఉన్నందుకు సంతోషించవలసిన విషయం, ఇతర రాష్ట్రాలలో ఎక్కడా కూడా ఈ వెనుక బడిన, బలహీనవర్గాల సంక్షేమ కార్యక్రమాల నిమిత్తం ఇంత బడ్జెటు లేదు అనేది నిర్వివాదాంశం ఎక్కడా లేనట్లుగా ఇక్కడ బేక్‌వర్డ్ క్లాసెస్ ఫయినాన్స్ కార్పొరేషన్, ఉమెన్స్‌ఫయినాన్స్ కార్పొరేషన్ట్రయిబ్స్ ఫయినాన్స్ కార్పొరేషను ఈ సంస్థలు నెలకొల్పి, ఇతర రాష్ట్రాలకు ఉదాహరణగా, ఇతర రాష్ట్రాలు వీని అనుసరించేట్లుగా మన వ్యవహారం జరుగుతుండడం సంతోషించతగ్గ విషయం దానికన్నా ముఖ్యమైన విషయం ఈనాడు బడ్జెటు ఉపన్యాసంలోనేమి, గవర్నర్ ఉపన్యాసంలోనేమి ఒక ప్రత్యేకమైన అంశం ఉంది. వెనుకబడిన, బలహీన వర్గాల యొక్క బాగోగులు చూసే నిమిత్తం It is with the ethos of the popular movement ప్రజాఉద్యమ స్థాయిలో, ప్రజాఉద్యమ విస్తరణలో ఈ కార్యక్రమం వెరవేర్చుతాము. దానిని జరపడం మాధర్మం, మావిధి అని ఇన్ని ఏళ్ళుగా ఈ కార్యక్రమం జరపుతున్నప్పటికి 20 పాయింటు ప్రోగ్రాం ప్రకారం చేస్తున్నప్పటికి కూడా with the ethos the popular movement. అనే ఒక కొలబద్ద పెట్టి అందరూ ప్రభుత్వ శక్తిని పూర్తిగా వినియోగించి, ప్రజలయొక్క సహకారాన్ని పొంది ఈ పేదరిక నిర్మూలన కార్యక్రమం మనం చేయాలని, మనం పూనుకోవాలని ఒక సిద్ధాంతం నెలకొల్పడం అనేది నిజంగా హర్షించతగ్గ విషయమే. ఇళ్ళ స్థలాలు కొన్ని లక్షలు ఇవ్వడం జరిగింది. ఆ ఇళ్ళ స్థలాలపై ఇళ్ళు కట్టడమే కాకదానికి అవసరమైన సివిల్ ఎమినిటీస్ అన్నీ కూడా ఒక ప్రోగ్రాం ప్రకారం జరుపుతామనే అండర్ స్టాండింగు ఈనాడు ప్రభుత్వం ఇచ్చింది. ఇంతకాలం కూడా ఇళ్ళ స్థలాలు అంటే వారికి అప్పు ఇస్తే, ఆ అప్పు వాడు తీర్చకపోతే కంట్రాక్టరు ఇళ్లు కట్టేది కడుతుంటే పడిపోయేవి పడిపోతుంటే ఆ విషయాలన్నీ జ్ఞాపకం ఉన్నాయి. అటువంటిది కాకుండా ఆ స్థలాలుబాగుచేసి, స్థలంలో బావిత్రవ్వించి, ఇళ్లుకట్టించిఅవసరమైన రోడ్లు, స్కూల్సు వగైరా యావత్తు నెలకొల్పుతాము అన్న సిద్ధాంతాన్ని ప్రభుత్వం అంగీకరించినందుకు నేను అభినందిస్తున్నాను. ఇళ్ళు ఒక లక్ష కడుతాము అన్నారు. ఆ లక్ష ఇళ్ళల్లో 50 వేలు పట్టణాలలో, 50 వేలు పల్లెలలో అని ఉంది ఇది హర్షించతగ్గ విషయం కాదు. ఇంత వెనుకపడ్డ జనం, బలహీన జనం గ్రామాలలో ఉంటే, వాళ్ళకు ఇళ్లు కావలసివుంటే ఈ లక్ష ఇళ్లూ కూడా పల్లెలలోనే కట్టాలి. అవి కూడా ప్రత్యేకంగా బలహీనవర్గాలకే ఇవ్వాలి. ఎప్పుడూ కూడా ఈ పట్టణాలలో వారికి నోరు ఉంది. శక్తి ఉంది.ధనం ఉంది అన్నీ ఉన్నాయి. అన్నీ వారికే ఎప్పుడూ పెడుతూ ఉండే పరిస్థితి ఒకసారి మరచి పోయి, దానిని లక్ష్యం చేయకుండా వారి వత్తిడి లెక్కచేయకుండా,

బీదజనోద్ధరణకే ప్రభుత్వ ధనం యావత్తూకూడా,మన శక్తిసామర్థ్యాలు యావత్తూ కూడా వినియోగించడం అనే సిద్ధాంతం అంగీకరించవలసి ఉంది. ఆ సిద్ధాంతం జరగనినాడు యుగాలనుండి, ఆనాడు ఆర్యులు, డస్యులు సరస్వతీనది వద్దున పోరాటకాలం నుండి ఈ హరిజన సమస్య ఉద్భవించింది. ఆనాడు ఆదిమజనం ఓడిపోయిన పిమ్మట, వారిని గ్రామాలపైకి తరిమి, వారికి ఎరువులు వేసి, వారిని పశువులక్రింద చూసిన దినాలనాటినుండి ఈనాటివరకు కూడా ఈ సమస్య అలాగే మిగిలిపోయింది. దీనిని పరిష్కరించాలంటే, సాధ్యం చేయాలంటే ఇప్పుడు ఇచ్చే ఈ 40, 50 కోట్లు కాదు, 500 కోట్ల రూపాయలు కావాలి బడ్జెటు యావత్తు కూడా దీనికొరకు వినియోగించినా సంతోషించేవారమే. ఇది ధర్మం. ఇంతకాలం సానుభూతికొరకు వారిని బాగుచేస్తామని అనేకనిరం కొరకు చేసేది కాదు. సామాన్య ధర్మమైన యోచనతో చేసేది కాబట్టి అది మన విధి. వారి హక్కు. ఆ హక్కును గుర్తించాలి, గౌరవించాలి; అనే పద్ధతిలో వ్యవహారం కావాలని మనవిచేస్తున్నాను. బేక్‌వర్డు క్లాసెస్ కార్పొరేషన్‌కు ఇచ్చింది తక్కువ. వారు మొత్తం 40 శాతం జనం ఉంటే ఇచ్చేది 15 కోట్లా? 80 కోట్లు హరిజనుల డెవలప్‌మెంట్‌కు ఇచ్చారు. ఇది కూడా చాలదు, వాళ్ళ పేదరికంబట్టి చూస్తే. 40 శాతం జనాభా ఉన్నవాళ్ళకి ఇచ్చేది ఈ 15 కోట్లేనా? ఇందులో కూడా ఆర్థికంగా, విద్యా విషయంగా, సాంఘికంగా వెనుకబడ్డ జనం ఉన్నారు. దానికి ప్రపోర్షనేట్‌గా ఇచ్చే పరిస్థితి ఉండాలి. కాని బేక్‌వర్డు క్లాసెస్ వారుగట్టిగా కేకవేయలేరు, గట్టిగా అడగలేరు అని తెప్పి అలుసుగా చూడకూడదు.

5-10 p.m. ఏదో ఇల్లు ఇచ్చాము, ఏదో మడి ఇచ్చాము, ఏదో పశువులు ఇచ్చాము, అనేది కాదండి. వారి స్టాండర్డు ఆఫ్ లివింగ్ అన్నది మన బాధ్యత అని చెపుతున్నాను. ఆ స్టాండర్డు ఆఫ్ లివింగు విషయములో వారిని మనము ఇతర సమాజములో, ఇతర సంఘాలతో, ఇతర వర్గాలతో సమానముగా పోటీగా బ్రతికగలిగేటటువంటి పరిస్థితిని మనము కలిగించాలి. ఎంతో కాలము మంచి ఉన్న ఈ గేప్‌ను బ్రిడ్జి చేయాలి. అది మన ధర్మముగా నిర్వర్తించాలి. అప్పుడు మన కర్తవ్యాన్ని నెరవేర్చినవారం అవుతాము. అందుకని ఒక స్పెషల్ బాడు ప్రోగ్రాము కావాలి ఇంత కాలములో – ఈ 15 లేక 20 సంవత్సరాలలో చేస్తామనండి స్వతంత్రము వచ్చి 30 సంవత్సరములు దాటింది. కాని వీరి ఆర్థిక, సాంఘిక ఉద్ధరణ జరిగించా అంటే, లెక్క తీసుకుంటే జరగవలసిన దానిలో 1 శాతం కూడా జరిగినట్లు లెక్కించలేమని మనవి చేస్తున్నాను. ఇంక ఇళ్ళు ఇస్తున్నాము, గేదెలు ఇస్తున్నాము, పశువులు ఇస్తున్నాము అన్నారు. ఇస్తున్నాము అంటే అన్నీ లోన్స్‌గానే ఇస్తున్నాము. ఈ లోన్స్ విషయం వచ్చేసరికి బ్యాంకుల దగ్గరికి వెడితే వారు ఇవ్వరు. బ్యాంకులవారు మేము ఇచ్చినవి తిరిగి కట్టడం లేదు మళ్ళీ ఇవ్వలేము అంటున్నారు. వారి కేమో యుగాల నుండి తినడానికి తిండి లేదు, పడుకునేందుకు మంచము లేదు, కాపుకోడానికి నూనె లేదు, స్నానానికి నీళ్ళు కూడా లేని మనిషికి రెండు వేల రూపాయలు లోన్ ఇచ్చి ఆ

ఆ లోన్ తీర్చమంటే ఎలాగ తీరుతుంది. వాడు తన బ్రతుకు బ్రతుకుతూ కొంత మిగుల్చుకొని వాయిదాలు ఎలాగ కట్టగలడు ? అసలు ప్రభుత్వం లోన్స్ పద్ధతిని మానివేయాలి. అవసరమయితే బడ్జెటును పెంచి హరిజనులకు, గిరిజనులకు వెనుకబడిన తరగతులవారికి, వీకర్ సెక్షన్సుకు. స్పెషల్ సెస్ అయినా వేసి లోన్స్‌గా కాకుండా గ్రాంట్సుగా ఇవ్వండి లోన్స్ ఇస్తూ ఉంటే వారి దగ్గర నుంచి వసూలు చేయడం కోసం పైము పడుతుంది. ఆ బ్యాంకులవారు గోల, లోన్స్ వీరు తీర్చలేదు. అందుకని వారికి ఇస్తేది గ్రాంట్సుగా ఇవ్వండి గేదె ఇస్తే వాడు చస్తాడు. వీరు ఇచ్చిన గేదెను వాడు పుచ్చుకుంటాడు రూ 1500 దాని మీద లోన్ ఉంటుంది. ఉద్యోగస్తుల యొక్క ధర్మం వల్ల వారి ప్రభావం వల్ల వీడికి రూ 800 గేదే ముట్టడం కష్టం లోనేమో రూ 1500 ఉంటుంది. ఆ గేదె వచ్చిన తరువాత దాని మీద వచ్చేది వడ్డీ కట్టడానికే చాలదు. అది ఆరు మాసాల కంటే పాలు ఎక్కువ ఇవ్వదు మూడు మాసాలు ఇస్తే, మూడు మాసాలు ఇవ్వదు దాని పెయ్య పెరిగితే దానిని మూడు మాసాలకే అమ్ముకుంటున్నాడు వట్టి పోయిన తరువాత దానిని మేపడం కూడా భారముగా ఉంటుంది ఇది వాడికి ఒక ప్రాబ్లమ్‌గా తయారయింది. మనమేదో గేదెను ఇచ్చాము ఉద్ధరణ జరిగింది అనుకోవడం పొరపాటు.

ఇంక మళ్లు 1, 2 ఎకరాలు, ఇంకా అర ఎకరం, ఎకరంన్నర కూడా ఇస్తూ ఉంటే జరిగేది ఏమిటి? వారు అసలు పండించుకొనే స్థితిలో ఉన్నారా? ఆర్థికంగా బాగుంటే కాని వ్యవసాయం చేయడం కష్టం అని అందరూ అంటున్నారు అటువంటప్పుడు వాడికి ఒక గేదె తోటి భూమిని బాగుచేసుకోడానికి ఆరు ఏళ్ళు పడుతుంది, వ్యవసాయానికి కావలసిన పశువులు కూడా ఇస్తున్నాము. నిజమే వీటి వల్ల వాడి యొక్క బ్రతుకు ఏమయినా బాగుపడుతుందా?

గిరిజనులు కొండల మీద ఉంటూ ఉంటారు. వారు పోడు వ్యవసాయం అని చెప్పి ఆ కొండలను పాడు చేస్తూ ఉంటారు. అక్కడ అడవులు లేకుండా చేసే వాతావరణం ఏర్పడుతోంది. ఆ కొండల మీదకు రహదార్లు ఉండవు. మన ప్రభుత్వం వారిని ఫ్యాక్టరీలలో లేబరర్స్‌గా తీసుకొని వారికి ప్రత్యేకంగా ఉద్యోగాలు ఇచ్చి వారిని కొండల మీద నుంచి క్రిందికి తీసుకువచ్చేవరకు వారి అభివృద్ధి జరగదు. ఇది చాలా ప్రధానమైన విషయమని, వారి అభివృద్ధి జరగాలని మనవి చేస్తున్నాను.

ఇంటర్ కేస్టు మారేజెస్ విషయములో వారికి వెయ్యి రూపాయలు చొప్పున ఇస్తున్నాము అంటున్నారు. నేను చూశాను-ఈ ఇంటర్ కేస్ట్ మేరేజెస్ అని 60 ఏళ్ల పురుషుడిని, 50 ఏళ్ళ స్త్రీని తీసుకువచ్చి పెళ్లిళ్లు జరుపుతున్నారు. వారు వెయ్యిరూపాయలు తీసుకుంటున్నారు. వారికి పెళ్ళి నాటికే నలుగురు పిల్లలు ఉంటున్నారు. నేను ఈ విషయములో డి. ఓ లెటర్ కూడా వ్రాశాను. వీరికి ఇవ్వకూడదని వ్రాశాను. ఈ ఇంటర్ కేస్ట్ మారేజిస్ మాస్ స్కేలులో జరగాలి. ఈ కేస్ట్ అనేదే ఎబాలిష్ కావాలి. ఈ కేస్టు పోవాలి. కంప్లీట్ ఇన్ సెటీవ్స్ కావాలి. లైసెన్సు, పర్మిట్, ఉద్యోగము అన్నీ ఈ ఇంటర్ కేస్ట్

మేరేజెస్ చేసుకొనిన వారికి ప్రిఫరెన్సు ఇవ్వాలి. ముఖ్యముగా సబ్ కేస్ట్, మేజర్ కేస్టు పోవాలి, ఈ కేస్టులు ఎబాలిష్ చేస్తే దేశం ఇంటిగ్రేటెడ్ సొసైటీ అవుతుందని మనవి చేస్తూ శెలవు తీసుకుంటున్నాను

శ్రీ బి నారాయణస్వామి.—అధ్యక్షా, ఈ సోషల్ వెల్ఫేర్ డిమాండు పైన నేను మాత్రము కొన్ని వివరణలు చెబుతున్నాను. ముఖ్యముగా వెనుక బడిన వర్గాలు హరిజన, గిరిజన, బలహీన వర్గాలకు సంబంధించిన వారి యొక్క సంక్షేమము గురించి నిర్వహించబడుతున్నటువంటి ఈ శాఖకు కేటాయిస్తున్నటువంటి మొత్తములు చాలా నిరుత్సాహంగా కనిపిస్తున్నాయి ఇప్పుడు నేను ముఖ్యంగా చెప్పదలచుకొన్నటువంటిది—గ్రామాలలో ఈ ఇళ్ళ స్థలాల కేటాయింపు పరిస్థితి చాలా నిరుత్సాహమైనటువంటి పద్ధతిలో జరుగుతూ ఉంది. ఈ ఇళ్ళ స్థలాల కేటాయింపు కార్యక్రమం మొట్టమొదట చురుగ్గా సాగినప్పటికి కూడా తరువాత ఇది పూర్తిగా స్తంభించి పోయిందనే చెప్పాలి. ఒక వైపున కోర్టులకు వెళ్లి కొంతమంది ఆపేస్తే, మరొక వైపు నుండి గ్రామాధికారులు, తాలూకా అధికారులు కలిసి చేసినటువంటి నిర్ణయం చేత కొన్ని కొన్ని స్థలాలు ఆగిపోయాయి ఇప్పుడు ఉన్న పరిస్థితిలో ఈ ఇళ్ల కేటాయింపు అనేటువంటిది మాత్రము చాలా నిరుత్సాహకరమైన పద్ధతిలో ఉంది. ఉదాహరణకు నేను చెపుతున్నాను—నా నియోజకవర్గములో మూడు సంవత్సరములు అయినా గ్రామాలలో ఇళ్ళ స్థలాలు ఒక ప్రక్కన కేటాయింపు చేస్తే అవార్డు పాస్ చేసిన తరువాత కూడా ఇంతవరకు ఇవ్వలు జరపడం లేదు. దీనికి గ్రామాలలో ఎన్నో సార్లు రెవెన్యూ అధికారులను అడిగినా వారు ఇవ్వలు జరపడం లేదు. ఈ పద్ధతిలో చూసినట్లయితే బలహీనవర్గాల వారికి ఇళ్ళ స్థలాల కేటాయింపు జరుగుతుంది అనేటటువంటిది అనూహ్యమైన విషయం. కనీసం ఒక శాసనసభ్యుడు వెళ్ళి తాలూకా అధికారితో ఏమయ్యా ఏమి జరిగింది అని అడిగితే సరయిన జవాబు చెప్పలేని పరిస్థితిలో వారు ఉన్నప్పుడు, అంత నిర్లక్ష్య పరిస్థితిలో వారు ఉన్నప్పుడు—దీనికి ఎక్కువ సంబంధము ఉన్న వారు ప్రభుత్వోద్యోగులే కాబట్టి—ఈ పంపిణీ ప్రక్రమ గా జరుగుతుందని అనుకోవడం చాలాఅనూహ్యమైన విషయం. దీని గురించి ప్రత్యేకంగా అధికారుల పర్యవేక్షణ క్రింద కమిటీలను జిల్లా స్థాయిలోనో, తాలూకా స్థాయిలోనో వేయడం మరీ మరీ అవసరమని మనవి చేస్తున్నాను.

5-20 p. m. శ్రీకాకుళం జిల్లాలో ఎక్కువగా వెనుకబడిన ప్రాంతాలు ఉన్నాయి. బలహీన వర్గాల వారు ఎక్కువగా నివసిస్తున్నారు. వెనుకబడిన తరగతులకు చెందిన వారు 85, 90 శాతం మంది నివసిస్తున్నారు. ఆ గ్రామాలలో వేటివరకు రవాణా సౌకర్యాలు గాని, డిస్పెన్సరీస్ గాని, విద్యుచ్ఛక్తి గాని, ఇరిగేషన్ సదుపాయాలు-ఏ విధమైన సదుపాయాలు కూడా లేవు. వారి అభివృద్ధి క్రింద కోటానుకోట్ల రూపాయలు వెచ్చిస్తున్నామని చెపుతున్నారు. ఇక్కడ వెచ్చింపు అనేది లేదు. ఈ బడ్జెటులో శ్రీకాకుళం జిల్లా వెనుకబడిన తనాన్ని గురించి, వెనుకబడిన జాతుల అభివృద్ధి గురించి కేటాయింపు అనేటటువంటిది కనిపించడం లేదు. మా జిల్లా విషయములో ప్రత్యేకమైన దృష్టి పెట్టుకొని ప్రత్యేకంగా

కేటాయింపులు చేయలేకపోతే మరో 30 సంవత్సరాలకు కూడా అభివృద్ధి అనేది జరగదని మాత్రము మనవి చేస్తున్నాను. అట్లాంటి ప్రదేశాలకు మీద ప్రదేశాలకు వేసుకోవడమేగాని సామాన్య ప్రజలు అభివృద్ధి జరగదు అని మనవి చేస్తున్నాను. బాక్‌వర్డు క్లాస్ స్టూడెంట్స్‌కు సంబంధించి ప్రభుత్వం చేత నిర్వహించబడుతున్న రెసిడెన్షియల్ స్కూల్స్‌లో బాక్‌వర్డు క్లాస్ స్టూడెంట్స్‌కు రిజర్వేషన్ అబ్జర్వ్ చేయడం లేదు ప్రైవేటు యాజమాన్యంలో నడపబడుతున్న కాలేజెస్‌లో బాక్‌వర్డు క్లాస్ స్టూడెంట్స్‌కు రిజర్వేషన్ అబ్జర్వ్ చేయడం లేదు. డినోటిఫైడ్ ట్రైబ్స్ అనే లిస్ట్‌లో నుంచి చింతలకాపింగం అనే స్టూడెంట్స్‌కు ఈ సంవత్సరం ట్రైబల్ వెల్‌ఫేర్ డైరక్టర్ గారు గ్రాంట్స్ లేకపోతే లేవని చెప్పవచ్చుగాని లిస్ట్‌లోనుంచి తీసివేసేదానికి అర్హత లేదనే ఉద్దేశ్యంతో వారు చేస్తే ఈ విషయంలో మంత్రిగారికి ధన్యవాదాలు అర్పించాలి. ఆయన స్టే చేశారు గాని దాని తాలూకు పరిష్కారం జరగలేదు ఆ స్టూడెంట్స్‌కు స్కాలర్‌షిప్స్ అందలేదు దాని గురించి మంత్రిగారు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవలసిందిగా తమద్వారా మనవి చేస్తున్నాను. ఇతర రాష్ట్రాలలో ఎకనమికల్లీ బాక్‌వర్డు వారికి ప్రత్యేకమైన బోర్డు నిర్వహించి ఆ బోర్డు ద్వారా వారికి కావలసిన సౌకర్యాలు కలుగచేస్తూ ఉంటే మన రాష్ట్రంలో బాక్‌వర్డు క్లాస్ డైరక్టరేట్ ద్వారానే బాక్‌వర్డుక్లాస్‌కు యిచ్చిన గ్రాంట్స్ వారికి వీరికి కలిపి యిచ్చి ఈ రెండు తరగతులకు చెందిన విద్యార్థులను అభివృద్ధి చేస్తామనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం వున్నది అది మంచి పని కాదు. ఎకనమికల్లీ బాక్‌వర్డుకు ప్రత్యేకించి ఒక డైరక్టరేట్ యిచ్చి అదనంగా ఫండ్స్ యిచ్చి ప్రత్యేకమైన పదుపాయాలు కలిగించి తద్వారా వారిని వైకి తీసుకు రావడానికి ప్రయత్నం చేయడం మంచిదని మనవి చేస్తున్నాను. బాక్‌వర్డుక్లాస్ కమిటిలో నేను మెంబర్‌గా ఉన్నాను ఆ కమిటి యిచ్చిన రిపోర్టు కూడ ప్రభుత్వం అమలు పెట్టేస్థితిలో లేదు. ఆ గ్రాంట్స్‌తో ఆ హాస్టల్స్ నిర్వహించబడడం అనేది కల్ల. అదనపు గ్రాంట్స్ యిచ్చి వారికి యివ్వవలసిన సౌకర్యాలు సకాలంగా యివ్వాలి. వారికి పుస్తకాలు కూడ సకాలంలో యివ్వడం జరగలేదు. చిత్తూరు, కడప జిల్లాలలో పర్యటించినప్పుడు అన్ని హాస్టల్స్‌లో పుస్తకాలు యివ్వలేదని రిపోర్టుచేశారు.

శ్రీ ఎస్. గణపతిరావు (నగరం) :—అధ్యక్షా, ప్రభుత్వంవారిచేత ప్రవేశ పెట్టబడిన సాంఘిక వంశేమశాఖ పద్దును బలపరుస్తూ కొన్ని సూచనలు చేస్తున్నాను. ఇది చాలా ముఖ్యమైన పద్దు. ఇది ముఖ్యమైన పద్దు అని చెబుతూనే చిన్న మొత్తాలను కేటాయించడం జరుగుతూ వున్నది. చెప్పేది ఒకటి, చేసేది ఒకటి. చెప్పేదానికి చేసేదానికి పొరకమయిన సంబంధం లేనటువంటి పద్ధతులలో ఈ కార్యక్రమం జరుగుతున్నదని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ఇండ్లస్థలాలకు 11 లక్షల పట్టాలు యిచ్చామని చెపుతున్నారు. ప్రభుత్వ భూములు కొంత యివ్వవచ్చు. సేకరణ చేసిన భూమి కొంత యివ్వవచ్చు. ఈ అంకెలు ఎప్పుడూ ఓకే మోస్తరుగా ఉంటున్నాయి. ఇచ్చినటువంటి భూములను మరల అదే లెక్కలలో వేసి మరల చెపుతున్నారేమోననే సంశయంకూడ ఉన్నది. ఈ కార్యక్రమం క్రమమయిన

పద్ధతులలో క్రమమయిన లెక్కలలో జరగడం లేదని మనవి చేస్తున్నాను. ఈమధ్య మన ప్రభుత్వంవారు కలెక్టరులకు స్లోడౌన్ ఇండ్ల స్థలాల కార్యక్రమం చ్చారుఅనే స్లోగన్ ఒకటి వినిపిస్తున్నది. ఇది చాల చారుణమయిన విషయం, ప్రజలకు మనం ఎన్నో ఆశలు పెట్టాము. ప్రజలు చాలా ఆశలతో ఉన్నారు. ఈ సంవత్సరం బడ్జెట్‌లో 11 కోట్ల రూపాయలు ప్రభుత్వం ఇండ్ల స్థలాలకు మంజూరు చేయడం జరిగింది ఇది నామమాత్రమైన ఎమౌంట్ దీని వెనక ఒక రహస్యం వున్నది హైకోర్టువారు తీర్పు యిచ్చినమూలకంగా యింతకు ముందు సేకరించిన భూములకు ఒకేదఫా డబ్బు యివ్వడం మూలంగా యీ సంవత్సరం ఎలాట్ చేయబడిన మొత్తం అంతా ఆ రైతులకే వెడుతుంది తప్ప యిండ్ల స్థలాలు మంజూరు చేయడానికి ఏమాత్రం ఉండదు. ఇండ్ల స్థలాల కార్యక్రమం గురించి ప్రజలకు మనం ఏమి చెప్పామో, ఆ ఇండ్ల స్థలాల కార్యక్రమం అమలు చేసేదానినిగురించి తమరు ఆలోచన చేసి దీనికి కేటాయింపు చేయవలసిన అవసరం ఉన్నది మూడు దఫాలుగా డబ్బు యిస్తేకూడ యివ్వాళ రైతులకు 6-8 కోట్ల రూపాయల మధ్యన బకాయి ఉన్నదని చెబుతున్నారు. 11 కోట్లరూపాయలలో 6 కోట్ల రూపాయలు, 8 కోట్ల రూపాయలు వారికే యిచ్చినట్లయితే ఇండ్ల స్థలాలకు యింకేమి మిగులుతుందని ప్రశ్నించవలసిన అవసరం ఉన్నదని మనవి చేస్తున్నాను. ఈ యిండ్ల స్థలాలకు బడ్జెట్‌లో చూపించిన లెక్కలుకూడ సరైనవి కావు తూర్పు గోదావరి జిల్లాలో 40, 50 సంవత్సరాలనుంచి కాపురం వుంటున్న హరిజనులకు పట్టాలు దఖలుపరచ నటువంటి కార్యక్రమాలు ఎన్నో చూపించదలిచాను. మీ దృష్టికి తీసుకువచ్చాము ప్రభుత్వదృష్టికి తీసుకువచ్చాము జిల్లాలలో ఉన్న కలెక్టరుల దృష్టికి తీసుకువచ్చాము. కలెక్టర్లుగాని ఐ.ఎ.ఎస్. ఆఫీసర్స్‌గాని మా నూట వినే పరిస్థితిలో లేరని మనవి చేస్తున్నాను. చాల తక్కువ సైమ్ యిచ్చారు. సోషల్ వెల్ ఫేర్‌కు ఇచ్చిన ప్రాముఖ్యతనుబట్టికూడ సైం కేటాయించడంలేదు.

హాస్టల్స్ విషయంలో హాస్టల్స్‌లో ఉండే మరుగుదొడ్లు ఎంత అధ్వాన్న పరిస్థితిలో ఉన్నాయో మీ దృష్టికి తీసుకువస్తాను అనేక సందర్భాలలో ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చాము. అనేక రకాలయిన రిప్రజంటేషన్స్ చేశాము. ఇది ఎవరూ చూసిన పరిస్థితి లేదు. వారికి అతీగతీ లేనటువంటి పరిస్థితులు కనిపిస్తున్నాయని మనవి చేస్తున్నాను. ఆ హాస్టల్స్‌లోకి వెళ్ళండి ఆ డైనింగ్ హాలులోకి వెళ్ళండి. అక్కడ మరుగుదొడ్లలోకి వెళ్ళండి. వారికి కొళాయిసీళ్ళు ఎన్ని నట్లయి చేశారో చూడండి. ఆ పరిస్థితులు చూస్తే అవి హాస్టల్స్ కావు. యమకింకరులు తయారు చేసి వసతి గృహాలతో పోల్చవలసిన అవసరం వుంటుందని మనవిచేస్తున్నాను. ఎంతో హృదయావేదనతో మిముందు పెడుతున్న విషయం. ఇవి మీ దృష్టికి తీసుకువచ్చి నప్పటికీ చూడడం లేదని మనవి చేస్తున్నాను హాస్టల్‌లో చదువుతున్న విద్యార్థులకు, మెట్రిక్యులేషన్ క్రింద చదువుతున్నవారికి 50 రూపాయలు, మెట్రిక్యులేషన్ పైన చదువుతున్నవారికి 80 రూపాయలు వెలసరి యిస్తున్నారు. ఈ డబ్బు సరిపోదు. రేట్స్ పెరుగుతున్నాయి. పదునగా పెరుగుతూ వస్తున్నాయి వాటికి తగినటువంటి పద్ధతిలో ఈ స్కాలర్‌షిప్స్ ఇవ్వడంలేదు. దీనిని రెట్టింపు చేసే కార్యక్రమాన్ని తీసుకోకపోయినట్లయితే క్రమపద్ధతి కాదని ప్రభుత్వంవారికి

మనవి చేస్తున్నాను. రిజర్వేషన్స్‌లో హరిజనులకు, బాక్‌వర్డ్ క్లాస్‌కు సంబంధించిన పైర్‌బ్స్‌కు సంబంధించిన ఉద్యోగాలు క్రమమయిన పద్ధతిలో జరగడంలేదు. ఇవన్నీ ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. ఇవన్నీ సాకల్యంగా ఆలోచించి సరయిన కార్యక్రమం తీసుకోవాలి ఇది సక్రమమైన పద్ధతిలో జరుగుతున్నదీ లేనిదీ ఒక కమిటీ వేసి ఆ కమిటీ ద్వారా చెకప్‌చేసి వెంటనే అసెంబ్లీలో రిపోర్ట్ పెట్టి ఆ రూపేణా ముందుకు తీసుకురావడానికి కృషి చేయాలని మనవిచేస్తున్నాను

(శ్రీ) డి. మునిస్వామి (కోడూరు).—మిస్టర్ స్పీకర్, సర్, నేను పదునైన 5-30 p.m.
లెక్కలు చెప్పడానికేమీ నిశ్చయించుకోలేదుగాని, జనరల్‌గా కొన్ని సూచనలు మాత్రం చేస్తాను. హరిజనులకు విపరీతంగా సేవ చేస్తున్నాం. వారికి వైకుంఠం చూపిస్తూనా మనే స్టేటుమెంట్సు ప్రభుత్వం నుంచి విపరీతంగా వస్తున్నవి. ఇలాంటి స్టేట్ మెంట్స్ చేయడంవల్ల సంఘంలోని ఇతర వర్గాలు యీ వర్గాలపట్ల ఎంత ద్వేషం చూపిస్తున్నారో ఏ పల్లెటూళ్లో, ఏ హరిజన వాడలవైపు వెళ్ళినా మీరు తెలుసుకోదలుచుకుంటే అటువైపు వెళ్ళి వింటే తెలుస్తుంది. మీరు ఏమి చెయ్యదలుచుకుంటే చెప్పకుండా చెయ్యండి చెప్పినంత చెయ్యండి. కేవలం, చెప్పి చేయకుంటే వారికి ఆశలు పెట్టి నిరాశపరిస్తే, వారు గవర్నమెంటును ద్వేషించేట్లు చేస్తే మీకు దానివల్ల వచ్చే సంపత్తి తాలేమీ లేవని నేను మొట్టమొటమనవి చేస్తున్నాను

దీనిని సోషల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటు అంటున్నారు, దయచేసి దీనిని హరిజన వెల్‌ఫేర్ డిపార్టుమెంటు అనండి. మిత్రులు అనేకమంది అనేక విషయాలు చెప్పారు. ఈ హాస్టల్స్ చాలా హీన స్థితిలో వున్నాయని చెప్పారు. లెట్రిన్స్ మాదిరిగా ఉన్నాయని వారు చెబుతున్నారు. ఇది చాలా శోచనీయమైన విషయం మీరు హాస్టల్స్ గురించి చాలా రాసేశారు. యిందులో, లక్షలు కేటాయించామన్నారు. కొత్త బిల్డింగ్స్ కట్టిస్తున్నామన్నారు. కాని, ఆచరణలో మీరు చేసేది మాత్రం చాలా నిదానంగా ఉంది. చేసేది చాలావు ఏమీ కనబడడం లేదు. చేసి చూపించమని నేను ప్రత్యేకంగా కోరుతున్నాను.

పోతే '78 సాధారణ ఎన్నికలలో పాలకవర్గం నుంచి వచ్చిన మిత్రులకు నేనొక విజ్ఞప్తి చేస్తున్నాను. నూటికి 85 వంతులు హరిజనులు ఓట్లు వేస్తేనే మీరు వచ్చారు. ఒకసారి జ్ఞాపకం చేసుకోండి, వారిని, వారు మీకు ఓటు ఇచ్చారు వారు మీకు యీ అధికారం ఇచ్చారు. వారు మిమ్మల్ని ఇక్కడ కూర్చోబెట్టారు. అది గమనించకుండా, యీ దినం అధికారం వచ్చిందని ఏవేవో స్టేట్ మెంట్స్ యిస్తూ, కొన్ని లక్షలు హరిజనులకు కేటాయిస్తున్నామని అన్నంత మాత్రంచేత యిది జరగదని నేను స్పష్టంగా చెబుతున్నాను. వారు చాలా ఓపిక పట్టారు. ఇంకా ఎంతో కాలం ఓపిక పట్టడానికి వీల్లేదు. మీరు ఇదే విధంగా సాగిస్తే మాత్రం ఒకరోజున వారు లేచి మీపై ఉద్యమించటానికి వీలున్నదని మీకు నేను గుర్తు చేస్తున్నాను.

ఇంక, దీనిలో బాండెడ్ లేబర్ గురించి ఒక పేరాగ్రాఫ్ వ్రాశారు. శంకరన్‌గారని ఒక సెక్రెటరీగారుండేవారు, ఈ రాష్ట్రంలో బాండెడ్ లేబర్

గురించి ఆయన తీసుకున్న శీఘ్రమైన చర్యలేవి ఇప్పటి గౌరవ సభ్యులకు తెలియదు. చాలా కాలం యీ రాష్ట్రంలో ఆయన పని చేశారు. జాయింట్ కలెక్టరుగా పని చేశారు. కలెక్టరుగా పనిచేశారు. సెక్రెటేరియట్‌లో సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటులో సెక్రెటరీగా పని చేశారు "You want to implement your Indira Gandhi's 20 point programme" అని you have kicked him from here అతడుగాని ఇప్పుడు సెక్రెటరీగావుంటే యీ రాష్ట్రంలో బాండెడ్ లేబర్‌ను కంప్లీట్‌గా తుడిచిపెట్టేవాడు. అతను ఇచ్చిన స్కీమ్స్ ఎన్నో వున్నాయి. అతను చేసిన కృషి ఎంతో ఉంది. అతను సెంట్రల్ గవర్నమెంటుతో పోరాడి యింకా ఎక్కువ ధనాన్ని తీసుకొచ్చి యీ రాష్ట్రంలో బాండెడ్ లేబర్ లేకుండా చేయడానికి అతను చేసిన కృషి మీరు ఎవరూ వూహించలేరు. మెదక్ జిల్లాలో అతను చాలా కృషి చేశాడు. శీఘ్రంగా పర్యటన చేశాడు. ప్రతి హరిజన కుటుంబాన్ని కలుసుకునేవాడు. అతను ఎంతో చేశాడు. బాండెడ్ లేబర్‌కు సంబంధించి మీరు కేటాయించిన మొత్తం 33 లక్షల 38 వేలు. ఇది పూర్తిగా సోషల్ వెల్ఫేర్ పోర్టిఫోలియో కిందలేదు. లేబర్‌కు కూడా దీనితో సంబంధం వెట్టారు. ఏది ఏమైనప్పటికి బాండెడ్ లేబర్‌ను త్వరగా తుడిచిపెట్టడానికి ప్రయత్నించాలి ఇందిరాజి 20 పాయింట్ ఎకనమికల్ ప్రోగ్రాం అన్నారు. ఈరోజున ఆమె పేరుతో వచ్చి, దానిని గురించే ఎవరూ మాట్లాడడంలేదు. ఆ రోజున ఆమె చెప్పిన ఆ ప్రోగ్రాంలం గత ప్రభుత్వం చేయబట్టి యిప్పుడు మీరు రాగలిగారు. గెలిచి వచ్చిన తరువాత ఆ విషయమే మరచిపోయారు. అప్పుడు యీ ఆర్థిక కార్యక్రమం అమలు జరపడానికి ప్రతి జిల్లాకు ఒక కమిటినివేశారు. గత ప్రభుత్వం ప్రతి జిల్లాకు ఒక మంత్రిని పర్యవేక్షించమన్నారు. అప్పుడు ఎన్నోవనులు ఆ ప్రభుత్వం చేసింది. ఎంతో కృషి చేయడం జరిగింది. ఇప్పుడు పాలకవర్గంలోని వారు ఆ ఆర్థిక కార్యక్రమం గురించి మరచిపోయారు. ఇక్కడ, కౌన్సిల్‌లోను కూడా ఆ విషయం చెప్పడం జరిగింది. ఆ ప్రక్కన వున్న మిత్రులే ఇందిరాజి ప్రకటించిన 20-పాయింట్ ఎకనమికల్ ప్రోగ్రాం గురించి మరచిపోతున్నారని చెప్పడం జరిగింది. కాబట్టి. ఇప్పటికయినా మంత్రిగారు ఆ ఆర్థిక కార్యక్రమం గురించి శీఘ్రంగా కృషి చేయాలి.

పోతే, ఎట్రాసిటీస్ గురించి ఒక చిన్న మాట చెబుతాను. ఒక సంవత్సరం అయింది. యీ గవర్నమెంటు వచ్చి, కే. జగన్నాధపురం సంఘటన మీకు తెలుసు. నేను కాలెటన్‌షన్‌కు నోటీసు ఇచ్చాను. అధ్యక్షులు ఎలవ్ చేశారు. ఆది రాలోతున్నది సభముందుకు అన్నారు. వాకు అవకాశం యిస్తామన్నారు కాని ఇవ్వలేదు. అక్కడ ఇద్దరు హరిజనులను మర్డర్ చేశారు. దాని గురించి ఆలోచించాలి. ముఖ్యమంత్రిగారి దృష్టికి ఎన్నోసార్లు తెచ్చాము. తమరుగా యీ శాసనసభలో వున్న భ్యులనుమఖంలో ముఖ్యమంత్రిగారికి, కార్మికశాఖా మంత్రిగారికి చెప్పారు. కాని, ఏమి జరిగింది? ఏమీ లేదు. వారాన్ మెంటు జరుగుతూనే ఉంది వారాన్ మెంటుకు సంబంధించి కొంత డబ్బు కేటాయించారు నామ్‌కేవాస్తే ఇదంతా జరుగుతున్నదిగాని, చేసింది మాత్రం మన్నా అని వేను చెబుతున్నాను.

పోతే, గౌ. శాసనభ్యుడు ఈరన్నగారు తనకు జరిగిన అవమానం గురించి మూడు నెలలు ఎంతో బాధపడ్డాడు. అందరికి, బాధ్యతగలిగిన వారికి చెప్పుకున్నాడు. ఏమీ జరగలేదు. ఆ బాధనంతా కప్పిపుచ్చుకుని బడ్జెట్ పై సాధారణ చర్చ సమయంలో అవకాశం వచ్చినప్పుడు బయటపడ్డాడు. అది దృష్టిలో పెట్టుకుని, మళ్ళీ యీ రోజున అతన్ని ఏదోవిధంగా అవకాశం చూసుకుని బస్సులో కొట్టించా కొట్టించారు. ఒక కండక్టర్ కు ఒక ఎం. ఎల్ ఎని కొట్టడమా? ఎంత సాహసముండాలి? ఎంత హీనుడైనా, ఎంత చెడ్డవాడైనా ఎం.ఎల్.ఎని కొడతాడా? ఎవరు యీ ప్లాన్ వేస్తున్నారు? ఒక హరిజన శాసనసభ్యుడు తనకు అవమానం జరిగిందని శాసనసభలో చెబితే తప్పా? పైనుంచి హరిజనుల అభివృద్ధి గురించి స్టేట్ మెంట్సు యిస్తున్నారు రాజకీయంగా వుపయోగించుకోవడానికి ఈ పోస్సులలో ఉద్యోగాలు హరిజనులకు యిప్పిస్తామని. ఎక్కడా ఇప్పించింది లేదే ఇవి నామ్ కేవాస్తే స్టేట్ మెంట్సు, నేను చాలెంజ్ చేస్తున్నాను. మీరు ఇచ్చిన స్టేట్ మెంటుకు మీరు స్టిక్ కాన్ కండి, పద్మనాభరాజుగారు యీ విషయంలో శ్రద్ధ తీసుకుని చేయవలసింది చాలా వుంది. కమ్యూనిటీ హాల్స్ నిర్మాణానికి రెండు లక్షలు యిచ్చామని మరొక స్టేట్ మెంటు, ఆ కేటాయింపు ఎక్కడా లేదు. ఎందుకు స్టేటుమెంటు? ఇవన్నీ ఎందుకు చేస్తున్నారు? చేసేది కన్స్ట్రక్టివ్ చెయండి. చివర్లో "There is yet much to be done" అని వారినందుకు మిత్రుడికి చాలా థాంక్స్, నాకు హైము లేదు. చెప్పవలసిన విషయాలు చాలా ఉన్నాయి. అయినా యీ మాత్రం, అయినా సమయం ఇచ్చినందుకు థాంక్సు.

శ్రీ వి. బి. తిరుమలయ్య (విశాఖపట్నం) : అధ్యక్షా, మంత్రివర్యులు ప్రవేశ పెట్టిన డిమాండ్లను బలపరుస్తూ కొన్ని సూచనలు మాత్రం చేస్తాను. బడ్జెటులో కేటాయించిన మొత్తాలు సరిపోవని మనవిచేస్తున్నాను. స్త్రీ సంక్షేమ శాఖకు కేటాయించిన డబ్బు చాలా తక్కువగా ఉంది మా విశాఖపట్నంలో చిల్డ్రన్స్ హోం అని రూఫ్ లెవెల్ వరకు కట్టి వదిలివేసారు. బడ్జెటులో తగినంత డబ్బు లేనప్పుడు మంత్రులుగా ఎందుకు ఉంటారో నాకు తెలియదు. హరిజనులకు భూములు పంచుతున్నామని అంటున్నారు. ఎక్కడ పంచుతున్నారు? ఎక్కడైనా కొన్ని జాగాలు ఇస్తే కబ్జాదారులుగా పట్టాదారులే ఉంటున్నారు కాని కబ్జా వీరికి ఇవ్వడం లేదు. అన్నీ పెండింగ్ లో ఉన్నాయి, వెనుకటి ప్రభుత్వం రు. 100/-లు ఇచ్చేది. ఈ ప్రభుత్వం రు 200/- లు ఇస్తామని అన్నారు. కాని ఇంతవరకు ఇవ్వడం లేదు హరిజనులకు గిరిజనులకు ఇతర వెనుకబడిన వర్గాలకు తొందరగా జాగాలు ఇప్పించి తలదాచుకోడానికి పీలు కల్పించాలని కోరుతున్నాను. ఇది హైం పెట్టుకుని పూర్తి చేస్తామని మంత్రి వర్యులు చెప్పాలని కోరుతున్నాను. హాస్టల్సులో పిల్లలకు సరైన అన్నం దొరకడం లేదు. బట్టలు లేవు. కితాబులు లేవు. హరిజనులకు ఎంతో సేవ చేస్తున్నామని ప్రతి ఒక్కరు మాట్లాడుతారే తప్ప జైటకు వెళ్ళిన తరువాత వారికి ఇవి దొరుకుతున్నాయో లేదో చూచేవారు లేరని మనవి చేస్తున్నాను. సాంఘిక సంక్షేమ మంత్రిగారు ఎక్కడికైనా టూరుకు వెళ్ళినప్పుడు హరిజనవాడలు ఎట్లా ఉన్నాయో చూచారా

5-40 p. m.

అని అడుగుతున్నాను. సంవత్సరమైనది కదా వచ్చి—ఏ హాస్టలుకైనా వెళ్ళి చూచారా? హరిజనులకు అన్యాయం జరుగుతోందని మనవి చేస్తున్నాను. హరిజనుల పేరు మీద ప్రతిధనవంతుడు మాట్లాడుతాడు బైటకు వెళ్ళిన తరువాత తాలూకాలలో ఏమి జరుగుతున్నదో చూచేవారు లేరు అన్నీ న్యాయమైన పద్ధతిలో నడిపిస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను హరిజనులకు ఫస్ట్ భూములు, గైరాన్ భూములు, సీలింగు భూములు ఇస్తామంటున్నారు ఎక్కడ వస్తున్నాయి? ఏమీ లేవు సీలింగు భూములు కోర్టులలో పోతున్నాయి కోర్టులకు పోకుండా జి.వో. ఇచ్చి చేస్తే బాగుంటుంది దీనికి ఆర్డినెన్సు ఇచ్చి అమలు చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎమ్. జగన్నాధం (వర్ధన్నపేట) : — అధ్యక్షా, సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు ప్రవేశపెట్టిన పద్దులకు సంబంధించి అంకెల వివరాలలోనికి పోవడానికి తగిన వ్యవధి లేదు కాని అప్పుడే హరిజనులు, గిరిజనులు, ఇతర వెనుకబడిన వర్గాల వారు సాంఘికంగాను ఆర్థికంగాను ముందుకు రావాలని 30 సంవత్సరాలుగా ప్రభుత్వం, రాజకీయ పార్టీలు కృషి చేస్తున్నాయి చివరకు నినాదాలుగానే మిగిలిపోయాయి. గ్రామాలలో హరిజనుల పరిస్థితి నేటికి ఎట్లా ఉందంటే అధ్యక్షా పసిపిల్లవాడు కూడా పొట్ట కూటి కోసం. గేదెల కాపరిగానో లేక గొప్పవారి ఇంట్లో నర్వరుగానో ఉండవలసినదే కాని మరొక గత్యంతరం లేదు. ఇండ్ల స్థలాలు, భూముల పంపకం విషయం తీసుకుంటే తహసిలు ఆఫీసుల చుట్టూ కూలినాలి కూడా వదలుకుని భూముల ఆశకు తిరగక తప్పడంలేదు. ఈ వర్గాలకు ఒకటి రెండు శాతం మందికి తప్ప హాస్టల్సు కూడా ఉపయోగపడ్డం లేదు ఒక విధంగా ప్రభుత్వ కళ్ళున్న వారికే ఈ సౌకర్యం ఉపయోగపడుతున్నాయి. ఇండ్ల స్థలాలు విషయంలో సోషల్ వెల్ఫేరు ఆఫీసు సమితి ఆఫీసుల మధ్య కాగితాలు త్రిప్పుకోడం కంటే చేసింది లేదు. భూమి యిచ్చిన వారికి సక్రమ డబ్బులు లేవు. ఇది అధ్యక్షా అంతర్జాతీయ పిల్లల సంవత్సరం అంటున్నారు. ఈ సందర్భంగా ఉన్నత వర్గాలవారి పిల్లలను సమీకరణ చేసి పిల్లల దినోత్సవం జరపడం కంటే పాఠశాలలకు వెళ్లలేని పిల్లలను సమీకరణ చేసి హాస్టల్సులో చేర్పించవలసిన అవసరం ఉందని చెబుతున్నాను వెనుకబడిన వర్గాలకు హరిజనులకు గిరిజనులకు జనాభా నిష్పత్తి ప్రకారంగా పంచాయతీ ఎన్నికలలోను మునిసిపల్ ఎన్నికలలోను 5 శాతం, 14 శాతం అంటూ ఏవో స్థానాలు ఇస్తాం అంటున్నారు. హరిజనులు వెనుకబడిన వర్గాలు నూటికి 60 శాతం వున్నప్పుడు దామాషా ప్రకారం ఎందుకు యివ్వకూడదు. ఒకే సారి 60 శాతం ఎందుకు ఇవ్వకూడదు? ఆ విధంగా ఉదారంగా ప్రభుత్వం చేసినట్లయితే మీరు చెబుతున్న మాటలకు అర్థం ఉంటుంది. 30 సంవత్సరాలుగా చిన్న వర్గాలను ఎక్స్‌ప్లాయిట్ చేస్తున్నారు. ఈ వర్గాలలో ఈరోజున అధికారంలో ఉంటేనే తమకు న్యాయం జరుగుతుందనే ఆలోచన ప్రారంభమైనది కనుక పంచాయతీ ఎన్నికలలోను మునిసిపల్ ఎన్నికలలోను కనీసం 50 శాతం వీరికి కేటాయించాలని అట్లాగే జిల్లా పరిషత్తులను కేటాయించాలని స్థానిక పరిపాలనలో వీరికి అధికారం

ఉంటేనే తప్ప నిధాలమీద విశ్వాసం లేదని మనవిచేస్తున్నాను. హాస్టల్సు విషయం చూస్తే చాలా ఘోరంగా ఉన్నాయి మిస్ మేనేజిమెంటు జరిగినా పనిష్‌మెంట్ లేదు. కలెక్టరు ఎక్కడైనా చర్య తీసుకుంటే హైదరాబాదు వచ్చి వేరే ఆర్డర్లు తెచ్చుకుంటున్నారు క్రమశిక్షణ లేకుండా పోతోంది వారికి కేటాయించిన డబ్బు సక్రమంగా ఖర్చు కావడం లేదు. ఇటీవల కొన్ని హాస్టల్సు చూసినప్పుడు వారికిచ్చే దుస్తులు, పుస్తకాలు, పళ్ళెములు ఇవ్వడం లేదని స్పష్టమైనది మంత్రిగారు ప్రతి జిల్లాలోను టూరు చేసి వారికి న్యాయం కలిగేట్లు చూడాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. సైదయ్య — అధ్యక్షా, మెదక్ జిల్లాలోని గజ్వేలు తాలూకా గురించి మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. హరిజనులకు గిరిజనులకు ఇండ్లు ఇస్తామని పట్టా సర్టిఫికెట్లు ఇచ్చారు. పట్టా సర్టిఫికెట్టు ఒకరి పేరు ఉంటే భూములు మరొకరి పేర ఉంటున్నాయి. నాలుగైదు సంవత్సరాలైనా వారికి దొరకలేదు. ఇండ్ల స్థలాలకు పట్టాదారుల వద్ద భూములు తీసుకున్నారు. వారికి ఇవ్వవలసిన డబ్బు పూర్తిగా ఇచ్చేస్తే, పట్టాదారు భూమిని వదలిపెట్టేవాడు. కాని ఆ ట్లా జరగడం లేదు. మా గజ్వేలు తాలూకాలో హరిజనులు, గిరిజనులు చాలా ఎక్కువ మంది ఉన్నారు వారు ఎక్కడైనా అప్పు తీసుకుని చేసుకోవాలన్నా పట్టాలు రాలేదు ప్రభుత్వం ఇచ్చిన భూమి అటువంటిది. పోరంబోకు కాని, గైరాసు కాని సీలింగు భూమి కాని ఎక్కడా వారికి ఇచ్చినట్లు వినలేదు. ఇప్పటి వరకు నేను నాలుగు టరమ్స్ ఎమ్. ఎల్ ఏగా చేసాను. ఇంత కాలంగా చెబుతున్నప్పటికి ఎక్కడా పనికాలేదు కమ్యూనిటీ బావులకు 10 వేలు ఇస్తున్నారు 20 వేల రూపాయిలు కమ్యూనిటీ బావులకు ఇస్తే బాగుంటుందని కోరుతున్నాను. ప్రభుత్వం చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

ఇళ్ళు కట్టుకునేదానికి స్థలాలు యిచ్చారు. ఇల్లు కట్టుకొనడానికి ప్రభుత్వము రూ 200/లు యిస్తామన్నది అది చాలదు. రూ. 500/లు అయినా ఇస్తే కష్టాలు అవి తెచ్చుకుని ఇళ్లు కట్టేసుకుంటాడు. హాస్టల్స్‌లో అక్కడ పెట్టే భోజనము ఎంత సేపూ పప్పూ, చారూ, ఒకటే కూర, పిల్లల తలిదండ్రులు కూలి చేసుకుని అయినా మా పిల్లలకు పెట్టుకుంటాము అంటున్నారు. అందువల్ల మంచి భోజనం పెట్టాలని కోరుతున్నాను మేము అసలే వెనుకపడివున్నాం. మంచి భోజనము పెట్టి మంచి చదువు చెప్పిస్తే వెనుకపడినతనమునుంచి బయట పడతాము. వీరిని పైకి తీసుకురావాలని కోరుతున్నాను. కాస్తు భూముల పట్టాలు గురించి చెప్పాలి అధ్యక్షా, సీలింగ్ క్రింద వచ్చిన భూమి వారికి యిస్తారని పెద్ద ఆశతో వున్నారు. అదనముగా ఎంత భూమి తేలినది, ఎవరి దగ్గర వుంది తేల్చి వెంటనే యిచ్చే ఏర్పాటు చేయాలి. కలెక్టర్లకు ఆదేశాలిచ్చి వెంటనే భూములు యిస్తే బాగుపడడానికి వీలు వుంటుంది. ఇళ్లు ఊరు ఊరికి కట్టకపోయినా తాలూకాలలో 10 గ్రామాలలో ఒకసారి ఇళ్ళు కట్టించండి, 100 ఇళ్ళు, 1000 ఇళ్ళు ఒకేసారి కావాలంటే కావు కనుక ఒక స్కీము ప్రకారం ఇళ్లు కట్టించాలని, పుస్తకాలు పిల్లలకు స్కైములో యివ్వాలని మనవి చేస్తున్నాను

5-50 p m.

(శ్రీ బి. సమ్మయ్య (పరకాల్) — అధ్యక్షా, గౌరవ సాంఘిక సంక్షేమ శాఖా మంత్రిగారు ప్రవేశపెట్టిన 4,799 15 లక్షల డిమాండును బలపరుస్తూ కొన్ని సూచనలను చేయదలచుకున్నాను ఇళ్ళ స్థలాల నేకరణ గురించి శలవిచ్చారు. 1977–78 లో 507 లక్షలు ఖర్చుచేసి 2,16,094 కుటుంబాలకు ఇళ్ళ స్థలానను కేటాయించామని చెప్పారు 1978–79 లో 500 లక్షలు కేటాయించామని చెప్పారు. 1978–79 చివరకు 240 60 లక్షలు ఖర్చు చేసి 62 వేల 74 కుటుంబాలకు ఇళ్ల స్థలాలను యిచ్చానున్నారు 1977–78 లో 50 లక్షలు కేటాయిస్తే 78–79 లో 500 లక్షలు కేటాయించడం వల్ల హరిజనాభివృద్ధి ఎంతగా కాంక్షిస్తున్నామనేది తెలుస్తుంది 79–80 లో 800 లక్షలు కేటాయించామని చెప్పారు. ఈ 800 లక్షలు ఇప్పటివరకు ఇళ్ళ స్థలాలకు ఎవరివద్ద నుంచి అయితే తీసుకున్నారో వారికి చెల్లించడానికే సరిపోదేమో అనుకుంటున్నాను. ఇళ్ల స్థలాల సేకరణలో అవకతవకలు వున్నాయి డబ్బు ముట్టని భూస్వాములు హరిజనులకు కేటాయించిన భూస్వాములను ఆక్రమించుకుని వుండడము వల్ల హరిజనులు సర్టిఫికెట్స్ మాత్రమే పట్టుకుని కూర్చొనవలసి వస్తున్నది. ఆ పరిస్థితులను గమనించి తగిన చర్యలు తీసుకోకపోతే కాగితాల మీద వ్రాతలు మిగులుతాయి అది అభివృద్ధి కాదని మనవిచేస్తున్నాను. 11 లక్షల ఇళ్లస్థలాలు కేటాయించామన్నారు ఎన్ని ఇళ్ల స్థలాలు ఎంతమందికి అందినవి ? ఎంతమంది ఆ స్థలాలలో ఇళ్ళుకట్టుకున్నారు? ఇళ్ళ స్థలాలు దొరకక దొరికినవారు ఇళ్ళు కట్టుకోలేక బాధ పడుతున్నారు. ప్రభుత్వము గ్రామీణ ప్రాంతాలలో 50 వేల పక్కా ఇళ్లను పట్టణ ప్రాంతాలలో 50 వేల యిళ్ళు కట్టాలనే పథకము క్రింద 200 రూపాయలు కేష్ రూపములోను, 200 రూపాయలు ఫుడ్ ఫర్ వర్కు స్కీము క్రింద మొత్తము రూ. 400 లతో లో కాస్ట్ హౌసెస్ కట్టడానికి పథకము వున్నట్లు కలెక్టర్ల ద్వారా తెలిసిన సమాచారము అని మనవి చేస్తున్నాను. ఒక్కొక్క బ్లాకులో 75 ఇళ్ళు కట్టడానికి సంకల్పించామని చెప్పారు. దీనివల్ల ప్రజల అవసరాలు తీరవు ఎక్కువ నిధులను కేటాయించక పోతే ప్రజలలో అసంతృప్తి చెలరేగుతుంది

హాస్టళ్ళ నిర్వహణ : స్కాలర్‌షిప్స్, 1978–79లో ఎంతోమంది హరిజన విద్యార్థులు హాస్టళ్ళతో అడ్మిషన్‌కిఅప్లికేషన్స్ పెట్టుకుంటే 5 శాతానికి అడ్మిషన్ యివ్వడం జరిగింది. మిగతా విద్యార్థులకు అడ్మిషన్ దొరకక చాల యిబ్బంది పడినారు. సాంఘిక సంక్షేమం కావాలని అంటున్నపుడు, వారి అభివృద్ధిని కాంక్షిస్తున్నపుడు 5 శాతానికి హాస్టళ్ళలో అడ్మిషన్స్ యిప్పించినంత మాత్రాన చాలదు. విద్య అతి ప్రధానమైనది నాగరికతకు, సాంఘిక, ఆర్థిక రాజకీయ పరిస్థితులను అవగాహన చేసుకొనడానికి విద్య ప్రధానము కాబట్టి హాస్టళ్ళలో విద్యార్థులకు అడ్మిషన్ దొరికే అవకాశం కల్పించాలని మనవిచేస్తున్నాను. హాస్టళ్ళలో వున్న పరిస్థితి–క్రమశిక్షణ లోపించింది అనే అపవాదు వుంది. సోషల్ వెల్‌ఫేర్ అధికారులకు, వార్డెన్‌లకు సరియైన ఇన్‌స్ట్రక్షన్స్ యిచ్చి క్రమశిక్షణను పెంచవలసిన అవసరం వుందని మనవిచేస్తున్నాను.

అస్పృశ్యత గురించి ఒక మాట చెప్పాలి. అస్పృశ్యతకు సంబంధించి ఒక చట్టము చేశాము. 6రిలో ఆ చట్టం చేస్తే 1976లో సివిల్ రైట్స్ ప్రొటెక్షన్ యాక్టుగామార్చి ఒక పవర్ పుల్ యాక్టుగాచేసినా ఫలితంకనిపించలేదు. దేశములో ఏ ఒకరు ఇద్దరు హరిజనులో అభివృద్ధి లోనికి వస్తే మొత్తం దేశంలో హరిజను లందరు అభివృద్ధిలోనికి వచ్చారని, దేశం సశ్యశ్యామలంగా వుందని చెప్పడం సరియైనది. ఇప్పటికి గ్రామములో ఒక హరిజనునకు మంగలి క్షవరం చేయాలంటే గుడ్లు విడిచి, కళ్లకు గంతలు కట్టుకొని క్షవరం చేశాడు. ఇలాంటి సంఘటనలు నా నియోజక వర్గములో జరిగాయి ముందుగా నీళ్లల్లో తడిపితే గాని చాకలి వాడు బట్టలు వుతకటం లేదు కనుక గ్రామాలలో అస్పృశ్యత పోయిందని చెప్పటానికి వీలులేదు గ్రామాలలో ఏకోపాధ్యాయ పాఠశాలలు ఉన్నాయి. అందులో చదువు చెప్పే ఉపాధ్యాయునకు ఆ గ్రామములో ఇల్లు దొరకటం లేదు ఎడ్ల కొట్టాలలో స్కూలు నడపుకంటూ అక్కడే వుండే పరిస్థితులు వున్నాయి. హరిజనులకు రిజర్వేషను ఉన్నందువల్ల కొందరికి చదువు మంటగా కొందరికి కళ్ళకు మంటగా వుంటున్నది. రైటు టు ఈక్వాలిటి రాజ్యాంగంలో పెట్టిన అది హరిజనులకు అట్ల వర్తింపబడటంలేదని మనవి చేస్తున్నాను. హరిజనులకు యిచ్చిన రిజర్వేషను వ్యతిరేకంగా ఉత్తర భారత దేశంలో పోరాటం సాగుతున్నది స్వాతంత్ర్యం వచ్చి 80 సంవత్సరాలైన హరిజనులు అభివృద్ధిలోనికి వచ్చారనటానికీ వీలులేదు. మనము యిస్తున్న 14 శాతం నామ మాత్రంగా వుంటున్నది. కాని వాస్తవంగా అమలు జరపడంలేదు హరిజనుల రిజర్వేషనుకు వ్యతిరేకంగా పోరాటం సాగిస్తే హరిజనులకు రిజర్వేషన్సు కావాలని పోరాటం సాగించటంలో హరిజనులు కూడ వెనకాడరని మనవి చేస్తూ సెలవు తీసికొంటున్నాను 6-00 p.m.

శ్రీ పి అమ్మిరెడ్డి (కడియం) —అధ్యక్షా, సోషల్ వెల్ఫేర్ మంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండు మేడు పండు మాదిరిగా వుంది ఈ డిమాండు క్రింద కేటాయించిన డబ్బు చూస్తే పైకి ఎక్కువ మొత్తంగా కనిపించినా ఇదివరకు యిచ్చిన ఇండ్ల స్థలాలకు ఓల్డేజ్ బకాయిలకే సరిపోతున్నది. ఈ బడ్జెటు కేటాయించిన డబ్బు ప్రజల అవసరాలు తీర్చడానికి సరిపోదని మనవి చేస్తున్నాను 1978, 74, 75 సంవత్సరాలలో ఇండ్ల స్థలాల కొరకు పెట్టుకొన్న అప్లికేషన్లు ఇంత వరకు పరిష్కారం కాకుండా వున్నాయి ఇండ్ల స్థలాల కొరకు భూమిని ఎంక్వైర్ చేసినప్పుడు ఇన్స్టాల్మెంటుగా కాకుండా ఒకేసారి డబ్బు ఇవ్వాలని కోరుతున్నాను ఒకసారి యివ్వకుండా వుడటం వల్ల కొంతమంది కోర్టులకువెళ్లి తెచ్చుకొనటం వల్ల యిబ్బందిపడవలసి వస్తున్నది.కనుక ఒకేసారి మొత్తంఇవ్వాలని మనవి చేస్తున్నాను, ఓల్డ్ జి పెన్షన్స్ విషయం చెప్పాలంటే ఏ దశత లేని వారిని ఓల్డ్ జి పెన్షన్సు రావడంలేదు 2,3 ఎకరాలు ఉన్నవాళ్ళు సమర్థత కలవారు తమ పేరు ప్రతిష్టలు ఉపయోగించుకుని ఓల్డేజి పెన్షన్ సంపాదించుకొంటున్నారు. వీటిని సరిగా పరిశీలన చేయించి ఏ అధారము లేని వారికి ఈ ఓల్డ్ జ్ పెన్షన్సు అందించేటట్లు చూడాలని కోరుతున్నాను. ఇండ్ల స్థలాలు మెరక చేసుకోవడానికి ఎక్కువ మొత్తం కేటాయించామని చెప్పారు. కాని అది సరిపోదు 4,5 సంవత్సరాల

కిశం తీసికొన్న స్థలాలు కూడ హాబిటసులు వెనుకబడిన వారు వాటిని మెరక చేసుకోలేక అట్లాగే వెట్టిన సంఘటనలు కూడ వున్నాయి, కనుక ఇండ్ల స్థలాలు మెరక చేసుకొనటానికి ఎక్కువ మొత్తం కేటాయించాలని కోరుతున్నాను.

చిల్డ్రిన్స్ వెల్ ఫేర్ కు సంబంధించి గ్రామగ్రామాలలో మారుమూల పాంతాలలో వున్న చిన్న పిల్లలకు పోలియో, టిటిపుల్ యాంటిటాక్సిన్ ఇంజక్షన్లు ముందుగానే ఇప్పించాలి పిల్లెవ్సన్ ఈజ్ బెటర్ దెన్ క్యూర్ అన్నట్లుగా వ్యాధి వచ్చిన తరువాత చికిత్సకంటే వ్యాధి రాకముందే పిల్లలకు ఈ ఇంజక్షన్స్ ఇప్పించాలని కోరుతున్నాను ఉమెన్ వెల్ ఫేర్ కు సంబంధించి గ్రామాలలోని ఆడవారికి కుట్టుమిషన్లు సప్లయి చేయించాలి, గృహ పరిశ్రమలలో వారికి తర్ఫీదు ఇప్పించాలని కోరుతున్నాను. మహిళా మండలులు విహార యాత్రలకు పుణ్యక్షేత్రాలకు వెళ్లటానికి అవకాశాలు కలుగజేయాలని కోరుతున్నాను ఎస్ సి లలో వంచవృత్తుల వారికి ఆర్థిక సహాయం చేయాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎం. ఆదెయ్య —అధ్యక్షా, ఉదయం నాకు మాట్లాడడానికి అవకాశం రాదనుకున్నాను తమరు ఎప్పుడు నాకవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలర్పిస్తున్నాను. మంత్రులు ప్రవేశ పెట్టిన డిమాండులను హృదయ పూర్వకంగా బలపరుస్తున్నాను. ఈ రాష్ట్రంలో ఈ ప్రభుత్వం ఏర్పడటానికి ముఖ్య కారకులు నూటికి 80 మంది వున్న పేద ప్రజాస్వామ్యమే. కాని వారి మేలును దృష్టిలో పెట్టుకొంటే ఈ బడ్జెట్ లో వారికి కేటాయించిన మొత్తం చాల తక్కువగా వుందని మనవి చేస్తున్నాను. వారికి ఇండ్ల స్థలాలను కేటాయించటం లోను, బి జర్లు పంచటం లోనుమిగులు భూమిని యిప్పించటం లోను ప్రభుత్వం సత్వర చర్యలు తీసికోవాలని చాల మంది సభ్యులు చెప్పారు. మంత్రిగారు వాటిని అమలు జరవటానికి సత్వర చర్యలు తీసికోవాలని కోరుచున్నాను. చాల మంది సభ్యులు హరిజన పిల్లలకు పాఠ్యపుస్తకాలు సకాలంలో అందచేయాలని, స్కాలర్ షిప్ లు యివ్వాలని కోరారు. అలాగే అర్హులైన వారికి ఓల్డేజి పెన్షను అందించాలని కోరారు. ప్రభుత్వం వాటి గురించి శ్రద్ధ వహించి వెంటనే తగు చర్యలు తీసికోవాలని కోరుతున్నాను. అదేవిధంగా

6-10 p.m.

హౌస్ సైట్స్ విషయములోను బంజరు ల్యాండ్సు విషయములోను పల్లెటూళ్ళలో అంటరానితనాన్ని నిర్మూలించడములోను కట్టుదిట్టమైన చర్యలు అమలు పర్చాలి. స్త్రీ సంక్షేమ శాఖామాత్యుల వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ముఖ్యంగా గ్రామాలలో వున్న స్త్రీల యిబ్బందులు చెప్పనలవి కాదు. లావెటరీ ఫెసిలిటీస్ లేక ఎన్నో యిబ్బందులు పడుతున్నారు. విద్యా వికాసానికి సౌకర్యాలు కూడా చాలా తక్కువగా వున్నాయి. వారు కేవలం హైదరాబాదుకే పరిమితం చేయకుండా గ్రామ ప్రాంతాలలో స్త్రీలు ఏ విధంగా పాటుపడుతున్నారో వారి కష్టనిష్ఠూరాలు ఏమిటో గమనించి ప్రతి బ్లాకు హెడ్ క్వార్టర్సును

విజయు చేసి మహిళా అభ్యుదయ కార్యక్రమాలు సక్రమంగా జరుగు తున్నాయో లేవో పరిశీలించాలి. స్త్రీల అభివృద్ధికి వారు పాటు పడాలి

ఇ శిశు సంక్షేమం, రాష్ట్రములో యిమ్యూనైజేషను స్కీమును పగడ్బందిగా అమలు జరిపి పిల్లలకు అంటురోగాలు సోకకుండా చూడాలి. గిరిజనుల విషయం ప్రధానమైనట్టిది. వారు ఎంతో వెనుకబడినవారు మారుమూల కొండల్లో వుంటారు. గిరిజన సొసైటీలు అని పెట్టారు కాని వాటివల్ల గిరిజనులు సేకరించే చింతపండు, కరక్కాయ మొదలైనవాటికి సరైన డబ్బు రావడం లేదు. ఆ కోఆపరేటివ్ సొసైటీలు కొనేదానిలో చాలా మాల్ప్రాక్టిసెస్ చేస్తున్నాయి. అందుకని సోషల్ వెల్ఫేర్ మినిస్టరుగారు యీ గిరిజన సొసైటీల మీద ప్రత్యేక శ్రద్ధ వహించి గిరిజనులకు న్యాయం కలిగించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

شری سیولال :— ادھیکش مہودے - ٹورازم کے سمبندھ میں جو ڈیمانڈ یہاں رکھا گیا ہے اس پر دن بھر چرچا چل رہی ہے - میں اس اوسر سے لابھ اٹھاتے ہوئے اقبال کا یہ سعر پڑھونگا - انھوں نے کہا تھا

چین و عرب ہمارا ہندوستان ہمارا

اس میں سے تھوڑی سی تبدیلی کر کے میں یہ کہونگا

رہنے کو گھر نہیں ہے سارا جہاں ہمارا

یہ استھیں ہمارے ہندوستان کی بلکہ اس سے بدتر استھی ہمارے اسٹیٹ کی ہے - ہم اس سمبندھ میں باتیں تو بہت کرتے ہیں اور برس والے بھی بڑی بڑی ہیڈنگس لگا کر لکھتے ہیں - ہم سیڈولڈ کاسٹ اور ہریجنوں کو مکانات وغیرہ دینے کی باتیں تو کرتے ہیں - واستو میں دیکھا جائے تو یہ سب باتیں پیپر میں رہتی ہیں - اور بعد میں وہ ردی کی ٹوکری میں چلی جاتی ہیں - بجٹ میں باتیں تو بہت ہوتی ہیں لیکن اسکو کاریہ روپ دینے کی بات نہیں ہوتی اس کے کام کرنے والے اڈمنسٹریٹیو آفسرس کس ڈھنگ سے کام کرتے ہیں وہ ڈیٹیل میں آپ کے سامنے آچکی ہیں - ان کے کھانے کی وستا کے بارے میں ان کو پٹہ دینے کے بارے میں کتنی باتیں ہمارے سامنے آچکی ہیں - لیکن ان باتوں کو کہاں تک روپ دیا جارہا ہے وہ منسٹر صاحب اچھی طرح جانتے ہیں - ٹورازم کی منسٹر شریمتی روڈا مستری جی ہیں میں کہونگا کہ وہ ''مدر آف ٹورازم'' ہیں - وہ بڑی سندر ہیں اور ٹورازم کے لئے بہت ٹھیک ہیں - لیکن ان کا ڈپارٹمنٹ جو سویدھائیں دینا چاہئے نہیں دے سکتا - بہت سی اسکیمیں ہمارے سامنے آئی ہیں - لیکن اس میں سے کس کس کو کاریہ روپ دیا جاتا ہے پتہ نہیں ہوتا ناگرجونا ساگر کے لئے دو لاؤنج لینے کا ذکر بجٹ میں آیا تھا - اور معلوم ہوتا ہیکہ اریگیشن ڈپارٹمنٹ سے دو لاؤنج چلائے جارہے ہیں - صرف

دو لاؤڈ اسپیکر لگانے سے کیا ہوسکتا ہے ۔ اگر ہوسکتا ہے تو ہمارے وزیر اعظم کو دیکھنے دور دور سے لوگ آتے ہیں صرف دو لاؤڈ اسپیکر لگانے سے کام نہیں چل سکتا ۔ چونکہ وقت کم ہے اس لئے میں زیادہ نہیں کہونگا ۔

چارمینار پر انٹرنل ملٹی لائٹس لگانے کی اسکیم تیار کی گئی تھی ۔ لیکن اسکو ابھی تک کارپوریشن کو نہیں دیا گیا ۔ اسی طرح گولکنڈہ میں رانی محل میں لائٹ لگانے کی اسکیم بھی ہے میں یہ پوچھنا چاہتا ہوں کہ ان اسکیمات کو کارپوریشن کو ملے گا یا نہیں ملے گا ۔ اب میں میں یہ کہونگا کہ ہمارے پاس باہر سے کلچرل ٹروپ اور ڈپلیگیشن آتے ہیں ان لوگوں کے لئے ہمارے اسٹیٹ میں کوئی وشش ویوستا نہیں ہے ۔ میں اس سلسلہ میں منسٹر سے درخواست کرونگا کہ وہ اپنے بجٹ میں اسکے بارے میں سوچیں ۔ آخر میں میں ایک بات سمجھاو دونگا کہ حیدرآباد میں ایک بڑا شاندار اسٹیان ہے وہ ہے پونہ ہاؤز ۔ اس سے پہلے بھی اس ہاؤز کے لئے لفٹ سسٹم انٹراڈیوس کرنے کے لئے کہا گیا تھا ۔ لیکن اس پر کوئی توجہ نہیں دیگئی ۔ میں یہ سمجھاو منتری مہودے کے سمکھہ رکھونگا کہ وہاں پر لفٹ سسٹم انٹراڈیوس کیا جائے ۔ تاکہ وہاں آنے والے یاتریوں کو سہولت مل سکے اور وہاں کی سندرتا میں چار چاند لگ سکیں ۔

مجھے امید ہے کہ میں نے جو سجھاو منتری مہودے کے سمکھہ رکھا ہے وہ اس پر دھیان دینگے ۔ میں اب میں ادھیکس مہودے کو دھنیواد دیتا ہوں کہ انہوں نے بولنے کا موقع دیا ۔

6-20 p.m.

*శ్రీ కె నరసయ్య (జడ్చర్ల) :— అధ్యక్షా, సాంఘిక సంక్షేమ శాఖా మాత్యులు గారు మరియు టూరిజం శాఖామాత్యులు గారు ప్రవేశపెట్టిన డిమాండ్సును హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. మన పూజ్య ముఖ్యమంత్రిగారి నాయకత్వాన ఇందిరాగాంధీ పార్టీ తరఫున హరిజన గిరిజన శాసనసభ్యులు పీకర్ సెక్షనుకు చెందిన శాసనసభ్యులు అత్యధిక సంఖ్యలో రావడం సంతోషకరమైన విషయం తమరికి తెలియని విషయం కాదు. ఆంధ్ర రాష్ట్రానికి నాయకులైనటువంటి ప్రకాశం పంతులుగారివలే యివాళ మన ముఖ్యమంత్రిగారు సమర్థవంతులైనటువంటి నాయకులు. వారు స్వాతంత్ర్య పోరాట యోధులేగాక బడుగుప్రాంత ప్రజలయొక్క భవిష్యత్తును తీర్చిదిద్దడానికి తెలంగాణ ఉద్యమములోనైతేనేమి రజాకార్ వ్యతిరేకోద్యమములో అయితేనేమి పిరోచితంగా పోరాడే అవకాశాలు కల్పించి వీరు హరిజన గిరిజన బడుగువర్గాల వారికి నాయకత్వం వహించినందుకు హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను వారి నాయకత్వం అపోజిషను పార్టీ వారికి కూడా తెలుసు. బహుశ. ఆంధ్ర రాష్ట్రానికి వారు ఒక్కరే సమర్థులు అయిన నాయకులు అనిపిస్తున్నారు. హరిజన వెల్ఫేరుకు అయితేనేమి బడుగు వర్గాల విషయములో అయితేనేమి గిరిజన విషయములో అయితేనేమి వారు అత్యధిక ధనం కేటాయించడముతోపాటు అనేక యితరమైనటువంటి

కార్యక్రమాలు నెరవేరుస్తున్నారు. ఉదాహరణకు రెండున్నర ఎకరాల వల్లము ర ఎకరాల డైరీ భూమి కలిగివున్న పేదరైతుకి భూమిశిస్తు రద్దు చేశారు. విద్యా విషయంలోను, ఉద్యోగ అవకాశాలలోను సాంఘిక కార్యక్రమాలలోను ఎసైన్‌మెంట్ ఆఫ్ లాండ్సు హాసుటు, ఇంకా ఇతర విషయాలలోను చరిత్రాత్మకమైన కార్యక్రమాలు జరుపుతున్నారు. ఇది తమకు తెలుసు. ఒక ఉద్యమం పురోగమనంగా వెళ్ళే పరిస్థితులలో కొంతమంది అడ్డంకులు కల్పిస్తున్నారు దానికి వ్యతిరేకం వస్తుంది. దానికి ఘర్షణ వస్తుంది. ఈవేళ ఇక్కడ జరుగుతున్న ఘర్షణ దీనికి సంబంధించినదే ఈవేళ బాండెడ్ లేబరు యాక్టును మనం కచ్చితంగా అమలు జరిపితీరాలి గిరిజన భూములను ఎవరైనా తీసుకుంటే తిరిగి వాటిని వారికి ఇప్పించుటకు కలెక్టర్లకు అధికారాలు ఇచ్చాము. ఈ దేశంలో మనమందరం అభిషియల్సుకు సహకారంచేసి బాండెడ్ లేబరు యాక్టును అమలు జరిగేట్లు చూడవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని మనవిచేస్తున్నాను. మన ప్రధానమంత్రి ర సంవత్సరాలలో అస్పృశ్యతా నివారణ చేస్తామని చెప్పడం జరిగింది గాంధీగారి నాయకత్వంలో సాంఘిక సేవలో అనేక రకాలుగా లక్షలాది ప్రజలు పని చేసారు. ఆయనకు పర్సనల్‌గా టక్కర్ బాబా మహా పురుషుడు. ఇంకా కొంతమంది మహానాయకులు పనిచేసారు. వారి ఆధ్వర్యంలో చాలా చక్కగా పనిచేసారు ఆ అదృష్టం నాకు కూడా కలిగింది. 1930వ సంవత్సరంలో టక్కర్ బాబాగారి పరిచయంతో 1946వ సంవత్సరం వరకు వారి ఆధ్వర్యంలో అనేక సాంఘిక కార్యక్రమాలు జరిపాము శ్రీకాకుళం జిల్లానుంచి అటు ఒరిస్సాలో ఉన్న గంజాం జిల్లా వరకు నేను తీసుకున్న సందర్భంలో హరిజనులు పడిమాంసం తినడం, త్రాగడం మొదలైన దురభ్యాసాలను మానివేయడమే కాకుండా పందులను పెంచడం కూడా మానివేసారు. ఎవరైనా చనిపోయినప్పుడు త్రాగడం కూడా మానివేసి కాఫీలు త్రాగడం మొదలుపెట్టారు. ఆ పరిస్థితులలో ఇటువంటి సాంఘిక సంస్కరణ జరిగింది. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత సాంఘిక సంక్షేమ కార్యక్రమానికి స్వాతంత్ర్య పోరాటంలో కూడుకున్నటువంటి ప్రముఖ నాయకులు లేకపోవడంవల్ల ఈనాడు అనేక అవకతవకలు జరుగుతున్నాయి. ఈవేళ షెడ్యూల్డు కాస్టు ఫైనాన్సు కార్పొరేషను ఒకటి ఏర్పాటు చేసారు. దానివల్ల వారి ఆర్థికస్థోమత కొంత పెరిగింది, సంతోషమే. కాని 50 లక్షల రూపాయలతో ఈ షెడ్యూల్డు కాస్టు ఫైనాన్సు కార్పొరేషను ఆర్థిక స్థోమత కలుగజేయడం చాలా కష్టం. అందుచేత దానికి కనీసం ర కోట్ల రూపాయలైనా ఇవ్వవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. లేకపోతే ఆ సంస్థను రద్దు చేయడం మంచిది. ఇతర కులాలవారితో వారికి సమానావకాశాలు కలుగజేయవలసిన ఆవశ్యకత ఉంది. కనుక మిగిలిన కార్యక్రమాలకన్నా వారికి ఆర్థిక స్థోమత కలిగించవలసిన అవసరం ఉంది. వారి పేదరికాన్ని రూపు మాపాలంటే, ఈవేళ వారికి ఇచ్చిన బంజరుభూములను సహాయకార్యక్రమాలుజరగాలంటే ఈ ఫైనాన్సుకార్పొరేషను గుండెకాయ లాంటిది అందుచేత ఈ కార్పొరేషను ర కోట్ల రూపాయలు పెంచుటకు మంత్రిగారు ఆలోచించాలని మనవిచేస్తున్నాను.

అసలు ఈ శాఖ ముఖ్యమంత్రిగారికి ఉండవలసింది. లేకపోతే ఈ శాఖకు సాంఘిక సంక్షేమంతో కూడుకున్నటువంటి వారికి కాని స్వాతంత్ర్య పోరాటంలో పోరాడిన వీరులకు కాని అప్పగిస్తే బాగుండేది, లేకపోతే హరిజనునికి అయినా అప్పగించి ఉండవలసింది. వారికి హరిజనుల కష్టాలు ఏమిటో అర్థం అవుతుంది. ఈ శాఖను మిగిలిన వారికి ఇచ్చినప్పుడు కొన్ని ప్రమాదాలకు గురి కావలసి వస్తుంది. శ్రీకాకుళం జిల్లా విద్య విషయంలో చాలా వెనుకబడి ఉన్నది. అక్కడ హాస్టల్సులో ఈ నాడు 40, 50 మంది పిల్లలకు మించి లేరు. 1956వ సంవత్సరంలో శ్రీ బెజవాడ గోపాల రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, శ్రీకాకుళంలో ఎట్టి హాస్టల్సు లేకపోతే 50 వేల రూపాయల కన్నా అధికంగా ఇవ్వడానికి మా దగ్గర డబ్బు లేదని చెప్పారు, అప్పుడు కొంతమంది సంఘ సేవకులకూ సబ్సిడైజు హాస్టల్సు రన్ చేసుకోవాలని వారు చెప్పడం జరిగింది. తరువాత సంజీవరెడ్డిగారి ధర్మమా అంటూ వాటిని కన్వర్టు చేయడం జరిగింది. అయినా ఆ ప్రాంతం చాలా వెనుకబడి ఉంది. అందుచేత శ్రీకాకుళం జిల్లాలో షెడ్యూల్డు కేస్టుల సబ్ కలెక్టరు లేరు, తహశీల్దారు లేరు, డిప్యూటి తహశీల్దారు లేరు, చివరకు ఇఓ ఇనస్పెక్టరు కూడా లేరు అంటే శ్రీకాకుళం జిల్లా హరిజనులు ఎంత వెనుకబడి ఉన్నారో చూడండి. అందుచేత ఈ జిల్లాకు ఎగ్జంప్షను ఇచ్చి ప్రత్యేకమైన అవకాశాలు హరిజనులకు కలుగజేయాలని కోరుతున్నాను. మిగిలిన జిల్లాలలోను ఫస్టు క్లాసు వచ్చిన వారు హరిజనులలో ఉన్నా శ్రీకాకుళం జిల్లాలో తర్డు క్లాసులో పాస్ అయిన వారికి ఎగ్జంప్షను ఇచ్చి ప్రత్యేకమైన అవకాశాలు కల్పించాలి. తెలంగాణాలాగ జిల్లా హరిజనులుకూడా వెనుకబడి ఉన్నారు కనుక ఆటువంటి ప్రత్యేక కన్సిడరేషను చేయవలసిన అవసరం ఉంది, అధ్యక్షా శ్రీకాకుళం జిల్లాలోని కారువా పట్టణంను తమరు ఒకసారి సందర్శించండి: ఇచ్చట నున్న Sea Shore ఇది చాలా అందమైనది. ఈ Sea Shore టూరిస్టు సెంటరుకు 30 లక్షల రూపాయలు ఖర్చుపెట్టి టూరిజం సెంటరుగా ఏర్పాటుచేస్తే చాలా బాగుంటుంది. మనకు ఎంతో ఆదాయం కూడా వస్తుంది. ఉత్తరాదిలో ప్రతి 50 మైళ్లకు ఒక టూరిజం సెంటరు ఉంటే ఈ రాష్ట్రంలో ఆ విధంగా ఎందుకు లేదోనని ఆశ్చర్యపోతున్నాను. అదే విధంగా కళింగ పట్టణాన్ని భీముని పట్టణాన్ని, మచిలిపట్టణాన్ని—ఇంకా ఎన్నో టూరిజం సెంటర్లను ఏర్పాటు చేయాలని, దానివల్ల మనకు బాగా ఆదాయం వస్తుందని మనవిచేస్తున్నాను. అందుచేత టూరిజం శాఖమంత్రి అయిన శ్రీమతి రోడామిస్త్రీగారు బారువాను ఒకసారి సందర్శించి అక్కడ టూరిజం కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ తమరు నాకు అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

6-30 p. m.

శ్రీ పిల్లి అప్పారావు (రామచంద్రాపురం) :—మీరు మాకు టైము ఇవ్వడం లేదు. 10 నిమిషంలకన్నా ఎక్కువ మాట్లాడే సీనియర్సుకు మీరు టైము ఇవ్వండి. ఇరివరకు వేమ లేచి ప్పుడల్లా బొబ్బసి చెట్టను నరికినట్లు ప్రతిదానిలోను కూర్చోబెట్టారు. ఈ సభలో నాకు న్యాయం ఎక్కడా కనపించడం లేదు. ఈ సభలో ప్రతివక్తలు సింహోభి అయితే ఈ సభం ఆ బోతు, అది పెద్దపులి

అయితే ఇది ఇంకొకటి. ఈ విధంగా మనం ఉంటే మన దేశాన్ని, మన రాష్ట్రాన్ని ఏవిధంగా బాగు చేసుకుంటాము ఎవ్వటికి బాగుచేసుకుంటాము. న్యాయానికి మనం అందరం కట్టుబడి ఉండాలి. మనం ఏ చట్టం చేసినా దానిని గ్రామస్థాయిలోకి తీసుకొని వెళ్ళాలి ఈ నాడు అవినీతి అనేది బ్రహ్మాండమైన మహావృక్షంలాగ తయారైపోయింది, ఒకటి స్వార్థము. ఒకటి అవినీతి, ఇవి పెద్ద వృక్షాలులాగా అన్ని భాగాలు. అన్ని పార్టీలకు ఉన్నాయి. ఏ పార్టీకి లేవు అంటారు? పోనీ పరిమితముగా మేము ఉన్నాము, మా పార్టీలో యంత్రాంగంలో ఉద్యోగం చేసినవారు ఎవరూ కరప్టు కాదు అని చెబుతారా? అందరము ఉన్నాము. అందుచేత న్యాయానికి అంతా కట్టుబడి పని చేయాలి. వారి పార్టీలలో మేధావంతులు తెలివి అయినవారు అన్ని విధాల సమర్థత కలవారు ఉన్నారు. కాని అలా కనబడడంలేదు ఇక్కడ, అలాగ కనపడాలి అంటే ఎలాగ? న్యాయం అయినప్పుడు అందరు ఒప్పుకోవాలి. యంత్రాంగంలో ఎవరు ప్రభుత్వం చేసినా ఈ మాదిరి వాదోపవాదాలు జరుగుతున్నాయి. కాని క్రియ ఏమీ కనబడడం లేదుపూర్వంనుంచీ కూడా ఈ వాదోపవాదాలు జరుగుతున్నాయి. క్రియలో ఏమీకనబడడం లేదు. మా చిన్నప్పుడు ఆటలలో కొంతమంది ఒక గూర్పుగా ఆడుతూ ఉండే వాళ్ళము దాంట్లో ఒకడు అనేవాడు ఏమయ్యా లేడిమీద తాంబేలు ఎక్కిస్తున్నాను, మీరంతా నేను చెప్పినట్లు వినాలి, ఏనుగుమీద ఎలుక నెక్కించి చేస్తా, పెద్దవుల మీద మేకను కట్టేసి చేస్తా అనేవాడు, అందుచేత దీనిని మనం బాగా ఆలోచించుకోవాలి. మన సోషల్ వెల్ఫేర్ మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ బడ్జెటును ఆమోదిస్తున్నాను. (నవ్వులు) మీకు నవ్వుగా ఉంది. రేపు ప్రొద్దున గ్రామస్థాయిలో వర్గపోరాటం వచ్చి తీరుతుంది. ఆప్పుడు అఖండమైన మంటలో మనము అంతా భస్మము అయిపోతాము, ఎందుచేతనంటే గ్రామము పెద్ద మోసము చేస్తాడు ఊరు పెద్ద మోసము మిరంతా ఇళ్ల స్థలాల గురించి అప్లికేషన్లు వ్రాయించడం డబ్బు కలెక్టు చేయడం, అది ఫోర్స్ లోనికి రావడం మరల రెండవసారి వచ్చి ఈ ఈనామ్‌దారుగారిని పట్టుకొని అయనేమో వెయ్యో రెండువేలో తీసుకొని అ కాగితాలు పీకివేయడం ఇటువంటి రకరకాల మోసాలు అన్ని చెప్పడానికి వీలు లేనంత వరస్టుగా జరుగుతున్నాయి. ఇప్పుడు మనం చేయవలసింది ఏమిటంటే ఇళ్లస్థలాలు ఇప్పించాలి అన్ని కాస్టులలోను పేదవారు ఉన్నారు. ఇందిరా గాంధి ప్రభుత్వం వచ్చాక పేదవారి అందరికి ఇంళ్ల స్థలాలు ఇచ్చాము అనే జండా పాతాలి అని నేను ప్రమాణస్వీకారము చేసిన అనంతరము చెప్పాను. అది ఎలాగ పాతాలి? ఒక బడ్జెట్ వల్ల కాదు. మనకు ఉన్నటువంటి ఆదాయంలో, రేరు ఖియ్యములో మూడు వంతులు ఎలుకలు దోబ్బేస్తే రాత్రికి మనకు మిగలవు. ఈ బడ్జెటు కూడా అలాగే పోతుంది. అది పట్టుకోండి. కంట్రోలు చేయండి. అది ఏలాగ కంట్రోలు చేయాలి? ఒక ప్లానును తయారు చేసి, ఆ ప్లానులో ఇప్పుడు గ్రామస్థాయిలో వయోజన ఓటింగు కావాలి అనే లిస్టు ఎట్లా తొందరలో చేస్తారో, మనం చూస్తున్నాము. వది సంవత్సరములకు ఒకసారి సెన్సెస్ తయారుచేయడానికి ఎట్లాగైతే ఒక వారము రోజులలో తయారు చేస్తున్నామో అదే విధంగా

ఈ గ్రామ పెత్తందార్ల దగ్గరనుంచి మోసము జరుగకూండా సెన్సస్ లిస్టు లాగ ఆల్ కాస్ట్స్‌లో ఒక స్పేరు లిస్టు తయారుచేసి దానిని ఒకసంవత్సరంలో ఎలాగూ మనం చేయలేము కాబట్టి ఒక మూడు ఏండ్లలో లేక 5 ఏళ్లలో చేయాలి అని ఒక ప్లాను వేసుకొని చేయాలి. కరప్షన్ అరికట్టాలి దానిని అరికడితేనే మను ముందు భవిష్యత్తులో పేద వర్గం ధనిక వర్గం అని వర్గ పోరాటం రాకుండా చేయగలుగుతాము.

మనం రోడ్ల వెంబడి వెళ్లతున్నప్పుడు బస్సుల మీద వెళ్లినా కారులలో వెళ్లినా చూస్తూ ఉంటాము రోడ్లకు ఇరుప్రక్కలా స్త్రీలు, ముసిలివారు గర్భిణీ స్త్రీలు కూర్చుని ఉండడం 10 నిమిషాలకు ఒకసారి లేస్తూ ఉండడం ఎవరైనా వచ్చినప్పుడు లేస్తూ ఉండడం చూస్తూ ఉంటాము మరుగుదొడ్లు లేక పోవడం మూలంగా ఇది చాలా పెద్ద సమస్యగా ఉంది. ఇప్పుడు మనకు కరువు తీరాలి అంటే అవినీతిని అరికట్టాలి. బంజరు భూములను వెలికి తీసి వాటిని ఇళ స్థలాలకు యివ్వాలి. బంజరు భూములను ఆక్రమించుకొని, ధగా చేసి, మోసంచేసి వారు పండించిన పంటలను కూడా స్వాధీనం చేసుకొని బీదలకు యిళ్ళ స్థలాలకు ఉపయోగించాలి స్కూళ్లు సరిగా లేక పిల్లలు ఎండకు వానకు తడిసి వారికి సుస్తిలు చేస్తుంటే మీకు చదువు వద్దు ఆ సుస్తీలు వద్దు అని వారి తల్లి దండ్రులు పిల్లలను స్కూళ్లకు పంపడం కూడా మానుకుంటున్నారు. న్యాయం వచ్చినప్పుడు అందరూ ఏకీభవించి ప్రశాంత వాతావరణంలో మన ఎసంబ్లీలో న్యాయం జరగాలి అని మనవి చేస్తూ శలవు తీసుకుంటున్నాను.

(శ్రీ) కె. వెంకటకృష్ణా రెడ్డి (నరసరావుపేట) :—అధ్యక్షా, దేశ పరిస్థితులను ప్రస్తుత సమాజ పరిస్థితులను సమ న్యాయంగా ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని వర్గాల ప్రజల మనస్తత్వాలను అర్థము చేసుకున్నప్పుడు ఈ సోషల్ వెల్ఫేర డిమాండు అనేది చాలా ముఖ్యంశముగా తీసుకోవలసిన విషయం. సోషల్ వెల్ఫేర మంత్రిగారు, రాజుగారు అందరితో చాల సోషల్‌గా ఉండే వ్యక్తి. కాని ఈ డిమాండు చూస్తూ ఉంటే ఆర్థిక మంత్రిగారు ముఖ్యమంత్రిగారు వీరితో అసలు సోషల్‌గా ఉంటున్నారా ? అనే అనుమానం మాత్రం కలుగుతోంది దేశం మొత్తంగా అన్ని ప్రాంతాలలో ఎక్కడ చూసినా ఏ రాజకీయపార్టీ చెప్పినా సమాజంలో అనాదిగా తక్కువ స్థాయిలో ఉన్నటువంటి, ఆర్థికంగా, నైతికంగా రాజకీయంగా తక్కువ స్థాయిలో ఉన్నటువంటి హరిజన, గిరిజన, బలహీన వర్గాల అందరికి కొంత ఆర్థిక పరిస్థితిని పెంచే కార్యక్రమాలను తీసుకోవాలి అని చెప్పుకోవడం కూడా అలవాటు అయిపోయింది. మనం బడ్జెట్ అనే దానిని దృష్టిలో ఉంచుకున్నప్పుడు రానున్న సంవత్సరంలో మనం ఏ విధంగా ఏయే శాఖలలో ఎంత ఖర్చు పెడతాము అనేదే ఒక ముఖ్యాంశం. అసలు పోయిన సంవత్సరంలో జరిగినటువంటి కార్యక్రమంలో అప్పుడు ఉన్నటు వంటి ప్రభుత్వాల ఏ విధమైనటువంటి కార్యక్రమాలు ఏ యే శాఖలలో ఎంత ఖర్చు చేశాము ఏ పొరబాట్లు జరిగినాయి అనేది కూడా మనం ఆలోచనలోనికి తీసుకొని ఇక్కడ చర్చించవలసిన ముఖ్యాంశంగా ప్రప్రథమంగా నేను ఈ సభ

ముందుకు తీసుకువస్తున్నాను. అ తేకాదు. ఏదైనా, ఇంతకుముందు ఉన్నటువంటి రాష్ట్ర ప్రభుత్వాలు సమాజంలో తక్కువ స్థాయిలో ఉన్నటువంటి వారిని దృష్టిలో ఉంచుకొని ఏదైనా కార్యక్రమాన్ని తీసుకున్నప్పుడు దానిని కాపాడవలసిన బాధ్యత ఈ ప్రభుత్వానికి ఉంది అని కూడా నేను వినయపూర్వకంగా మనవి చేస్తున్నాను ఆలాంటి ఆలోచన ఉన్నప్పుడు కొన్ని సంఘటనలు మీ ముందు ఉంచదలచుకున్నాను గుంటూరు జిల్లాలో వినుకొండ తాలూకాలో గంగుపల్లి తండా అనేటటువంటి ఒక లంబాడీ తండా ఉన్నది వారు అనేక సంవత్సరాలనుంచి 1969 నుంచి ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రభుత్వాలకు మాకు కొంత ఆర్థిక సహాయాన్ని ఇచ్చి మాకు దగ్గరలో ఉన్నటువంటి అడవిలో మాకు కొంత భూమిని మీరు ఇచ్చినట్లయితే మేము చక్కటి కార్యక్రమాన్ని చేసుకోడానికి మా ఆర్థిక పరిస్థితులు మెరుగుపరచుకోడానికి అస్కారం ఉంటుంది అనేక పర్యాయాలు ప్రభుత్వానికి మెమోరాండం సమర్పించుకుంటే ఆ నాడు ఉన్నటువంటి ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డిగారు ఒకసారి గుంటూరు జిల్లా వచ్చినపుడు వినుకొండ తాలూకాకు పోయి వారు ఒక చిన్న కార్యక్రమాన్ని ఆలోచన చేసి వారికి ఇవ్వాలి అని ఆదేశం ఇచ్చిన తరువాత, అక్కడ ఉన్న కలెక్టరుగారికి ఆదేశము ఇచ్చిన తరువాత, వెంగళరావుగారు ప్రభుత్వంలో మరొక పర్యాయము అప్పుడు ఉన్నటువంటి కలెక్టరుగారికి 1 1/2 ఎకరా ప్రకారం 161 కుటుంబాలకు ఇచ్చి అంటే ఈ 500 ఎకరాలలోనూ ఒకటిన్నర ఎకరా చొప్పున 161 కుటుంబాలకు ఇచ్చి ఏదైనా మిగిలితే దానిని తక్కిన వారికి ఇవ్వవలసిందని ఆదేశించడం జరిగింది. ఆ తరువాత వెంగళరావుగారు ముఖ్యమంత్రిగా వచ్చిన రోజులలో అక్కడ ఉన్నటువంటి నాగార్జునసాగరు కెనాలుకి నీళ్ళు విడిచే సమయంలో అక్కడికి పెరసనల్‌గా పోయి ఆయన చూసి దానిని గురించి ఒక క్యాబినెట్ డెసిషన్ కూడా తీసుకున్నారు మరి అక్కడ ఉన్నటువంటి లంబాడీలకు 161 మందికి వెంటనే భూమిని స్వాధీనం చేయలేదు దురదృష్టవశాత్తు ఈ ప్రభుత్వానికి అనేక పర్యాయాలు రిప్రెజెంటు చేసినాగాని ఇప్పటివరకు ఏవిధమైన ఏక్షను కూడా తీసుకోలేదు.మాపార్టీ మెంబర్లు ముఖ్యులుగా ఉన్నటువంటి బ్రహ్మానందరెడ్డిగారు 6-40 p. m
కూడా ఈమధ్య రివెన్యూ మంత్రిగారికికూడా ఉత్తరం వ్రాయడం జరిగింది. దానిని గురించి కాని ఏ విధమైన ఏక్షను తీసుకోలేదు.మీరు ఈసంవత్సరకాలంలో ఏవిధమైనటువంటి, హరిజన, గిరిజన వెనుకబడిన వర్గాలను ఉద్ధరించే కార్యక్రమాలు ఏమి చేస్తున్నారో, ఏవిధంగా ఆలోచిస్తున్నారో నాకు అర్థంకావటంలేదు. దీనికన్నా పెద్ద కార్యక్రమం ఒక జిల్లాలో ఏమీ ఉండదు 161 గిరిజనులకు సుమారు 10 సంవత్సరాలుగా వారు పెట్టుకున్నఅర్జీలు ప్రక్కకుపెట్టి మీరు ఏ కార్యక్రమం చేస్తున్నారో నాకు అర్థం కావడంలేదు. ఈ నాడు ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏ విధంగా ఏర్పడింది ? శ్రీమతి గాంధీ మీద ఉన్న ప్రేమతో, అభిమానంతో వేద ప్రజలు, సమాజంలో అనాదిగా అట్టడుగున ఉన్నవారు, వ్యక్తులను కూడా చూడకుండా, అనేకమంది వారికి సహకారంఇచ్చి వారి కొరకు పాటుబడిన వారిని కూడా ప్రక్కన పెట్టి, మిమ్మల్ని ఈ స్థానంలోకి తీసుకువస్తే కనీసం వారి ఆర్థిక

అభివృద్ధిని చూసి తీసుకొనే ఆలోచన చేస్తే శక్తిని కూడా పెట్టలేకపోతున్నారని నేను ఆరోపిస్తున్నాను. దానికి ఒక చిన్న సంఘటన మీ ముందు ఉంచుతాను. తాతపూడి గ్రామం నర్సరావుపేటకు దగ్గరలో, చిలకలూరిపేట ప్రక్కన ఉంది. ఆ గ్రామంలో సంబూరి ఐచ్చయ్య అనే పేద హరిజనుడు ఉన్నాడు. పేదవాడైనా, ఆర్థికంగా తక్కువ కులస్థుడైనా, తన వాళ్ళందరికి సహకారం ఇవ్వాలనే ఉద్దేశంతో పది మంది పెద్దలతో సహకారం పెట్టుకొని, ముందుకు పోతున్న వ్యక్తి. జిల్లా పరిషత్తులో ఒక మెంబరుగా కూడా చేశాడు. ఇలాంటి వాడు కొంత మంది స్నేహితులు కలిసి చెరువు పోరంబోకు 5 ఎకరాలు చేసుకుంటూంటే ఈ రోజున ఎవరైతే ఇందిరాగాంధీ పేరుతో ఆ ప్రాంతంలో మేము కూడా దేశ సేవ సమాజసేవ, సమాజంలో అట్టడుగున ఉన్నవారికి సేవ చేయడానికి ఈ రోజున కొత్తగా వచ్చేశాము అని చెప్పుకుంటున్న వాళ్ళు అతని స్థలం ఇవ్వకుండా చేస్తున్నారు. ప్రభుత్వంలో పలుకుబడి ఉపయోగిస్తున్నారు. ఇదా మీరు చేయవలసిన సేవ అని అడుగుతున్నాను. కావాలంటే ఎంక్వయిరీ చేసుకోండి. సిద్ధంగా ఉన్నాను కేంద్ర ప్రభుత్వం అనేక సహకారాన్ని ముఖ్యంగా 1970 తరువాత కొంత ఆర్థిక సహకారాన్ని ఇస్తున్నారు, రోజురోజు సమాజ పరిస్థితులు మారిపోతున్నాయి. ముఖ్యంగా వెస్టర్న్ కంట్రీస్ వైపు పరుగెడుతున్నాం. ముఖ్యంగా యువజనులు. దీనివల్ల ప్రేమలు అని ముఖ్యంగా చిన్నవాళ్ళలో అనేక ఇబ్బందులు కలిగి, అనేక కొందరపాటు చర్య వల్ల సమాజంలో ఈవిధమైనస్థాయికి దిగజారిపోతున్నాము. తద్వారా ఈ భూమి మీదకు కొంతమంది బిడ్డలు వస్తున్నారు అనే విషయం మనం చూడవలసివుంది. వాళ్లకు మన్నా ఫాస్టర్ కేర్ హోములు ప్రారంభిస్తే బాగుంటుంది. అటువంటివి బొంబాయిలో మద్రాసులో స్థాపించడం జరిగింది. అది చాలా ముఖ్యమైన విషయం. సమాజంలో ఈనాడు రోడ్డు మీద పోతుంటే అనేకమంది బాలబాలికలు తల్లితండ్రులు లేనివారిని చూస్తున్నాము వాళ్లను దృష్టిలో ఉంచుకొని సోషల్ వెల్ఫేర్ డిపార్టు మెంట్‌లో ఇలాంటి కార్యక్రమం తీసుకోవలసినటువంటి అవసరం ఉంది.

శ్రీ జి. మల్లిఖార్జునరావు (గురజాల).—అధ్యక్షా, నేను బడ్జెటులోనేచెప్పాను జిల్లాలలో ఉన్న ఈ సాంఘిక సంక్షేమ శాఖ కుంభకర్ణుడిలా నిద్రపోతున్నదో మేలుకొని ఉన్నదో కానీ ఈనాడు ఈ రెవిన్యూ డిపార్టుమెంట్‌కు ఇచ్చిన తరువాత హౌసు సైట్స్ చాలా త్వరగా అవుతున్నాయి. కానీ సాంఘిక సంక్షేమ శాఖ 10 సంవత్సరాల కిత్రం ఎక్విజీషన్‌కోసం పర్మిషన్లు పెట్టినా ఈ హౌసు సైట్సు ఇప్పటికికూడా అవి ఏని పూర్తిచేయలేదంటే చాలా విచారించవలసిన విషయం. 1971లోనా నియోజకవర్గంలో ముత్యాలంపాడు అనే గ్రామంలో మీకు ఇళ్లుకట్టిస్తాము అని చెప్పి ఒక్కొక్క హరిజనుడి దగ్గిర నుంచి రు.250 వసూలు చేశారు. 1978 వచ్చినా కూడా ఇంతవరకు కనీసం ఇళ్లు కట్టించకపోయినా ఆ డబ్బు తిరిగి ఇవ్వలేదు. నేను అన్ని డిపార్టుమెంట్సుకు వ్రాసాను ఈ డబ్బు ఏ డిపార్టుమెంట్ దగ్గిర ఉందోనని. దాదాపు 50 మంది

దగ్గిర వసూలు చేశారు ఏ డిపార్టుమెంటు మాకు తెలియదు అంటున్నారు. ఎవరు వసూలు చేశారో మరి? ఇదివరకు ఐ డి ఒ. వసూలు చేశాడు అని చెప్పారు గ్రామస్తులు, ఇంతవరకు తిరిగి ఇవ్వలేదు ఏటుగ్రిపాలెం అనే ఇంకో చిన్న గ్రామం ఉంది ఆ గ్రామంలో అ దరు సుగాలీలు ఉన్నారు. వారి ఒక్కొక్కరి దగ్గిర రు.250 వసూలు చేశారు ఇళ్లు కట్టిస్తాము అని ప్రభుత్వంవారు ఇళ్లు లేవు, డబ్బులేదు. కనీసం ఇళ్లు కట్టించకపోతే ఆ డబ్బు వడ్డీతో సహా తిరిగి ఇప్పించాలని కోరుతున్నారు. ఈ డిమాండులో హౌస్ సైట్సు ఇచ్చేందుకు 11కోట్ల రూపాయలు కేటాయించారు మా గుంటూరు జిల్లాలోనే ఈనాడు ఎక్విజిషన్ తయారయి డబ్బు చెల్లించడానికి ఎడ్వాన్సు పొజిషన్ తీసుకొన్న మొత్తం చూస్తే దాదాపు 50 లక్షల రూపాయలు ఉంది నా నియోజకవర్గంలో గురజాలలో దాదాపు 5 లక్షల రూపాయలు ఎడ్వాన్సు పొజిషన్ తీసుకొని ఉన్నారు ఈ డిమాండులోని 11 కోట్ల రూపాయలు జిల్లాలవారీగా విభజిస్తే గుంటూరు జిల్లాకు వచ్చేది ఎడ్వాన్సు పొజిషన్ తీసుకున్నవాటికి సరిపోదు. కాబట్టి కొత్తగా సైట్సు ఎక్వయిర్ చేయడానికి ప్రజలకు ఇవ్వడానికీ అవకాశం లేదు. ఈ వెనుకబడిన ప్రాంతాలలో ఉన్నటువంటి ఈ హరిజన, గిరిజనులకు ప్రత్యేకమైన ప్రియారిటీ ఇచ్చి ఎక్కువ మొత్తం కేటాయించినట్లయితే వారికి కొంతవరకు సౌకర్యం కలుగజేయగలరు గానీ ఇదే పద్ధతిలో చేస్తే మాత్రం వాస్తవ లాభం పొందే అవకాశం లేదు. టూరిజమ్‌కు సంబంధించినంతవరకు మన రాష్ట్రంలో సక్రమంగా పని చేయడం లేదు రు.450 కోట్ల ఖర్చుతో తయారుచేసిన నాగార్జునసాగర్ ప్రాజక్టు చూసినట్లయితే, నిజంగా ఇతర రాష్ట్రాలతో పోల్చిచూస్తే అక్కడ టూరిజమ్‌కు పనివచ్చే సౌకర్యం ఒక్కటి కూడా లేదు అంత పెద్ద ప్రాజక్టు, ప్రపంచం మొత్తంమీద వచ్చిచూసే ఏరియా నాగార్జునసాగర్ ఏరియా కాబట్టి టూరిజమ్ మంత్రిగారికి మనవిచేసేది ఏమంటే దానికి ఒక మాస్టర్ ప్లాన్ తయారుచేసి ఏవిధంగా చేస్తే అక్కడకు ఎక్కువమంది టూరిస్తులను ఆకర్షించే అవకాశం ఉంటుందో ఆలోచించి అక్కడ టూరిజమ్ డెవలప్ చేయాలి. అక్కడికి వచ్చే టూరిస్టులకు కనీసం ఒక ప్రాంతం నుంచి ఇంకో ప్రాంతానికి వెళ్లేందుకు బస్సు సౌకర్యం లేదు. అక్కడ కొన్ని కోచెస్ పెట్టి టూరిస్తులకు తక్కువ ఖర్చుతో సౌకర్యం కల్పించాలి. అక్కడ ఉన్న టూరిస్టు సెంటర్‌లో గదులకు అద్దె చాలా ఎక్కువగా ఉంది. ఒక్కొక్క గదికి 40 రూపాయలు వసూలు చేస్తున్నారు. టూరిస్తులు అంత అద్దె భరించడం చాలా కష్టం. అ దరు సామాన్య మానవులకు పనికివచ్చే విధంగా గదులు ఎక్కువ కట్టించి, అద్దె తగ్గించి సౌకర్యం కలిగించాలి. రాష్ట్రంలో టూరిజంకు ఎక్కువగా పబ్లిసిటీ ఇచ్చి ఎక్కువమందిని ఆకర్షించడానికి ఏర్పాట్లు చేయాలని కోరుతూ సెలవుతీసుకుంటున్నాను.

*శ్రీమతి వి.రుక్మిణీదేవి (సింగనమల) :—అధ్యక్షా, తమ ద్వారా సాంఘిక సంక్షేమ మంత్రిగారి దృష్టికి కొన్ని విషయాలు తెస్తున్నాను హరిజనుల అభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలు రూపొందించి అమలు

పడుస్తున్నాము అని ప్రభుత్వం చెబుతున్నది. కానీ ఈ అనుబంధాలన్నీ కూడా సరిగ్గా నిర్వర్తింపబడటలేదని అనుకోవలసివస్తున్నది. వాళ్లు చేసేది ఏమో గానీ ప్రభుత్వము విశేషమైన ప్రచారం జరపడంలోనే గ్రామాలలో హరిజనులు అంటే ఈర్ష్య, అసూయ, ద్వేషాలు ఎక్కువ అయిపోయాయి. ఇంతకు ముందు అస్పృశ్యత ఉంది కానీ ఇప్పుడు ఈ ఈర్ష్య, అసూయ, ద్వేషం చాలా విశృంఖలంగా సాగుతున్నది కాబట్టి ఈ ప్రచారం కంటే ముందు మీరు పనులు చేయడం అవసరం మీరు చేసే పనులు ఒక వైపే సాగుతున్నాయి. హరిజనులకు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నాము అంటున్నారు. కానీ హరిజనాభివృద్ధికి కార్యక్రమాలు నిర్వర్తించడమే కాదు సవర్ణహిందువుల మనస్తత్వంలో మార్పువచ్చే కార్యక్రమాలుకూడా అమలు పరిస్తేనే ఈహరిజన అభివృద్ధికొరకు ఏర్పాటుచేసే ఈకార్యక్రమాలన్నీ ఆయపర్యం కాగలవు. ఇంతకముందు అంటే దాదాపు 1960-65 ప్రాంతాల వరకు కూడా హరిజనదినోత్సవాలు ప్రతినెలా గ్రామాలలో జరుగుతూ ఉండేవి. ఈ ఉత్సవాలలో ఆ జిల్లాలో ఉండే కలక్టరు, ఇతర అధికారులు పాల్గొనడం—సామూహిక కార్యక్రమాలు నిర్వర్తించడం, సామూహిక భోజనాలు ఏర్పాటుచేయడం అనేవి జరుగుతూ ఉండేవి ఈ విధంగా చేయడంవల్ల సవర్ణ హిందువుల మనస్తత్వం మారే దానికి, హరిజనుల అభివృద్ధికి చేసే ఏ కార్యక్రమం అయినా సరే అది సరిగా నిర్వర్తింపబడుతూ ఉంటుంది. లేపోతే హరిజనులు అంటే ఒక విధమైన ఈర్ష్య, అసూయ, ద్వేషాలు తగ్గడము పోయి ఎక్కువ అయి హరిజనుల పాటికి హరిజనులు ఉండడం సవర్ణ హిందువుల పాటికి సవర్ణ హిందువులు ఉండడం వల్ల గ్రామాలలో లేనిపోని విధంగా కక్షలు రేపడం అవుతుంది కాబట్టి ఈ హరిజన దినోత్సవాలు లేకపోతే సవర్ణ హిందువుల మనస్తత్వంలో మార్పు రావడానికి ఏమయినా కార్యక్రమాలు ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. హరిజనులకు ఇచ్చే స్థలాల గురించి ఇంతకముందు బడ్జెటు మీటింగులో ఒకసారి చెప్పాను. విలేజి సైటును ఏర్పాటు చేయండి. చేసిన ఈ గ్రామ నిమిత్తములో హరిజనులకు, గిరిజనులకు, బలహీన వర్గాలకు—అందరకు ఇవ్వండి పోతే వారికే కాకుండా ఇండ్ల స్థలములు లేకుండ ఆర్థికముగ వెనుకబడిన ఈ ఇతర కులముల వారికి కూడ అక్కడ నామినల్ ప్రయిస్ నిర్ణయించి స్థలాలు ఇస్తే అంటరానితనం, అస్పృశ్యత అనేవి కొంతవరకు పోవడానికి వీలవుతుంది. అంతేకాదు, మనము చేసే కార్యక్రమాలతో హరిజనులు అంటరాని వారు అనేది పోవడానికి వీలవుతుంది హరిజనులకు ఇళ్ళ స్థలాలు ఇస్తున్నారు కాని ఇచ్చిన స్థలాలలో ఇళ్లు కట్టుకోడానికి వారంతా చాలా పేదరికములో ఉన్నారు. వారి స్థితి చాలా దుర్భరంగా ఉంది. అందుచేత ప్రభుత్వం రూరల్ హౌసింగు స్కీము ఒకటి ఏర్పాటుచేసి హరిజనులకు ఇళ్ళు కట్టించాలి, దానికి నగదు సబ్సిడీ. నగదు లోన్ ఇచ్చి ఆ లోన్‌ను వాయిదాలలో వసూలు చేస్తే హౌసింగు ప్రాబ్లమ్ కూడా పోతుంది. ఆ విధంగా చేయడం చాలా అవసరమని మనవి చేస్తున్నాను.

6-50 p m.

ఇకపోతే, హరిజనుల ఆర్థికాభివృద్ధికి గాను కార్పొరేషన్ను ఏర్పాటు చేశారు హరిజనులకు, గిరిజనులకు, వీకర్ సెక్షన్స్‌కు కార్పొరేషన్ను ఏర్పాటు చేశారు. కాని కార్పొరేషన్ను ఇచ్చేది 20 శాతం మాత్రమే మిగితాది ఎవరు ఇవ్వాలి? బ్యాంకులు ఇస్తాయి, సహాయం చేస్తాయంటే చేయడం లేదు. గ్రామాలలో హరిజనులు గాని, గిరిజనులు గాని, వీకర్ సెక్షన్స్ వారు గాని బ్యాంకుల వారిని లోన్స్ అడిగితే మేము ఇచ్చేది లేదంటున్నారు అయ్యా ప్రభుత్వం మాకు ఏర్పాటు చేసినది కదా, బ్యాంకుల సహాయం ఉండాలి, మీరు ఇవ్వకపోతే ఎలాగ అని అడిగితే, మీ ప్రభుత్వం ఎవరయ్యా మాకు చెప్పడానికి, మీ ప్రభుత్వం ఏమయినా మా బ్యాంకులలో డబ్బు తెచ్చి పెట్టిందా మా ఇష్టం అంటున్నారు మరి మీరు ఎండుకు గ్రామాలలో బ్యాంకులు పెట్టినారు అంటే మీ గ్రామము మేము దత్తత తీసుకోలేదు అంటున్నారు. దత్తత తీసుకొని చేయండి అంటే ఏమి చేసేది లేదు అంటున్నారు అట్లైతే ఇంక మీరు ఎందుకు ఉన్నారని అడిగితే మా యిష్టం, మీ రెవరయ్యా అడిగేది నేను వండుకొని నిద్ర పోతాను, నాకు నెలకు రెండు వేల రూపాయలు జీతము వస్తుంది అంటాడు ఆ ఏజంటు, ఈ పరిస్థితులలో బ్యాంకులు ఉన్నాయి. గ్రామాలలో బ్యాంకులు పెట్టారు. ఎందుకు, ఏమిటిది—ఊరికే చూడడానికి ఉన్నాయి బ్యాంకులు. పోతే వారికి ఇరిగేషన్, రూరల్ డెవలప్ మెంటు స్కీము అనేది గాని, స్మాల్ ఫార్మర్స్ స్కీము అనేది గాని—ఏమి పెట్టినా బ్యాంకుల సహాయము లేనిదే ఏదీ కాదు బ్యాంకుల దగ్గర మండి ప్రభుత్వమే డబ్బు తీసుకొని ఆ డబ్బును హరిజనులకు, గిరిజనులకు, వీకర్ సెక్షన్స్‌కు అప్పుల క్రింద ఇచ్చి వాయిదాల మీద వసూలు చేయాలి. వసూలు చేయలేక పోతే, రెవెన్యూ వారికి ఇచ్చి వసూలు చేయించాలి. అప్పుడే ప్రభుత్వం తలపెట్టిన కార్యక్రమాలు ఏవయినా అమలు జరగడానికి వీలవుతుంది.

Old Age Pensions చాలా మిస్‌యూజ్ అవుతున్నాయని, చాలా గందర గోళముగా ఉంటున్నాయని నేను ఇంతకు ముందు చెప్పాను. ఇప్పుడు ఇంకొక కొత్త గందరగోళం ఏర్పడింది. గ్రామాలలో ఉండే వృద్ధులకు పెన్షన్స్ మని యార్డరు చేస్తారు ఈ మనియార్డర్సును పోస్టిల్ రన్నర్స్ తినేస్తున్నారు. ఆ వృద్ధులకు చదువు రాదు, బొటనవేలు గుర్తు వేస్తారు. గ్రామాలలో ఉండే పెద్దలను కూడగట్టుకొని యీ postal Runners తినేస్తున్నారు. ఈ ఓల్డు ఏజ్ పెన్షన్స్ మిస్‌యూజ్ అవుతున్నవి. అసలు అవసరమైన వారికి ఈ సహాయం అందడం లేదు. అన్ని వున్న ధనికులకు, భూస్వాములకు అందుతున్నది. అందు వల్ల ప్రతి జిల్లాలోను ఒక ఓల్డు ఏజ్ హోమ్ పెట్టాలి. దిక్కూ మొక్కు లేని వృద్ధులను, నిరాశ్రయులను అందులో చేర్చుకుంటే వారికి సహాయం చేసినట్లు అవుతుంది. కాబట్టి ఆ విధంగా చేయడం మంచిది. మా అనంతపురం మిషనరీస్ ఒక ఓల్డు ఏజ్ హోమ్ నడుపుతున్నారు. దానిని చాలా చక్కగా నడుపుతున్నారు. ఆ విధంగా ప్రభుత్వం కనీసం జిల్లాకు ఒక ఓల్డు ఏజ్ హోమ్ నడిపితే బాగుంటుంది. ఆ విధంగా చేయవలసిన అవసరం ఎంతయినా ఉంది.

హాస్టల్స్ గురించి ప్రతి ఒక్కరూ చెప్పారు. క్రమశిక్షణ పిల్లలలో లేదని ప్రతి ఒక్కరూ చెప్పారు. ప్రియివేటు హాస్టల్సు ఉండేటప్పుడే క్రమశిక్షణ ఉండేదేమో! అప్పుడు చదువు మీద శ్రద్ధ కలిగి వారు యేదో వొక ఆక్టివిటీ ద్వారా హాస్టల్సును నడపడం ఒక డ్యూటీగా ఈ అభివృద్ధి కార్యక్రమం చేయాలనే మనస్తత్వముతో అప్పుడు హాస్టల్సు నడిపేవారు. అప్పుడే మంచి రిజల్టు వచ్చేసి, క్రమశిక్షణ కూడా ఉండేది. ఇప్పుడు ప్రభుత్వమే హాస్టల్సు పెట్టింది మన బందిల దొడ్లలో పశువులూ ఉంటాయి—అలాగ ఉంటున్నారు ఇందులో ఉన్న వారు అన్న మాట. వారిలో క్రమశిక్షణ లేదు. ఈనాడు విద్యార్థులలో క్రమశిక్షణ లోపిస్తే రేపు ఏమవుతుంది? అల్లకల్లోలం అవుతుంది ఈనాటి విద్యార్థులే రేపటి పౌరులు ఈ రేపటి పౌరులే దేశాన్ని, భవిష్యత్తును తీర్చిదిద్దవలసిన వారు, క్రమశిక్షణలోపిస్తే వారి భవిష్యత్తులో ఎలా ఉంటుందో అర్థం కావడం లేదు కాబట్టి ఈ హాస్టల్సును సక్రమమైన పద్ధతిలో నడపాలి. వార్డెన్సు ఉన్నారు ఎందుకు, వారు ఎప్పుడో ఒకసారి వచ్చి చూస్తారు. వారికి కావలసిన ఉప్పు, పప్పులు తీసుకొని పోవడానికి మాత్రమే వార్డెన్సు వస్తున్నారు కాని పిల్లల భవిష్యత్తును చూడడానికి, క్రమశిక్షణను చూడడానికి, విద్యాభివృద్ధికి దోహదం చేయడానికి వారు హాస్టల్సులో ఉండడం లేదు ప్రభుత్వం హాస్టల్సులో వార్డెన్సును ఫుల్ టైమ్-24 గంటలూ ఉండేలా పెట్టాలి. వార్డెన్సు లేనప్పుడు సెకండ్ పోలకుపోయే పిల్లలు ఉన్నారు వాచ్ మెన్‌లను పెడతామని అంటున్నారు వారు ఏమి చేయడానికి—వాచ్ మెన్‌లు అనవసరం. ఆరు గంటలో, ఎనిమిది గంటలో డ్యూటీ పెట్టి 24 గంటలూ వార్డెన్సు ఉండేలా చూడండి. అలా అయితే డిసిప్లిన్ మెయిన్‌టెయిన్ చేయడానికి వీలవుతుంది, ఆ పిల్లల బాగోగులు చూడడానికి వీలవుతుంది.

మిగతా జిల్లా పరిషత్తుల సంగతి ఏమో గాని మా అనంతపురం జిల్లా పరిషత్తులో మాత్రము యస్.సి. యస్.టి లకు రిజర్వు చేసిన యస్.జి అసిస్టెంట్సు, యల్.డిఅసిస్టెంట్సు, తెలుగు పండిట్స్ పోస్టును అన్ని ఫిలప్ కావడం లేదు అన్నీ అలాగే ఉండి పోయాయి, ఎందుకు ఫిలప్ చేయలేదు అంటే క్వాలిఫైయింగు అయిన కేండిడేట్స్ దొరకడం లేదు అంటున్నారు. 8 యస్.జి అసిస్టెంట్స్ పోస్టులు, 27 యల్.టి అసిస్టెంట్సు పోస్టులు, తెలుగు పండిట్స్ పోస్టులు ఫిలప్ చేయలేదు. క్వాలిఫైడ్ క్యాండిడేట్స్ దొరకడం లేదు అంటున్నారు. మన హాస్టల్సులో వార్డెన్సుగా నియమింపబడిన యస్.జి యల్.టి అసిస్టెంట్సు పిల్లలకు చదువు సంధ్యలు గాని, క్రమశిక్షణగాని చెప్పడం లేదు అందుచేత వీరినందరిని ఆ పోస్టులలోకి డైవర్టు చేయండి. అలా చేస్తే ఆ పోస్టులు ఫిలప్ అవుతాయి. బి. ఏ. పాసయిన, యమ్. ఎ పాసయిన, ఫెయిలయిన హరిజన యువకులు నిరుద్యోగులుగా చాలా మంది ఉన్నారు. వీరిని హాస్టల్సులో వార్డెన్స్‌గా వేయండి. స్కూల్సుకి అయితే క్వాలిఫైడ్ వారు ఉండాలి గాని హాస్టల్సుకు ఎందుకు, ఇలా చేస్తే హరిజనులలో నిరుద్యోగ సమస్యను తీర్చడానికి కూడా వీలవుతుంది. అందుచేత ఈ విధంగా చేయవలసినదిగా కోరుతున్నాను.

ఉమెన్ వెల్ఫేర్ గురించి ఒక విషయం చెప్పాలి. హరిజనుల ఓట్లతో, ఆడవారి ఓట్లతో ఈ ఇందిరా కాంగ్రెసు ఈనాడు అధికారంలో ఉంది. అలా వేసిన ఆడవారు నూటికి తొంభై మంది ఉన్నారు. హరిజనులు మాత్రం బైటికి చెప్పి ఓట్లు వేశారు కాని ఆడవారు చెప్పకుండా వేశారు. మరి ఏదో వారిని ఉద్ధరిస్తారని వేస్తే ఈ గవర్నమెంటు చేస్తున్నది ఏమిటి? ఆడవారి ఓట్లతో ఈనాడు అధికారములోకి వచ్చిన ఈ ఇందిరా కాంగ్రెసు ప్రభుత్వము ఆడవారి సంక్షేమానికి బడ్జెట్ లో ఇంత తక్కువ మొత్తాన్ని కేటాయించడం- ఇంతకంటే శోచనీయమైన పరిస్థితి లేదన్న మాట జనసంఖ్యలో 7-00 p m చూస్తే సగంమంది ఉన్నారు. ఓటర్స్‌లో చూస్తే సగం మంది ఓటర్స్ స్త్రీలు ఉన్నారు నూటికి 90 మంది మీకు ఓటు చేస్తే ఈ ప్రభుత్వం స్త్రీ సంక్షేమ శాఖ మీద చిన్న చూపు చూస్తే యింతకంటే శోచనీయమైన విషయం లేదు ఈనాడు రు. 84 లక్షలు బడ్జెట్టులో కేటాయించారంటే దేనికి సరిపోతుంది? ఉద్యోగస్థుల జీతాలకు సరిపోతుందా? స్త్రీల అభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి సరిపోతుందా? స్త్రీల వభిసృద్ధి చేస్తావని ప్రభుత్వానికి నమ్మకం ఉన్నదేమోకాని నాకు మాత్రం నమ్మకం లేదు.

మహిళా సంక్షేమ శాఖ గురించి చెప్పాలి ఇందిరా కాంగ్రెస్ ప్రభుత్వం ఎంత చిన్నచూపు చూస్తున్నదో ఒకే ఒక్క విషయం చెపుతాను. జిల్లా స్త్రీ సంక్షేమ శాఖాధికారులులకు జీపులు యిచ్చారు. కొన్ని జిల్లాలలో ఇవ్వలేదు. మా జిల్లాలో జీప్ యిచ్చి ఉంటే స్త్రీ సంక్షేమ అధికారి ఆఫీస్ ముందు ఆ జీప్ కదలక మెదలక వున్నది. ఎండకు ఎండతూ, వానకు తడస్తూ ఆ జీప్ పడి వున్నది, మేము యిచ్చామంటే యిచ్చాము అన్నారు? ఆ జీపులు దేనికి? ఎందుకు అటువంటి అలంకారమైన జీపులు? అనవసరం. ఆ జీపులు తీసుకొని పొండి. మీకు ఓటు చేసి మిమ్ములను ప్రభుత్వానికి తెచ్చినందుకైనా ప్రతి జిల్లాలో మహిళా సంక్షేమ అధికారికి మంచి కండిషన్‌లో ఉండే జీపు యివ్వండి జిల్లాలో ఉండే స్త్రీల అభివృద్ధి కార్యక్రమాలు చూడడానికి, సర్వేచేయించడానికి, వారి శాగా గులను చూడడానికి ఆ జిల్లా సంక్షేమాధికారికి ఫుల్ కండిషన్‌లో ఉండే జీప్ యివ్వండి. పనికిరాని జీప్స్ యిచ్చి యిబ్బందుల పాలు చేయవద్దని కోరుతున్నాను. ఇంటర్ నేషనల్ వుమెన్ ఇయర్‌లో కార్పొరేషన్ పెట్టారు స్త్రీల యొక్క అభివృద్ధి కొరకు, గ్రామీణ స్త్రీల యొక్క కుటీర పరిశ్రమల అభివృద్ధికిగాను స్త్రీ సంక్షేమ శాఖవారు పెట్టారు. ఇది ఉన్నదో, నిద్రపోతున్నదో ఊడిపోతున్నదో, ఏమైందో కూడ తెలియదు. స్త్రీల అభివృద్ధి కొరకు కుటీర పరిశ్రమల కొరకు, వారి ఆర్థికాభివృద్ధి కొరకు కార్పొరేషన్ ఏమి చేస్తున్నదో మాకు తెలుపవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. ఈ సర్వీస్ హోమ్స్‌లో Gazetted ఎల్ టి టీచర్స్ ఉన్నారు వారికి ప్రమోషన్స్ ఏమి ఉండడం లేదు. 20 ఏళ్లు ఉన్నా వారికి ప్రమోషన్ లేదు సమితి ముఖ్య సేవికులు, సమితి ముఖ్యసేవికులు యీ Gazetted L T, Teachers ది ఒకే Cader. ముఖ్య సేవికులు ప్రమోషన్సు వస్తున్నవి కాని యీ L.T Teachers ప్రమోషన్సు రావడములేదు. పైగా M S. under Graduates గతసారి నేను చెప్పినప్పుడు వుమెన్

వెల్ఫేర్ మినిస్టరుగారు చెప్పారు. ఈ రూల్స్ ఏవో సమన్వయ పరచడానికి చూస్తున్నాము ప్రమోషన్ విషయంలో అని. అది ఏమైనది? ఆ రూల్స్ సమన్వయపరుస్తున్నారా? ప్రమోషన్స్ వస్తూ ఉన్నవా? లేదా? అది కూడ స్త్రీ సంక్షేమ శాఖ మంత్రిగారు చెప్పవలసిన బాధ్యత వున్నది. అంతర్జాతీయ బాలల సంవత్సరం అంతర్జాతీయ బాలల సంవత్సరానికి ఈ సంవత్సరం రు. 25 లక్షలు, ఇచ్చాము. వచ్చే సంవత్సరం రు. 25 లక్షలు యిస్తాము అంటున్నారు ఈ నాటి బాలలే రేపటి పౌరులు అవుతూ ఉన్నారు వారి ఆరోగ్యాభివృద్ధికి, వారి విద్యాభివృద్ధికి ఏమి చర్యలు తీసుకుంటున్నారో తెలపరచలేదు. ఏమి చర్యలు తీసుకుంటున్నారు? గ్రామాలలో బాలవాడీలు పెడుతున్నాము, బాల విహారాలు పెడుతున్నాము చిల్డ్రన్ హోమ్స్ పెడుతున్నాము అన్నారు. ఏమి పెడుతున్నారు? బాల విహారాలు సరిగా నడుస్తున్నాయా? బాలవాడీలు సరిగా జరుగుతున్నాయా? గ్రామీణ వ్యవసాయ కార్మిక స్త్రీలు ఉండే ప్రదేశంలో ప్రతి ప్రదేశంలో క్రెచిస్ పెట్టాలి వారు పనులకు పోయినప్పుడు వారి పిల్లలను దానిలో వదిలిపెడితే ఆ పిల్లలను చూసుకునేందుకు క్రెచిస్ ఏర్పాటు చేయండి అంతర్జాతీయ బాలల సంవత్సరంలో అయినా ఏర్పాటు చేసి బాలవాడీలు, బాలవిహార్ లు అన్నీ సరైన పద్ధతిలో క్రమశిక్షణగా నడిపేటట్లుగా చేయవలసిందని కోరుతూ ఈ సమయం యిచ్చినందుకు మీకు నా అభినందనలు తెలుపుతూ విరమిస్తున్నాను

శ్రీ కె. వి. ఆర్. ఎస్ పద్మనాభరాజు —అధ్యక్షా, సోషల్ వెల్ఫేర్ డిమాండ్ మీద సుమారు 25 మంది గౌరవ సభ్యులు పాల్గొన్నారు వారి అభిప్రాయాలకు, మంచి సలహాలను గ్రామాలలో ఉన్న పట్టణాలలో ఉన్న పరిస్థితులు చాల విపులంగా ఎక్స్‌ప్లెయిన్ చేశారు. సర్దారు గౌతు లచ్చన్నగారు, ప్రతి పక్ష నాయకులు డిమాండ్‌ను ప్రారంభిస్తూ మాట్లాడారు, గత సెప్టెంబరు నెలలో కూడ వారి ఈ డిమాండ్‌పై చర్చ ప్రారంభించారు ఈ సంవత్సరం కూడ వారే ఈ డిమాండ్‌పై చర్చ ప్రారంభించడం చాల సంతోషం వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం బడ్జెట్ తగ్గిపోయింది అని చెప్పారు. నేను వారికి మనవి చేస్తున్నాను. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం బడ్జెట్ ఇంక్రీజ్ అయింది గాని తగ్గిపోలేదు. చాలమంది గౌరవసభ్యులు మాట్లాడుతూ యిళ్ళ స్థలాల విషయంలోగాని, హాస్టల్స్ విషయంలోగాని విద్యార్థుల స్కాలర్ షిప్స్ విషయాలు, యిటువంటి ప్రధాన సమస్యల మీద వారికి ఉన్న పరిస్థితులన్నిటినీ వివరీకరించారు. ఈ హరిజన్ బడ్జెట్ గురించి కేటాయించినది. రివైజ్డ్ ఎస్టిమేట్‌లో 32 కోట్ల 78 లక్షల రూపాయలు పెంచడం జరిగింది. గత సంవత్సరం బడ్జెట్ కంటె ఈ సంవత్సరం 4 కోట్ల 48 లక్షల రూపాయలు అదనంగా కేటాయించడం జరిగింది. 1979–80 సంవత్సరానికి కూడా దాదాపు 9 కోట్ల రూపాయలు కేటాయించడం అయినది 77–78 బడ్జెట్ కన్న అదనంగా 18 కోట్ల రూపాయలు. సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు దాదాపు 18 కోట్ల రూపాయలు పెచ్చుగా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఆర్థిక సంవత్సరంలో ఈ హాస్టల్స్‌కు 2 కోట్ల 18 లక్షల రూపాయలు, స్కాలర్ షిప్స్‌కు

78 లక్షల 28 వేల రూపాయలు, ఒకటి రెండు తరగతుల స్కాలర్‌షిప్స్ కొరకు 75 లక్షల రూపాయలు ఈ బడ్జెట్‌లో కేటాయించారు ఓల్డ్ ఏజ్ పెన్షన్స్, మీద చాలా మంది చెప్పారు 75 లక్షల రూపాయలు ఓల్డ్ ఏజ్ పెన్షన్స్‌కు. మొత్తం 81 లక్షల రూపాయల వరకు దీనికి ఈ మధ్యనే కేటాయించడం జరిగింది. అనాథ శరణాలయాలకు రు. 61 లక్షలు అదనంగా కేటాయించడం జరిగింది. 1978-79 సంవత్సరం కంటె 6 కోట్ల రూపాయలు ఈ సంవత్సరం కేటాయించబడింది. ఇందులో స్కాలర్‌షిప్స్‌కు ఒక కోటి 23 లక్షల రూపాయలు ఇళ్ళ స్థలాలు, గృహ నిర్మాణ పథకం గురించి రు. 9,70,000 లు అదనంగా కేటాయించబడింది. రాష్ట్ర జనాభాలో సగం కంటె ఎక్కువ మంది హరిజనులు, గిరిజనులు వెనుకబడిన తరగతుల వారు ఉన్నారు నిజము ఉన్నా 7-10 p. m. బలహీన వర్గాల అభివృద్ధికి ఇంకను చేయవలసినటువంటిది చాలా ఉన్నది దీనితో సరిపోతుంది అని ప్రభుత్వం కూడా సంతృప్తి పడడంలేదు ఇంకా చాలను ఇవ్వాళ ఉన్న ఆర్థిక పరిస్థితుల బట్టి ఈ ప్రభుత్వం ఈ బడ్జెట్ కేటాయింపులు చేసినది. భవిష్యత్‌లో కూడ ఇంకా అదనంగా కేటాయించాలనే ఆశతో వున్నది గాని ఉన్నటువంటి ఈ బడ్జెట్ ఫిగర్స్ ప్రకారం ఇదే సరిపోతుంది అని మేము కూడా అనుకోవడంలేదని మనవి చేస్తున్నాను ఈ సంవత్సరం ప్రత్యేక ఉపాధికల్పనా కార్యక్రమాలను గురించి ఒక స్కీమ్ తీసుకోవాలని ప్రభుత్వం అనుకోవడం జరిగింది ఆ పథకం క్రింద 18 కార్యక్రమాలు చేయబడ్డాయి. దీనికోసం ప్రత్యేకంగా గ్రాంట్ చేసి 9 కోట్ల రూపాయలు ఆర్థిక సహాయం, అభ్యుదయ శాఖలకు ఒక కోటి 21 లక్షల రూపాయలు సమకూరుస్తున్నాము ఈ సంవత్సరం 17 వేల మందికి ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వం అనుకుంటున్నది. ఇప్పుడు రు. 12,85,00,000 లు సమీకరించడం జరిగింది 1,272 మంది అభ్యర్థులను వివిధ కార్యక్రమాలలో చేర్చుకోవడం జరిగింది. వచ్చే సంవత్సరం 70 షెడ్యూల్డ్ కాస్ట్ హాస్టల్స్ పెట్టాలని ఈ బడ్జెట్‌లో ప్రొవిజన్ చూపించాము 100 బాక్‌వర్డ్ క్లాస్ హాస్టల్స్ పెట్టాలని ఈ బడ్జెట్‌లో ప్రొవిజన్ చూపించాము 22 షెడ్యూల్డు ట్రైబ్స్ హాస్టల్స్ పెట్టాలని, 10 ఫిషర్‌మెన్ స్కూల్స్ పెట్టాలని, 8 ఆశ్రమ స్కూల్స్ ఏజెన్సీ ప్రాంతాలలో పెట్టాలని అనుకుంటున్నాము ఈ వర్తమాన సంవత్సరంలో 1822 ఎస్. సి. హాస్టల్స్‌లో 96,498 విద్యార్థులకు, 378 బి.సి. హాస్టల్స్‌లో 31,665, ఆశ్రమ స్కూల్స్‌లో 27,226, ఎస్.టి హాస్టల్స్‌లో 300 విద్యార్థులకు ప్రవేశం కల్పించడం అయింది భవిష్యత్ సంవత్సరాలలో కూడ హాస్టల్స్ స్ట్రెంగ్తు ఇంక్రీజ్ చేయడంతో ఇంకా ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు చదువుకోడానికి అవకాశాలు ఉంటాయనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం సంకల్పిస్తున్నది.

అధ్యక్షా, విద్య విషయంలో మనం ఎంత ఖర్చు పెడుతున్నప్పటికి-ఈ సందర్భంలో డ్రాపౌట్స్ గురించి కూడా దృష్టిలోకి తీసుకోవలసివున్నది. 1977-78లో ప్రాథమిక తరగతులలో విద్యార్థుల సంఖ్య 2,93,580 వున్నది. ఇందులో 1,18,916 బాలికల సంఖ్య పదవతరగతి విద్యార్థులసంఖ్య 15,09,084,

ఇందులో అయిదు పర్సెంటు వరకు డాక్యుమెంట్స్ వున్నారు. ఈ డాక్యుమెంట్స్ వలన కొంత నిరుత్సాహం కలుగుతున్నప్పటికి, ఒకటి రెండు తరగతులకు ఇన్‌సెంటివ్ క్రింద స్కాలర్‌షిప్స్ ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది.

అదే విధంగా టెక్స్ట్ బుక్స్ గురించి సభ్యులు ప్రశ్నల సమయంలో ప్రస్తావించారు నేను అప్పుడు చెప్పాను గత సంవత్సరం అనుభవం ఏ విధంగా ఉన్నప్పటికి, వచ్చే సంవత్సరానికి సంబంధించి ఆ విధంగా జరగకూడదని ఈ జనవరి నుంచే మేము పనిని ప్రారంభించి—ఈ షెడ్యూల్డు కాస్టు, షెడ్యూల్డు ట్రైబ్స్‌కు సంబంధించి—అప్పుడే డెలివరీ తీసుకోవడం జరిగింది. రేపు 15 మీటింగు పెడుతున్నాం వచ్చే సంవత్సరం మాత్రం ఇటువంటి చిక్కు ఉండదని నేను మనవిచేస్తున్నాను

ఇంకొక ప్రధానమైన నిర్ణయం కూడా తీసుకున్నాం జి. ఒ ఎం. ఎస్ 2041, రెవిన్యూ 12-7-79 ప్రకారం దేవాలయ భూములలో 50 పర్సెంట్ మించకుండా షెడ్యూల్డుకాస్టు షెడ్యూల్డు ట్రైబ్స్, బాక్‌వర్డ్ క్లాసెస్ వారికి కౌలుకు ఇవ్వమని ఒక నిర్ణయం తీసుకుని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆ విధంగా చేసినప్పుడు వ్యవసాయికంగా కూడా ఈవర్గాలవారు ముందుకు రావడానికి అవకాశముంటుందని ప్రభుత్వం ఇటువంటి ప్రధానమైన నిర్ణయం తీసుకున్నదని మీకు తెలియజేయడానికి నేను సంతోషిస్తున్నాను.

బాండెడ్ లేబర్ విషయంలో ఈ హౌస్‌లో ఒకటి రెండు సార్లు నేను కొశ్చన్స్ సైములో ఆన్సర్ చేశాను మనరాష్ట్రంలో 10,512 మంది బాండెడ్ లేబర్ నుంచి విడుదల చేయబడ్డారు అందులో 7204 మందికి పునరావాసం కల్పించబడింది. దీనికి సంబంధించిన 82 లక్షలు కేటాయించడం కూడా జరిగింది ప్రభుత్వం ఈ విషయంలో అశ్రద్ధతో పనిచేస్తున్నదని మనవిచేస్తున్నాను దీనిని ఇంకా పెంచడానికి ప్రయత్నిస్తున్నాం, మెదక్, కరీంనగర్, రంగారెడ్డి జిల్లాలలో యీ పథకం కింద మాచింగ్ గ్రాంటు ఇవ్వడం జరిగింది. కేంద్రం దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వానికి కొంత గ్రాంటు రిలీజ్ చేయడం జరిగింది.

తరువాత ఈ మూడు కార్పొరేషన్స్ కూడా చాలా శ్రద్ధగా పని చేస్తున్నవని నేను తమకు మనవిజేస్తున్నాను గిరిజన కార్పొరేషన్ గాని, షెడ్యూలు కులాల కార్పొరేషన్‌గాని, వెనుకబడినతరగతుల కార్పొరేషన్‌గాని, ఈ సంస్థల నుండి అయిదు వేల రు. లకు మించకుండా మార్జిన్ మనీ ఇవ్వాలోతున్నాం. అయిదువేల కంటే హెచ్చుగా ఇవ్వాలని చాలామంది సభ్యులు చెప్పినప్పటికి, అంతకంటేమొత్తాన్ని పెంచి తక్కువ మందికి ఇవ్వడంకంటే, హెచ్చుమందికి ఉపయోగపడాలనే ఉద్దేశంతో అయిదువేలకు మించకుండా ఉండాలని ఒక నిర్ణయం తీసుకున్నాం. దీనివలన ఆఖరు 81 వేల మందికి 30 కోట్ల 65 లక్షల రు ల వరకు ఇప్పటివరకు మంజూరు చేయడం జరిగింది. అదేవిధంగా బి సి కార్పొరేషన్ 1,40,640 మందికి 28 కోట్ల 30 లక్షలు మంజూరు చేసింది, షెడ్యూలు ట్రైబ్స్ కార్పొరేషన్ నుంచి 14,496 మందికి

2 కోట్ల 80 లక్షలు పథకానికి మంజూరు చేసింది. ఈ విధంగా యీ మూడు కార్పొరేషన్ను నుండి ఆర్థిక సహాయం చేస్తూ అయా తరగతుల వారు ముందుకు రావడానికిగాను యీ ప్రభుత్వం కృషి చేస్తున్నదని మనవి చేస్తున్నాను. ప్రత్యేకంగా, షెడ్యూల్డు కైబ్రస్ కార్పొరేషన్ వారు 4 పర్సెంట్ చొప్పున తాము తీసుకుని, ఆర్థిక సహాయం పొందిన వారిను డి 4 పర్సెంట్ మాత్రమే వసూలు చేస్తున్నారు. ఇది చాలా ముఖ్యమైన నిర్ణయం ఇది వారికి చాలా వరకు ఉపయోగపడి, ముందుకు రావడానికి అవకాశం కలుగ చేస్తుందని మనవి చేస్తున్నాను.

ఇంక, హరిజనుల సమస్యల గురించి ప్రతిపక్ష నాయకులు లచ్చన్నగారు చెప్పారు ప్రొటెక్షన్స్ అఫ్ సివిల్ రైట్స్ యితర విషయాలకు సంబంధించి మూడు లెజిస్లేచర్ కమిటీలు ఏర్పడివున్నవి వాగు ఎప్పటికప్పుడు అన్ని విషయాలనూ పరిశీలిస్తున్నారు. బాక్వర్డ్ క్లాసెస్‌కు సంబంధించి యీ సంవత్సరం ఒక కాన్ఫరెన్స్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం చాలా ఆతృతతో వుంది. దానికి సంబంధించి ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది ప్రతిపక్ష నాయకులతో కూడ మాట్లాడి, అన్ని జిల్లాలప్రాతినిధ్యంతో, అన్ని పార్టీస్‌కు చెందిన ఒక కాన్ఫరెన్స్ ఏర్పాటు చేయడానికి, వారందరితో మాట్లాడి ఒక డేట్ నిర్ణయిస్తాం. 7-20 p. m.

'78-79లో ప్లాన్‌లోను, నాన్-ప్లాన్‌లోను ఏడు కోట్లు కేటాయించడం జరిగింది వచ్చే సంవత్సరానికి 7 కోట్ల 57 లక్షల 58 వేలు కేటాయించడం జరిగింది. అలాగే, లచ్చన్నగారు ప్లాన్‌లో తగ్గింది అన్నారు. అది సరి కాదు మొత్తం మీద అయిదులక్షల రు.లు పెరిగిందని మనవిచేస్తున్నాను. స్కాలర్‌షిప్స్ ఇతర విషయాలకు సంబంధించి కాకినాడలో ఇవ్వలేదన్నారు లచ్చన్నగారు. గత సంవత్సరం ఇచ్చాము. ఈ సంవత్సరానికి సంబంధించి ఇంకా రెన్యూవల్స్ కాలేదు. ఆ విషయం నేను ఎగ్జామిన్ చెయిస్తాను, అక్కడ అది జరగడానికి ప్రయత్నం చేస్తాను.

ఎకనమికల్లీ బాక్వర్డ్ క్లాసెస్ గురించి కూడా వారి అభివృద్ధి యీ ప్రభుత్వం అనేక స్కీమ్సు వేసి అమలు జరుపుతున్నది 49 లక్షల వారి ఎంప్లాయ్‌మెంటు స్కీమ్సు గురించి కేటాయించడం జరిగింది. అదేవిధంగా ఆర్థికసహాయం, ఇళ్ళస్థలాలు కేటాయించే కార్యక్రమం కూడా జరుగుతున్నది. బలహీనవర్గాలకు గృహనిర్మాణం నిమిత్తం రెండు వేల రు. లు ఇవ్వాలని ప్రతిపక్ష నాయకులు, ఇతర సభ్యులు చెప్పారు. మన రాష్ట్రి ఆర్థిక పరిస్థితి కూడా తమరు ఆలోచించాలి. అయితే ముఖ్యమంత్రిగారు తమ పర్యటన అనంతరం అర్బన్ ఏరియాస్‌లోగాని, రూరల్ ఏరియాస్‌లోగాని, ఎల్.ఐ.సి ద్వారా హడ్కో ద్వారా యిటువంటి కార్యక్రమం తీసుకోవాలని అనుకుంటున్నది ప్రభుత్వం. 11 లక్షల ఇళ్ళస్థలాలు ఇచ్చాము వారికి చాలాచోట్ల ఇవ్వలేదన్నారు సభ్యులు అని ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తే ఎగ్జామిన్‌చేయిస్తాను. ఈ కార్యక్రమం చురుగ్గా అమలు జరపడం కొరకు డైరెక్టరు ఆఫ్ హౌసింగును అపాయింట్ చేశాము. వారు ఢిల్లీ వెళ్ళి అక్కడ కూడ మాట్లాడి వచ్చారు. ఎల్.ఐ.సి ద్వారా ఇతరత్రా కొంత

సేకరించి, విశాఖ, కర్నూలు, గుంటూరు మొదలయినచోట్ల యీ కార్యక్రమం అప్పుడే ప్రారంభించడం జరిగింది. ప్రభుత్వం రెండు వందల రు.లు యిస్తుంది ఫుడ్‌ఫర్ వర్క్ క్రింద రెండు వందల రు లు, ఇళ్ళు కట్టడానికి అవసరమైన వెదురును కన్‌సెషన్ రేటుపై తీసుకుని ఆ విధంగా చేయాలని ప్రభుత్వం చాలా అదుర్దాతో ఏనిచేస్తున్నది, ఈ విషయంలో ప్రభుత్వం అన్నివిధాలా ముందుకు వచ్చి సహాయం అందచేస్తుందని మనవిచేస్తున్నాను. గిరిజన సంక్షేమానికి సంబంధించిన కార్యక్రమాలు గురించి చాలామంది గౌరవ సభ్యులు మాట్లాడ లేదు. కాని ప్రతిపక్ష నాయకులు ఆ విషయమై చెప్పారు ఏజెన్సీ ప్రాంతాలను స్మాల్ స్కేలు పరిశ్రమను పెట్టి పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలనేఉద్దేశంతో 30 పాయింట్లు తీసుకుని స్మాల్ స్కేలు ఇండస్ట్రీస్ ద్వారా ఎంప్లాయిమెంటు పొటెన్షియల్ క్రియేట్ చేయాలని ఈ మధ్యనే సర్వే చేయించడం జరిగింది ఏ విధమైన పరిశ్రమలు పెట్టాలనే దానిపై బుక్‌లెట్ కూడా ఇచ్చాను ఆ కార్యక్రమంతో వారు కొంతవరకు అభివృద్ధి చెందుతారని మనవిచేస్తున్నాను. వారికివిద్యా సౌకర్యాలు గురించి ఆశ్రమ పాఠశాలల గురించిచెప్పాను గిరిజనుల విషయంలో శ్రద్ధ తీసుకుంటున్నామని మనవిచేస్తున్నాను. గిరిజనులకు ఇండ్లు కట్టే కార్యక్రమం కూడా పెట్టాము గిరిజన కోఆపరేటివ్ సరిగా పని చేయడం లేదని ప్రతిపక్ష నాయకులు చెప్పారు అది సరిగానే పని చేస్తున్నదని నేను చెప్పలేను కాని ఇదివరకు కంటె కొంత మెరుగు పడిందని ఇంకా సరైన పంథాలో పెట్టి దానిని నడిపి తద్వారా గిరిజనులకు ఉపయోగపడేట్లు చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని మనవి చేస్తున్నాను. అన్ని విషయాలు మనవి చేసాను. ఇండ్లస్థలాల విషయంలో కోర్టులలో ఉండిపోతున్నాయని చెప్పారు. 11 కోట్ల డబ్బు సరిపోదని కూడా చాల మంది చెప్పారు. ఇదివరకు ఉన్నది 6 కోట్లే ముఖ్యమంత్రిగారు దీనిని 11 కోట్లు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఉదయం ప్రశ్నలలో సమాధానం చెప్పాను. ఒకేసారి డబ్బు ఇవ్వాలని పై కోర్టు నిర్ణయించిన దానిపై సుప్రీం కోరుకు వెళ్ళాలని నిర్ణయం తీసుకోబడింది 18వ తేదీ దాని డెసిషను వస్తుంది ఒక్కటి మనవిచేస్తున్నాను. ఎక్సిజిషను ఆఫ్ సైట్స్ విషయంలో ఈ ప్రభుత్వం వెనుకంజవేయదు. తప్పని సరిగా ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకుపోతుందని మనవి చేస్తున్నాను. సభ్యులందరూ మంచి సలహాలు ఇచ్చినందుకు సంతోషం. వారి నియోజక వర్గాలకు సంబంధించినంతవరకు ఏదైనా ఉన్నట్లయితే ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతారు. ఏవైనా సమస్యలుంటే నా దగ్గరకు తీసుకురావలసిందిగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ గౌతు లచ్చన్న (సోంపేట) :—ఉదయం నేను మనవి చేసిన విషయాలలో కొన్నింటికి సరైన సమాధానం రాలేదు. వారిజన శాసన సభ్యుడు ఈరన్నకు జరిగిన అవమానం గురించి ఏమైనా చర్య ప్రభుత్వ స్థాయిలో తీసుకున్నారా లేదా సెలవివ్వాలని కోరాను. దానికి సమాధానం రాలేదు. ఎకనమికల్లీ బాక్‌వర్డ్ క్లాసులు (ఇబిసి) గురించి ప్రభుత్వం చేస్తున్నది చాల తక్కువ అని

చెప్పడానికి సందేహం లేదు. ఇంకా చేయాలి. ఐతే బిసిల పేరుతో చేసిన ఎలాట్‌మెంటు 8 కోట్లు చిల్లర అని నాకు గుర్తు ఇబిసి అంటే లిస్టెడ్ బ్యాక్‌వర్డ్ క్లాసుల్లో (ఎల్ బిసి) లేని అగ్రజాతులన్న మాట అగ్రజాతులలోని పేదలకు ఇబిసి అని పేరు పెట్టారు. వారికి చేస్తున్నది చాలా తక్కువ వారికి ఇంకా ఎక్కువ చేయాలని మేము కూడా విజ్ఞప్తి చేస్తున్నాము బిసి లకు కేటాయించిన 8 కోట్ల నుంచే కొంత తగ్గించి ఇబిసి లకు కూడా ఇస్తున్నారు తప్ప ప్రత్యేకంగా జనరల్ ఫండ్సు నుంచి ఏమీ ఇవ్వడం లేదు. ఇబిసి లకు ఇచ్చేది ప్రత్యేకం జనరల్ ఫండ్సు నుంచి బిసి లకు ఇచ్చిన ఎలాట్‌మెంటు నుంచి తగ్గించకుండా చేస్తారా? హరిజనుల మీద జరుగుతున్న హింసా కాండ గురించి హౌస్ కమిటీలున్నాయి, వాటి గురించి చూస్తాయని చెప్పారు హౌస్ కమిటీలు ఏమైనా హారాస్‌మెంటు కేసులు వారి దృష్టికి పంపితే పరిశీలించగలవేమో కాని వాటిగురించి విచారణ చేసే పద్ధతి, అధికారం వారికి ఇచ్చారా? వారేదో కూర్చుని రిపోర్టు ఇవ్వడమే తప్ప ప్రతి ఇన్సిడెంటు మీద విచారణ చేసి న్యాయం జరిగింది లేక జరుగలేదు, ఫలానా చర్య తీసుకోవాలి అని చెప్పడానికి అధికారం లేదని నేను అభిప్రాయ పడుతున్నాను. నాది తప్పు అయితే మంత్రిగారు దిద్దవచ్చును. హరిజనులకు జరుగుతున్న హింసా కాండ నోటీసులకు రాగానే చర్య తీసుకోడానికి తగిన సెల్సు ఏర్పాటు చేస్తారా? బాండెడు లేబరును 10 వేల మందిని రిలీజు చేసాం అన్నారు. వారిలో 7 వేల మందికి పునరావాసం కల్పించాం అన్నారు. అంతే ఇంకా మూడు వేల మంది మిగిలి ఉన్నారన్నమాట. వారికి పునరావాసం కల్పించాలి అందుకు 38 వేల కేటాయించారు. అంటే మనిషికి 16 రూపాయలు తలసరి వస్తుంది. ఈ రు. 16 లతో మూడు వేల మంది మూడు లోకాలు దాటి పోగలరని మంత్రిగారు చెబుతారా? అది రెండు రోజు భత్యమా మూడు రోజుల భత్యమా సెలవివ్వాలని కోరుతున్నాను.

(శ్రీ) పి సుబ్బయ్య (మార్కాపూర్):— లచ్చన్న గారు చెప్పినట్లు ఎల్ బిసిలు వేరు, ఇబిసిలు వేరు. ఎల్ బిసి లకు కేటాయించిన దాని నుంచి ఇబిసి లకు ఇవ్వడం ఎల్ బిసి లకు అన్యాయం చేయడం. ఎల్ బిసి లు 45—50 శాతం ఉన్నారు. వారికి కేటాయించిన మొత్తం నుంచే ఇబిసి లకు కూడా ఇవ్వడం వల్ల న్యాయం జరుగదు. కర్నాటకలో 16 కోట్లు బిసి లకు కేటాయించారు. గిరిజనులకు ఆశ్రమ పాఠశాలలు పెట్టాం అన్నారు అక్కడ టీచర్లు లేరు. టీచర్లు లేకుండా గత సంవత్సరం నుంచి ఆశ్రమ పాఠశాలలు నడుపుతున్నాం అంటున్నారు. టీచర్లను అక్కడ వేయాలి. వృద్ధాప్యం పెన్షన్లు నాలుగు నెలలకు ఒక సారైనా రాకపోతే ఎ డెస్టిట్యూట్స్ ఏమి కావాలి? ప్రతి నెల వారికి తప్పక చేరేట్లు ఎందుకు చర్య తీసుకోలేకపోతున్నారు? ఎందుకు ఈ కార్యక్రమం ఫెయిల్ అవుతోంది? 5 ఎకరాల లోపల వున్న వారినుంచి భూములను తీసుకోనకూడదని ప్రభుత్వ ఆర్డరు వుంది అయినా మీరు తీసుకుంటున్నారు. తీసుకున్నభూమికి ఒకేసారి కాంపెన్సేషన్ యిస్తున్నారా అంటే యివ్వడం లేదు. 5 ఎకరాల లోపం వున్న వారినుంచి తీసుకొనకుండా వుండడము. తీసుకుంటే కంతులలో కాకుండా ఒకేసారి ఎందుకు యివ్వకూడదు?

7.30 p.m.

శ్రీ కె. గోవింద రావు (అనకాపల్లి) —మార్జిన్ మనీఫర్ అన్ ఎంప్లాయిడ్ అని పెట్టి దానికి రు 2,00,00,000 మంజూరు చేశారు. ఇది ఏమూలకు చాలదు. దీనిని పెంచడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు (వుయ్యూరు) :—1970-71 71-72 లలో అప్పటిలో నిర్వహించబడిన పైసింటు హరిజన విద్యార్థి వసతి గృహాలకు ప్రభుత్వం కాంక్షన్డ్ అడిషనల్ గ్రాంట్స్‌ని వెంటనే బజెటు అయిన వెంటనే యిస్తామని మంత్రిగారు హామి యిస్తారా?

శ్రీ బి. నారాయణస్వామి —ప్రభుత్వ యాజమాన్యములో నడుపుతున్న రెసిడెన్షియల్ స్కూల్స్‌లో బ్యాక్‌వర్డ్ క్లాసెస్ రిజర్వేషన్‌కి అబ్జర్వ్ చేయడం లేదు. దీనికి మంత్రిగారు సరియైన సమాధానము యివ్వాలి హాస్ సైట్స్ అక్వైర్ చేయడంలో అసలు మూలములోనే లోపము వుంది దానిని సరిదిద్దడానికి చర్యలు తీసుకోవాలి. మొదట అక్వైర్ చేసినపుడు సరియైన వ్యక్తిని అనుసరిస్తే కోర్టుకు వెళ్ళవలసిన అవసరం వుండదు హాస్ సైట్స్‌ని పేదలకు ఇవ్వడములో ప్రభుత్వం విఫలమయినదిఅని పేరును పొందవలసిన అవసరం వుండదు. గ్రామాధికారులు భూస్వాముల పలుకుబడికి లొంగి గ్రామానికి ఆనుకుని వున్న భూములను విడిచిపెట్టి ఎక్కడో వున్న పల్లపు భూములను యివ్వడానికి రికమెండ్ చేస్తున్నారు పల్లపు ప్రాంతాలుగా వుండడమువల్ల పట్టాలు యిచ్చినా యిళ్ళు కట్టుకునే అవకాశము వుండడంలేదు అందువల్ల హాస్ సైట్స్ సేకరణలోనే మూల సూత్రాలను గమని చి తగు చర్యలు తీ కొ ట్ట చేస్తారా?

శ్రీ బి మచ్చింగరరావు —హరిజన కన్వర్టెడ్ విద్యార్థుల 1500 అప్లికేషన్స్ స్కాలర్‌షిప్స్ యివ్వకుండా పెండింగ్‌లో వున్నాయి. వెంటనే ఇస్తారా?

శ్రీ కె. సుబ్బారెడ్డి :— యస్ సి., యస్.టి. ఫైనాన్స్ కార్పొరేషన్స్ వున్నాయి. దానిలో 25 శాతం మార్జిన్ మనీ యిస్తున్నారు. మిగతా డబ్బును బ్యాంక్స్ ఫైనాన్స్ చేయాలి 20 పాయింట్ ఎకనామిక్ ప్రోగ్రామ్ మదకొడిగా జరుగుతున్నది. బ్యాంక్స్ కో ఆపరేట్ చేయడం లేదు. బ్యాంక్స్ ఆ కోఆపరేషన్ తీసుకునే ప్రయత్నం చేయాలి.

శ్రీ యం. జగన్నాధం (వర్ధన్నపేట) :—ఈ సంవత్సరంతో రిజర్వేషన్స్ ఆఖరు అయిపోతాయి. దానిని ఎక్స్‌టెండ్ చేస్తారా లేదా? ఇదివరకు సెపరేట్‌గా బ్యాక్‌వర్డ్ క్లాసెస్‌కి మినిష్టరు వుండేవారు. ఇప్పుడు అన్నీ వీరే. కనుక వేరే మంత్రిని ఏర్పాటు చేస్తారా?

శ్రీ వి. జనార్దనరెడ్డి :—స్త్రీలు బలహీనవర్గాలవారు. అనాధలకు కూడ వీకర్ సెక్షన్స్‌కి కేటాయించిన బడ్జెటులో ప్రొవిజన్ పెడతారా?

శ్రీ యన్. గణపతిరావు :—హాస్టల్సులో వున్న స్థలము కొంచెము అయినప్పటికి ఆ స్థలంలో ఎక్కువమంది స్టూడెంట్లను పెట్టడం జరుగుతున్నది. పి డబ్లు. డి.

లెక్కల ప్రకారం గదికి ఎంతమంది సరిపోతారో అంతమందినే పెడతారా? స్కాలర్‌షిప్ అమౌంట్‌ని పెంచాలని చాలామంది కోరారు విద్యార్థులు కోరుతున్నారు దానికి మంత్రిగారి సమాధానము ఏమిటి? హరిజనశాఖ ముఖ్య మంత్రిగారి దగ్గర అయినా వుండాలి లేకపోతే హరిజన మంత్రి అయినా వుండాలని అక్కడ ప్రశ్నించడం జరిగింది దాన్ని గురించి ముఖ్యమంత్రిగారి సమాధానము ఏమిటి?

(శ్రీ బి. సమ్మయ్య (పరకాల) :—ప్రైవేట్ స్టూడెంట్స్‌కి ట్రైయినింగ్ యిచ్చి పబ్లిక్ స్కూల్స్‌లో అడ్మిషన్‌కి ఎంట్రన్స్ ఎగ్జామినేషనుకు పంపిస్తానన్నారు. అట్లా యస్.సి. పిల్లలకు లేదు యస్ సి పిల్లలకు కూడ ట్రైనింగ్ యివ్వడానికి ఆలోచన చేస్తారా?

(శ్రీ కె వి ఆర్ యస్. పద్మనాభరాజు :—పరిషత్తు నాయకులు బాండెడ్ లేబరు గురించి చెప్పారు. వారు చెప్పినట్లు 88 వేలు కాదు, 85 లక్షలు గత సంవత్సరం వుంటే ఈ సంవత్సరం 43 లక్షలు పెట్టాము ఆ అంకెకు దగ్గరపాటుగ చూశారేమో అనుకొంటాను. ఈరన్నగారి విషయం చెప్పారు పరిషత్తు నాయకులు ఎంత బాధపడుతున్నారో, పరిషత్తు పదునాయకులు, సభ్యులు అంత బాధపడుతున్నారు హౌస్ కమిటీని వేసినాము. అది సుప్రీమ్ బాడీ. అందువల్ల ఆ విషయం గురించి సమాధానం యివ్వడం మంచిదికాదని అనుకుంటున్నాను మచ్చిందరరావుగారు మాట్లాడుతూ హాస్టళ్ళలో అడ్మిషన్‌కి 15 వందలో, 15 వేలో దరఖాస్తులు వున్నాయి అన్నారు ఎగ్జామిన్ చేస్తున్నాం. ప్రైవేటు హాస్టల్స్‌ని శరన్ ప్రభుత్వ మైమూ తీసుకొనడం జరిగింది కొన్ని లక్షల రూపాయలు యివ్వాలి. దీనిలో ఘరానా పెద్దమనుష్యులు నడిపిన హాస్టల్స్ వున్నాయి పేదవారు నడిపిన హాస్టల్స్ వున్నాయి పేదవారు నడిపిన హాస్టళ్ళకు యివ్వాలనే ఉద్దేశ్యము వుంది. దానిని ప్రభుత్వం ఎగ్జామిన్ చేస్తుంది. ఓల్డు ఏజ్ పెన్షన్స్ గురించి ఇదివరకు మనవి చేశాను. ప్రతి నెల వారికి అందడము గురించి డిపార్టుమెంటునుంచి ఇన్‌స్ట్రక్షన్స్ యిచ్చి కలెక్టర్లను శ్రద్ధ తీసుకొవాలని మనవి చేస్తాము.

(శ్రీ పి సుబ్బయ్య :—ఇళ్ళ స్థలాలకు భూమిని తీసుకొనడములో 5 ఎకరాల లోపు వారినుంచి తీసుకొనకూడదని వుంది. అయినా తీసుకుంటున్నారు తీసుకున్నపుడు మొత్తమంతా ఒకేసారి యిచ్చే ఏర్పాటు చేస్తారా?

(శ్రీ కె.వి.ఆర్.యస్. పద్మనాభరాజు :—రెండున్నర ఎకరాల పల్లము, 5 ఎకరాల మెట్ట లోపల వున్న భూస్వాములను టచ్ చేయడం మంచిది కాదు. 4 మాసాల క్రితం సర్కులర్ జారీ చేశాము అంత లేనపుడు ఇంటి జాగాకు ప్రాముఖ్యత యివ్వాలి కాబట్టి అనుదైన సందర్భములలో జరుగుతున్నవి.

(శ్రీ గొతు లచ్చన్న :—ఎకనమిక్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్‌కు ఇచ్చే డబ్బు బ్యాక్‌వర్డ్ క్లాసెస్‌కు ఇచ్చే డబ్బు నుండి కాకుండా వారికి ప్రత్యేకంగా ఎలాట్ చేస్తారా?

(శ్రీ కె. వి. ఆర్. ఎన్. పద్మనాభరాజు :—తప్పకుండా ఆలోచిస్తాము.

Mr. Speaker :—Now, the minister for women and Child Welfare will reply.

7-40 p. m.

Smt Roda Mastry .—Mr Speaker, Sir, several Members spoke on the two Demands of Women and Child Welfare and Tourism The general trend was that the Budgat is very low for these two departments But, I wish to inform the Hon'ble Member that few years ago the Budget of Women Welfare was hardly Rs 95 lakhs It has now gone up to over Rs 3 crores, which in itself is a great pleasure for us to see that the work of the department is progressive Hon'ble Member Gouthu Latchanna and Rukminamma were most critical on the department's budget Hon'ble Mr Latchanna mentioned about the drastical cut in the budget. He went on to say that the plan has been reduced to Rs 84 lakhs I can only tell the Hon'ble Member while the plan has gone down, there is sizable increase in the non-plan budget, as you will see from the book The previous plan was Rs. 180 lakhs and non–plan was Rs 129 lakhs The pressnt plan is Rs 84 lakhs whereas the non–plan is Rs 216 lakhs. There is a genral drop for everybody, so we cannot complain about it very mueh

Mr. Latchanna also told about the inadequeacy of the Budget whereas the other Member Mrs Rukminamma mentioned that the District Women Welfare Officers are not given the jeeps which are serviceble These are the old applied nutrition jeeps, Sir You know, about the paucity of funds and it is not possible for us to buy vehicles and there is also general ban on purchase of vehicles She went on to say that the teachers are angushed in service homes without promotion This is under active consideration of the Government The rules have not yet come This is the main complaint with all the departments that the rules have to be made earlier by the Public Service Commission. The other speakers who have more or less said the same thing regarding allocacation of the budget, balawadies, creches. I wish to inform the Members that in this year, the Government has given us Rs 25 lakhs for I.C S W They have agreed to give us Rs 25 lakhs. We have already increased our strength of creches and balawadies by 66 That means almost 3 to each district This would involve a lot of budget for the incoming years to carry on with the balawadies

Mrs Vijayalakshmi mentioned about the resevation for women in Mahila mandals There is already provison for reservation for women in Gram Panchayats and Zilla Parishads though not ary proportion to the population concerned. So, such mahila mandals can get, particular reservation Mrs Vijaylaksmi mentioned about the Seminor on the Decade of Women and Child Welfare We had sent the invitations to all the Legislators. The invitations were sent and they might have been Lost in transitor they might have been mis-placed We assure the Hon'ble member that we are not having any such intention of overlooking the Hon'ble Members purposefully from the seminar.

Mr Tirumalayya said about the Vikarabad Children's home. This was started by the Zilla Parishad and they were unable to complete the same and we are after them

Mr. Subba Reddy mentioned about the tourist facilities in the coastal Andhra I am to inform him that a Tourist Bungalow was constructed in Mypadu, Dress changing rooms are constructed at Tapilapalem and Tourist Pavilions were constructed at Manginipudi and Wadarevu Dress Changing Rooms are constructed at Lasons Bay at Vizag. We are following the proposals to start a Beach at Visakhapatnam with the Government of India

After this, we can hardly say that the Coastal Andhra is overlooked In comparison to the Budget given to all the States in the country by the Central Government, the Andhra Pradesh is very low, Sir, and we have taken now the matter with the help fromGovernment of India If the Government of India agrees, in the next year, we will the Visakhapatnam Beach

In regard to running of Launches, we have terrific amount of criticism We are not competent to run the launches. Two Launches were given by the Government of India. So, we had to depend on the Projects Department and they have now agreed finally and the Secretary, Projects assured that he will commission the Launches take up before 31st March

Mr P Shiv Lal mentioned about the Charminar lighting. We feel helpless and our Government has not provided budget for it. For interior lightings, we could not get the permission from the Archeaological Department, Government of India We will have to pursue the matter and we shall certainly see what we can do in this matter.

Then about the Lift to Naubhat Pahad, Sir It is very impracticable idea and we do not have money for essential projects. There are certain priorities and we will have to think of priorities and budget, Sir. I am nothing to add and I request the Hon'ble Members to withdraw their cut motions and allow us to pass the demands unanimously

Sri G Latchanna.— As per the statement of the Minister for Tourism, the non-plan allotment is increased Will the Hon'ble Minister say whether she was satisfied with the plan allotment, which was cut?

Smt. Roda Maistry.— It is not a question of being satisfied, Sir All the budgets have been sliced and we are one amongst them At the present time, as the Hon'ble MemberSri Latchana very well knows, the budgets of all the departments have been cut and so we stand in line with rest of them.

Mr. Speaker :— As the cut motions are not moved I put the demands to vote The question is

"That the Government be granted a sum not exceeding Rs 47,99,15,000 under Demand No. XXVII—Social Welfare."

"That the Government be granted a sum not exceeding Rs 15,52,79,000 under Demand No XXVIII-Social Welfare."

"That the Government be granted a sum not exceding Rs 3,01,18,000 under Demand No XXIX—Women and Children Welfare"

re: Messages from the Acting Chairman, Legislative Council.

"That the Government be granted a sum not exceeding Rs 33,32,000 under Demand No XLIX—Tourism"

Sri G Latchanna :—Pressed for division and the House divided thus:

Ayes· 82
Noes 23
Neutrals· Nil

The Motion was adoted and the Demands granted.

Announcements

re (1)Resignation of the Members from the House Committee on Mantralayam Incident

Mr Speaker —I am to announce that Mr G. Saidaiah and Mr. Ch Kistaiah, have resigned from the House Committee and in their place, I am appointing Mr. G. Ganapathi Rao and Mr. B. Sammaiah

Sri S. Jaipal Reddy :—Why did they resign?

Mr Speaker —I do not know.

(శ్రీ గొతు లచ్చన్న :—అధ్యక్షా మాకు అడిగే ప్రివిలేజ్ వుంది. వారికి ఏమి బాధ కలిగిందో దయచేసి విచారించండి.

(2) Messages from the Acting Chairman Legislative Council.

Mr Speaker —I received two messages from the Hon'ble Acting Chairman Legislative Council which are as follows

"In accordance with Rule 147of the rules ofProcedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council, I transmit a copy of the Andhra Pradesh Excise (Amendment) Bill, 1979 (L A. Bill No. 3 of 1979) as passed and agreed to by the Legislative Council on 1st March, 1979 without any amendment and signed by me."

"In accordance with Rule 145 (5) of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council, I return herewith the Andhra Pradesh General Sales Tax (Amendment) Bill, 1979 (L A Bill No 4 of 1979) which was passed by the Andhra Pradesh Legislative Assembly at its sitting held on 27th February, 1979 and transmitted to the Legislative Council for its recommendation, duly signed by me and state that this House has no recommendation, to make to the Andhra Pradesh Legislative Assembly in regard to the said Bill."

Mr Speaker —The House now stands adjourned till 8.30 a.m. tomorrow.

(The House, then adjourned to meet again at 8.30 on Thursday 8th March, 1979)